TIGHT BINDING BOOK

UNIVERSAL LIBRARY
OU_204062
UNIVERSAL LIBRARY

# ఐరోపా మహా యుద్ధము.

లన్డన్ పారిస్ నగరముల యందు జరుగు వినోద చరిత్రములను వ్రాయు
మదరాస్, వేపేరి, కలిజియేట్ హైస్కూల్, టవున్, రాయపురం కాన్
వెంట్ పాఠశాలలయందు పండితులును ఐరోపియనుల కరెస్పాండెన్స్
స్కూల్ ఆఫ్ వర్నాక్యులర్ స్టడీస్ ప్రథమ బోధనాచార్యులునగు


వృద్ధైయూర్. స. గంగాధరంపిళ్లె

గారును

కు. వరదరాజులును


వ్రాసినది.

రెవరెండ్. డాక్టర్

జె. లాసరస్. బి. ఏ. డి. డి. ఎఫ్. ఎమ్. యు.

వ్రాసినపీఠిక కలది


1915.

సి. ఏ. నటేశముదలియార్ అండు కంపెని.

బుక్ సెల్లర్స్

మదరాసు


---


కాపీరైట్.

TO

# His Excellency

# *Lord Pentland of Lyth,*

## *GOVERNOR OF MADRAS.*

May it Please Your Excellency,

I beg to tender my humble apology for daring to address your Excellency from my humble corner in the city of Madras, with a view to bring my little book to your Excellency's gracious notice. I owe my boldness in part to kind friends, Indian and European, who, like the Hon'ble Dr. Nair, have from time to time helped me to get an idea of your Excellency's ardent nature and sympahetic heart, and the keen and active interest which no public cause ever fails to arouse in your Excellency. I have learnt how your Excellency's heart is gladdened at every little movement that, in the stirring times through which the civilized world is passing, tends to promote the love and loyalty of the Indian subjects to the King-Emperor and his Throne. I know, too how Your Excellency's present position of trust over us stands between your Excellency and your Excellency's dearest wish to take your proper place in front of the War. Who knows not, indeed, that fame and name and high renown adorn the proud and popular name of 'Captain Sinclair'. But perhaps Madras has not yet known all, though it knows much, of what the Hospital Ship owes to your Excellency's initiative efforts and personal interest and support. I have, in my own humble way, your Excellency, sought in this little book, to contribute to the promotion, among the masses, of a healthy feeling of faith and confidence in the skill and prowess of the British arms and the signal success that is sure to crown their just and noble cause. And I am taking steps, your Excel-

lency, to circulate the book extensively all over the Presidency ; and also ere long I hope to receive expressions of kind sympathy and generous appreciation from some of the leading Lords of the realm of England. I have got the book rendered in the other vernaculars, and have presented in all these languages a true and straightforward account of the great doings in Europe, written in simple, idiomatic prose. And I have sought in every way to eradicate wrong and injurious notions from the minds of the masses, as there is cause to fear that such notions do here and there get hold of uncultivated minds. I crave your Excellency to accord your Excellency's acceptance to this my humble endeavour towards public enlightenment.

I subscribe myself,
May it please Your Excellency,
Your Excellency's most Loyal Subject and
Obedient Servant,

O. S. GANGATHARAN,
93, Ramasawmy Street,
*Georgetown, Madras.*

చెన్నరాజధాని గవర్నరుగారైన

అతిఘనత వహించిన పెంట్లండు ప్రభువుగారి

దివ్యసముఖమునకు

అతి ఘనతవహించిన మహాశయా,

నారచించిన యీచిన్నిపొత్తమును దేవరదయచేసి యాదరింపవలయునని కోరికతో నీచెన్నపురిం గొండొక మూలలోనుండు నేను ఈనిరూపంబును దేవరకుం బనుప సాహసించినందులకు క్షమింతురుగాక. ఇట్టి నిరూపంబును బనుపుకొన నాకుం గొన్ని యాధారములు గలవు. దేవరయొక్క మేలిగుణంబును దయాపూర్ణంబగు మనంబును, నిట్టివని యు జనోపకారార్థము దమకుంగల యాశయు నుత్సాహంబును నెన్నండును దఱుంగనివియనియు, ఆనరబిల్ డాక్టరు నాయరువంటి నాయపూర్వ మిత్రంబులగు నైరోపియనులును నిండియనులును బలుమాఱు పొగడ వినియున్నవాఁడను. నాగరికతయు స్త్రీభవంచియుండు దేశములలో నధిక వ్యసనమును నారాటంబును బొడముచుండు నీతరుణంబున నిండియాజనులకుంగల ప్రభువిశ్వాసంబును, రాజ్యాంగమునందలి యాదరణయు, బలపఱిచి స్థిరపఱుప మఱిఁబూని, వానిఁగొనరించు ప్రయత్నంబు లెట్టివైనను, నెంత యైనను, వానింగని దేవరయుల్లంబు సంతసిల్లుననియు నామిత్రులు నాకుం జెప్పియున్నవారు. మఱియు, దేవర యీ చెన్నరాజ్యంబేలి కార్యంబునిర్వహింప మేముగన్న భాగ్యంబకానోపు దేవర యుద్ధరంగంబున నని మొన నిలుచుటను నిలుపుదల చేసియున్నదని తెలియనయ్యెడిని. క్యాప్టెన్ సింక్లైర్ అనునట్టి దేవర ప్రతినామధేయమును దోడునీడలబలె నలటియుండు ప్రతాప ప్రఖ్యాతుల నెఱుంగని వారుంగలరే? అయినను మదరాసు అనుపేరిటి అప్పత్రి పొగ యోడకుంగా దేవర వహించిన శ్రద్ధయుఁ, గావించిన జతనములును, నీచెన్నపురీ నివాసులకు మిక్కిలిగాఁదెలిసియేయుండినను, వారు సర్వంబు నెఱింగియేయుందురని తలంపనవకాశంబు గలుగదు. హేమహనీయా! ఇప్పుడిం ఎ.క నా నేర్పుకొలంద యీపుస్తకంబున సామాన్యజనులకు నీమహాఘోరసంగ్రామంబున మనయాంగ్ల దళంబుల ధైర్యపరాక్రమములయందు నమ్మికగలిగించి మనయాంగ్లేయులు పూనుకొన్న యీధర్మయుద్ధమున దేవదేవుండు వారికిఁ దప్పక విజయంబు సేకూర్పఁ గలుగునన్న నిశ్చయము దృఢమని బోధింపఁబూనినాఁడ. ఈపొత్త మీరాజధానియంతటను వ్యాపింపఁదగు మార్గంబుల వెదకుటయకాక

యాంగ్లేయదేశంబును బ్రసిద్ధిఁ గాంచిన ప్రభువరులకు నీపుస్తకమునంపి వారి యాశీర్వచనమ్ముల నతిశ్రద్ధమెయి నెమరు నూచుచున్నవాఁడ. ఈకృతి నీ రాజధానింబరఁగు నితరభాషలయందును భాషాంతరీకరణము సేయించియున్నవాఁడ. వీనిలోనెల్లను నిప్పుడైరోపాఖండమున జరుగు విషయములంగూర్చి యెల్లరకు నవగతమగునట్లు సులభముగ నింమకంతయును శంఖలువదలక యున్నదున్నట్లు వ్రాసియున్నవాఁడ సామాన్యజనంబులమతులలోఁ బలుహేతువులచేత నేర్పడఁగల దురభిప్రాయంబులఁ దొలగించు ముఖ్యోద్దేశముతో నానేర్చినంతమట్టును రచించియున్నవాఁడ. ఇట్టి యీజనాహ్లాదకరంబైన పాత్రంబును బ్రభువులు తరుణాతరంగితాంతఃకరణులై యంగీకరించి నన్ను మన్నింప బ్రార్థితులు.

ఇట్లు

అతిఘనతవహించిన మహాశయా

దేవర విధేయుండును, ప్రభుభక్తిపరుండును.

ఓ. ఎస్. గంగాధరన్.

TO

# The Hon'ble Dr. T. M. Nair, M. D. (Edn).

Whose untiring labours in the advancement of civic life in the city and abiding interest in all that makes for the progress and welfare of the country have so endeared his name to all

THIS BOOK IS HUMBLY DEDICATED

(BY KIND PERMISSION)

AS A MARK OF THEIR ESTEEM AND LOVE

*BY THE AUTHORS.*

# DEDICATION

To

The Hon'ble Dr. T. M. NAIR, M. D.,

'Napier Villa,'

Kilpauk, Madras.

Most Beloved Sir,

In presenting this little brochure to you on what promises to be one of the greatest annals in the history of the world, I am not merely claiming the privilege of a citizen of the city, not merely giving myself the pleasure and privilege of a friend, but am only doing what is right and fitting. You have known me, dear sir, well enough, and long enough, to accept a tribute, however unworthy, at my hands. I have had the privilege of being known to you, and of basking in the sunshine of your company, enjoying the quick repartees and rapid flashes of wit and humour which have rendered you ever so sociable and loveable to all your friends. These are strong claims which enable me to hope that my poor present will not be unacceptable to you.

But far more than all my claims upon you, I firmly believe that, in the fitness of things, this my humble endeavour should go out to the world with the weight of your name upon it. To you as to the world, I boldly declare my conviction that during these stirring times through which we are passing, there is a great need for dispassionate, honest endeavours being made to keep the masses well and duly informed of what is going on around them, and most particularly disabuse their minds of injurious notions that are only too likely to get into their heads from various uncontrollable sources.

Feeling as I do, therefore, the great need that there is for work of this kind, I have the best excuse for venturing now to bring out such a book as this, however diffident I may be about

its merits. But, sir, I belong to that proverbially passive class by profession—namely, Teacher—and have little to do with politics and war. Most of my sentiments on these great subjects I have derived directly and indirectly from you. I well recollect many a pleasant hour of inspiring and endearing conversation in which you figured as the leader and spokesman and I played the more convenient and to me certainly the more conducive part of the listener, with wrapt attention drinking at the fountain, not deep draughts you will say, of your inexhaustible knowledge of men and the world. And is it not fitting, I ask, that to you from whom I have derived nearly all I have in me of politics and the great big world beyond the land of my birth, I should dedicate a book on the War, written by me?

I pray you, therefore, accept this humble present from a loving friend and deign to send it out to the world with the dignity and blessing of your great and beloved name.

Allow me to subscribe myself,

Most Beloved Sir,

Your loving friend and admirer,

O. S. Gangatharam Pillai,

*Principal*,

*C. S. V. S. for Europeans*,

93, Ramasawmy Street,

*Georgetown, Madras.*

# PREFACE

It is a patent fact that Courts of Justice swell in number day by day even in these days of enlightenment and culture when it might well be expected that differences should be more largely adjusted by mutual concessions based on calmer consideration, or with the help of panchayats. Even such would seem to be the case with the greatest monarchs of the world. How praiseworthy should it have been if the monarchs engaged in the great War that is now raging in Europe could have brought about a settlement of their disputes by peaceful diplomacy and avoided this ravaging war ! What waste of human life, also! and oh ! to what destructive end has inventive genius lent itself ! Mighty machines that by land and sea and air sweep away armies of God made men! Is this the fruit of civilization ?

The growth of civilization has reduced the whole world into a single country in the matter of commerce. The famine that breaks in one corner makes its influence felt in almost every other place. And it is nothing strange that trade is paralysed and commerce reduced to a standstill as a result of this terrific war.

Filled with thoughts such as these our gracious Emperor and his noble councillors sought by every means to avoid the War. But it could not be. and we owe it to the arrogant conduct of Germany and Austria. Our Emperor has been forced to participate in it on account of his obligations to the King of the Belgians to whom he had vouchsafed his help. But he carries with him the loyal support and undying sympathy of his subjects in India, Australia, New Zealand and South Africa, who burn with eager anxiety to see the backs of the foes turned upon the field.

Accounts of these great doings are set forth herein as they happened, from beginning to end, with pictures of Kings and Princes to enliven the narrative and Maps for easy reference.

In presenting this small work to the public, in elucidation of what is surley one of the greatest events in the history of mankind, I cannot be too diffident of success; but my temerity in venturing to do so as all is due to the hope that however humble and modest an attempt of the kind may be, it may seek to serve some useful purpose in making the popular mind alive to the grave situation through which we are passing and knitting closer the bond of sympathy and loyal affection that binds our hearts to our King. I may perhaps be permitted to mention here what Mr. V. J. Pope M A. (Cantab) Retd. Director of Public Instruction, Cochin and Burmah, now protessor of Modern Indian Languages, Trinity College, Dublin, has been pleased to pronounce with regard to the labours of the undersigned as Principal of the Correspondence School of Vernacular Studies for Europeans.

"I wish you every success ; you are doing a very good work that brings Englishmen and the people of India closer together."—

I must not fail to express my great obligations to my young friend Mr. C T. Varatharajan who rendered very valuable assistance in the preparation of this book and indeed been responsible for no inconsiderable portion of the matter, particularly the summaries of the diary of the War.

My heartfelt thanks are due to the Hon'ble Dr. T. M. Nair M.D. (Edin.) for his kind acceptance of the dedication of this little book and to the Revd. Dr. J. Lazarus, B.A. D.D. F.M.U. for his kind and valuable introduction and to all the other gentlemen who were kind enough to peruse the book and express their esteemad opinion upon it.

I must not omit to express my great obligations to the numerous European gentlemen whose acquaintance and love I have the privilege of possessing as a Munshi of twenty years' standing for the very valuable ideas they gave me in the preparation of this book. Indeed the very idea that I should write a book on the War for the masses was started by more than one of them; and I may say that to them I owe as to Dr. Nair, to whom I am dedicating this book by kind permission, the wholesome and dispassionate view with which the strange and remarkable crisis

# OPINIONS.

The Hon'ble Justice Sir C. Sankaran Nair Avergal, B.A. B.L., Kt. C.I.E. F.M,U., now Member for Education, the Viceregal Executive Council, Delhi.

The publication of Pandit O. S. Gangatharam Pillai's "Great War" is opportune. It is very useful and I hope it will be widely read. It is well got up.

Madras,
1st Aug. 1915.

C. Sankaran Nair.

---

Pandit O. S. Gangatharam Pillay, Principal of the C. S. V. S. for Europeans, has told me of his intention to write a short History of the present war culled from the English Papers and rendered, in the simplest language, into the Vernacular, for the use of the masses. The Book is to be so priced as to be within the reach of the poorest, and will be copiously illustrated which will enhance its attractiveness.

From my knowledge of the abilities of the Pandit and the advantages he has in his work of discussing the book with his European pupils, I should say the book will be of the greatest value.

Madras,
28th July 1915

F. H. WILSON,
Official Assignee,
*Madras High Court.*

---

Sans Souce,
Pantheon Road, Egmore,
*1st August* 1915.

Pandit O. S. Gangatharam Pillai is quite in his element in the book he has compiled on the Great War. He has depicted the various incidents reading up to and during the war in very simple language and I am sure the book will be read with much interest by the people for whom it is intended. There are some fine wood cuts which greatly welcome the appearance of the book. I wish him all the success he deserves.

E. F. Greatorex,
Senior Partner of
Messrs Granton & Creatorex,
*Solicitors, Madras High Court.*

C/o WILSON & CO. MADRAS,
July 31st 1915.

I am sure that 'the History of the Great European War' which Pandit Gangatharam Pillay has written in several Vernaculars, will be greatly appreciated by all those who are not familiar with the English language.

The patriotic motive which has prompted Pandit Gangatharam Pillay to carry out this useful work will be recognised by all and I wish him every success.

"Spring Gardens" Nungambaukam. } F. DAVIDSON.

---

Thottakkadu House,
Egmore, 25th July 1915.

I have no doubt the book which Pandit Gangatharam Pillai is bringing out on the present war will be useful to the masses. It is just the kind of book which every true lover of his country wishes to see published. A correct and plain account of the war will be of immense benefit to the people who wish to know everything about it; and for this reason I cordially wish all success to the Pandit in his endeavour to enlighten the masses. He has my best wishes for his success.

RAO SAHIB T. RAMAKRISHNA PILLAI
B.A F.M.U. F.R H.S.,
*Chairman, Dravidian Board of Studies & Tamil Board of Examiners, and Joint Editor, Bishop Caldwell's 'Comparative Grammar of the Dravidian Languages.*

---

Pandit O. S, Gangatharam Pillai is a friend whom I have known for a great many years. He was always a busy man that never let a minute go by in idleness. I have always learnt to expect from him work of a useful kind and so have all his friends who know him as I do. I am really glad that such as he should have set himself to the task of what I may call a most wholesome weeding process. It is true, as he says, that much useless and perhaps injurious information obtains currency among the masses regarding the war and it is time indeed that measures are taken o counteract such baneful influences. Apparently Mr. Gangaharam Pillai, with the numerous European friends he has, owes his book of his, to the suggestion of some one or more of them.

I wish my friend every suceess in this public work that he has undertaken.

C. R. NAMASIVAYA MUDALIAR,
Lecturer in Tamil,
Govt. College for Women,
*Madras.*

Kaveri House,
Madras.
28-7-1915.

---

Pandit O. S. Gangatharam Pillai's patriotic enterprise lays before the Vernacular-speaking public the history of the Great War treated in a manner that will be appreciated by the masses in India, especially by the younger generation. *The ignorance and credulity of the majority of the public are likely to lead them into an interpretation of the War to the prejudice of the best interests of the empire and humanity.* The present effort of Mr. Gangatharam Pillai would, I have no doubt, open their eyes to the real interests that are at stake and enable them to await with patience and confidence the verdict of sane humanity on the horrors of barbarism.

Every man and woman in the street who can read the history, would, I feel sure, become fairly well acquainted with the Kaiser and his German ways.

G. RAMAN PILLAI, M.B., CH. B. (Edin).
Asst. Health Officer,
Corporation of Madras.

Egmore,
1st Aug. '15

---

I read through some parts of the History of the Present War just brought out by Pandit O. S. Gangatharam Pillai. It is a very useful book and its publication is quite opportune. I am sure it will do much good to the young student and the masses ignorant of English as it will give them an insight into the real causes which brought about the War and into the real state of affairs (in Europe) at present.

Madras,
28-7-15.

M. KRISHNAN B.A., B.L.,
(Retired) Malayalam Translator to
Governmenment & Professor, Presidency College

---

*San Thome* 8-8-195.

The great war in Europe in by Pandit O. S. Gangatharam Pillai is a popular history of the great war in simple Vernaculars. The book should be read with interest by the general reader, and will help to dispel wrong notions about the present crisis. The woodcuts add to the interest of the narrative.

M. S. H. THOMPSON B.A.,
*Asst. Inspector of European and*
*Training Schools, Madras.*

---

I first met Pandit. O. S. Gangatharam Pillay three years ago when I went to his house to revise its assessment. Though our acquaintence began in this unpromisiug way, the subsequent knowledge I have had of him confirmed the impression I formed of him, that he is a man well suited to communicate to people less favoured than himself his own treasure of knowledge. I am glad he is utilising this talent in a useful way by telling our readers some facts about the present European war. I cannot conceive of a better return in Pandit Gangatharam Pillai's case. His main work in life has been to interpret the Vernaculars to English readers; it is now his turn to render European ideas to the Indian people.

Rao Bahadur T. VIJAYARAGHA CHARIAR M.A.,

Madras, 3rd Aug. 1915.

*Revenue Officer, Corporation of Madras.*

---

I have known Mr. O. S. Gangatharam Pillai from the beginning of his career as Tamil Munshi to Europeans and Pandit in more than one European School. I am glad to be able to say that in capability no less than in assiduity in the useful work of his choice, I have not met his equal. He serves as a link between India and England, and having, for nearly 20 years, interpreted India to Europeans as few others can do, he has now undertaken to interpret Europe to Indians, by bringing out a most necesary and opportune work on the present War. I really believe that he is eminently fitted for the task and so, I trnst, the world will find him, and encourage him as he so well deserves.

Kilpauk, 10-8-191.

DR. W. H. HALLER.

---

The Hon'ble Mr. T. RICHMOND, Bar.-at-Law,
President of the Anglo-Indian Association,
Linden Towers,
Anderson's Road, Nungumbaukum.

I am not acquinted with Vernaculars and I have not had before the pleasure of perusing Pandit Gangatharam Pillay's Book on the "Great War in Europe." I have however had excellent reports of the work from others who have read and have had the book read by a friend. The Pandit's efforts to produce a book of the kind are really considerable and I think the book will prove a useful one. It ought strongly to appeal to the vernacular reading public.

19th Aug. 1915.

T. RICHMOND.

---

Palmwood,
Kilpauk, 19th Aug. 15

Pandit O. S. Gangatharam Pillay deserves every encouragement for the publication of his work on the "Great War." He has evidently bestowed much thought and pains on his patriotic task. The idea underlying the work is commendable and would tend to remove false impressions regarding the cause and progress of the war. The book is moderately priced and ought to be widely circulated and read by the masses of the people. There is no reason why this work should not be introduced as a text book in the Elementary schools, and circulated and published in the principal vernacular languages of the Madras Presidency.

A. E. RENCONTRE,
Senior Partner of Messrs Rencontre and Thirumalai Pillai,
Solicitors, Madras.

---

Pudukkottai,
28th June 1915.

My dear friend,

I thank you for your kindness in sending me your book on the 'Great War' for my perusal. It was a treat to me to go through every page of it, teeming as it does with accurate information on the subject. Its appearance is quite timely. In my humble opinion, a careful perusal of its pages will serve to efface from the minds of the half-informed and illiterate people who form the majority of the news-mongers, the impression that our benign Emperor and His Government at home brought the war on themselves, and forced the same also on the poor, voiceless Indians. Your book is an unmistakable evidence of the careful study you have made of the history of the growth of the Navy in the different European countries now warring with one another, and it is difficult to pitch upon a better production in the field than this, that can really help to enlighten the Vernacular reading public at large on the gravity of the situation from the first, the justice of the British cause, and their preparedness to work and fight unselfishly for the world's good.

I am sure that your book will find acceptance at the hands of, nay, will be sought for by, every loyal subject of His Imperial Majesty, citizen or villager, who cherishes, in his heart, of hearts, the interests of his country and his sovereign Master, our King-Emperor. My several friends here who perused your book with me testify to its immense usefulness and equally hope with me that it will best serve its purpose, and set right every thinking

mind. Will you please see your way to undertake this joyful trouble, and help up the masses, and the growing minds of the present generation of students everywhere, more especially in the numerous rural schools, with doing all your best to place this valuable book within their reach ?

It is no small credit to you that you have enhanced the usefulness and value of your publication with a collection of choice woodcuts of important personages, the new types of machines used in the present war, and other important places and scenes and events.

Yours very sincerly,

P. CHAKRAPANI IYENGAR, B.A.,

1st Assistant Lecturer,

H. H The Maha Rajah's College, Pudukkottai,

Superintendent, Meteorological Observatory, Pudukkottai.

---

Pandit O. S. Gangatharam Pillai, the author of this 'All about the War' is doing not only an imperial, but also a patriotic service in helping his countrymen to think imperially. Our people have so long been like frogs in the well that now that they are emerging into the open plain of contemporary history, they require to be taught to view in their true perspective the great happenings on the stage of the wide, wide world. Only too often do they fall an easy prey to all sorts of vague rumours, leaning as these rumours, invariably do towards a pessimistic view of things. There is nothing like a plain narrative of events to remedy this evil, for it is nothing less than an evil and a national calamity that in men's minds fears should prevail and hopes should be brushed aside.

"Say not the struggle nought availeth,
The labour and the wounds are vain,
The enemy faints not, nor faileth,
And as things have been they remain.
If hopes were dupes, fears may be liars.
It may be, in yon smoke concealed,
Your comrades chase e'en now the fliers,
And, but for you, possess the field.
For while the tired waves, vainly breaking,
Seem here no painful inch to gain,
Far back, through creeks and inlets making,
Comes silent, flooding in, the main;
And not by eastern windows only,
When daylight comes, comes in the light,
In front, the sun climbs slow, how slowly,
But westward, look, the land is bright."

It is towards creating this manly, enlightened confidence, among the peoples, in the ultimate issue of the Great War, that Mr. Gangadharam Pillai's plain, simple, straightforward story is useful.

O. KANDASWAMI CHETTY,
Senior Lecturer in English, Madras Christian College.

---

"Wedderburn Villa."
Egmore, 25-8-15.

One of the most important duties of a loyal and patriotic British subject at this hour is to enable his countrymen rightly to understand the issues at stake in the "Great War in Europe," so that they may, in their own sphere, however limited, do what they can to ensure the success of the arms of Great Britain and her Allies ! And what Pandit S. Gangatharam Pillai, with his long experience of men and things, does in this volume is to give to his fellow-subjects in Vernaculars a clear idea of the dimensions of the great struggle and the interests involved and the resources employed. He has told the story in simple, elegant and homely style and both the young and the old will find the book inspiring and stimulating. I shall be glad indeed to see it in the hands of every boy and girl in schools of the Presidency.

P. N. RAMAN PILLAI,
Late Editor, *The " Madras Standard."*

---

THE GREAT EUROPEAN WAR IN VERNACULARS,
BY PANDIT O. S. GANGATHARAM PILLAI

I welcome this book as an opportune publication well calculated to remove the erroneous impressions now unfortunately prevalent among the masses regarding the course of the Great European War and the present position of the belligerent nations. From a cursory glance I have been able to give it, it appears to give an accurate account of the leading features of the European situation and the movements of the life and death struggle in which the whole continent is engaged. It is written in a clear and simple style easily intelligible to all. I trust it will have a wide circulation and produce the desired effect of disseminating correct information on such a vital subject. Dedicated to the Hon'ble Dr. Nair M. D. and introduced with a preface by the Rev. Dr. Lazarus, B.A. D.D, the book appears before the public with high credentials and is bound to become popular and be in the hands of a wide circle of readers.

*Madras* } K. RAMANUJA CHARIAR, B.A.,
*25th Aug. 1915.* } Professor of History, Pachaiyappa's College.

---

Pandit O S. Gangatharam Pillai has been giving me an idea of his book on the 'Grêat European War.' Nearly everywhere Government have realised the danger of allowing the masses to get their ideas about the great issues now being fought out—from rumours and from reports and from the half-truths that circulate in bazaars. The Pandit has done a great service by the present attempt to educate the people to a clear understanding of the war and its course. It is a book that is bound to dispel error and hazy views, and I am sure that if this is achieved, the author will feel amply rewarded. It has been a great pleasure to get an account of the book and its aims from Pandit Gangatharam Pillai himself.

(Sd,) M. A. CANDETH, B A., L L.B. (CANTAB).

Bar-at-Law, Indian Educational Service,

Additional Professor of History,

Presidency College, Madras.

---

My good friend Mr. O. S. Gangatharam Pillai is not entitled to have an opinion from me on his book; for it is bound to be euologistic, and he knows it as well as I do. But he forces me into an expression of it, and I shall not spare him. He has for twenty years or thereabouts been doing a great good to his countrymen as a Munshi in a most unobtrusive manner, by rightly interpreting their ways and thoughts to Europeans, and he himself has been imbibing, what is more, circulating among his rather numerous and varied circles of friends and acquaintances, just and proper notions of the stirling qualities of the English people And now at last he has his chance, I believe, the crowning opportunity of his long and useful career as 'Interpreter' between England and India. The civilized world is passing through a great crisis at the present moment and our own country is no exception to it. Great results are anticipated when the crisis shall have been over, and India has a peculiar task in preparing herself for such results. The one thing which at the present moment our countrymen should guard against, is to allow false and injurious notions of the great doings now taking place in Europe to get the hold of ignorant minds. This is the avowed object of Mr. Pillai in his present undertaking, and I believe, he is bound to succeed in this noble undertaking from the successful manner in which he has acquitted himself in the preparation of his book on the "Great War in Europe."

T. P. SRINIVASAN,

Additional Translator,

High Court, Madras

శ్రీ వేంకటేశాయనమః.

# పీ ఠి క.

ప్రపంచమునం దంతటను నాగరకము తలయెత్తి మహోన్నతస్థితిఁ దనరారు నీకాలమునందు, మానవులు దమలోఁ దలచూపు కలఁతలను దాము దీర్ఘాలోచనచేసి తెలిసికొనిరైనను, తమ్ముఁ దెలిసిన వాండ్రను బంచాయతీదారులుగఁ జేసికొని వారితీర్పుల ననుసరించి యైనను సవరించికొన నగునని విశ్వసింపవచ్చును. అట్లుండియు న్యాయస్థలములు దినదినాభివృద్ధి నొందుచునే యున్నవిగదా! ఇవ్విధముగానే నరేంద్రులలోఁ దలచూపు తగవు లోకభంగిఁ దీర్చుకొనుటకు మంత్రాలోచనాముఖమున సౌకర్యము లెన్నోగలవు. అట్లుండియుఁ గోట్లకొలఁది వీరభటులు రణరంగమున వీరశయన మలంకరింపఁదగిన మహాభీషణ యుద్ధ మిప్పుడు యూరోపు ఖండమునందుఁ దలచూపి ప్రబలస్థితికి వచ్చుచున్నది. వీరవార వధోపాయంబులకయిన ఘోరసాధనములు పెక్కులు పిక్కటిల్లియున్నవి. అక్కటా! కడుపెద్దశతఘ్నులును, ఆగ్నేయబాణములును (Bombs) నావికావిచ్ఛేదిబాణజాలములును (Floating Mines) శూరవరుల కనువైన ధూమశకటములును, ధూమనావలును, ఆకాశరథములును, జలాంతర్యానములును, నేలసొరంగములును నింక నెన్నియో వీరనికాయముల సమగ్రోగ్రత గాన్పించు సాధనములు గలవు.

వాణిజ్యవృద్ధికి నాగరకాతిశయములఁ బెంపు గలిగియున్న యిక్కాలమందు, ఒక నగరమునందువలెనే ప్రపంచమునం దంతటను

క్రయ విక్రయములు తుల్యములుగఁ గొనసాగుచు జనుల కెంతో నెమ్మది నెలకొనియున్నటగదా! ఈ ఘోరయుద్ధము వాణిజ్యమునకే ప్రతిస్పర్థి యయి ప్రపంచము నంతటినే భయకంపితము గావించుచున్నది.

ఈ యుద్ధమువలనఁ గలుగు నష్టకష్టములను జక్కఁగాఁ బర్యాలోచించి ప్రజానుకూలతఁ బొంచు మన శ్రీచక్రవర్తిగారును వారి మంత్రాంగమువారును దీనిని తలయెత్తనీయక యణచివేయుటకు నెంతో ప్రయత్నించిరి. ప్రపంచమంతటికిని సమాధానమే సుఖసంపత్తికిఁ గారణమని యెంతయో పాటుపడిరి. అయినను, ఆస్ట్రియా జర్మనీప్రభువుల మూర్ఖపుఁ బట్టుదలచే మన యేలికల సమాధానమున కయినపాటు ప్రయోజనకారి గాదయ్యెను. మనచక్రవర్తిగారు బెల్జియము మహారాజుగారి కొసఁగిన యభయప్రదానమునకు భంగము గల్గింపనొల్లక రణమొనరింప బద్ధకంకణులైరి. శ్రీచక్రవర్తిగారి సార్వభౌమత్వమునకు లోఁబడిన ఇండియా, కానడా, ఆస్ట్రేలియా లోనగు సామ్రాజ్యములయందలి వీరభటులు రణరంగమున శాత్రవుల నెదిరి రణవిహారము సలుప సుస్థిరులై యుండువారు.

ఈయుద్ధచారిత్రము మొదటినుండి తుదివఱకు, మహాప్రభువుల యొక్కయు దేశములయొక్కయు రణరంగప్రదేశములయొక్కయుఁ బటములతోడ నొప్పెసఁగుచుండును.

"అమర నాంగ్లేయ రాజ్ఞీ - యైన జార్జి
సార్వభౌముండు శౌర్య ప్ర - శస్తి మెఱని
విజయలక్ష్మి విశిష్టుఁడై - విశ్వమందు
వైరి నిచయంబు మర్దించి - వఱలుగాత"

# ఐరోపా మహాయుద్ధము.

## మొదటిప్రకరణము

"యతో ధర్మ స్తతో జయః"

ప్రపంచమునందలి ఖండములలో నెల్ల ధన సమృద్ధియు, శౌర్య సంపదయు, శిల్పాభివృద్ధియుఁ గలిగి వెలుఁగొందునది యైరోపా ఖండము. అందు, ప్రకృతము ఘోరసంగ్రామము ప్రారంభించి యున్నది. కొందఱు సార్వభౌము లాయుద్ధమునకు సంబంధించి యుండువారు. కోట్లకొలఁది వీరభటులా యుద్ధరంగమున శౌర్య సాహసములు దీపింప పోరు సలుపుచున్నారు. మనము, రామ రావణుల యుద్ధము, పాండవ కౌరవులయుద్ధము, ఇఁక నెన్నియో యితరయుద్ధములను చరిత్రముల మూలముగాఁ జదివి తెలిసికొని యున్నాము. రణరంగములయందు వారు చేయుచుండిన రథ గజ తురగ పదాతులను సేనావిన్యాసములను, వారు పన్నుచుండిన పద్మా ద్యనేకవిధ వ్యూహములను, వారు ప్రయోగించుచుండిన యస్త్రశస్త్రాదులను, శతఘ్నులనుసైత మిట్టివని యూహించి హృదయచక్షువుచేఁ గనుఁగొనుచున్నాము. అయినను, ఘోరతమసాధనములను బూని యత్యంతపరాక్రమము ప్రకాశింప, మూర్ధాభిషిక్తులగు సార్వభౌములు పెక్కుసైన్యములతో నొకటిగూడి చేయుచుండు నిట్టి భీషణసంగ్రామము ప్రపంచోత్పత్తికిఁ బిదప నేకాలమందును జరిగియుండలేదు. ఇట్టియుద్ధములలో నిదియే మొదటిదియగును. సర్వేశ్వరుఁ డీక

మీఁదనైనను, ఇట్టి ఘోరసంగ్రామములు జరుగనట్లు లనుగ్రహించునుగాక !

ఇమ్మహాయుద్ధము ప్రారంభించి కొంతకాలమే యగుచున్నది. ఇది యెప్పుడు ముగియునో? ఈఘోరసంగరమునందు, మన సార్వభౌములగు శ్రీ ౖమొదవజార్జి చక్రవర్తిగారును సంబంధించియున్నారు. వారీయుద్ధము నెటులైన నణఁచివేసి యూరోపుఖండమునం దంతటను నెమ్మదియు సమాధానమును నెలకొల్పవలయునని యెంతో ప్రయత్నించిరిగాని, వారియత్నములు గొనసాగకయేపోయెను. వారికి సైన్యబలమును ధనబలమును మిక్కుటముగాఁ గలవు. అట్టి మహాబలాఢ్యులయ్యును నీయుద్ధము నణఁచి లోకమంతటను సమాధానము నెలకొల్పఁదలఁచి, చేసిన ప్రయత్నములన్నియు వారి కారుణ్యమును వేయినోళ్లఁ గీర్తించుచు నెసంగుచున్నవి.

ఏలనఁగా, ఈయుద్ధమువలనఁ బెక్కుశ్రమలు లోకమునకుఁ దటస్థింపఁగలవని వారికిఁ దెలియును. యుద్ధమునందు తనకు విజయము గలుగుట యటుండ, ఇతరరాజ్యములకును, అందలి సైన్యములకును ధననాశమును జీవచ్ఛేదమును మిక్కుటముగాఁ గలుగరాదని వారియభిప్రాయము. కాఁబట్టియే, యీయుద్ధమునకుఁ గారణభూతులగువారిలో సమాధానమే నెలకొనవలయునని యెంతో ప్రయత్నపడవలసివచ్చెను. అది యసాధ్యమగుటంజేసి, తనువలనైన నీయుద్ధమున జోక్యము గలిగించుకొనక ప్రత్యేకముగానుండుట యుత్తమమని దలఁచిరి. మన చక్రవర్తిగారికి పోరునందు ఇచ్ఛలేకుండెననుటకు వారు మన వైసరాయ్‌వారికిఁ బుత్తెంచిన లేఖవలనఁ దెలియుచున్నది.

" లోకమంతయు కలహములులేక సమాధానమును నాగరకమును గలిగి వెలయుచున్నది. వానిని నాశముచేయఁ దలచి, విరో

ధులు ఇదివఱకుఁ గనినైనను విన్నమైనను నూఁడని సాహసముతో యుద్ధమునకు విజృంభించి యున్నారు. అట్లు సాహసించి ప్రతిఘటించి నిలుచు శత్రువులను హతముచేయుటకు నాపరిపాలనములోని వారం దఱును ఏకమనస్కులయి సిద్ధపడియున్నారు. మితిలేని కష్టములకుఁ బుట్టినిల్లయిన యీయుద్ధము, ఏయంశముచేతఁగాని మావలన సంభ వించినదిగాదు. ప్రారంభమునుండి సమాధానమునుగూర్చియే మేము పాటుపడుచుంటిమి. ఈకలహమువలన మారాజ్యమునకు సైత మెట్టి సంబాధమును లేదు. అట్లుండియు మామంత్రులు, ఈఘోరయుద్ధము గొనసాగమికిని దొల్లిటి సమాధానము నెలకొనుటకును జాలినంత పాటుపడిరి. మే మొక మధ్యస్థులముగా నిలిచి చేసియిచ్చిన వాగ్దత్త మునుండి తొలఁగితి మేని బెలిజియము రాజ్యము హతమయి దాని నగ రము లన్నియు నశించును. ఇంతేగాక, ప్రాన్సుదేశము నంతటినే నిర్మూలము చేయవలయునని శత్రువులు సంకల్పించుకొని యుండుటం బట్టి, మేమిట్టి తరుణమున మౌనము వహించియుండుట యుక్తము గాదు. అట్లు చేసినచో మాగౌరవమునకు హాని గలిగించుకొనుట తోడ, స్వేచ్ఛయనుదానికే ప్రపంచమున మహావిలయము గలుగు టను మేము చూచుచుండవలసివచ్చును."

ఈ కారణమును బట్టియే మన చక్రవర్తిగారు తమయంతఁ దొలఁగియుండుట యశక్యమయ్యెను. ఈయుద్ధమునకుఁ గారణ మిట్టి దనియు, ఇది ప్రారంభించినవిధ మిట్టిదనియు, ఇంతదనుక జరిగిన విషయము లివియనియు నీగ్రంథమును సాంతముగాఁ జదువుటచేఁ దెలియవచ్చును.

యుక్తములయిన యనేక కారణము లుండి ఈ యుద్ధమునఁ జేరిన కరుణాసముద్రులయిన మన సార్వభౌముల శక్తిసంపద యిట్టిదని

మెఱుఁగక యుద్ధమునకుఁ బ్రారంభించిన శాత్రవు లెటులయినను గష్టములకే గురియగుదురు. "యతో ధర్మ స్తతో జయ" యను నీతి వాక్యము జగత్ప్రసిద్ధముగదా! మన చక్రవర్తిగారును వారి ధర్మపరిపాలనమును దినదినాభివృద్ధినొంది దిగంతములవఱకును వారి కీర్తిప్రతాపములు వ్యాపించి తేజరిల్లునట్లును, ఈఘోరసంగ్రామమున వారిని విజయలక్ష్మి వరించునట్లును సర్వశక్తియుక్తుఁడగు నీశ్వరుఁ డనుగ్రహించునుగాత.

### యూరోపు ఖండము నందలి ముఖ్య రాజ్యములు.

ఈయుద్ధమునందు చేరియుండునట్టి రాజ్యములు, ఇవి యుండునట్టి ప్రదేశములు, ఇవి యొకటితోనొకటి సంబంధపడి యుండువిధము మొదలగు విషయములను, ఈచరిత్రము చదువువారు చక్కఁగాఁ దెలిసికొనవలసినది యత్యావశ్యకము. కానిచో. నీయుద్ధమునకు కారణములు, ఇదివఱకు జరిగియున్న విషయములు, ఇఁకపైఁ దటస్థింపఁగల విశేషములు లోనగునవి యెంతమాత్రము తెలిసికొనుటకు కాదు. కాఁబట్టి, ఈవిషయములకు, ననుకూలముగ ఐరోపాఖండము నందలి రాజ్యముల పటమును, యుద్ధము నడచు ప్రదేశముల పటమును, మఱియు మనకు నత్యావశ్యకముగఁ దెలిసికొనఁ దగిన ప్రదేశములయొక్క పటములును ఇందు చేర్పఁబడియున్నవి. ఇంతేకాక, ఈ మొదటి ప్రకరణమున ఐరోపాయుద్ధమునకు సంబంధించియుండు రాజ్యములయొక్క యెల్లలు, విస్తారములు, జనసంఖ్యలు, మొదలగు విషయములు, సహితము సూచింపఁబడుచున్నవి.

పంచఖండాత్మకమగు నిమ్మహాప్రపంచమున మహోన్నతిఁ దనరారునది యూరోపుఖండము. ఇందలి దనరారు రాజ్యము లెవ్వియనిన:—మహాబ్రిటను, ఫ్రాన్సు, స్పెయిను, పోర్చుగలు, హాలెండు, డెన్మార్కు, బెలిజియము, నార్వే, స్వీడను, రుషియా, జర్మనీ, ఆస్ట్రియా హంగరీ, స్విజరులండు, ఇటలీ, గ్రీసు, టర్కీ, బల్గేరియా, రుమేనియా, సెర్వియా, మాంటినీగ్రో రాజ్యములు: వీనిలో మనము దెలిసికొనవలసిన రాజ్యములును, ఈ యుగ్రసంగ్రామమునకు సంబంధించి యుండునవియును నెవ్వియన—గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు, బెలిజియము, జెర్మనీ, రుషియా, ఆస్ట్రియా హంగరీ, సెర్వియా మున్నగునవి.

## మహాబ్రిటను రాజ్యము.

ఇది, మనలను బరిపాలించుచున్న ఆంగ్లేయ రాణ్మణుల రాజ్యము, ఈ రాజ్యమునందు ఇంగ్లండు, స్కాట్లండు, ఐర్లండు అను దేశములు మూఁడు చేరియున్నవి. "దీనిని బ్రిటను ద్వీపములు" అని చెప్పుదురు. ఆంగ్లేయ ప్రభువుల మహోన్నత నాగరకమును సత్పరిపాలనమును గూర్చి మన మేమియును జెప్పవలసిన పనిలేదు. వీనిని గూర్చి మనవాండ్ర కెల్లరకును జక్కఁగాఁ దెలిసియేయున్నది. ఆంగ్లేయులు సర్వవిధముల గౌరవములను సంపదలను గలవారు. ఇమ్మహాప్రపంచమునందలి మహోన్నతదశయందున్న సార్వభౌములలో మన చక్రవర్తిగారే సకలవిషయములయందును బ్రథమగణ్యులు. ఈ భూలోకమునందు వీరి కీర్తి వ్యాపింపని ప్రదేశ మెదియు లేదు. మూర్తీకరించిన సద్గుణగణమో యన నెగడుచుందురు.

ఇమ్మహా బ్రిటనుదీవుల కుత్తర పశ్చిమంబుల నట్లాంటిక్ మహా సముద్రమును, దక్షిణమునందు ఇంగ్లీషుఛానలును, తూర్పుదెసను నార్తుసీయను నుత్తరసముద్రమును గలవు. ఈనార్తుసీ యనెడి యుత్తరసముద్రము మహాబ్రిటనుదీవులను ఐరోపాఖండమునుండి వేఱుపఱచుచున్నది. ఇంగ్లీషుఛానలు మహాబ్రిటనుదీవులకును ఫ్రాన్సు దేశమునకును నడుమ నున్నది. ఇందలి జనసంఖ్య 45,365,599.

# ఫ్రాన్సుదేశము.

"ఫ్రెంచివారు, ఆంగ్లేయుల పొరుగున నుండెడివారు. సుఖానుభవములయం దెక్కువ మక్కువగలవారు. సర్వదా సంతుష్టితోఁ గాలము గడచిపుచ్చవలయు ననుటయే వారి ముఖ్యోద్దేశము. తమ దేశమును గూర్చియును, దేశీయులను గూర్చియును గొప్పచేసి పలికికొనుటయందు వాండ్రకుఁ గల యుత్సాహ మింతింతగాదు. మిక్కిలి తొందరపాటుతో మాటలాడుదురు. సాధారణముగా మనము నాలుగుమాటలు పలుకఁగలిగిన యవకాశమున వారు వందమాటలాడుదురు ఈఫ్రాన్సుదేశమునందు ద్రాక్షలత లెచ్చటను బ్రోదిగా వర్ధిల్లి నయనోత్సవ దాయకములై తనరారుచుండును. వారీ ద్రాక్షారసమువలనఁ బెక్కువిధముల యాసవములను జేసెదరు. బుద్ధిసూక్ష్మతయందు వీరు ప్రథమగణ్యులు సంగీతము, చిత్రలేఖనము, శిల్పము లోనగు బుద్ధిసూక్ష్మతను గానఁబఱచు విద్యలయందు మేల్మి చెందినవారు శాస్త్రపాండిత్యమునను మిగుల ప్రశస్తికెక్కినవారు. వంటవండుటయందు వీరి కెక్కువ నిపుణత గలదు. ఇతరులు పనికి

గావని పాఱవైచు వస్తువులనుసైతము మిగుల రుచ్యములుగా వండు నట్టి నేర్పును వహించినవారు. ఆ దేశమునందలి యువతీమణులు వస్త్రాభరణముల నలంకరించుకొనుటయందు మిక్కిలి ప్రఖ్యాతలు. వీరిని జూచియే యైరోపాఖండములోని యితర దేశముల యువతీమణు లందఱును వస్త్రాభరణంబుల నలంకరించుకొనుటకు నేర్చికొనిరన వచ్చును. కావున నా దేశపు మోహిన్యులనే యితర దేశకాంతల నాగరకాభివృద్ధికి మార్గ ప్రదర్శికలని చెప్పనొప్పును.

పారిసు మహానగరమే ఫ్రా౯సు దేశమునకుఁ బ్రధానపట్టణము. ఇది యిమ్మహా ప్రపంచమునందలి రాష్ట్రరాజములలో రెండవదిగాఁ బరిగణింపఁబడుచున్నది. [ఈలోకమునందలి మొదట నెన్నఁదగినది మన చక్రవర్తిగారి రాజధానియగు లండనుమహానగరము] 1870 వ సంవత్సరమున జెర్మనీదేశమునకును ఫ్రా౯సుదేశమునకును గొప్ప కలహము గలిగెను ఆ పోరాటమునందు జెర్మనీదేశము జయించెను. ఆకారణమునుబట్టి ఫ్రె౯చివారు, తమ దేశమునకుఁ దూర్పునను జెర్మనీ సరిహద్దులకు దాపునను నున్న మాగాణములను రెంటిని బోఁగొట్టుకొనవలసివచ్చెను. అది యాదిచేసికొని ఫ్రె౯చివారి రాజ్యము రిపబ్లిక్కుగా మారెను. అనఁగా—ఏడుసంవత్సరముల కొకతడవ జనము గుమిగూడి, తగినవారి నొకరిని దమకుఁ బ్రభువుగాఁ నియమించుకొనెదరు. అట్లు నిర్ణయింపఁబడువారే యాదేశమునకుఁ బరిపాలకు లగుదురు. వారే రాజ్యకార్యములను లోపములేక నడుపుచుందురు. ఇప్పుడట్లు ఫ్రా౯సుదేశమును బరిపాలించునట్టి ప్రభువు 'పాయి౯ కేర్' అనువారు.

ఫ్రా౯సు దేశమున కుత్తరమునం దింగ్లీషుఛానలును, పడమట బిస్కే యఖాతమును, దక్షిణమున పైరినీసు పర్వతపంక్తియును,

తూర్పుదెసను బెలిజియమును, స్విజర్లాండు దేశములును గలవు. ఇందలి జనసంఖ్య 39,252,245.

---

# జెర్మనీ రాజ్యము.

జెర్మనీదేశము యిరోపా ఖండమునకు నడుమ నున్నది. దీని యుత్తరభాగ మొకటిదక్క దక్షిణ భాగములన్నియు దేశములతో మొందుకొనియున్నవి. 1870 వ సంవత్సరమున ఫ్రెంచివారితో వారు కలహించిన పిదపనే యీదేశ మత్యంతము సిద్ధింబాటును జెందెను. ఈరాజ్యమున నిరువదిమైదు చిన్నరాష్ట్రములును, ఫ్రెంచివారివలనఁ బొందియున్న రెండుమహారాష్ట్రములును జేరియున్నవి. ఈరాజ్యమంతయు జెర్మనీదేశమునకుఁ జక్రవర్తియగు 'కెయిసర్' అనువారికి లోఁబడి యున్నది. దీనికి నుత్తరసముద్రమునఁ బెక్కు చిన్నదీవులును, బాల్టిక్ సముద్రమున కొన్ని పెదదీవులును గలవు. ఈ దేశమునకు మధ్య భాగము దట్టములయిన పర్వతములతో నెలయుచుండును. అచటి నుండి నదులు పెక్కు లుప్పతిల్లి యీదేశమునఁ బలువైపులకుఁ బ్రవహించుచున్నవి. ఈనదులు వాణిజ్యమునకు మిగుల బ్రయోజన వంతము లగుచున్నవి. ఇవి కాలువలమూలమున నొండొంటితోఁ జేర్పఁ బడియున్నవి. ఈ కాల్వలమూలమున నే 8600 మైళ్లు దూరమునకు నావలు సంచరింపవచ్చును ఈదేశమునందలి ముఖ్యనదులు, రెయిన్, యెల్బు, వీసర్ అనునవి. కడపటఁ జెప్పిన రెండు నదులును సముద్ర మున సంగమించునవి. ఈనదులు రెండును జర్మనీదేశమునకు మిగుల ముఖ్యములయినవి. ఇవి లేకపోయిన పరదేశములతోఁ జేడి వ్యాపారము వీరికి దుర్ఘటముగా నుండును. ఈదేశమున కుత్తరదిశయందున్న

బాల్టిక్ సముద్రము ప్రతిసంవత్సరమునందును శీతమువలన గడ్డకట్టి పోవుటచే, వారియోడలు ప్రయాణము చేయుటకు వీలు గలుగక పోవును. కాబట్టి వీరు ఈసముద్రపు దరినున్న కీల్ అనుచోటినుండి యుత్తరసముద్రమున కొక కాలువను త్రవ్వియున్నారు. దానికి 'కీల్ కెనాలు' అని పేరు. దీనిమీఁదనె ప్రకృతము జెర్మనీనావలు పరదేశములకు యాత్ర చేయుచున్నవి.

ఈ దేశపు వాణిజ్యమునకు ననుకూలముగా నిందలి నదుల ముఖద్వారముల యొద్ద ముఖ్యపట్టణము లున్నవి. వెసరునదీ ముఖద్వారము నొద్ద బ్రుమెన్ (Brumen) అను పట్టణమున్నది. ఈపట్టణమునసే నేఁతపనికి కావలసియున్న ప్రత్తిమూఁటలు, పరదేశములనుండి తేఁబడినవి దిగుమతి యగుచున్నవి 'యెల్బ' నదీ ముఖద్వారమునొద్ద హాంబర్గు అనెడి పెద్ద పట్టణమున్నది ఇది వాణిజ్యమున మిగులఁ బ్రసిద్ధికెక్కినది. దీనికిఁ దూర్పున 'ఓడర్' అను మఱియొక నది బాల్టిక్ సముద్రమున సంగమించుచున్నది ఈ నది మీఁదుగా బ్రెస్లా, ఫ్రాంక్ పోర్టు అను పెద్దపట్టణములు రెండు గలవు. 'విస్టులా' అను మఱియొక నదియు బాల్టిక్ సముద్రమున సంగమించుచున్నది. దాని ముఖద్వారము నొద్ద 'డాన్జిక్' అనెడి యొక రేవు పట్టణ మున్నది

'బెర్లిన్' నగరము జెర్మనీ దేశమునకు రాజధాని. ఇది యెల్బ, ఓడర్ అను నదులకు నడుమ నుండుటచే వర్తకము మిక్కిలి యెక్కువగా జరుగుచున్నది. యూరోపు ఖండములోని గొప్ప నగరములలో నిది యొకటి ఈరాష్ట్రమున లోకప్రసిద్ధమగు నొక రాజవీథి యొకటి గలదు. 'అణ్డర్ డన్ లిణ్డన్' అని దీనికి పేరు అది రమారమి యొకమైలు నిడివి గలది. అది సాధారణముగా రాజవీథులకుఁ

గల వెడల్పుకంటెను నాలుగు మడంగు లెక్కువ వెడల్పు గలిగి వెలయుచుండును ఈ వీధియొక్క యిరు వలంకులను నిమ్మచెట్ల సాలలు గలవు. అవి ప్రోడిగాఁ బెరిగి యావీధి యంతటను గమ్మని పరిమళము వీచుచు నెసఁగుచుండును. ఈరాజాంగమును చేరిన గొప్ప యుద్యోగస్థులును, పరదేశముల రాయబారులును వసించునట్టి యున్న తములయిన భవనములును, వర్తకశాలలును, సత్రములును, నాటక శాలలును, గొప్ప శిలాశాలలును, సొనుగాఁగల గొప్ప హర్మ్య రాజము లావీధ కిరువైపుల వెలయుచున్నవి.

ఈ దేశపు చక్రవర్తిగారి నగరున్నైత మీరాజవీధి కొనను దన రారుచున్నయది. పరదేశములనుండి వచ్చునట్టి యాత్రికులు ఈ రాజవీధిని దర్శింపక వెళ్లుటలేదు.

ఈ దేశీయులు పెక్కువిధములఁ దనరారుచున్నారు. అయి నను మొత్తముగ కందలును బాటుపడుటయందు శ్రద్ధగలవారే. గృహకృత్యముల వ్యయమునందు మిగులఁ జిక్కణము గలవారు. ఫ్రెంచివారివలె సందడితోడను గలిసి సంతోషముతో సల్లాపించు స్వభావము వీరికి లేదు.

జెర్మనీదేశమున కుత్తరమున బాల్టిక్ సముద్రమును, ఉత్తర సముద్రమును; తూర్పున ఫ్రాన్సు, హాలెండు, బెల్జియము దేశ ములును ఉన్నవి ఇందలి జనసంఖ్య, 64,903.423.

## బెల్జియము.

బెల్జియము హాలెండునకును ఫ్రాన్సునకును నడుమ నున్నది. ఐరోపాఖండమునందలి చిన్న రాజ్యములలో నిది యొకటి. అయి

నను సారవంత మగుటచేత నీదేశము ప్రశస్తకెక్కినది. దట్టమయిన జనబాహుళ్యము గలదు. దీనిని 'యూరోపు రణరంగము' అని చెప్పుట వాడుక. ఏలనఁగా జెర్మనీవారును, ఫ్రాన్సువారును యుద్ధ మాడవలసి వచ్చినచో, వారు కొండలు అడవులు మొదలగు వానిని దర్శించిపోవక సులభమార్గమున వచ్చి తగిన యొకస్థలమున యుద్ధమాడుటకు బెలిజియమే వసతి ప్రదేశముగా నేర్పడియున్నది. తొల్లి ఫ్రాన్సు ప్రభువుగా నుండిన నెపోలియనును ఆంగ్లేయవీరులు జయించినదియు నీబెలిజియమునందలి వాటర్లూ ప్రదేశముననే ఏలనఁగా, అప్పుడు ఆంగ్లేయులు ప్రష్యావారితోఁ జేరియుండినందున ఇంగ్లాండునుండి యుద్ధనావలు బయలువెడలి త్వరగ ప్రష్యా సైన్యమును గలిసికొనుటకు బెలిజియమే యుక్తప్రదేశముగా నుండెను.

బ్రసెల్సు, అనునది బెలిజియమునకుఁ బ్రధాన నగరము. దీనికిఁ బదిమైళ్లు దూరమున వాటర్లూ పట్టణ మున్నది. ఇంకను, ఈ రాజ్యమునందలి ముఖ్య నగరములు, ఆంట్వెర్ప్, లీజ్, కెంటు అనునవి. కెంటు పట్టణము బెలిజియము నందలి జెర్మనీ దేశపు టెల్లకు దాపుగా నున్నది. ఇచ్చట ఫిరంగులు, తుపాకులు లోనగు యుద్ధపరికరములు మిక్కుటముగాఁ జేసెదరు.

బెలిజియమున కుత్తరదిశను హాలెండును ఉత్తరసముద్రమును, పడమటను దక్షిణమునను ఫ్రాన్సు దేశమును, తూర్పువైపున జెర్మనీ దేశమును ఉన్నవి. ఈదేశపు జనులు, మిగుల చురుకుతనము గల వారు, మతనిశ్చయమును పూనికయు ధైర్యస్థైర్యములును గల వారు. వీరి ముఖ్యవృత్తి వ్యవసాయము. ఈదేశమువారు, ఆఫ్రికా ఖండములో కాంగో యను దేశమును జేకొని దానిని బలపఱచు

చున్నారు. ఈ దేశపు రాజుగారును మన చక్రవర్తిగారును అత్యంత మిత్రులు. ఈ దేశపు జనసంఖ్య 7,451,903.

## ఆస్ట్రియా హంగరీ.

దీనియందు ఆస్ట్రియాయనియును హంగరీయనియును రెండు విభాగములు గలవు. బహుకాలములుగ నీరెండు దేశము లిరువురు రాజుల పరిపాలనమునకు లోఁబడియుండెను. 1867 వ సంవత్సరము మొదలుకొని హంగరీ దేశపు రాజుగారే ఆస్ట్రియా దేశమునకును జక్రవర్తియైరి. ఈ యుభయ దేశములలోని జనులు పెక్కువగల నొప్పుచున్నారు. వారి భాషలును జాతులును పలువిధములుగ భేదపడి యుండును. ఈ రాజ్యమున కణఁగియుండు మాగాణములు— బొహిమియా, హంగరీ, మాల్డేవియా, గలీషియా, మొరేవియా మున్నగునవి.

ఈ దేశమునకు నుత్తరమున జెర్మనీ రుషియా దేశములును; తూర్పున రుషియా రుమేనియా దేశములును, దక్షిణమునందు రుమేనియా సర్వియా టర్కీ మాంటినిగ్రో దేశములును, పడమట ఏడ్రియాటిక్ సముద్రమును ఇటలీ స్విజరులండు జెర్మనీ దేశములును నున్నవి. ఆస్ట్రియాలోని ముఖ్యపట్టణములు—వియన్నా, ఇదియే ఆస్ట్రియా దేశమునకుఁ బ్రధాననగరము. ట్రీస్టు రేవు. ఇందు మిక్కుటముగా వర్తకము జరుగుచున్నది. బూడాపెస్టు - ఇది హంగరీకి ముఖ్యపట్టణము. ఇందలి జనసంఖ్య 51,314,271.

# రుషియా దేశము.

ఇది వైశాల్యమునందు మిగులఁ బెద్దది. దీనియందు యూరోపా ఖండమున సగమును ఆశియా ఖండమున నుత్తరభాగ మంతయును జేరియున్నవి. ఈ రాజ్యముయొక్క వైశాల్యము భూగోళమునం దాఱింట నొకభాగము. ఈ గొప్ప దేశమును బరిపాలించు చక్రవర్తిగారికి 'జార్' అను బిరుదనామము గలదు. ఈ దేశమునం దన్నివిధముల ఖనిజవర్గములును ధాతువర్గములును గలవు; గాని యీదేశమువారు వానికొఱ కెక్కువ శ్రద్ధయెత్తుకొని పాటుపడుట లేదు. అట్లు, వారు వానినెత్తుటకుఁ బ్రయాసయెత్తుకొని చేసి యున్న మండలములనుండి దొరకవలసిన వస్తువులుదప్పఁ దక్కిన వస్తువులను వారు పరదేశములనుండి పొందవలసిన యావశ్యకమే యుండదు.

ఈదేశమునకు రాజధాని సెంటుపీటర్సుబర్గు. ఈనగరము 1703 వ సంవత్సరమున 'పీటర్ ది గ్రేట్' అనెడు రుషియాదేశపు నృపాలునిచే నిర్మింపఁబడెను. వారే యీదేశమును సింత విరివికిఁ దెచ్చిరి. దీనికి మున్ను దేశమునకు మాస్కో రాజధానిగా నుండెను. సెంటుపీటర్సుబర్గు బాల్టిక్ సముద్రతీరమునఁ గట్టఁబడియున్నది. ఈ పట్టణమునం దత్యద్భుతమయిన వీధి యొకటి గలదు. అది సూటిగా 3½ మైళ్ల నిడివి గలిగియున్నది. ఈవీధియొక్క యొకమొనను నిలిచి మఱియొక కొనను జూడవచ్చును. ఈ వీధి పట్టణగర్భమునం దారంభించుచున్నది. ఈ వీధిని కొంతదనుక నున్నతము లయిన భవనములును, నగరులును, దేవాలయములును, ఆవల కొంతదవ్వువఱకు వాణిజ్యశాలలును, విపణులును వెలయుచుండును. ఆవిపణులయం దందముగా వెలుపల విక్రయింపఁ దగిన వస్తువులను బ్రేలవైచి యుం


దురు. ఈ దేశపు కాపువాండ్రు పొలములతోడ విక్రయింపఁ బడుచుండిరి. అట్టి కాలములయందు వారికి నసింపఁ గొంతచోటును వచ్చుబడియందు కొంతభాగమును నొసఁగుచుండిరి. ఇప్పు డట్టిశ్రమ తొలఁగింపఁబడెను కాపులకుఁ దమ చక్రవర్తియెడల మిగుల ననురాగము గలదు. తమ రాజునకు విరుద్ధముగాఁ దమ మనస్సులయందు నైతము తలపోయరు. చూపున కిందలి జనులు మూర్ఖులవలెఁ గన్పట్టినప్పటికిని అందఱయందును విశ్వాసమును గౌరవమును గలవారు.

రుషియాకు ఉత్తరమున ఆర్కిటిక్ మహాసముద్రమును, తూర్పు దెసను పసఫిక్ మహాసముద్రమును, దక్షిణమున నల్లసముద్రము, కాస్పియన్ సముద్రము, పడమర రుమేనియా ఆస్ట్రియా హంగరీ జెర్మని బాల్టిక్ సముద్రము స్వీడన్ అనునవి సరిహద్దులుగా నెసఁగుచున్నవి. ఈదేశపు జనసంఖ్య. 116,505,500.


## సెర్వియా దేశము.

ఈరాజ్యము 1389 వ సంవత్సరము నాఁడిచేసికొని టర్కీ-రాజ్యమునకు లోఁగియుండెను. 1978 వ సంవత్సరమున ఐరోపా ఖండమునందలి పెద్దరాజ్యము లొకటిగూడి దీనికి స్వేచ్ఛ ననుగ్రహించెను. అది యాదిచేసికొని యారాజ్యాధిపతి, రాజబిరుదమును వహించెను. అప్పుడు దాని వైశాల్యము నైత మింతొక యధికమయ్యెను. ఈ దేశమున సర్వదా యొకటిగాకపోయిన నుకియొకటి యగు కలహము తలచూపుచునేయున్నది.

ఈరాజ్యమునకు రాజధాని బెల్గ్రేడ్ నగరము. ఈరాజ్యము టర్కీకి లోఁబడి యున్నంతకాలము నాగరికమునం దెంతయు వృద్ధి



ఈ ఐరోపా మహా యుద్ధమునకై మన సార్వభౌములకు 60 లక్షల రూపాయలు సమర్పించుకొని ధన్యులయిన శ్రీ హైదరాబాదు నవాబుగారు.



మైసూరు మహారాజైన సర్ శ్రీకృష్ణరాజ ఉడయార్ బహదూరు జి.సి.ఎస్.ఐ. 50 లక్ష రూపాయలు ఇచ్చిరి.

నొందలేకయుండెను. ఇప్పుడు కొంత నాగరకాభివృద్ధిని జెందియున్నది. ఈదేశీయులు మిక్కిలి యెత్తుగాను సుందరముగాను గనుపట్టుచుందురు. వారు ధరించు నుడుపులన్నియును విశేషముగా పట్టుబట్టలుగానే యుండును మఱియు నవి చూపునకు మిగుల రమణీయముగాను నుండును. వీరి యిండ్లు నాదేశమునఁ బ్రదేశమున కొక విధముగాఁ గన్పట్టుచున్నవి. ఇప్పుడిప్పుడు వీరు విద్యావిషయమునం దెక్కువ శ్రద్ధ వహించియున్నారు. పట్టణములయందు వలెనే గ్రామములయందును బాఠశాలలను మిక్కుటముగా స్థాపించుచున్నారు. వీండ్రు మిగుల బలాఢ్యులు. అత్యంత శీఘ్రకాలముననే వీరు మిగుల ధనాఢ్యులయి సుఖించునంతటి స్థితియందున్నారు.

ఈదేశమున కుత్తరమునందును పడమరయందును ఆస్ట్రియా హంగరీ యున్నది. దక్షిణమునందు టర్కియును, తూర్పున బల్గేరియా రుమేనియాలును ఉన్నవి.

---

## రెండవ ప్రకరణము.

### కలహమునకుఁ గారణము.

యూరోపా ఖండమునందుఁ బెక్కురాజ్యము లుండినను, అందు గొప్పవిగాఁ బరిగణింపఁబడునవి యైదు రాజ్యములే. అవి యేవి యనఁగా—గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు, రుష్యా, జెర్మనీ, ఆస్ట్రియాహంగరీ. మఱియును గ్రమముగా, మనకుఁ జక్రవర్తులగు నైదవ జార్జి సార్వభౌములును, పాయిన్కేర్ ప్రభువుగారును, జారుగారును, కెయిసర్ విల్లియంగారును, ఫ్రాన్సిస్ జోసఫ్‌గారును నా యైదు రాజ్యములకు నధిపతులుగా నుండువారు. ఇతర రాజులకంటె నీ

యేవురు సార్వభౌములే నెక్కువ సంపదయు నధిక సేనాబలమును విస్తార భూమియుఁ గలిగి వెలయుచున్నారు. కాఁబట్టి వీరు చిన్న రాజ్యములలోఁ దలచూపు కలహములకు మధ్యస్థులుగా నిలిచి కలహములను బోఁగొట్టి నెమ్మది గలిగించుచుండుట వాడుక. ఇంతేగాక ఈ చిన్న రాజ్యముల స్వేచ్ఛ చెడకుండునట్లును, వాని కెట్టి నష్టముగాని కలుగకుండునట్లును రక్షించుటకు నైదుగురు గొప్ప రాజ్యములవారును వాగ్దత్తము చేసియున్నారు.

అట్టి చిన్న రాజ్యములలో బెలిజియ మనునదియు నొకటి. ప్రకృత మీ ప్రదేశమునందే ఘోర యుద్ధములు జరుగుచున్నవి. ఇప్పుడు జెర్మనీవారు బెలిజియమునకుఁ జేసియిచ్చిన వాగ్దత్తమును నిరాకరించుటయే ఆంగ్లేయ ప్రభువులీ యుద్ధమునఁ జేరుటకు ముఖ్య కారణమగును.

పైని జెప్పిన గొప్ప రాజ్యములు బెలిజియమును బోలిన చిన్న రాజ్యముల స్వేచ్ఛను గాపాడుచు వచ్చుటచేత నా గొప్ప రాజ్యములకు సైత మనుకూలములు గలవు. అవేవనఁగా, గొప్ప రాజ్యముల పొలిమేరలయొద్ద నీ చిన్న సంస్థానము లుండుటచేత నవి యొండొంటికంటె నెక్కువ బలమును సేకరించుకొనుటకు వీలు లేకుండెను. అట్లు కలహతాపములు లేక సమాధానము గలిగియుండు నిమిత్తము, ఈ గొప్ప రాజ్యములు సైతము పరస్పరము కట్టుబడి తమ బలమును నభివృద్ధి పఱచుకొనుట లేదు, అనియును, ఇరుగు పొరుగుల నున్న చిన్న రాజ్యములను దామాక్రమించుకొనుట లేదనియును నొడంబడికలు గావించుకొని యున్నవి. అట్లు మెలఁగక యీ యైదు సామ్రాజ్యములలో నేదిగాని, ప్రకృతము జెర్మనీ సామ్రాజ్యము బెలిజియముపై దాడిపెట్టినట్లుగా చిన్న సంస్థానములపై దండయాత్ర వెడలు

టకుఁ బ్రయత్నించినచో వెంటనే తక్కిన నలువురు సార్వభౌములును నొకటిగూడి, అట్లు విజృంభించిన సార్వభౌముని బలమును క్షీణింపఁ జేయ సమకట్టుదురు. దీనికే 'బాలన్స్ ఆఫ్ పవర్' (Balance of Power) అని పేరు. దానివలన నీ యైదు సామ్రాజ్యములయొక్క బలము పూర్వ మున్న దానికంటె నెక్కుడుగాక యొకనిమేరకు లోఁబడి యుండును.

బెల్జియమును బోలినదే సెర్వియా యను చిన్న రాజ్యమును. అది, ఆస్ట్రియాకును రుష్యా సామ్రాజ్యమునకును మధ్య నున్నది. పైని జెప్పిన వారిప్పున నైదు గొప్ప రాజ్యములయొక్క సాహాయ్యమున 1878 వ సంవత్సరమునం దది స్వేచ్ఛను వహించెను. ఈ సంస్థానాధిపతి పేరు 'పీటరు' ఇప్పుడు జరుగుచున్న యుద్ధము ప్రారంభించినది యీ సంస్థానముననే, ఎట్లనఁగా—1914 వ సంవత్సరము జూలై నెల 6 వ తేదిని, ఆస్ట్రియా హంగరీ సార్వభౌములకు సోదర పుత్రుఁడును, వారి కనంతరము చక్రవర్తి కాఁదగినవారును నగు ఫ్రాన్సిస్ ఫెర్డినేండుగారు తమ రాణిగారితోడ సెరజీవ్రో నగరమునఁ బోవుచుండిరి. ఈ సెరజీవో యనునది, సెర్వియా సంస్థానము పొలిమేరయొద్ద, ఆస్ట్రియాదేశ పరిపాలనమునకు లోఁబడిన బాస్నియా మాగాణమునం దున్న యొక నగరము. ఈ నగరమునందు బండిమీఁదుగాఁ బైని జెప్పిన ఆస్ట్రియా యువప్రభువు భార్యతోడ పోవుచున్నప్పుడు, ఆరాజ దంపతులపై నెవరో దుర్జనులు, ఆగ్నేయబాణమును (Bomb) వైచిరి. దానివలన వారిరువురును మరణ గాయములు తగిలి కాలగతి నొందిరి.

ఆస్ట్రియా రాజ్యాంగము వారీ హత్యకుఁ గారణమును గనుగొనఁ బ్రయత్నించిరి. వారికి శక్యము గాకపోయెను. అయినను, ఇట్టి ఘోరకృత్యమునకు సాహసించినవారు సెర్వియనులని భావించిరి;

మఱియును, సెర్వియా సంస్థానపుఁ బ్రేరణచేతనే యీ హత్యలు నిర్వహింపఁబడినవి యనియుఁ దీర్మానించుకొనిరి. కాఁబట్టి, ఈకృత్యమునకుఁ గారణభూతులు సెర్వియా రాజ్యాంగమువారు అని సిద్ధాంతపఱచికొనిరి. పిదప, ఆస్ట్రియా దేశపు రాజు, తన మంత్రివర్గములతోఁ గలిసి "మన మిప్పు డెట్లు సెర్వియా సంస్థానమువారిని దండించుట?" అని కార్యాలోచన చేసెను తదనంతర మీవిషయమును ఆస్ట్రియా రాజాంగసభకుఁ దెచ్చి యాలోచించునప్పుడు "మనము కోరునట్టి కొన్ని నిబంధనలకు సెర్వియా సంస్థానము లోఁబడవలయును" అను పరిణామమేర్పడెను. ఆ సభయందలి సభ్యులందఱా పద్ధతియే న్యాయమయినదని యొప్పుకొనిరి. వెంటనే, సెర్వియా సంస్థానమునకు, ఆ నిబంధనలను వ్రాసి యొక శ్రీముఖమును బంపిరి అందలి నిబంధన లెవ్వియనఁగా:—

1. ఆస్ట్రియా దేశమును గూర్చి యసూయఁ గొనియు నిందించియు వ్రాయునట్టి వర్తమాన పత్రికలు లోనగువాని ప్రచురమును బొత్తిగ నణఁచివేయవలయును

2. ఆస్ట్రియాపై విరోధము వ్యాపింపఁ జేయుట కేర్పడియుండునట్టి 'నరోడ్నాఓడ్బ్రన' అను సంఘమును, ఇంకను దానిని బోలిన యితర సంఘములను నణఁచివేయవలెను.

3. సెర్వియాలోని పాఠశాలలయందు, ఆస్ట్రియాకు విరుద్ధములయిన పాఠములను నేర్పుటను మాన్పవలయును.

4. ఆస్ట్రియా దొరతనమువారు తమకు విరుద్ధమగు నుద్దేశములను గలవారని సూచించునట్టి సెర్వియా దేశపు ఉద్యోగస్థులను వాండ్ర యుద్యోగములనుండి తొలఁగింపవలెను.

5. సర్వియాలో ఆస్ట్రియాకు విరోధముగా జరుగునట్టి ప్రయత్నములను అణచివేయుటకై ఆస్ట్రియా పంపునట్టి యుద్యోగస్థుల యొక్క సహాయమును పొందవలయును.

6. సెరజీవ్రో నగరమున జరిగిన రాజ దంపతుల హత్యకు తోడుపడిన సెర్వియా కాపురస్థులను విచారింపవలయును. అట్లు విచారించుకాలమున ఆస్ట్రియా పంపునట్టి యుద్యోగస్థుల తోడ్పాటును సైతము వహింపవలయును.

7. సెరజీవో నగరమున జరిగిన విచారణయందు, ఈ హత్యకు సంబంధించినవారుగా సందేహింపఁబడునట్టి 'మేజర్ వాయిజా' యనువారిని సెర్వియా రాజ్యాంగపు ఉద్యోగస్థులైన 'మిలనా చిక్నావిక్' అనువారిని వెంటనే చెఱపట్టవలయును.

8. రెండు దేశములకును మధ్యనున్న పొలిమేర మార్గముగా దొంగతనముగా జరుగునట్టి, ఆయుధములు, బాంబులు మొదలగువాని రాకపోకల కచటనున్న సెర్వియా యధికారులు, అనుకూలులుగాక యాటంకపెట్టవలయును; ఆ పొలిమేరలయొద్ద నున్న అచ్చుపాట్సు, లాస్నిగ అను ప్రదేశములయందు ఉండునట్టి యుద్యోగస్థులలో సెరజీవ్రో హత్యకుఁ గారణభూతులగువారికిఁ దోడుపడిన కొందఱను దండింపవలయును.

9. సెర్వియా రాజాంగపు గొప్ప యుద్యోగస్థులు, హత్యకుఁ బిదప జరిగిన సంభాషణయందు ఆస్ట్రియాపై విరోధము పాటించి మాటలాడిన యన్యాయవార్తలకునై తగిన కారణముల నిరూపింపవలయును.

10. పైని చెప్పిన నిబంధనలను చేసి ముగించునట్లు తామసము చేయక బదులు తెలుపవలయును.

ఈ నిబంధనలను జదువంగానే సెర్వియా దొరతనమువారికిఁ జేయఁ దగినది యిదియని స్ఫురించలేదు. వెంటనే సెర్వియా రాజుగారు, తమ మంత్రివర్గముతోఁ గలిసి కార్యాలోచనము చేయునప్పుడు. ఆస్ట్రియా దొరతనమువారు మన రాజ్యాంగమే యీ హత్యకుఁ గారణమని దురభిప్రాయమును బొందియున్నారు. అయినను యెవ్విధము చేతఁగాని మన రాజ్యము కారణముగాదు. ఈ ఘోర కృత్యమున కొడిగట్టిన 'ప్రిన్సిప్' అను యువపురుషుఁడు, జాతియందు సెర్వియాగా నుండి నప్పటికిని వాఁడు, ఆస్ట్రియా ప్రజలను సంబంధించినవాఁడే. ఇప్పుడు ఆస్ట్రియా రాజాంగమువారు, కోరునట్టి నిబంధన లన్నిటికిని సెర్వియా దొరతనమువారు లోఁబడినచో యీ హత్యకుఁ గారణభూతులు తామే యనుటను స్థాపించుకొనవలసివచ్చునుగదా! కాఁబట్టి, అది మన రాజాంగమునకును మన రాజుగారికిని ఎవ్విధమయిన యవమానమును గాని గలిగింపని నిబంధనకు మేము లోఁబడుదుము. ఇంతేగాక, ఆస్ట్రియా రాజ్యాంగమువారు, సెర్వియా రాజ్యమునందలి యుద్యోగస్థుల నెవ్వరిని ఉద్యోగమునుండి తొలఁగింప వలయు ననుటకుఁ గారణము లేవియుఁ గనరాకున్నవి. కాఁబట్టి, ఆస్ట్రియా దొరతనమువారు వారిని ఉద్యోగములనుండి తొలఁగించుటకుఁ గారణము చెప్పినచో న్యాయముగాఁ గన్పట్టునేని వారి నట్లు ఉద్యోగములనుండి తొలఁగించెదము. అని సభ్యులయినవారు నుడివిరి. వారి సునిశ్చితానుసారమే ఆస్ట్రియా దొరతనము వారికిని బదులు శ్రీముఖము బంపుటయైనది.

అనంతరము ఆస్ట్రియా రాజ్యాంగమువారు, సెర్వియా సంస్థానమువారి శ్రీముఖమును గొంచెమయిన నాదరింపలేదు. "సెర్వియా

సంస్థానమువారు మా నిబంధనల కన్నిటికిని లోఁబడి తీరవలయును; అట్లు చేయలేని యుద్ధమున కభిముఖులు కావలసినవారే; అను మూర్ఖపుఁ బట్టును బట్టిరి; ఆ కారణమునుబట్టి 1914 వ సంవత్సరము జూలాయినెల 24 వ తేది సాయంకాలము 6 గంటలలోపల సెర్వియా సంస్థానపువారు మా నిబంధనలకు లోఁబడినదియు లోఁబడక పోవు నదియు దెలుపవలయును, అనియును; తప్పిపోయినయెడల యుద్ధము నకు మేము సిద్ధముగా నున్నామనియును ఆస్ట్రియా దొరతనమువారు దెలిపిరి. మఱియును, సెర్వియా రాజ్యమునకు ప్రధాన నగరమయిన బెల్గ్రేడు పట్టణమునందున్న ఆస్ట్రియాదేశపు రాయబారిని దమ దేశ మునకు వచ్చి చేరునట్లు వారికిని ఒక యుత్తరమును బంపిరి. యుద్ధ మునకు సిద్ధపడుటకై తమ సైన్యముల నన్నిటి నొక ప్రదేశమున గుమి కూర్చిరి. గుండు మందు లోనగు పరికరముల నన్నిటిని సేకరించు కొని యుద్ధసన్నాహులైరి.

ఆస్ట్రియాయును సెర్వియాయును ఇట్టి స్థితియం దుండుటను ఇతర దేశముల రాయబారులు దమతమ రాజులకుఁ దెలిపిరి. అనఁగా— బ్రిటిషు రాయబారి తమ యధిపతులగు శ్రీ యైదవ జార్జి సార్వభౌము లకుఁ దెలిపెను. రుష్యా రాయబారి జారు గారికిఁ దెలిపెను. జెర్మనీరాయబారి కెయిసరువారికిఁ దెలిపెను. ఫ్రాన్సు రాయబారి తమ ప్రభువగు పాయింకేరు గారికిఁ దెలిపెను. ఈ విషయము దెలిసికొనినపిదప సార్వభౌము లందఱును, ఆస్ట్రియాకును సెర్వియా కును దటస్థించి యుండునట్టి కలఁతయును తన్మూలమునఁ గలుగఁ బోవు యుద్ధమును దొలఁగించి సమాధానము గల్గింపఁ బ్రయత్నిం చిరి. అట్లు చేయుటకు బద్ధకంకణులయినవారిలో ప్రథమగణ్యులు

మన కరుణానిధులగు జార్జి సార్వభౌములయొక్క పార్లమెంటు మహా సభికులే.

రుష్యా దొరతనమువారును నీ రెండు రాజాంగములవారికి సమాధానము సమకూర్చు నిమిత్త మెంతో పాటుపడిరి. సెర్వియా వారికిని జాలినన్ని న్యాయములను బలికి గౌరవమునకు హాని రానట్లు తా మెంతవఱకు ఆస్ట్రియావారి నిబంధనలకు లోఁబడవచ్చునో యన్ని నిబంధనలకును లోఁబడునట్లు చెప్పి యట్లు మెలఁగఁజేసిరి. ఆస్ట్రియాకును జెర్మనీకిని ఒకవిధమయిన సంబంధము గలదు. కాఁబట్టి రుష్యా చక్రవర్తిగారు జెర్మనీ దేశాధిపతికి వ్రాసి, ఆస్ట్రియా రాజాంగము వారితోఁ గలిసి మాటలాడి సమాధానపఱచునట్లుగాఁ నడిగికొనిరి. జెర్మనీరాజుగారును అట్లు చేసెదమని వాగ్దత్త మొసఁగిరి.

ఆస్ట్రియా సెర్వియాకుఁ బంపిన శ్రీముఖమునందు, జూలాయి నెల 24 వ తేది శనివారము సాయమాహ్నము 6 గంటలకు లోపల బదులు తెలుపవలయునని వ్రాయఁబడి యుండుట సరికాదనియును, ఇట్టి యత్యల్పకాలమునఁ దాము మంత్రాలోచన చేసిపంపుటకు సాధ్యము కాదనియును, కాఁబట్టి, ఆస్ట్రియా కొంత యెక్కువకాల మోర్చికొని యుండి గొప్ప సామ్రాజ్యాధిపతులతోఁ గలిసి యాలోచించి, వారి మధ్యస్థమువలన మనలోని కలఁతలను బోకార్చికొన వచ్చుననియును సెర్వియా రాజ్యాంగము ఆస్ట్రియాకు బదులు పంపెను. అప్పుడే రుష్యాకును ఒక శ్రీముఖము పంపెను. రుష్యాయును సెర్వియా ప్రార్థించుకొన్న మేరకు నీ యిరువురను సమాధాన పఱచుటకునై ముందజ వెట్టెను. అయినను మిక్కిలి యవసరపాటుతో ఆస్ట్రియా సెర్వియాతో యుద్ధమాడుటకుఁ బ్రారంభించెను. బెల్గ్రేడు నుండి ఆస్ట్రియా రాయబారియు బయలువెడలి స్వదేశమునకుఁ బోయి



ఫీల్డు మార్షల్ సర్ జాన్ ఫ్రెంచిగారు.
పుట. 60.



బెలిజియము మహా
రాజుగారగు ఆల్బర్టుగారు. పుట. 12.



సెర్వియా దేశము మహారాజగు పీటరుగారు. పుట. 20.

చేరెను. యుద్ధమునకు వలయు పనులన్నియు మిక్కిలి తొందరగా జరిగినవి.

ఇట్లుండునప్పుడే రుష్యాదేశమున, దొరతనమువారు, మంత్రాలోచన సభ కూడి చాలసేపు ఆలోచించిరి. తక్కిన సార్వభౌములు చేరి కార్యాలోచనము చేసి సమాధానము చేయు పర్యంతము ఆస్ట్రియా యవకాశ మొసంగవలయు ననియును, అట్లు చేయక వదలినచో, సెర్వియాదేశము యొక్క స్వేచ్ఛను రక్షించు నిమిత్తము, ఈ తరుణమునం జేవదలక దానికిం దోడుపడుటకు రుష్యా రావలసినది యత్యావశ్యకమనియును రుష్యా దొరతనమువారు ఆస్ట్రియాకుం దెలిపిరి. అట్లే ఫ్రాన్సు, రాజ్యాంగమువారు సైతము "ఈవిషయమునందు సార్వభౌములు మధ్యస్థము చేయుటకుం దగినంత యవకాశ మొసంగవలయును" అని ఆస్ట్రియా దొరతనమువారికిం దెలిపిరి. అయినను, ఆస్ట్రియా దొరతనమువారు జూలాయినెల 24 వ తేది శనివారము సాయంకాలము 6 గంటలకు లోపల బదులు పంపియో తీరవలెనని యును, అంతకుం బైగా నొక నిమిషమైన నవకాశ మొసంగ బడదని యును ఖండితముగా వారికి బదులు తెలిపెను. ఆస్ట్రియా రాజ్యమునకుం బ్రధాన పట్టణమైన వియన్నా నగరమునందున్న రుష్యాదేశపు రాయబారి, ఆస్ట్రియా రాజ్యమునందలి యుత్తరదేశ విషయములను గమనించు మంత్రిగారిని జూచి "సెర్వియా సంస్థానము ఆలోచించి తగిన బదులు పలుకుటకు అవకాశ మొసంగలేదు. కాంబట్టి అంతకుం బట్టునంతటి యవకాశము మీ రియ్యవలయును" అని మందలించిరి. అందులకు, ఆస్ట్రియాదేశపు మంత్రి "అది యసాధ్యమగుకార్యము" అని బదులు నుడివిరి. ఇంతలో ఆస్ట్రియా దొరతనమువారు, తమ రిసర్వు సిపాయీల నందఱను ఇంకను 24 గంటలకులోపల తమ

పటాలములలోఁ జేరిపోవలయు నని కట్టడ విధించిరి. అట్లే సేనలు ఒకటిగూడినవి. యుద్ధ నావలును ఒక్కస్థలమునందే 22 నిలుచునవి యయ్యెను.

ఈ సంగతుల నన్నిటిని బూర్తిగఁ దెలిసికొన్న రుష్యా దొర తనమువారును దమ సైన్యముల గుమిగూర్చిరి. ఏలనఁగా రుష్య నులును, సెర్వియనులును "స్లావ్" అను నొక తెగ జాతినే చేరినవారు. ఇంతేగాక రుష్యావారు, సెర్వియనులయెడ మిగులఁ బ్రేమయు నభి మానమును గలవారు. కాఁబట్టి వారికిఁ దోడుపడుటకు సిద్ధముగానే యుండిరి. ఇంతకుముస్సు 1878 వ సంవత్సరమునందు ఆస్ట్రియా దొరతనమువారు సెర్వియాదేశముపై దాడివెడలుటకు బ్రయత్నించు చుండినప్పుడు, దాని నాటంకపఱచుట కప్పుడును రుష్యా దొర తనమువారు అడ్డుపడిరి. ఈ కలహమునందే సెర్వియా దేశమునకు సార్వభౌముల సహాయము లభించుటకును స్వేచ్ఛను జెందుటకును హేతువులు గలిగెను. పిదప రుష్యాకును టర్కీ దేశములయందు రుష్యా దొరతనమువారికి తోడుపడి టర్కీతో పోరాడిన రాజ్య ములలో సెర్వియాయు నొక్కటి యగును. ఇంతేగాదు; ఆస్ట్రి యా సెర్వియాతోఁ బోరాడ సమకట్టనేని ఆస్ట్రియా సెర్వియాయను చిన్న సంస్థానమును జయించి తన స్వాధీనమునకుఁ దెచ్చుకొనును. దానివలన రుష్యా సామ్రాజ్యమునకు విరోధముగా ఆస్ట్రియా యొక్క బలము అధికమైపోవును. 'సమానబలము' (Balance of Power) నకు భంగము గలుగును. ఇట్టి కారణములను పెక్కిం టిని బర్యాలోచించియే, రుష్యా దేశము సెర్వియాతోఁ గూడి పోరాడుటకు సిద్ధపడియుండినది. గ్రేటుబ్రిటనుసైతము తనకు సాధ్యమగునంతవఱకు నీ రెండు రాజ్యములలోఁ గలుగనున్న కలహ

మును దొలఁగించి సమాధానము నెలకొల్పవలయునని యెంతయో ప్రయత్నించెను. ఎంతపాటు పడినప్పటికిని తుదకు నిష్ప్రయోజన మయ్యెను.

ఈ సామ్రాజ్యముయొక్క సంగతు లిట్లుండఁగా, జెర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ అను నీ మూఁడు దేశములును, పెక్కు సంవత్సరములకుఁ బూర్వమే యొకరీతి యొడంబడికకు లోఁబడి యుండెను. ఆ యొడంబడిక ప్రకారము, యుద్ధ కాలములయం దీమూఁడు దేశము లొండొంటితోఁ గూడి శత్రువులతోఁ బోరునట్టి యేర్పాటు గలదు. ఆ యేర్పాటును కారణము చేసికొని జెర్మనీ దేశము, ఆస్ట్రియాకు తోడ్పడుటకై ముం దజ్జవెట్టెను. ఇంతేకాక రుష్యా జెర్మనీకిఁ బ్రక్కన నున్నందున రుష్యా ఆస్ట్రియాపై దండయాత్ర వెడలు నప్పుడు దాను ఊరకుండుట తనకే యపాయము గలిగించుననియని యది భావించెను. ఆస్ట్రియా త్వరపడి సెర్వియామీఁద పడి పోరు సలుపుటకు సైన్యమును సేకరింపఁగానే, రుష్యా యును జాగరూకత వహించి సైన్య మొకటిచేర్ప నారంభించెను. అట్లుండియును సమాధానమునకు వలసిన ప్రయత్నములను మిగుల జాగ్రత్తతోఁ జేయుచునే వచ్చెను. రుష్యావలెనే జెర్మనీయును సేనలను సేకరించుచు వచ్చెను. ప్రకృతము మన బ్రిటిషు పార్లమెంటు మహాసభవారి యభిప్రాయము దెలుపు పత్రికలవలనఁ దెలియవచ్చుట యేమనఁగా, మొదటినుండియు జెర్మనీదేశము యుద్ధమునే కోరియుండెననుటయును, దానివలన ఆస్ట్రియాకును సెర్వియాకును సమాధానము గలిగించుట కనువైన సాధనములను వెదుక లేదనుటయునే.

ఎట్లనఁగా—ఆగస్టునెల మొదటితేదని, అన్యదేశవిషయమును గమనించునట్టి బ్రిటిషు మంత్రియగు సర్ ఎడ్వర్డు గ్రే గారికి వియన్నా

లో నుండిన జెర్మని రాయబారులు, మొదటినుండియే యీయుద్ధమును వారు కోరియుండినట్లును, అదియే వారి ముఖ్యోద్దేశమనియును వ్రాసియుండిరి. కావుననే జెర్మనీ వారీ యుద్ధమును నింత ప్రబలస్థితికిఁ దీసికొని వచ్చిరి యని దెలియవలసియున్నది. ఇంతేగాక సర్ ఎడ్వర్డు గ్రేగారు, బ్రిటిషు రాయబారుల మూలమున, నాలుగు సామ్రాజ్యములవారును జేరి, ఆస్ట్రియా సెర్వియాలకు మధ్యస్థము చేసి సమాధానము నెలకొల్పవలయునను నుద్దేశమును పలు సంస్థానములకును దెలిపియుండిరి. అందులకు నాసంస్థానములవారును సంతోషించి యట్లు చేయుదమనిరి. అప్పుడు జెర్మనీమాత్రము కలహము తటస్థించినచో మనము ఆస్ట్రియాకే తోడ్పడవలయును; అని తన యభిప్రాయమును దెలిపెను.

అందులకు సర్ ఎడ్వర్డు గ్రేగారు, ఆస్ట్రియా కోరునట్టి నిబంధనలకు ఎంతవఱకు సెర్వియా లోఁబడవలయునని అది, న్యాయముగా నిరీక్షింపఁదగునో యంతకెక్కువగానే సెర్వియా లోఁబడుచున్నది. రుష్యా వహించిన ప్రయత్నముచేతనే యింతదనుక నెఱవేరియున్నది. కాఁబట్టి, అట్లు; అణఁగియుండునట్టి గుణము ఇప్పుడు ఆస్ట్రియా వహింపకున్నది. కాఁబట్టి, మీరెట్లయినను ఆస్ట్రియా సమాధానపడునట్లు చేయవలయును." అని జెర్మని దొరతనమువారికిఁ దెలిపిరి. అంగులకు వారేమియు బదులు పలుకలేదు. మరల జూలయి నెల 27 వ తేదిని, సర్ ఎడ్వర్డు గ్రేగారు, ఇట్లు, ఆస్ట్రియా కలహమును గలిగించుటచేత, సెబ్బరలు పెక్కులు గలుగుననియును, బ్రిటిషు దొరతనమువారు తత్కాలమున నొకటిచేరియున్న తమ యుద్ధనావలను విభజింపఁ గోర్కె లేనివారుగా నున్నారనియును సూచించిరి. అప్పుడుకూడ జెర్మనీదేశమువారు సమాధానపఱచుటకై ముందుకు

రాసైరి. అవ్విధముగానే జూలయి నెల 29 వ తేదిని రుష్యాదేశపు రాయబారి వ్రాసిన వ్రాతవలనను దెలియవచుచున్నది.

అదేమనఁగా, రుష్యాయును ఆస్ట్రియాయును ఒకటి కొకటి సమాధానము చేసికొనుటకుఁ గాకపోయినను బ్రిటిషువారుగాని యితర రాజాంగమువారు గాని మధ్యస్థులుగా నిలిచి యీ కలహమును పోకార్చి, సమాధానము చేయుటకు వచ్చినను దానికి సైతము మా రాజాంగము సమ్మతించుచున్నది. నిన్నటిదినము, ఆస్ట్రియా హంగరీలోని వియన్నా నగరమునందున్న మా రాయబారిగుండా, "ఇప్పుడు తటస్థించియున్న యీకలహము ప్రారంభమయినయెడల నిరెండు రాజ్యములలోనే కలహము కొనసాగునని చెప్పుటకుఁ గాదు" అనియును, 1909 వ సంవత్సరమునందు నడచిన యుద్ధమునందు వేడుకారకయుండి నట్లు ఇప్పుడుండుటకు సాధ్యముగాదు" అనియును, "అయినను, ఈ గొప్ప సామ్రాజ్యములో గలుగనున్న కలహమును దొలఁగించుటకుఁ బ్రయత్నములు చేయుచుండఁగా జెర్మనీ దేశమువారు ఆస్ట్రియాను సమాధానపఱచు నిమిత్తము ముందుకు వచ్చినవారు గారనియును వ్రాసియుండిరి. దీనివలన, జెర్మనీవారే యుద్ధమును మాన్పి, సమాధానము స్థాపించుటకుఁ బ్రయత్నించిరని యూహించుటకు నెంత మాత్రము సందర్భము లేదు. అయినను వారు నెవ్వేలు తలంపులఁ గలిగియుండిరి. అవే వనఁగా—జెర్మనీకి రాజధానియైన బెర్లినులో నున్న ఆస్ట్రియా రాయబారి, బ్రిటిషు రాయబారిగారితో, ఆస్ట్రియాకును సెర్వియాకును గలుగునట్టి కలహముచేత నితర సామ్రాజ్యములకుఁ గలహము గలుగుటకు సందర్భము లేదు. ఏలనఁగా, రుష్యాదేశమునకుఁ గలహింప నిచ్చలేదు. అది యుద్ధమాడునంతటి స్థితియందును లేదు" అని నుడివెను. అతని యిట్టి యభిప్రాయమును

విన్న బ్రిటిషు రాయబారి, పార్లమెంటువారికిఁ దాను పంపిన జాబునందు జెర్మనీ దొరతనమువారును తదితరులును ఇవ్విధముగానే తలఁచి యున్నారని తెలిపిరి.

జెర్మనీ దేశము నమ్మియుండునట్లు ఆస్ట్రియాయును, రుష్యా సామ్రాజ్య మీ యుద్ధమునకు సంబంధింపదని తలఁచి, ఎట్లయినను సెర్వియాతోఁ గలహించియే తీర వలయునని దృఢ పఱచుకొనెనఁట. కాఁబట్టి, ఆస్ట్రియా దొరతనమువారు, సెర్వియాను జక్కఁగా దండింప వలయు ననియును, అందులకై యుద్ధము చేసి తీరవలయు ననియును, చెప్పుచున్నారని జెర్మనీ రాజ్యాంగమంత్రి బెర్లిన్ నగరమునం దుండునట్టి బ్రిటిషు రాయబారితోఁ జెప్పి, "ఆస్ట్రియా కోరునట్టి నిబంధనలు సెర్వియా నిర్వహింపఁగానివియే" అని తమ యభిప్రాయమును తుదకుఁ దెలిపినారఁట. జెర్మనీదేశము, ఆస్ట్రియాతో మిక్కిలి మైత్రిగలిగి యుండి నప్పటికిని, అది కోరునట్టి నిబంధనలు మిగుల న్యాయవిరుద్ధములయినవి యని జెర్మనీమంత్రియే చెప్పియుండుటచే, ఆస్ట్రియా దేశపు దురభిప్రాయ మిట్టిదని చెప్పకయే స్ఫురింపఁగలదు. అదేమనఁగా— "మనము కోరునట్టి నిబంధనలకు సెర్వియా లోఁబడదు. లోఁబడక పోయిన యుద్ధమునకు వచ్చెద మని చెప్పుదము. అందులకు సెర్వియాయును సమ్మతింపఁగలదు. పిదప మనము దానితోఁ గలహించి యోడఁగొట్టవచ్చును" అని ఆస్ట్రియా యుద్దేశించినట్లు యూహింప వలసి యున్నది.

ఈసంగతిని దెలిసి, రోము దేశమునందున్న బ్రిటిషు రాయబారియును, "ఆస్ట్రియాహంగరీ యెట్టి కారణమును లేక సెర్వియాకుఁ "గొన్ని నిబంధనలకు లోఁబడవలయు" నని వ్రాసిన శ్రీముఖముచేతఁ గలిగిన కలఁత కొంచెమయినను దగ్గినట్లు తోఁచలేదు.

ఇంకను నెక్కువయగుచునే వచ్చుచున్నది. సెర్వియాకు సంబంధించిన, సలోనికా రైల్వే మున్నగువానిని ఆస్ట్రియా స్వాధీనపఱచుకొనుటకు నాలోచించుచుండునట్లు దెలియవచుచున్నది." అని సర్ ఎడ్వర్డు గ్రేగారికి వ్రాసిరి. ఈకారణముచేత ఆస్ట్రియా రాజ్యము కావలయుననియే యీకలహామును గలిగించెనని తెలియవచ్చుచున్నది.

పైని జెప్పినట్లు, ఆస్ట్రియా దేశమునకుఁ బ్రధాన నగరమయిన వియన్నా పట్టణమునందుండు బ్రిటిషు రాయబారి సర్ ఎడ్వర్డు గ్రే గారి కొక యుత్తరము వ్రాసియుండిరి. అందు తాను సార్వభౌములందఱియొక్క రాయబారులతోడను మాటలాడినట్లును, వారు ఆస్ట్రియా హంగరీ దొరతనమువారడిగిన నిబంధనలు, ఏవిధముచేతఁగాని సెర్వియాను కలహామునకు బిలుచునట్టి మార్గమునే సూచించుచున్నదనియును; ఆస్ట్రియా దొరతనమువారు, సెర్వియాతో యుద్ధ మాడియే తీరవలయునని తీర్మానించుకొని యున్నారనియును దెలిపి యుండిరి. దీనివలనను ఆస్ట్రియావారి అభిప్రాయ మిట్టిదని తెల్లమగుచున్నదిగదా !


ఇది యిట్లుండఁగా, ఆస్ట్రియా యొక్క గొప్ప సామ్రాజ్యము. దాని చక్రవర్తియుఁ బ్రపంచమునందలి గొప్ప సార్వభౌములేవురిలో నొకరు. అయినను సెర్వియా యనునది చిన్న సంస్థానములయం దొకటి. కాఁబట్టి, ఆస్ట్రియా, తాను సెర్వియాను మిక్కిలి యవలీలగా జయింపవచ్చునని తలఁచెను. ఇంతేగాక సెర్వియాకు దాపుననున్న సామ్రాజ్యము రుష్యా గదా. ఆస్ట్రియా సెర్వియాతోఁ గలహించునప్పుడు రుష్యామాత్రమే దీనికిఁ దోడుపడవలయును. రుష్యా దీని కెంతయును దోడుపడుటకు రాదు; అనియు నది తలఁచి యుండెను. ఈ కారణమువలననో లేక రుష్యాను సైతము అవలీ

లగా జయింపవచ్చును అను ధైర్యమువలననో, రుష్యా సమాధానపఱచుట కెంత ప్రయత్నించి నప్పటికిని దానికి ఆస్ట్రియా యొప్పక పోయెను. అట్లు ఆస్ట్రియాతో సమాధానము చేసికొనుటకునై, రుష్యా దొరతనమువారు, జూలయి నెల 26 వ తేది తమ రాజధాని యగు సెంటుపీటర్సుబర్గునుండి ఆస్ట్రియా రాయబారిగుండా, "మన మిరువురము ఈ కలహమునకుఁ గాలుద్రవ్వక సమాధానము గలిగియుందము" అని సంగతిని బంపెను. ఆ హితోక్తిని ఆస్ట్రియా యెత్తుకొనలేదు. అట్టి తరుణమందును రుష్యా మిన్నకుండలేదు. సమాధానము చేసికొనుటకు మన యిరువురిలోపలనే సరిపడక పోయినచో బ్రిటిషు రాజాంగము వారినైనను మధ్యస్థులనుగాఁ బూని వారి యిచ్చు ప్రకారమయినను సమాధానపడుదము. ఇప్పు డుద్దేశించియుండు నీ యుద్ధము ప్రారంభించెనేని మీకును సెర్వియాకునుమాత్రమే యగునని యుద్దేశింపరాదు. 1909 వ సంవత్సరమున జరిగిన కలహమునందు మే మూరక యుండినట్లు ఇప్పు డుండుటకు సాధ్యపడదు. మే మవశ్యము సెర్వియాకు తోడుపడుదుము. అట్లుండియు మీర లాతురపడి జగడమునకు సిద్ధపడితిరి. జెర్మనీయును మావలె సమాధానపఱచుటకు రాక యూరకున్నది." అని ఆస్ట్రియావారికి రుష్యా దొరతనమువారు ఎచ్చరిక యొసఁగిరి. అప్పటికిని ఆస్ట్రియా తన ప్రయత్నమునుండి వెనుదీయలేదు. ఏవిధముచేతఁగాని కలహమాడవలయునను నుద్దేశమునే వహించియుండెను.


ఇంత జరిగియును రుష్యా దొరతనమువా రూరక యుండలేదు. జూలయినెల 26 వ తేది "మన మిరువురమే యీ కలహమును సమాధానమునకుఁ దెచ్చుకొనుటకు వీలు గలుగక పోయెనేని యితర రాష్ట్రాధిపతులను గొని వారి మధ్యస్థానుసారము మనము కార్యము



లెప్టినెంటు ఇ. సి. హార్డింజ్ దొరవారు.
వీరు మన వైసరాయిగారి కుమారులు.
వీరికి యుద్ధమున గాయములు దగిలెను.



ఆస్ట్రియా చక్రవర్తిగారు.
పుట. 19.



మద్రాసునందు ఎండన్ నావ, కాల్చినట్టి ఫిరంగులకు దగ్ధమయిన
కిరోసైను చమురు గుంట. పుట. 121.

లను జక్కఁబెట్టుకొని కలహమును విరమింతము" అని యాస్ట్రియా కొక యుత్తరము పంపెను. ఆస్ట్రియా దొరతనమువారు "కార్యము మీఱిపోయెను. ఇఁక మీఁద మన మట్టి మధ్యస్థులను వెదకుటయందు కొనసాగఁదగిన ప్రయోజన మేమియు లేదు" అని రుష్యావారికి బదులు పంపిరి.

ఇవ్విధముగా రుష్యా యీ కలహమును ఆపి సమాధానము నెలకొల్ప నెంతయో ప్రయత్నించియును ప్రయోజనపడక పోయెను. ఆస్ట్రియా సెర్వియాతో యుద్ధ మారంభించుటకు సిద్ధపడి యుండెను. ఆరంభించియామెనా దగ్గఱనున్న సామ్రాజ్యము రుష్యాగావున, దాని కెట్టి యాపద తటస్థించిపోవునో యని రుష్యా ప్రభువగు జారుగారును మిగుల జాగ్రత్త వహించియే యుండిరి. మఱియును యుద్ధకాలమునఁ దాము సెర్వియాకు సహాయము చేయవలసి యున్నందునను, ఆస్ట్రియా చేయు ప్రతికార్యము రుష్యాకే విరుద్ధముగా నున్నందునను జారు సార్వభౌములు దమ సైన్యమంతయు నొకటిఁ జేర్చిరి. తమ యభిరక్షణమునకుఁ గావలసియున్నంత చేసికొనిరి. అట్లుండియు సమాధానము చేయుటకుఁ దాము వహించిన ప్రయత్నములకుఁ గొంచెమేనియు లోపము గల్గింపలేదు. దానికై తమ యావచ్ఛక్తిని వినియోగించుచుచునే వచ్చిరి.

ఈ సమాధానమునుగూర్చి జూలయి నెల 25 వ తేదిని రుష్యా దేశపు మంత్రిగారగు రాజనాబు అనువారు సెంటుపీటర్సుబర్గునం దుండునట్టి బ్రిటిషు రాయబారియొద్ద నిట్లు పలికిరి—ఆస్ట్రియా చేయునట్టి ప్రతికార్యమును రుష్యాకు విరుద్ధమయినదనియే చక్కఁగా నేర్పడుచున్నది. జెర్మనీ యదార్థముగానే యిప్పుడు యుద్ధ మపేక్షించినట్లు దోఁచదు. అయినను, దాని యభిప్రాయ మిట్టిదని ఇంగ్లాండు

దొరతనమువారి వలననే కనుఁగొనఁబడ వలయును. ఇంగ్లాండు సామ్రాజ్యము ఫ్రాన్సునకును రుష్యాకును తోడుపడుటకు దృఢ నిశ్చయమును వహించునేని, ఇప్పుడు జరుగనున్న యీ యుద్ధము నిలిచిపోవును. అట్లు చేయ మిన్నకుండునేని ఐరోపా ఖండమంతయు రక్త ప్రవాహములతో నిండిపోవును. తుట్టతుదకు ఇంగ్లాండు సైతము యుద్ధము చేయుటకు లాగఁబడును.

అంతలకు బ్రిటిషు రాయబారి, "ఇంగ్లాండు సామ్రాజ్యము మైత్రిని పాటించియే కలహమును నిలుపఁ బ్రయత్నించుచున్నది. అయ్యది యశక్యమయినచో నవశ్యము ఫ్రాన్సునకును రుష్యాకును తోడుపడును" అని బదులు నుడివెను. ఆ మాటలకు రుష్యా మంత్రి గారు, "ఇంగ్లాండు ఎవరితోడను జేరనొల్లక ప్రత్యేకముగాఁ దన యంత నిలిచియుండుననికదా జెర్మనీవారు దలఁచియున్నారు అయినను ఇంత గొప్పయుద్ధము జరుగరాదని యాలోచించి పడిన పాటులన్నియు వ్యర్థమయ్యెను. ఈ ఘోరయుద్ధమునకు సంబంధించక బ్రిటిషు సామ్రాజ్యము ప్రత్యేకముగా నిలిచిపోవునని జెర్మనీ పొరపాటుగాఁ దలఁచినట్లాయెను. దానికి బ్రిటిషువారి యుద్దేశ మిట్టిదని దెలియ వచ్చినప్పటికిని దాను యుద్ధమునకు వెనుదీయలేదు. ఆస్ట్రియాకును సెర్వియాకును గలుగనున్న కలహముచేత సామ్రాజ్యము లన్నియుఁ గలహింపవలసి వచ్చుననియును, ఇంగ్లాండీసమయమున ప్రత్యేకముగానుండి చూచుచుండఁ జాలదనియును సర్ ఎడ్వర్డు గ్రే గారు హెచ్చరించియుండియు జెర్మనీ సామ్రాజ్యము తన నమ్మకమును జేసడలినదిగాదు.

జూలయి నెల 29 వ తేది జెర్మనీదేశపు ఇంపీరియల్ ఛాన్సలరు బెర్లినునందలి బ్రిటిషు రాయబారిగుండా గ్రేటుబ్రిటను దొర

తనమువారికిఁ బంపిన లేఖను జదువునప్పు డీయంశము వ్యక్తముగాఁ దెలియఁగలదు.

“జెర్మనీ ఛాన్సలరుగారు నన్ను రావింపఁగా నేను వారున్న చోటికిఁ బోయి యుంటిని. వారు సైత మప్పటికి బాడ్గ్స్టానుండి వచ్చి యుండిరి.

“ఆస్ట్రియా దేశము రుష్యా రాజ్యముచే నెదుర్పఁబడునేని యైరోపా యంతయును కలహమునకుఁ జిక్కి పరితపింపఁగలదని వారు భయపడిరి. ఏలనఁగా తాను సమాధానపఱుప నెంత ప్రయత్నించి నప్పటికిని, అంతకుమున్నే యేర్పడియుండు నొడంబడిక ప్రకారము వారు ఆస్ట్రియావారికే తోడుపడవలసి వచ్చు ననిరి.

“బ్రిటిషు దొరతనమువారీకలహమున సంబంధింపక పోయి రేని వారికిఁ బెక్కు లాభములు గలిగింపఁ దలఁచి యుండునట్లు నుడివిరి. అవి యెవియనఁగా—

“గ్రేటుబ్రిటనువారు, ఏవిధము చేతఁగాని ఫ్రాన్సునకుఁ దోడుగా నిలిచి తోడుపడుటయే తమ కర్తవ్యమనుచు తమ యభిప్రాయముగా జెర్మనీ ఛాన్సలరువారు దెల్పిరి. ఎంత యాలోచించినప్పటికిని తమకా యభిప్రాయమే యేర్పడుచున్నట్లు దెలిపిరి. బ్రిటిషు దొరతనమువారు, ఎట్లున్నను, ఫ్రాన్సుతోఁ జేరక ప్రత్యేకముగా నిలుచునట్లు తమకు నమ్మకము గలిగించినచో నీ యుద్ధమున జెర్మనీ దేశము జయించిన పక్షమున ఫ్రాన్సు దేశమువారి రాజ్యమును గ్రహించుట లేదు’ అనిరి. అందులకు నేను, ‘సరి, ఫ్రాన్సు వారికి స్వంతములయిన కాలనీలనుకూడ మీరు గ్రహింపరుగదా?” అని యడిగితిని. అందులకు వారు, దాని విషయమయి యిప్పుడేమి యును జెప్పుటకుఁ గాదు” అని బదులు నుడివిరి.

"మరల నేను, "హాలెండు, బెల్జియము వీని స్వాధిపత్యముమునుగూర్చి మందలించితిని. అందులకు వారు, హాలెండు విషయమునఁ దను శత్రువులు దాని స్వాధిపత్యమును గమనించుచో మేము ప్రేమతము గమనింతుము. అయినను బెల్జియమునుగూర్చి యిప్పుడేమియును జెప్పుటకుఁ గాదు. ఏలనఁగా—ఫ్రాన్సువారు చేయునట్టి యుద్ధ ప్రయత్నముల ననుసరించి బెల్జియనులును ప్రయత్నములు చేయవలసి వచ్చును గాన బెల్జియము స్వేచ్ఛనుగూర్చి మేము బొత్తిగా పాటింపఁ జాలము. అయినను గలహము ముగియునంతదనుక బెల్జియము మావిరోధులతోఁ జేరకయున్న యెడల యుద్ధానంతరము దాని స్వేచ్ఛకు భంగము గలిగింపకయుందుము అని చెప్పిరి.

"వారు, ఛాన్సలరుగా తాము వచ్చిన క్షణమునుండి మహాబ్రిటనునకును జెర్మనీ దేశమునకును మైత్రి గల్గింపవలయునని యెంచియుండునట్లును, ఇప్పుడు తాను చెప్పునట్లుగా మహాబ్రిటను నడుచుకొనునేని దినక్రమమున ఆమైత్రి అభివృద్ధి నొందఁగలదని నమ్మునట్లును, అట్టి నడవడికను గోరి యెన్నటికిని శేషించి నిలుచునట్టి మైత్రికై కావలసియున్న నడవడికలు చేసికొనుట కభిప్రాయపడి యుండునట్లును, చెప్పి ఆ విషయమును గూర్చి పర్యాలోచించుట కిప్పు డవకాశము లేమిని దెలిపిరి. ప్రకృతము మహాబ్రిటను, ఈ కలహమున సంబంధపడక యుండిన నివన్నియుఁ బిమ్మట నాలోచించుటకు సందర్భము గలుగునని యు వాక్రుచ్చిరి.

'తుట్టతుదకు, ఆతఁడు మీయభిప్రాయ మేమని నన్నడిగిరి. అందులకు నేను, ఏమియును జెప్పుటకుఁ గాదనియును, మా దొరతనమువారికి వ్రాసి యడిగియే తెలిసికొనవలయుననియు, మహాబ్రిటను ఇట్టి సందర్భమునందు తన యిచ్ఛానుసారము నడుచుకొనుటకుఁ

ప్రయత్నించునే గాని యొకరి యిచ్ఛకుఁ గట్టుపడుటకు ఇష్టపడదని నమ్మెదననియును బదులు పలికితిని. పిదప మీయొద్దనుండి వచ్చిన తంత్రీ వర్తమానమునుగూర్చి ఛాన్సలరువారికిఁ దెలిపితిని. ఆ సంగతిని గూర్చి వారు మీకుఁ దమ వందనములనుఁ జెల్లించిరి."

జెర్మనీ దేశమువారు, సర్ ఎడ్వర్డు గ్రేగారి బదులుకుఁ బెక్కు దినములవఱకుఁ గాచియుండలేదు. సర్ ఎడ్వర్డు గ్రేగారి యొద్దనుండి శీఘ్రముగనే బదులువచ్చెను. అందు, జెర్మనీ ఛాన్సలరుగారు చెప్పిన యేర్పాటులకు గ్రేటుబ్రిటను సమ్మతించునేని జెర్మనీవారి వద్దనుండి లంచము గొన్నదానిని బోలును, అని దలఁచి సర్ ఎడ్వర్డు గ్రే గారు బొత్తిగా నొప్పలేదనుట వ్రాయఁబడి యుండెను అయినను, ఐరోపాలో కలహము జరుగకుండునట్లు జెర్మనీతోడఁ జేరి పాటుపడుటకు సర్వదా మహాబ్రిటను సిద్ధపడి యున్నదని తెలిపెను. ఆ జాబునందలి వివర మేమనిన—

"అట్టి నిబంధనలకు మహాబ్రిటను లోఁబడి ప్రత్యేకపడి యుండవలయునని జెర్మనీ ఛాన్సలరుగారు చేసిన కార్యాలోచనమును అనుసరించి బ్రిటిషు దొరతనమువారు ఒక్క క్షణమాత్రమైనను ప్రత్యేకపడి యుండఁజాలరు. జెర్మనీవారు మనలను కోరునదేమనఁగా— ఫ్రాన్సువారి రాజ్యమును గైకొనుట లేదుగాని, వారిని ఈ కలహమున జయించి, వారికి గల కాలనీలను మాత్రము గైకొనెదము. మీరీ కలహమునఁ బ్రవేశింపక మేము ఫ్రాన్సును గొట్టి దాని కాలనీల నపహరించుటను జూచుచుండుఁ డనుటయే. ఇట్టి యాలోచనకు సమ్మతించుట యెంతమాత్రము సరియైనదిగాదు. ఏలనఁగా, ఫ్రాన్సు కాలనీలను గైవసపఱచికొని దానిబలమును క్షీణపఱచి, గొప్పసామ్రాజ్యములలో నొకటి యను ప్రఖ్యాతిని తొలఁగించి జెర్మనీకి లోఁబడిన

రాజ్యముగా దానిని జేసికొనవలయుననుట జెర్మను ఛాన్సలరు చేసిన యాలోచనకుఁ బరిణామముగద!

ఫ్రాన్సు సామ్రాజ్యమునకు ఇంతనష్టము గలుగునట్లు మనము జెర్మనీతో మనమిట్టి యొడంబడికను జేసికొనుట గొప్ప యపకీర్తికి హేతువగును, అట్టి యపకీర్తి మనలను యెన్నఁటికిని వదలి తొలఁగ లేదు. ఇంతేగాక, బెలిజియము స్వేచ్ఛ విషయముగా మనకును దానికిని ఎట్టి నిబంధన యేర్పడి యుండినప్పటికిని, ఆ నిబంధన ప్రకారము మనము చేయవలసిన కర్తవ్యాంశములను, దానివలన మనకుఁ గలుగు లాభ నష్టములను సైతము వదలివేయునట్లు ఛాన్సలరు అభిప్రాయపడెదరు. వీని నుద్దేశించి యాలోచించినను, బ్రిటిషు రాజ్యాంగము వారి యుద్దేశమునకు సమ్మతించుటకు హేతువు లేదు.

ఇంతదనుక చెప్పినపిమ్మటకూడ, ఇంక జెర్మనీకిని గ్రేటుబ్రిటను నకును మైత్రిగలిగి, ఆ మైత్రివలన వెనుకటికి నింగ్లాండులో గలుగఁ గల లాభమును గూర్చి ప్రకృత మాలోచించుట యనావశ్యకము. జెర్మనీ ఛాన్సలరు, ఈ సమయమునందు మన చేతులను గట్టివేయుట చేత, మన కనేక లాభములు గలిగించునట్లు చెప్పెదరు. అయినను, మనమీ కలహమునుగూర్చి మన యిష్టప్రకారమే నడుచుకొనవలసి యున్నది.

కాఁబట్టి, మీరు పైని దెలిపిన యుద్దేశముతో ఛాన్సలరు గారితో మాటలాడవలయును. జెర్మనీ దేశమును గ్రేటుబ్రిటనును మైత్రి గలిగి యుండవలసినచో, అందులకు గోచరించునది యొకటే మార్గము. అదేదనఁగా—ఇప్పుడు గలుగఁబోవునట్టి యీ యుద్ధము నణఁచివేయుటకును ఐరోపాఖండము మొత్తమునకును సమాధానము నెలకొని యుండుటకును జెర్మనీ సామ్రాజ్యము ప్రయత్నింపవలయును.

అనుటయే" కాఁబట్టి, అట్టి సమాధానము గలిగించునేని గ్రేటు బ్రిటనునకును జెర్మనీ దేశమునకును గల మైత్రిని ఇంకను బలపఱచు కొనుటకుఁ దగిన యత్నములను జేసికొనవచ్చునని దలఁచెదను. అందు లకు బ్రిటిషు దొరతనమువారును మనఃపూర్వకముగా సమ్మతింతురని నమ్మవచ్చును" అని చెప్పవలయును.

"ఇంకను జెప్పెదను; ఇప్పుడు జరుగనున్న యీ యుద్ధమును నిలిపివేసి సమాధానము గలిగింప జెర్మనీ ప్రయత్నించునేని, జెర్మనీ దేశము విషయమయి యేవిధమయిన కలఁతగాని విరోధముగాని, ఇంగ్లాండు చేతనైనను దానికి స్నేహితమయిన సామ్రాజ్యములగు ఫ్రాన్సు రుష్యా దేశముల చేతనైనను గలుగనట్లు చేయవలసిన యేర్పాటులు చేయుట నాయొక్క ముఖ్యకార్యమగును. అట్టి యేర్పాటునకు గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు, రుష్యా సామ్రాజ్యములు, ఒక్కటిగాఁ జేరిగాని ప్రత్యేకముగాఁ గాని ప్రయత్నింపఁగలవు. ఇట్టి యేర్పాటులను జేయఁగోరి యింతకుమున్ను జరిగిన బాల్కను యుద్ధ ముండే నాకు శక్యమగునంత వఱకును బ్రయత్నించి చూచితిని; ప్రయోజన పడదయ్యెను. ఇప్పుడు జరుగనున్న యీ యుద్ధము నిలిపి వేయఁబడినయెడల నింతకు బూర్వ మాలోచించి యుండినదాని కంటెను అధికముగా, మైత్రి బలపడుటకు నైన ప్రయత్నములు వెదకుటకు సందర్భము గలుగును" అనుటయే సర్ ఎడ్వర్డు గ్రే వ్రాసిన జాబునందలి యంశము లగును.

జెర్మనీ ఛాన్సలరుగారు, ఈ లేఖను పూర్తిగాఁ జదివి యేమి యు పలుకలేదు. అయినను దాను బదులు వ్రాయుటకు మున్ను, ఈ విషయమునుగుఱించి సాంతముగా నాలోచింపవలయు నని చెప్పిరి. వీరు దలఁచియున్న తలంపులన్నియు వ్యర్థములయ్యెను. ఏలనఁగా—

గ్రేటుబ్రిటను కలహమునకు రాదు; ప్రత్యేకముగా నిలిచియుండును; అనుటగదా జెర్మనీవారి యభిప్రాయము. ఆ యభిప్రాయ మిప్పుడు గొనసాగకపోయెను. దానితోడ సర్ ఎడ్వర్డు గ్రేగారు జూలయి నెల 29 వ తేది లండను నగరమందున్న జెర్మనీ రాయబారియొద్ద మాటలాడుటకు సమయము గలిగినప్పుడు "ఈ కలహమునందు జెర్మనీ దేశము సంబంధపడుచేని, ఫ్రాన్సుకొఱకు యూరోపునందుఁ గల యితర సంస్థానములవారును బయలుదేరుదురు. అట్టియెడ గ్రేటుబ్రిటను సైతము యుద్ధమునకు లేచును. జెర్మనీ దొరతనమువారు పొరపాటుగాఁ దలఁచి యుండునట్లు అది ప్రత్యేకముగా నిలిచియుండ లేదు" అని తెలియఁబఱచిరి.

పిదప, సర్ ఎడ్వర్డు గ్రేగారు, సమాధానమును గోరి జెర్మనీ చేయునట్టి ప్రయత్నముల నింకను బలపఱచుటకై, ఆ దొరతనము వారికి నందున్న తమ రాయబారిగుండా పంపిరి. ఆ తంత్రీ వర్తమానముయొక్క వివర మేమనఁగా:—

"ఆస్ట్రియాయును రుష్యాయును ఒకటిగూడి తమ రాయబారులగుండా మాటలాడుకొను సంభాషణములవలన నీ కలహ మొక తీరుగానే ముగింపునకు వచ్చి సమాధాన మేర్పడఁ గలదని నిరీక్షించుచున్నాము.

"సెర్వియా సంస్థానమే యాస్ట్రియా యువరాజును హత్యచేసినట్లు దలఁచి, ఆస్ట్రియా దొరతనమువారు సెర్వియాను నమ్మక యుండుటయును, సెర్వియా సంస్థానము యొక్క స్వేచ్ఛను జెరుపఁ గోరియే, అది కలహమునకుఁ గాలు ద్రవ్వుచున్నదనియును రుష్యా ఆస్ట్రియాను సందేహించుటయే యుద్ధారంభమునకుఁ గారణమగుచున్నది.

"ఈ కలహమును గూర్చి సమాధానము గలిగించుటకు నాకుఁ దోఁచునట్టి యొక్క మార్గము గలదు. అదేదనఁగా—నేను రుష్యాను ఒప్పివచ్చునట్లు చేసెదను. అవ్విధముగానే జెర్మనీయును ఆస్ట్రియాను ఒప్పివచ్చునట్లు చేయవలయును. ఆస్ట్రియా కోరునట్టి నిబంధనలకు సెర్వియా లోఁబడివచ్చునట్లు మేము ప్రయత్నించెదము. అయినను, ఆస్ట్రియా కోరునట్టి నిబంధనలు సెర్వియా దొరతనమున కును దాని స్వేచ్ఛలకును ఎట్టిభంగమును గలిగించునవిగా నేర్పడఁ దగదు. అంతవఱకును దొరతనమువారందఱును దమ సైన్యము లను యుద్ధముకొఱకు సన్నాహపరచుకొను ప్రయత్నమును ఆపి యుంచవలయును. ఈ విషయములను గూర్చి మీరు జెర్మనీ ఛాన్ సలరు వారితో మాటలాడవలయును.

"నేనీ యుదయమున లండను నగరమునందలి జెర్మను రాయ బారితోఁ గలసి యిట్లు మాటలాడితిని:—జెర్మనీ యీ విషయ మున సమాధానము చేసియుంచుటయందు, ఆస్ట్రియాను ఒక త్రోవకుఁ దెచ్చునది యయ్యెనేని, ఆ మార్గమునకు ఫ్రాన్సు రాజ్యమును రుష్యారాజ్యమును ఒప్పివచ్చును. అట్లా దొరతనమువారు చేయక వదలిరేని యది వారియొక్క గొప్ప పొరపాటే యగును. అట్టి తరుణమున గ్రేట్ బ్రిటను ఫ్రాన్సును రుష్యాను జేవదలుటకు సిద్ధ ముగానే యుండును. అట్లుగాక, అన్యాయముగా ఫ్రాన్సును యుద్ధమునకు లేపుట గ్రేట్ బ్రిటనును యుద్ధమునకుఁ బిలుచుటయే యగును" ఇందులకు వారు, "రుష్యా, జెర్మని దొరతనమునకుఁ బంపిన లేఖకు బదులు వచ్చునంతదనుక, ఈ విషయమును గూర్చి యేమియు బదులుపలుకుటకుఁ గా" దని చెప్పిరి. అయినను రుష్యా వారి లేఖను ధిక్కరింపవలసినది యావశ్యకముగా నుండుటచేత నట్లు

చేయవలసివచ్చెను. అంతమాత్రమునకై జెర్మనీ దేశము రుష్యాపై యుద్ధ మారంభించినట్లు నేటికిఁ దెలియవచ్చెను. ఆ విషయమును గూర్చియును జెర్మనీ ఛాన్సలరువారిని విచారింపవలయును" అని సర్ ఎడ్వర్డు గ్రేగారు జెర్మనీలోని తమ రాయబారికిఁ దెలిపిరి. ఇది యిట్లుండఁగా, జూలయినెల 29 న తేది రుష్యా సార్వభౌములగు "జారు" గారు, జెర్మనీ సార్వభౌములగు కైయిసర్ గారిని, తమకును, ఆస్ట్రియాకును మధ్యస్థము చేయునట్లు ప్రార్థించికొనిరఁట, కైయిసర్ వారును వారి వేడికోలు ననుసరించి యట్లే మధ్యస్థము చేయునట్లు తంత్రీ వర్తమాన మూలమునఁ దెలియఁ బఱచి రఁట

పిమ్మట, ఆస్ట్రియావారితో నీవిషయమునుగూర్చి కెయిసర్ సంభాషించిరఁట. అట్టితరుణమున, ఆస్ట్రియానుండి బదులు వచ్చుటకు మునుగా, రుష్యా తన సైన్యసామగ్రిని, కెయిసరికిఁ దెలుపకయే సంసిద్ధము చేసికొనుట కారంభించెనఁట, వెంటనే జెర్మనీ చక్రవర్తి గారు తంత్రీమూలమున 'జారు' గారికి "మమ్ము మధ్యస్థము చేయఁ గోరి, మీరిట్లు సైన్య సన్నాహము చేయుట ద్రోహబుద్ధికి కారణమగునను" అని దెలిపిరఁట. మఱియును, ఇంకనైనను యుద్ధ సన్నాహములు వదలి యుండునట్లు దెలిపిరఁట. జారు వారిమాటల నాదరింపలేదఁట. అట్టి తరుణమునందును, వారు ఆస్ట్రియాతో రుష్యా తమ్ము కోరినట్లు మాటలాడుచున్న సందర్భము ననుసరించి నే వ్యవహరించుచు వచ్చిరఁట. గ్రేట్ బ్రిటను ఆలోచించినట్లే సహచుకొని ఆస్ట్రియాను సమాధానమునకు లోఁబడునట్లు చేయుటకుఁ బ్రయత్నించుచుండెను. ఆ దినము, ఉదయమున ఆస్ట్రియా రాజాంగము వారును, ఈ విషయమును గుఱించి మాటలాడి యొక ముగింపునకు రావలయునని యుద్దేశించి యుండిరఁట. అంతలో రుష్యా యందున్న

జెర్మనీ రాయబారి "రుష్యా, తన సైన్యమును యుద్ధ నావలను సన్నాహపఱచుకొని సంసిద్ధమాయెను" అని తెలిపెను. దానివలన ఆస్ట్రియా దొరతనమువారు, ఈ విషయమును గూర్చి పరిణామము దెలుపుట కేమియు నాలోచింపలేదఁట. ఇట్లు రుష్యా నడుచుకొన్నప్పుడు, జెర్మనీ, యూరకుండుట యపాయకరమగుటచే, ఇందులకుఁ దగిన కారణమును దెలుపవలయును" అని రుష్యా దొరతనము వారి నడిగెనఁట. ఏలనఁగా—తమకు పొరుగుననే రుష్యాను బోలిన యొక గొప్ప సామ్రాజ్యము సేనలను సన్నాహపఱచుచుండఁగాఁ దాము కూడ జాగరూకతను వహింపవలసినది యావశ్యకమని దలఁచిరి. అట్లు జాగ్రత్త వహింపనిచో నపాయము గలుగునని యెంచిరి. కావుననే, రుష్యా తన సైన్యములను సన్నాహపఱచుటను ఆపియుంచిన సంగతి దెలుపవలయుననియును, తెలుపనియెడల తాము సైతము ఆస్ట్రియాతోఁ జేరి పోరు సలుపుటకు సైన్యముల సన్నాహపఱుప వలసి వచ్చుననియును జెర్మనీ దొరతనమువారు రుష్యావారికిఁ దెలిపిరి. వెంటనే తమకును రుష్యావారికిని గలుగనున్న కలహమున సంబంధపడక, ఫ్రాన్సు ప్రత్యేకముగా నిలుచునా? యని ఫ్రాన్సు వారి నడిగిరి. ఇది జెర్మనీయొక్క వృత్తాంతము. ఈ విషయమయి జార చక్రవర్తిగారు రుష్యా దొరతనమువారికి వ్రాసినది యేమనఁగా—

"ఈ కలహము స్వల్ప మనస్తాపముచేఁ గలిగినట్లు దోఁచలేదు. లోకమంతటిని భయకంపితముగాఁ జేయు నీ యుద్ధమును నిలిపివేయ వలయునని నేను నా మనఃపూర్వకముగాఁ దలఁచెదను. నేను దలఁచున ట్లైనచో కొన్ని దురభిప్రాయములవలనఁ దలచూపనున్న యీ కలహమును దొలఁగించి సమాధానము గలిగింప మిమ్మును నేనే

వేఁడుకొనెదను. ఈ కలహమును బోకార్చి సమాధానమును గలిగింప నా సహాయ మెంతవరకుఁ గావలసియున్నను, నాకు శక్యమగునంతవఱకుఁ జేయుటకు సిద్ధపడియున్నాను. ఈ కలహమును బోకార్చి, సమాధానము నెలకొనియుండుటకు నే నపేక్షించునట్లే మీరును కోరి దానికిఁ గావలసియున్న మార్గములు నన్నిఁటిని జేయఁ గలరని పూర్తిగా నమ్మియున్నాను.

ఈ లేఖను జూచి దీనికి బదులుగా రుష్యా చక్రవర్తిగారు, మన చక్రవర్తిగారి క్రింద సూచించిన యభిప్రాయము గల లేఖను వ్రాసిపంపిరి—

"మీయొక్క దివ్యాభిప్రాయమునకు మేము సంతోషపూర్వకముగా సమ్మతించి యుందుము. అయినను, ఈ యుదయమున జెర్మనీదేశమువారు, మా రాజ్యముతోఁ యుద్ధము చేయుటకుఁ దీర్మానించుకొన్నట్లు వారియొద్దనుండి మాకొక లేఖ వచ్చియున్నది. ఆస్ట్రియావారు సెర్వియాకు శ్రీముఖ మంపిన దినమునుండి, మేమును మా రాజ్యాంగమువారును ఆస్ట్రియాదేశపు దొరతనమువారి యుద్దేశమును గూర్చి యెట్లుండునని పర్యాలోచించి చూచితిమి, అట్లు పర్యాలోచించుచో, ఆస్ట్రియావారు, సెర్వియనులను జక్కఁగాఁ గొట్టి, వారి బలము క్షీణింపఁ జేసి, వారి స్వేచ్ఛ ననుసరించి, వారిని లోఁ బఱచుకొనుటయే వారి యుద్దేశమయినట్లు దెలియవచ్చెను.

"అట్లు, ఆస్ట్రియా చేసికొన్నయెడల, బలసామాన్యము (Balance of Power) నకు భంగము గలుగును. మీ మంత్రివర్గము వారును, ఇంతదనుక చెప్పుచు వచ్చిన యాలోచనలను ఆస్ట్రియా జెర్మనీ సామ్రాజ్యములవారు నిరాకరించుచునేగదా వచ్చిరి! అయి

నను, జెర్మనీ, యీకలహమును బోకార్చి, నెమ్మది గలిగించుట కేమో కొన్ని ప్రయత్నములు చేయున ట్లనుసయించెనేగాని, అందులకుఁ జేయవలసియున్న పనుల నేమాత్రము చేయఁ దొడఁగినది గాదు. ఆస్ట్రియా సెర్వియాపై యుద్ధ మారంభించివేసినదిగాన, నేనును నా సైన్యమునఁ గొంత సన్నాహపఱుపవలసియుండెను. నామంత్రివర్గము వారు మా సైన్యములను సేకరించుటకుఁ గొంతకాలము పట్టును గాపున నప్పుడే యాపనికిఁ బ్రారంభించినట్లును, మాకంటె జెర్మనీకి, త్వరలో సైన్య సన్నాహము చేయ వీలు గలదనియును దృఢోక్తులఁ బలికిరి. ఆస్ట్రియా, సెర్వియాలోని బెల్‌గ్రేడును ధ్వంసముచేసి వైచుటయును, రుష్యాలోని ఆస్ట్రియనుల మనోదర్శిమయును, జెర్మనీ, తన రాణువమును రహస్యముగా సన్నాహపఱుచుటయును మాకుఁ దెలియవచ్చుటచేత, మేము సైతము మా సైన్యములను సన్నద్ధపఱుపవలసినది యత్యావశ్యకమయ్యెను. జెర్మనీవారు, రహస్యముగాఁ దమ సైన్యమును సేకరించి సన్నాహపడిరను సంశయము, ఉన్నట్లుండి వారు మాకీదిన మంపిన లేఖచేతనే వెల్లడియగుచున్నది. ఇవ్విధముగా జెర్మనీదేశము యుద్ధమునకుఁ దోడ్పడునని మేము నిరీక్షింపలేము. ఏలనఁగా—మేము జెర్మనీ రాజుగారికి "మీరీ కలహమును నెమ్మదికిఁ దెచ్చి సమాధానపఱుచుపర్యంతము మా సైన్యములు మా యెల్లను దాఁటి యడుగు పెట్టఁజాలదని మిగుల దృఢముగాఁ జెప్పియుంటిమి. దానిని సైతము వారు, గమనింపక యుద్ధమునకుఁ బ్రారంభించివేసిరి.

"ఈ సందర్భమున నీ కలహమును బోకార్చి, సమాధానము గలిగింప మాశక్తికి మీఱి ప్రయత్నించి చూచియామెను. ఈ యంశమును గూర్చి మీకు మేము దృఢముగాఁ బలుకఁ గలము.

కాఁబట్టి మీరు, మాకును ఫ్రాన్సువారికిని దప్పక తోడుపడఁగలరని మనఃపూర్వకముగా నమ్ముచున్నాము. సర్వేశ్వరుఁడు మిమ్మాశీర్వదించి యభిరక్షించును గాక.''

ఆస్ట్రియా దొరతమువారు, కోరునట్టి నిబంధనలకు సర్వియా సంస్థానమువారు బదులు పంపిన సంగతిని యింతకుమున్నే దెలిపి యున్నాము. ఆస్ట్రియా దొరతనమువారు, సెర్వియనుల బదులును గూర్చి యించుకంతయు సంగీకరింపలేదు వెంటనే యుద్ధమునకుఁ గావలసియున్న వానినన్నిఁటిని ఆయత్తపఱచుకొనుచు, సెర్వియాపై జూలయి నెల 27 వ తేది కలహ మారంభించివేసిరి. అట్లు యుద్ధ మారంభించి కాఁగానే, రుష్యాయును సెర్వియాకుఁ దోడుపడు నిమిత్తము ముందుకు వచ్చి నిలిచెను. అప్పుడే జెర్మనీ దేశము సైతము ఆస్ట్రియాకుఁ దోడయి నిలిచెను. కొన్నియేండ్లకు మున్ను, యుద్ధకాలములయం దొకరికొకరు తోడుపడవలయును, అనెడి యొడంబడిక, రుష్యావారికిని ఫ్రెంచివారికిని బుట్టియుండెను. ఆ యొడంబడిక ననుసరించి రుష్యావారికిఁ దోడుపడు నిమిత్తము ఫ్రాన్సువారు యుద్ధసన్నద్ధులయిరి. జెర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ యను నీమూడు రాజ్యములవారి కివ్విధముగానే 1874 వ సంవత్సరమునం దొక యొడంబడిక పుట్టియుండెను. దానిననుసరించి జెర్మనీ ఆస్ట్రియా లొకటి చేరెను. అయినప్పటికిని, ఇటలీమాత్ర మొకటి చేరినదిగాదు ఏలనఁగా, వారు, విరోధులు వచ్చి తములో నెవరితోడఁగాని యుద్ధ మాడునప్పుడు మాత్రమే యొకరొకరికిఁ దోడుపడవలసినదని యొడంబడిక యేర్పడియుండునట్లును, తాముగాఁ బోయి చేయునట్టి యుద్ధములకుఁ దోడుపడవలసినది యొడంబడిక యభిమతముగాదనియును, ప్రకృతము జెర్మనీ ఆస్ట్రియా దేశములు తాముగా రుష్యారాజ్యములపై యుద్ధ

మారంభించు చున్నవనియును కాఁబట్టి తా మిట్రితరుణమున వారికిఁ దోడ్పడవలసినది యనావశ్యకమనియును జెప్పివేసిరి.

అయినను, గ్రేటుబ్రిటను, ఫ్రాన్సు దేశమున కెట్టి యిక్కట్టు సంభవించినప్పటికిని తాను సహాయపడునట్లు 1904 వ సంవత్సరమునం దొక యొడంబడిక గావించుకొని యుండెను. ఇప్పుడు జెర్మనీదేశము బెల్జియముయొక్క స్వేచ్ఛను నాశపఱచుటకును, ఫ్రాన్సు బలమును క్షీణింపఁజేయుటకును, ఈ యుద్ధమును ప్రారంభించి యుండుట చేత గ్రేటుబ్రిటను సామ్రాజ్యము ఫ్రాన్సుతోఁ జేరవలసినది యావశ్యకమయ్యెను.

ఈతీరున ఆస్ట్రియాయును జెర్మనీయును ఒక పక్షము నందును, సెర్వియా, రుష్యా, ఫ్రాన్సు, గ్రేటుబ్రిటను, ఇది మరియొక పక్షము గాను ప్రతిఘటించి నిలిచి యుద్ధమునకు ప్రారంభించెను.

ఈ యుద్ధమును మనము ఆస్ట్రియా సెర్వియనుల యుద్ధమని యే చెప్పవలయును. ఏలనఁగా నితర రాజ్యముల గూఢాభిప్రాయము లెట్లుండినప్పటికిని యుద్ధ ప్రారంభమునకు ముఖ్యమయిన కారణములయినవి ఆస్ట్రియాకును సెర్వియాకును గొనసాగియున్న మనస్తాపములే. బహిరంగముగా నందఱకుఁ దెలియవచ్చిన కారణమిదియే. సెర్వియాకు తోడుగా రుష్యాయును, ఆకారణమునుబట్టి ఆస్ట్రియాకు తోడుగా జెర్మనీయును, యుద్ధమునందుఁ జేరికొనవలసి వచ్చెను. రుష్యాకును సెర్వియాకును దోడుగా ఫ్రెంచి దేశము రావలసివచ్చెను. గ్రేటుబ్రిటను ఫ్రాన్సునకుఁ దోడుపడవలయు నను నిర్బంధ మేమియును లేదు అట్లుండియును గ్రేటుబ్రిటనువారి యనుతాపము ఫ్రాన్సు వారినే యనుసరించి యుండెను అట్లుండియును మన చక్రవర్తి

గారును వారి మంత్రివర్గమువారును యుద్ధమున బ్రవేశింప రాదని యెంతో ప్రయత్నించియును సాధ్యము గాకపోయెను. ఇప్పటి స్థితి యిట్లుండఁగా మఱియొక్క సందర్భముకూడ తటస్థించి యుండెను. అదియే బెలిజియమును గూర్చిన విషయము.

'బెలిజియము అనునది యొక చిన్న సంస్థానము. అది స్వేచ్ఛనువహించి యున్నదనియును, దానివంటి చిన్నసంస్థానముల స్వాధిపత్యమును, కాపాడుట ఐరోపాఖండ చక్రవర్తులయొక్క కర్తవ్యమును గోర్కెయును నగును. ఈ యుద్ధము గొనసాగునప్పుడు జెర్మనీ ఫ్రాన్సులకు మధ్య నుండునది బెలిజియము సంస్థానమే యగును. ఈ యుభయ సామ్రాజ్యము లొండొంటిపై దండయాత్ర వెడలవలసి వచ్చిన, బెలిజియము మీఁదనే తమ సైన్యమును నడిపించుట కనుకూలించును. అంతేగాక బెలిజియమునందే యొండొరులు ప్రతిఘటించి నిలిచి పోరాడుటకును అనుకూలించియుండును.

అయినను బెలిజియము స్వేచ్ఛను వహించిన రాజ్యమనియును, దాని స్వేచ్ఛను బోఁగొట్టుట లేదనియును ఫ్రెంచివారును జెర్మనీవారును బెక్కు సంవత్సరములకు మున్నే బెలిజియము దొరతనమువారికి వాగ్దత్తము చేసియిచ్చియున్నారు. ప్రకృతమీ బెలిజియమునకుఁ దామొసఁగిన వాగ్దత్తమును ఈ రెండు సామ్రాజ్యములు గాపాడునో కాపాడవో కనుఁగొనవలసినది యావశ్యకమని తా నభయమొసఁగియున్న బెలిజియము విషయమయి మహాబ్రిటను గనుఁగొనవలసినది యత్యావశ్యకమాయెను.

కాఁబట్టి, మన చక్రవర్తిగారు, ఈ యుభయ సామ్రాజ్యములవారిని గూర్చి ఈ విషయమయి యడిగిరి. ఫ్రాన్సువారు దాము



విల్లియమ్ II. జర్మనీ చక్రవర్తిగారు.

చేసియిచ్చిన వాగ్దత్తము నుండి యెంతమాత్రము తొలఁగిపోవమని దృఢ నిశ్చయులై పలికిరి. జెర్మనీమాత్ర మందులకుఁ గట్టుపడుటకు సమ్మతింపలేదు. 1870-71 వ సంవత్సరమున జెర్మనీ దేశమునకును ఫ్రాన్సునకును జరిగిన యుద్ధమునందు జెర్మనీవారు బెల్జియము గుండ ఫ్రాన్సుదేశముపై దండు వెడలలేదు. ఈ యుభయ రాజ్యాంగమువారును తమ పొలిమేరలను దాఁటియే యుద్ధము చేయఁ దొడఁగిరి. ఇప్పటికిని వారట్లే చేయవచ్చునుగదా! అట్లు తమ పొలిమేరలను దాఁటి యుద్ధము చేసియుండిరేని బెల్జియము జోలికిఁ బోవకయే తమ పనులను సాధించుకొన వచ్చునుగదా! అట్లుండఁగా, బెల్జియము స్వేచ్ఛను మేము పాటించుటలేదని యేల జెర్మనులు చెప్పవలయును?

ఈవిషయముగా గ్రేటుబ్రిటను జెర్మనీ దొరతనమువారిని అడుగునప్పుడు, అది యేమిబదులు పలికెనో గమనింతము. "మాకు బెల్జియము కావలసినది లేదు. దాని స్వేచ్ఛను చెఱుపవలయుననుట మా యుద్దేశము గాదు. అయినను ఫ్రాన్సువారెట్టి యేర్పాటులు చేయుదురో దాని ననుసరించియే మేము బెల్జియము మీఁదుగా దండయాత్ర వెడలుటను వెడలకుండుటను నిర్ణయింపవలసియున్నది. అట్లు బెల్జియము మీఁదనే దండు నడపవలసివచ్చెనా, అవ్విధమున కనుకూలమేర్పడుటచే నట్లు మా సైన్యమును నడిపియే తీరవలయును; మేము పోరాదని బెల్జియనులు మమ్మాటర్చినప్పటికిని, వాండ్ర నణఁచి, బలాత్కారముగానైనను ఆ మార్గముగా మాసేనలను నడిపింపవలసియే యున్నది. అయినను వారు, మా విరోధులతోఁ జేరక మిన్నకుండిరేని యీ యుద్ధానంతరమున వారి స్వేచ్ఛను అంగీకరింపఁగలము.

యుద్ధమునకుఁ బూర్వము జెర్మనీవారు బెలిజియమును గూర్చి యనుగ్రహించిన వరము పైని జెప్పినదే. దీనిని మన చక్రవర్తిగారు ఎట్లు ఒప్పుకొనవచ్చును. జెర్మనీ దొరతనము, బెలిజియమును దన యిష్టానుసారము ఉపయోగించుకొన నున్నదనుట, దాని స్వాధిపత్య స్వేచ్ఛలను బరిగణించుటయగునా? ఒక మనుష్యుఁడు ఏకాదశీ వ్రత మున్నట్లు చెప్పి, ఆకలి యెత్తినప్పుడంతయును అన్నముదినుచు తక్కిన వేళలయం దుపవాస ముండినట్లు చెప్పుకొనుటవలెఁ గదా యున్నది. కాఁబట్టియే జెర్మనీ దొరతనము బెలిజియము సంస్థానమున కొసఁగిన వాగ్దత్తమును ధిక్కరించునది యయ్యెనను నర్థము స్ఫురించెను.

జెర్మనీ దేశమునకు గ్రేటుబ్రిటనుతో యుద్ధ మాడవలయునను తలంపు ఇంచుకంతయు లేదు. ఏవిధముచేతఁగాని యది యుద్ధమునకు సంబంధ పడదనియే నమ్మియుండినది. ఆ నమ్మకము దగ్గిపోవుటకు హేతువు గలిగియుండినప్పటికిని ఆ సామ్రాజ్యమును మాత్రము సమ్మతి పఱుప నెంతో ప్రయత్నించి చూచినది. మితికిమీఱిన మైత్రినిజూపి మేలములాడినది. లంచ మొసఁగుటకును సాహసించినది. మన చక్రవర్తిగా రింతటిని లక్ష్యముసేయక దమ కర్తవ్యమునే యుద్దేశించుకొని సుస్థిరులయి నిలిచిరి.

ఇది యిట్లుండఁగా, జెర్మనీ దేశము, బెలిజియముగుండా తన సైన్యమును నడుపవలయునని యేల యింత మూర్ఖపుఁ బట్టు పట్టి నిలిచెను. నలువది సంవత్సరములకు మునుపు చేసినట్లు, ఇప్పుడును జేసి, బెలిజియమును వదలి తమ పొలిమేరలను దాఁటి యేల ఫ్రాన్సుపై దండయాత్ర వెడలరాదు. ఇందొక మర్మము గలదు. జెర్మనీ దేశము ఒకవంక రుష్యాతోను, మఱియొకవంక బెలిజియముతోను, బోరు సలుపవలసియున్నది. ఈ యుభయ సామ్రాజ్యములును మిగుల

బలసమగ్రములయినవి. ఒకవైపునఁ దాము ఫ్రాన్సుపై దండు వెడలిన మఱియొకవైపున రుష్యా దమమీఁదికి దండు వెడలి వచ్చునే! దీనికేమి సేయుటయని జెర్మనీ రాజ్యాంగమువా రాలోచించిరి. ఇంగాలండు వారికొక యనుకూలము గానవచ్చెను. రుష్యా మిగుల వైశాల్యము గల గొప్ప దేశము దాని వైశాల్యము, యూరోపా ఆసియాఖండములం యుత్తరభాగము లంతటిని ఆవరించుకొని యున్నది. సేనలు, ఒకొక కొకటి మిక్కిలి దవ్వులయందున్న ప్రదేశములయం దుంపఁబడి యుండును. వాని నన్నిటిని ఒకటిచేర్చి జెర్మనీపై దండు వెడలుటకు రుష్యా దేశమునకుఁ గొంతకాలము పట్టును. అంతలో మిక్కిలి తొందరపాటునఁ దాము ఫ్రాన్సుపై దండయాత్ర వెడలి దానిని జయించివేసినయెడల, పిదప రుష్యాను ఎదిరించి యుద్ధమాడుటకు అవకాశము గలుగును. అనుటయే జెర్మనీయొక్క యుద్దేశము.

అయినను, ఎట్లు మిగుల త్వరగా ఫ్రాన్సుపై దండు వెడలి తమ యిష్టమును గొనసాగించుకొనుట యనునది జెర్మనియొక్క ముఖ్య ప్రశ్న: తొల్లి యుద్ధమాడినట్లు, ఇప్పుడును దమ పొలిమేరలను దాఁటి సైన్యములను నడిపినచో జెర్మనీవా రనుభవింపవలసిన కష్ట మొకటి గలదు. అదేమనఁగా—జెర్మనీ సేనలు దమ దేశమునుండి సూటిగా ఫ్రాన్సుకు రావలసియున్న మార్గములయం దంతటను 1870-71 వ సంవత్సరపు యుద్ధమునకుఁ బిదప దృఢములయిన కోటలు గట్టి బలమయిన సైన్యమును నిలిపియున్నారు.

ఆ మార్గములగుండా జెర్మనీవారి దండు, ఫ్రాన్సులోఁ బ్రవేశించుట కష్టసాధ్యమయిన కార్యము. ఆ యుద్దేశము నెఱవేఱుటకుఁ జాలకాలము పట్టును. ఇప్పుడు కాలమును సంకోచపఱచుటయే జెర్మనీ దొరతనమువారి ముఖ్యోద్దేశము. కాఁబట్టి, బెలిజియము

గుండా సైన్యమును నడుపుటయే యుక్తము కార్యముగా వారు తీర్మానించుకొనిరి. అయినను బెల్జియము ఇంత సుస్థిరముగా నిలిచి పోరునని జెర్మనీ యించుకంతయు నిరీక్షింపలేదు. అట్లు వారడ్డగించినను, ఒక్క దెబ్బతోనే వారి నడుగంగ ద్రొక్కి, యెట్లయినను త్వరితగతిని పాటి ఫ్రాన్సులోఁ దూఱి, అందలి సేనలు చెల్లాచెదరగునట్లు దరిమి, దాని ముఖ్య పట్టణమయిన పారిస్ నగరమును బట్టుకొనవలయు నని దలంచిరి. ఇట్లు చేసిననే తమ కార్యము చేకూడి వచ్చునట్లు వారు దలపోసిరి. ఆ యుద్దేశము చేకూడక పోవుటకు బెల్జియమే భంగకారిగా నగుపడెను. ఎవరుగాని నిరీక్షించుటకుఁ గాని బలసాహసములను గలిగి బెల్జియము సైన్యము శత్రువులు దమ దేశమునఁ బ్రవేశింపనట్లు ప్రతిఘటించి నిలిచెను. అంతలో గ్రేటుబ్రిటను, రుష్యా, ఫ్రాన్సు సామ్రాజ్యములవారును యుద్ధ సన్నద్ధులయి నిలిచిరి.

కడచిన ఆగస్టునెల 4 వ తేదిని బ్రిటిషు దొరతనమువారు, తాము యుద్ధమునకుఁ బ్రారంభించినట్లు జెర్మనీవారికిఁ దెలిపిరి. ఒకటి రెండు చోట్ల యుద్ధమునకుఁ బ్రారంభించియు నాయెను. వారి యవసరపాటు అట్లుండెను.

ఇది యిట్లుండఁగాఁ గడచిన జూలయినెల 29 వ తేదినే ఆస్ట్రియా దేశము సెర్వియాతో యుద్ధమాడుటకుఁ దీర్మానించుకొనెను. కావున నీ యుద్ధము రెండుభాగములుగా విభజితమాయెను. అదెట్లనఁగా—బెల్జియము ఫ్రాన్సులయందు, జెర్మనీవారితో బెల్జియము వారును, గ్రేట్‌బ్రిటనులును, ఫ్రెంచివారును ఒక కక్షిగా నేర్పడి యుద్ధ మాడఁ దొడఁగిరి. తూర్పుదెసను, రుష్యా సెర్వియా రాజ్యములతో జెర్మనీ ఆస్ట్రియా దేశములవారు ఎదురొడ్డి నిలిచి మఱియొక కక్షిగా పోరాడఁ దొడఁగిరి. అప్పుడు సెర్వియనుల మీఁద

ఆస్ట్రియనులు పడి యుద్ధ మాడఁ దొడఁగిరి. ఆస్ట్రియనుల మీఁద ఒక తెగగాను జెర్మనులమీఁద ఒక తెగగాను రెండు తెగలుగ రుష్యా వారి సైన్యము యుద్ధము చేయసాగెను. కాఁబట్టి యీ యుద్ధమున జరుగు సంభవములను, పడమటి యుద్ధరంగ సంభవము లనియును తూర్పు యుద్ధరంగ సంభవము లనియును రెండు విధములుగా బరిగణించి గమనింపవలసియున్నవి.

ఇంతటితో మానక నావికా యుద్ధము సైతము గలదు. అది యింకను నుగ్రముగా ప్రారంభింపలేదు. నావికా యుద్ధము ప్రారంభించినయెడల, బాల్టిక్ సముద్రము నందును, ఉత్తర సముద్రము (North Sea) నందును, ఇంగ్లీషు ఛానలునందును, మధ్యధరా సముద్రమునందును ఘోరముగాఁ బోరు జరుగును. ఈ సముద్రములు ఐరోపా ఖండమునం దెచ్చట నున్నవో వానికి దాపున నేయేదేశము లున్నవో యిందలి పటమును జూచి తెలిసికొనవలసినది యత్యావశ్యకము.

ఇంకను జెర్మనీ దేశమునకు ఆఫ్రికా ఖండమునందును చీనా దేశము యొద్దను గొన్ని కాలనీలు గలవు. ఆ చోట్లయందుఁ గూడ కలహము లేర్పడియున్నవి. దానిని సైత మది గమనింపవలసినది యత్యావశ్యక మగుచున్నది. ఇవ్విధముగానే యితర ప్రదేశముల యందలి ఫ్రాన్సు గ్రేట్‌బ్రిటను దేశములయొక్క కాలనీలు గలవు. అచ్చట సైతము కలహము గొనసాగవచ్చును. అయినను, ఇంతదనుక నా స్థలములయందు యుద్ధము ప్రారంభింపలేదు. దానిని సైతము మనము దెలిసికొనుట యావశ్యక మయినదే.

ఆగస్టు నెల 5 వ తేది సాయంకాలము గ్రేట్‌బ్రిటను జెర్మనీ దేశముపై యుద్ధ మాడుటకుఁ దీర్మానించినట్లు సింలా నుండి చెన్నపురికి

తంతి వచ్చెను, దానికి ముందుదిన మంతయును ఐరోపానుండి యెట్టి వర్తమానమును రాలేదు. 3 వ తేది సోమవారము, సర్ ఎడ్వర్డు గ్రే పార్లమెంటు సభలో నొక ముఖ్యమగు విషయమును గూర్చి మొదలు మొదలుకొని తుదివఱకును మాటలాడిరి. అదేమనఁగా, ఈ యైరోపా కలహమునందు గ్రేట్ బ్రిటను నడుచుకొనవలసిన పద్ధతిని గూర్చినదే. దానినిగూర్చి దీర్ఘాలోచన చేసినయెడల మూడు విషయములను గమనింపవలసియున్నది. అవేవనఁగా—ఈ యుద్ధమునందు, గ్రేట్ బ్రిటను చేరక దూరమున దొలఁగియుండి, సంబంధ పడకయుఁ దమకు అనుకూలముగా ఏయొడంబడికలను గావించుకొనకయునుండినను, దాని ననుసరింపఁ గల కష్టములును గొన్ని యున్నవి; అది ఫ్రాన్సు విషయముగా నొకవిధ కర్తవ్యమునకుఁ జిక్కియున్నది; బెల్జియముయొక్క స్వేచ్ఛను సైతము నెలనిలుపవలసి యున్నది.

ఫ్రాన్సును గుఱించి, జెర్మనీ నావలు, ఉత్తర సముద్రమునందును ఇంగ్లీషు ఛానలువందును ప్రవేశించి ఫ్రాన్సునకు విరోధముగా నడుచుకొన నారంభించినయెడల; అట్టి విరోధములవలని సంకటములు జరుగినట్లు సర్ ఎడ్వర్డు గ్రేగారు ఫ్రెంచి దొరతనమువారికిఁ దోడుపడునట్లుగా వాగ్దత్త మొసఁగియుండిరి.

ఈసహాయము ఫ్రాన్సువారికి చేయుట గ్రేటుబ్రిటను వారికత్యంతావశ్యక మయ్యెను. ఏలనఁగా, గ్రేట్ బ్రిటనువారిని నమ్మి ఫ్రెంచివారు దమ యుద్ధ నావలను విశేషముగా మధ్యధరా సముద్రమునం దుంచియున్నారు. అట్లు వానుంచియుండుట ఫ్రెంచివారికే గాక యింగ్లీషువారికిని మిక్కిలి సహాయమగుచున్నది.

ఏలనఁగా, ఐరోపాఖండపు వర్తకమున విశేషభాగము మధ్యధరా సముద్రముద్వారా జరుగవలయును. ఆ మార్గము శత్రువులకుఁ

జిక్కకుండుట యెంత యావశ్యకమో చదువరులే గ్రహింపవలయును. ఐరోపా వాణిజ్యమునకు హాని గలిగినచోఁ బ్రపంచమున కంతటికిని హాని కలిగిపోవుట విచిత్రము గాదు. కావునఁ గొన్ని యుద్ధ నావలతోఁగూడ పెక్కు ఫ్రెంచి యుద్ధనావలు మధ్యధరా సముద్రమునం దున్నవి. అయినను, ఫ్రెంచివారు, జెర్మను యుద్ధనావలు దమ్ము నెదిరించి యుద్ధముచేయుతరుణమునఁ దాము అపాయమునకు లోఁబడి తమ యుద్ధనావలను దూరమున నిలిపియుంచుట యుక్తమగునా? వారట్లు దూరమున తమ యుద్ధనావలను నిలిపి నిర్భయముగా నుంచుటకుఁ గారణము గ్రేట్ బ్రిటను వారి వాగ్దత్తబలమే యగును. గ్రేట్ బ్రిటను, ఈ కారణమును అనుసరించియే ఫ్రెంచివారికిఁ దోడుపడవలసినది కర్తవ్యమయ్యెను.

"బెల్జియము వారి విషయమయి జెర్మనివారి నడవడిక సందేహాస్పదముగా నున్నది. నాకు వినవచ్చిన విషయములు ఇట్టివియని చెప్పుటకుఁ గాకున్నవి. అయినను అవి నిజములయినపక్షమున దాని వలన బెల్జియమునకుఁ గలుగఁబోవు అనర్థములనుండి దానిని ప్రత్యేక పఱచుటయును ఆంగ్లేయ దొరతనము వారి కర్తవ్యమే యగుచున్నది" అని సర్ ఎడ్వర్డు గ్రే గారు నుడివియున్నారు.

ఇది యిట్లుండఁగా, ఐర్లాండులోఁ దలచూపియున్న గొప్ప రెండు కక్షులవారు దమలోని కలఁతలను వదలి, ఏకాగ్ర మనస్కులయి తమ దేశముయొక్క క్షేమార్థము మెలఁగవలసిన స్థితినిగూర్చి సల్లాపించిరి. అంతశ్ఛిద్రములును, అంతఃకలహములును ఇట్టితరుణముల యందుఁ దొలఁగియుండుట యొక దేశముయొక్క భావికాల క్షేమోన్నతికిఁ జాలినంత సూచనయగును. ఈవిషయము సర్ ఎడ్వర్డు గ్రే

గారు మాటలాడినప్పుడు అందఱు కరతాళములతో సంతసించి తమ మోదమును ఐకమత్యమును దెలిపిరి.

అంతలో మధ్యధరా సముద్రమునందున్న తమ యుద్ధనావలను బ్రిటిషు దొరతనమువారు సిద్ధపఱచిరి. మాల్టాలో నుండిన డిస్ట్రాయర్సు అను యుద్ధనావలను (మాల్టా మధ్యధరా సముద్రమం దున్న యొక చిన్నదీవి) నుండి ఫ్రెంచివారి యుద్ధ నావలున్న చోటిని జేరునట్లు ఉత్తరు వొసఁగియాయెను. గ్రేట్ బ్రిటనువారి యుద్ధనావలను రెంటిని జెర్మనీవారు బట్టికొనిరఁట. ఉత్తరసముద్రమందు చేఁపలను బట్టుటకుఁ బోయియున్న ఆంగ్లేయుల యోడలను మరలివచ్చునట్లు చెప్పియాయెను. ఆంగ్లేయ సైన్యములనన్నిఁటి నొకటి చేర్చి, సన్నాహ పఱుఁపఁ దొడఁగిరి. కాలనీలు తమయం దంతటను, గలిగియుండిన యంతర్దుఃఖముల నన్నిఁటిని మఱచి తమ తల్లి సామ్రాజ్యమగు ఇంగ్లాండు దేశమునకుఁ దోడ్పడుటకునై ముందుకువచ్చి నిలువఁ దొడఁగినవి.

పరస్పరము విరోధము తలకెక్కి కలహించుచున్న రాజ్యముల సేనలు, అచ్చటచ్చట చేఁగలిసి యుద్ధమాడఁ దొడఁగినవి. ఒక జెర్మనీ యుద్ధనావ 'లిపో' అను రేవున నిలిచి యుద్ధమాడుచున్నది. పారీసుయొక్క ఆకాశరథము నెక్కి "మెట్సు" (పారీసు పొలిమేరకు దాపుగా జెర్మనీని సంబంధించియుండు నొక ముఖ్యపట్టణము) అను చోట నున్న జలవసతుల నన్నియు విసముగలిపి పాడుచేయుటకు సమకట్టినని యుండుండిన యొక ఫ్రెంచి డాక్టరును అతనిని సంబంధించిన కొందఱను జెర్మనులు కాల్చి చంపివేసిరి. బాల్టిక్ సముద్రమునందుండిన రుష్యా దొరతనమువారి యోడలను ఫిన్లెండు సంయుక్తాగ్ర గుడము లోనికి దరిమివేసిరి. అచ్చట నున్న వలందు దీవులనుగూడ



యోషి. హోఁడో : జపాను చక్రవర్తి.

కైవసము చేసికొనిరి. ఆస్ట్రియాకును సెర్వియాకును పోరు ఘోరముగా ప్రారంభించెను. జెర్మనీవారు దమ పొలిమేరను ఒడ్డియున్న రుష్యా సామ్రాజ్యములోఁ జేరిన పోలండు దేశముపై దండు వెడలిరి. జెర్మనీదేశపు యుద్ధనావలు, ప్రకృతము ఉత్తర సముద్రమున (North Sea) లోఁ జేరియున్నవి.

పైని జెప్పిన విషయము లన్నియును ఆగస్టునెల 5 వ తేదికి లోపుగా జరిగినవి.

ఆగస్టునెల 4 వ తేది గ్రేటుబ్రిటను దొరతనమువారు జెర్మనీ వారితో యుద్ధమాడుటకుఁ దీర్మానించుట కొకటి రెండు వారములకు మున్నే యీ యుద్ధమునకు సంబాధపడిన రాజ్యములు తమ సైన్యముల నన్నిటిని సన్నాహపఱచికొని యుద్ధమాడుటకు సిద్ధపడి యుండినవి. కొండొకచోట యుద్ధమారంభించియు నాయెను. సెర్వియా సంస్థానమునకు ముఖ్యపట్టణమయిన బెల్‌గ్రేడ్ మీదుగా ఆస్ట్రియా దారిని సైన్యము నడిచెను. అయినను మహాశూరులగు సెర్వియనులు తమ శత్రువులను ధైర్య స్థైర్యములతో మార్కొని తరుమఁగొట్టివేసిరి. సెర్వియనుల కెట్టినష్టముగాని కలుగలేదనియును, ఆస్ట్రియావారు డాన్యూబ్, అనెడి నదిని దాఁటుటకుఁ గాకపోయెననియును, సంగతి వచ్చెను. ఆస్ట్రియాలో ఇనుపదారి మీఁదుగా ఉన్న యొక వంతెనను రుష్యాదేశమువారు పగులఁగొట్టివైచినట్లు జెర్మనీ ముఖ్య నగరమైన బెర్లినులో నొక ప్రస్తావము గలిగెను.

రుష్యాకును జెర్మనీ దేశమునకును యుద్ధము ప్రారంభించి యాయెను, రుష్యాయందలి సెంటుపీటర్సుబర్గులో నున్న జెర్మనీ రాయబారి యచ్చోటు వదలి తమ నగరమునకు బయలు వెడలిరి. రుష్యా

దొరతనమువారి యొకదండు, జెర్మనీ పొలిమేరను దాటి యా దేశము లోఁ జొరఁబడెను. ఇరువాగులవారును ఒండొరులపైఁ గుండ్లు ప్రేల్పఁ దొడఁగిరి. దీనివలన నేమియు ఛేదమేర్పడినట్లు దెలియరాలేదు.

జెర్మనీ దేశము ఫ్రాన్సు మీఁదుగా దండు వెడలియాయెను. జెర్మనీ దేశపు సైన్యపు ఉద్యోగస్థులలో నిరువురు చంపఁబడిరి. జెర్మనీ వారు లెంబర్గు (ఇది స్వాధిపత్యము వహించిన చిన్నరాజ్యములలో నొకటి. జెర్మనీవారు దీని స్వేచ్ఛ నక్రమముగాఁ జెరిపిరి.) లోని యినుపదారుల నన్నిఁటిని దమ యధీనమునకుఁ దెచ్చుకొనిరి. ఫ్రాన్సు వారి ఆకాశరథ మొకటి జెర్మనీతోఁ జేరిన నూరంబర్గు అనునగరముపై నెగిరిపోయి, ఆగ్నేయ బాణములను (Bombs) వైచెను. అయినను, ఇంకను సమాధాన విషయముగా మాటలు జరుగుచు వచ్చెను. ఇంగ్లాండు నగరమున పీరరభస మతిశయించి యుండెను అన్ని సామంత దేశములవారును దమ తల్లి సామ్రాజ్యము సుస్థితికై పాటుపడఁ దొడఁగెను. ఇట్టి కాలనీలవారందఱును దమలో మొదలి యాడుచుండిన కక్షి భేదములను దొలఁగించివైచి యైకమత్యముతో పాటుపడ సంసిద్ధులైరి. కానడా, న్యూజీలండు మొదలగు కాలనీలవారలు, తమ తల్లి సామ్రాజ్యమునకు వలయునంత సాయము చేయునట్లు వార్తలు పంపఁదొడఁగిరి.

గ్రేటుబ్రిటను యుద్ధమున సంబంధించుటకుఁ బూర్వము జరిగిన సంభవములు ఇవి. ఇఁకఁ దాఁబోవు సంభవము లన్నియును మాకుఁ దెలియవచ్చునంత కాయా తేదులక్రింద విలిఖింపఁ బడుచున్నది.

ఆగస్టు నెల 5 వ తేది మధ్యధరాసముద్రమునందలి యుద్ధనావలు, రాకపోకలకునై మార్గమునం దెట్టి సంకటములు గాని సంభవింపనట్లు ఆయత్తమయినవి. యుద్ధనావలు మాల్టా నుండి బయలువెడలి

ఫ్రెంచి యుద్ధనావలంతో చేరునట్లు ఉత్తరువు లొసంగఁబడెను. ఉత్తర సముద్రమునందు రెండు యుద్ధ నావలను జెర్మనీవారు పట్టు కొనిరి. దానివలన, మత్స్యములను బట్టుట కేగిన చిన్న యోడ లన్నియును రేవునకు వచ్చి చేరిపోయినవి. గ్రేటుబ్రిటనువారు దమ సైన్యము నంతటిని ఒకటిచేర్చిరి. ఓడల కప్తానులు (Captains) తమ యోడలకు వలసియున్నంత నేలబొగ్గుల మూటలను సేకరింపఁ దొడఁ గిరి. బ్రిటిషు దొరతనమునకు లోఁబడియున్న కాలనీలన్నియును తల్లి దేశమయిన ఇంగ్లాందునకు గావలసియున్నంత తోడ్పాటునకు సంసిద్ధము లాయెను. ఇంకను మహోగ్రముగా యుద్ధము ప్రారం భింపఁ బడలేదు.

బెలిజియము దొరతనమువారు జెర్మనీ దేశమువారంపిన శ్రీము ఖమును ధిఃకరించివైచిరి. ఇట్టి తరుణమున ఆస్ట్రియాకును సెర్వియా కును పోరు ఘోరముగా జరుగుచుండెను. జెర్మనీవారు పోలండుపై దండయాత్ర వెడలియాయెను. (ఈ పోలండు జెర్మనీ దేశపు పొలి మేరయొద్ద నున్న రుష్యావారి నగరము) ఇట్టి తరుణమున జెర్మనీ యుద్ధనావ యొకటి ఉత్తర సముద్రమునం దుండెను. లార్డు కిచనరు గారు ఈ యుద్ధమున మహాబ్రిటను సైన్యముల కంతటికిని ముఖ్యాధి కారిగా, అనఁగా కలహమునకు ముఖ్యమంత్రిగా నిర్ణీతులైరి.

ఆగస్టునెల 6 వ తేది జెర్మనితో గ్రేటుబ్రిటను యుద్ధము ప్రా రంభించినట్లుగా నుద్యోగక్రమమున తెలియ వచ్చెను. 'బ్రిటడిసీ' అను రేవునందు టర్కీకిగాను ఛిల్లీకిగాను నాలుగు యుద్ధనావలు చేయఁబడి సిద్ధముగా నుండినవి. వానిని ఆంగ్లేయ దొరతనమువారు తమ యుపయోగార్థము ఎత్తుకొని, యుద్ధానంతర మాయోడలనుగాని వాని మూల్యమును గాని త్రిప్పియిచ్చునట్లు చెప్పివేసిరి. మఱియును,

ఆంగ్లేయ దొరతనమువారు రస్తు సామగ్రి మొదలగువానిని గూర్చి యాలోచించిరి, అప్పు డందులకై నియామకులయి యున్న సభ్యులు, 'ఇప్పుడు మనము కాటకమువలన పీడింపఁ బడుదుమని భయపడవల సిన యవసరము లేదు. నాలుగునెలలకు ధారాళముగా సరిపోవునట్టి వస్తుసామగ్రి సిద్ధముగా నున్నది' అని చెప్పిరి. 'పిదప సర్ జాన్ ఫ్రెంచ్' అనువారు, బ్రిటిషు సైన్యముల కంతటికిని 'ఇన్ స్పెక్టరు జెనరల్' గా నియమింపఁబడిరి. లార్డు కిచనర్ గారును దామీ పోరు నకు యుద్ధమంత్రిగా నుండుటకు యొప్పుకొనిరి. ఆస్క్విత్ దొర వారు, జెర్మనీవారు బెల్జియము విషయముగాఁ గలిగియున్న యుద్దే శము సరియైనది గాదనియును, అందులకై తాము వారికొక శ్రీముఖము పంపియుండునట్లును దెలియఁబఱచిరి.

జెర్మనీవారు, బెల్జియముపై దండు వెడలియామెను అచ్చట యుద్ధములు జరుగుటకును ఆరంభించియామెను. ఈపోరులకు సంబం ధించియున్న రాజులందఱు దమసైన్యములకుఁ జాలినంత ధైర్య స్థైర్య ములకైన పలుకులను పలికి ప్రోత్సాహపఱచియైనది. ఐరోపా ఖండ మంతయును పెను దిగులునకును దిగ్భ్రమకును లోఁబడునది యామెను. ఈయుద్ధమునకై పార్లమెంటు మహాసభలో 105 లక్షుల పౌనులు జారీ చేయఁబడినవి. ఆంగ్లేయులు తమ సైన్యముల నన్నిఁ టిని మిగుల నవసరముతో నొకటిగూర్చిరి. అడ్మిరల్ సర్ జాన్ జెల్లీ కోస్, అనువారు నావికా సైన్యముల కంతటికిని నాయకుఁడుగా నిర్ణ యింపఁబడిరి. టర్కీ దేశమువారు కూడ తమ సైన్యముల నొకటి చేర్చుటకుఁ బ్రారంభించిరి. అయినను, అది తన రక్షణమునకై సైన్య సన్నాహము చేయునట్లును యుద్ధము చేయుటకుఁ గాదని యును జెప్పుకొనుచుండెను. ఆదినుండియే టర్కీ, యునైటెడ్

స్టేట్సు, స్వీడను దేశములు తామీ యుద్ధమునఁ జేరనట్లు చెప్పుచుండి నవి. బెల్గ్రేడునందు సెర్వియను భటులు ఆస్ట్రియా సైన్యములను దరుమకొట్ట నారంభించిరి, ఈ విషయమునుగూర్చి మన దేశమయిన యిండియా సామ్రాజ్యమునందును ఏర్పాటులు కొన్ని జరుగుచున్నవి. మన మహాఘనతచెందిన వైసరాయ్ దొరవారును ఈ యుద్ధమును సంబంధించిన ప్రకటనలు గొన్ని చేసియున్నవారు. ఇండియాలోని సామంతరాజులందఱును తమతమ శరీరములను, ధనమును, సైన్యములు మొదలగువానిని మన సార్వభౌములకు సమర్పించి తోడ్పడుటకు ముందుకు వచ్చుచున్నారు. ఐరోపా దేశమునకుఁ బోవనున్న యోడలు పెక్కులు తమతమ యున్నచోట్లనే నిలుపవలసివచ్చెను. దొరతనమువారిదివఱకొసఁగినది పోవఁగా నింకపై చెలామణికొఱకు బంగారు నాణెము లొసఁగుటను గొంతదనుక నాఁపి యుంచిరి. ఆగస్టునెల 7 వ తేదిని జెర్మనీవారు, బెలిజియమునం దొకలక్ష సైన్యముతోఁ బ్రవేశించిరి. యుద్ధము మిగుల ముమ్మరముగా నడచెను. లీజ్ నగరము (ఇది బెలిజియము నందుంచునట్టి యొక పెద్ద పట్టణము) మ్యూస్ నదీతీరమున వెలయుచున్నది. దీని చుట్టును బలమయిన కోటలు గట్టఁబడి యున్నవి. బెలిజియమువారు జెర్మనీవారి నెదుర్కొని ధైర్యస్థైర్యములతో పోరాడఁ దొడఁగిరి. శత్రుసైన్యములయందు 8000 వీరభటులు రణమునఁ గూలిరి. గాయములు తగిలినవారి సంఖ్య యింతయనుటకు వీలు గాకుండెను రణమునఁ జెదరిన కొందఱు హాలండులో శరణుచొచ్చిరి. అట్లుండియు జెర్మనీవారి మూక పైపైని మిక్కుటముగా వచ్చి పడఁదొడఁగెను. జెర్మనీవారు వైస్ మొదలగు పట్టణములను గాల్చి బెలిజియనుల కమిత నష్టములను గలిగించిరి. ఒక బెలిజియనుల యాకాశరథము జెర్మనీవారి

యాకాశరథ మొకదానిని మార్కొని నేలఁగూల్చినది. ఇట్లే హాలండు నందలి యాకాశరథమొకటి జర్మనీ ఆకాశరథము నొకదానిని బగిల్చి నేలకూల్చెను.

ఉత్తర సముద్రమునందు నావికాయుద్ధముసైతము ముమ్మరముగా జరుగ నారంభించెను. ఇందు ముఖ్యముగా ఫ్రాన్సువారును గ్రేటుబ్రిటనువారును గలిసి జర్మనీవారితోఁ గలహించెదరు. ఇంతవఱకు నీ యుద్ధమునందు జర్మనీవారు ధైర్య మవలంబించుటకుఁ దగిన కారణము లేవియు నేర్పడలేదు. కొన్ని జర్మనీ యుద్ధనావలు ముంచి వేయఁబడినవి. ఒక జర్మనీ యుద్ధనావ, బ్రిటిషువారిని సంబంధించిన సముద్ర జలములో మైనులను ('మైను' అనగా తన్ను స్పృశించు నావలను బగులఁ గొట్టివేచు నొకానొక సాధనము; ఇది నీటి మట్టమునకుఁ గ్రిందుగానే తేలుచుండును.) వేయుచుండఁగా దానిని బగులఁగొట్టి నీటఁ గలిపిరి. జర్మనీవారిని సంబంధించిన వర్తకనావలు పెక్కులు ఫ్రాన్సుభటులకును గ్రేటుబ్రిటను వారికిని జిక్కియున్నవి. ఫ్రెంచివారి యోడయొకటి, మహాప్రఖ్యాతి వహించిన "పాన్థరు" అను నొక జర్మనీ యుద్ధనావను బగులఁగొట్టి హతముచేసెను.

ఇదివఱకును ఆస్ట్రియనులవలన సెర్వియనుల కెట్టి యోటమియును దటస్థింపలేదు.

ఆగస్టునెల 8 వ తేదిని ఉత్తరసముద్రమునందు ఫిరంగులు ప్రేలినవి ప్రేలినట్లె యుండెను. ఒక నిముసమయినను విరామము లేక కాలుచుండినవి. అట్టితరుణమున జర్మనీవారి యుద్ధనావలు 19 పట్టఁబడెనో లేక పగులఁగొట్టఁబడెనో చెప్పుటకు వీలుకాదుగాని యపజయమొందినవనుటయేమో యదార్థము. గాయము దగిలినవారికిఁ జికిత్స


చేయుటకై ఇంగ్లాండునకుఁ దూర్పున నున్న రేవు స్థలములయందంత టను వైద్యశాల లేర్పఱచి యున్నారు. 'ఆంపియను' అను బ్రిటిషు వారి యుద్ధనాన యొకటి, మైనుకుఁ దగిలి ఛేదమొందెను. లార్డు కిచనరుగారు దమ సైన్యము సంపూర్ణస్థితి నొందుటకు ఇంకను 5 లక్షల వీరభటులు గావలసియుండునట్లు కోరిరి. అందులకు, ఆస్క్విత్ దొరగారు 'మన యిండియాదేశము మనకుఁ గావలసియున్నంత వీర భటులను, యుద్ధనావలకు వలసియున్నంత వీరవర్గమును బంపుటకు సిద్ధముగా నున్నదియని నుడివిరి. 'లూసిడానియా' అను బ్రిటిషు వారి నావను, జర్మని యుద్ధనావలు రెండు వెన్నంటి తరుముకొని పోవుచుండెను. ఆ బ్రిటిషునావ మహాచమత్కారత గలిగి శత్రువులకుఁ జిక్కక తప్పించుకొనెను. అయినను వెన్నంటి చనిన నావలు రెండును బ్రిటిషు నావలచే ముంపఁబడినవి. 'మారజేనియా' యను నాంగ్లేయనావ మఱియొకటియు జెర్మనీ నావలవలన తరుమఁ బడినదిగాని దానికి నైతఁ మేయపాయము గలుగలేదు. అయినను, ఇప్పటికి పెక్కు జెర్మనీ నావలను గ్రేటుబ్రిటను యుద్ధనావలు పట్టు కొనియాయెను ఇంకను బట్టుకొనఁ దగిన జెర్మనీనావలు పెక్కులు గలవు. అందు కొన్ని నావలు మిక్కిలి యమూల్యము లయినవి. ఇంగ్లాండునం దుండునట్టి ఇండియాదేశపు విద్యార్థులు పెక్కండ్రు, ఈ యుద్ధమునకుఁ దమకు శక్యమయినంత సాయము చేయఁ దలఁచి ముందుకు వచ్చియున్నారు. కానడా కాలనీవారు, తన తల్లి సామ్రా జ్యమగు నింగ్లాండునకుఁ దోడుపడు నిమిత్తము రెండు డిస్ట్రాయరులను (యుద్ధనావలను) వానియందలి 20,000 వీరభటులను నింపి యంపుట కేర్పాటు చేసియాయెను. ఈ సందర్భమున బెలిజియమువా రున్న లీజు పట్టణమును జెర్మనులు పట్టుకొనుట మిగుల కష్టసాధ్యమగు

దశయం దుండెను. వారుపడిన ప్రయాసయంతయు వ్యర్థమయ్యెను. జెర్మనీవారి నష్ట మీతరుణమునందు మిక్కుటముగానే యుండెను.

జెర్మనీవారిలోన ఉలానులను నొక తెగవారు గలరు. వీరు మిగుల మూర్ఖపు బట్టుతో బెల్జియమువారి నెదిర్చి వారి పట్టణ మయిన లీజులోఁ జూటిరి. అప్పు డట్లు ప్రవేశించిన జెర్మనీవారి నందఱను బెల్జియను వీరులు సంహరించివైచిరి. వెంటనే 'జప్లీను' అను నాకాశరథమొకటి లీజుకోటపై నాగ్నేయబాణముల వర్షింపఁ దొడఁగెను,

పడమటికి జాబులు గొంపోయిన జెర్మనీ నావయొకటి ఫ్రాన్సు వారి నావలచే నాటంకపఱుపఁబడెను. చీనా దేశమునకు దాపున నున్న సముద్రమునందు రుష్యావారికిని జెర్మనీవారికిని యుద్ధము జరి గెను. అందు నిరువైపులవారియొక్క యుద్ధనావలును నీట మునిఁగి పోయినవఁట. ఇట్టి తరుణమున జెర్మనీనాఁడు, ఇటాలీవారిని దమకు సహాయులుగా రావలయుననియును, అట్లు చేయనిచో యుద్ధమునకు రావలయుననియును భయపఱచిరి. సెర్వియావారును ఆస్ట్రియనులను డాన్యూబ్ నదిని దాటి యీవలికి రానట్లు గొట్టసాగిరి.

ఇండియాలోని సామంతరాజులందఱును, తామే వచ్చియును, తమ సైన్యముల నంపియును, శక్యమగునంత ధనమును సమర్పించి యును, తాము చేయుటకైన సాయమంతయును జేయుటకు సంసిద్ధు లుగా నుండునట్లు వాగ్దత్తమును జేసిరి. ఇందులకయి ఇండియా దేశమునం దంతటను పెక్కు స్థలములయందు గుములుగుములుగా సభలు గూడి యెట్లు తమ రాజభక్తిని వెల్లడిపఱచుట యను నంశ మునుగూర్చి ప్రసంగింపఁదొడఁగిరి.



ఆగస్టు నెల 10 వ తేది 'ఆర్లెన్సు' అను స్థలమునందు ఈదినము పోరు ఘోరముగా జరిగెను. (ఆర్లెన్సు మాగాణము ఫ్రాన్సు దేశమునం దున్నది) ఈ యుద్ధమునందు ఫ్రెంచివారు, సంపూర్ణ విజయ మొందిరి. 'ఆడ్కర్క్' అను పట్టణము పట్టుకొనఁబడి, జెర్మనీ భటులు తరుమఁగొట్టఁబడిరి. ఫ్రాన్సునందలి మ్యూల్హాసన్ అనెడు మఱియొకపట్టణముకూడ ఫ్రాన్సువారి కైవసమునకు వచ్చెను. ఆ పట్టణములోని ప్రజలందఱును ఫ్రాన్సు సైన్యములను జూచి యానందముతో స్వాగతములు పలికిరి.

పడమటి యాఫ్రికాలో నున్న, జెర్మనీవారికి స్వంతమయిన 'ఉత్తర టోగోలాండు' అను కాలనీనికూడా స్వవశమునకుఁ దెచ్చుకొనిరి. బెల్జియమువారు సైతము, జెర్మనీవారిని తమ దేశములోఁ జొఱనట్లు మిగుల సామర్థ్యముతో నెదిరించిరి. తదనంతరము, ఫ్రాన్సు వారి సాహాయ్యము లభింపఁగానే బెల్జియనులు జెర్మనులను వీరభ సముతో మార్కొని పలాయన మగునట్లు గొట్టఁదొడఁగిరి. ఈ తరుణమున బెల్జియమువారి స్థితి క్షణక్షణమునకు సుస్థిరతఁ జెందనయ్యెను.

ఫ్రెంచి సైన్యములు రాఁదగిన రైలుబాటలు, బెల్జియము ముఖ్య పట్టణమయిన బ్రెసెల్సు నగరముగుండా యింకను వచ్చుచుండినవి. ఇదివఱకును లీజ్ పట్టణము జెర్మనులకు లభింపలేదు. కావున, నెంత భయపఱుపవలయునో యంతయును జేసి చూచిరి. గాని ఫ్రెంచివారి తోడ్పాటు, అధికమగుచుండుటచే సాధ్యపడక పోయెను.

'లార్డు కిచనర్' గారు రెండవ సైన్యమునకై లక్ష వీరభటులను, చేర్చుటకు మొదలుపెట్టిరి. యుద్ధ వ్యయమునకై నాలుగు

లక్షల పౌనులు సేకరింపఁబడెను. ఆంగ్లేయులయొక్కయు ఫ్రెంచివారి యొక్కయు యుద్ధ నావలు జిబ్రాల్టరునందును సూయజ్ కెనాలు నందును గలహింప నచ్చువానిని మార్కొనుటకు సిద్ధపడి యుండినవి.

కానడా యందలి స్త్రీలు ఆసుపత్రి యోడ నొకదానిని సేకరించిపంపఁగా గ్రేటుబ్రిటనువారు దాని నంగీకరించిరి పోర్చుగలు సంస్థానము, ఇంగ్లీషు దొరతనమువారితోఁ జేసికొనియున్న యొడంబడిక ప్రకారము తనకు శక్యమయిన సాయము చేయునట్లు ఒప్పుకొనెను. స్వీడను దేశమును నార్వే దేశమును దా మెవరితోడను యుద్ధమునఁ జేరక తమయంత నూరకయుండునట్లు చెప్పివేసినవి.

జెర్మనీ దేశపు రాయబారి సెర్వియాను వదలి స్వరాష్ట్రమును గూర్చి బయలువెడలి యేగెను. సెర్వియనులు, ఆస్ట్రియనులకుఁ జోటీయక మహోగ్రముగాఁ బోరఁదొడఁగిరి. కావుననే ఆస్ట్రియా సైన్యములు వెనుదీయ నారంభించినవి.

ఆగస్టునెల 11 వ తేదిని బ్రిటిషు యుద్ధనావలకును జెర్మనీ యుద్ధనావలకును పోరు మహాఘోరముగా జరుగుటకుఁ బ్రారంభము కాలేదు. ఏలనఁగా నీయదను జెర్మనీవారు నావికాయుద్ధమునకుఁ భయపడి వెనుదీయుచుండిరి. గ్రేటుబ్రిటను దొరతనమువారి యుద్ధ నావలు జలమార్గమున జెర్మనీకి చేయుచుండిన వర్తకపు నావలను అడ్డగించుచున్నవి జెర్మనీవారినావలు చీనాప్రాంత సముద్రములయందుండుటలను గూర్చి యేమియుఁ దెలియరాకుండెను. అట్లుండుట గ్రేటుబ్రిటనువారి యిచ్ఛకు విరోధమే. అయినను ఆ ప్రాంతముల యందు మెలఁగుచున్న జెర్మనీనావల నన్నిటిని బట్టుకొని యాంగ్లేయ దొరతనమువారికిఁ దోడుపడునట్లు జపాను దొరతనమువారు వాగ్ద



**The Hon'ble. Dr. T. M. NAIR, M.D.,**

ఆనరబిల్ డాక్టర్. టి. ఎం. నాయర్, ఎం. డి.,

త్తము చేసియున్నారు. త్రాఁగునట్టి జలములయందు విషము గలుపుటకును, ప్రయాణములు కొనసాగనట్లు అయోమార్గములను ఖండించి వైచుటకును వచ్చుచుండిన జెర్మనీ భటుల నావలను మన బ్రిటిషువారు పట్టుకొని చెఱయుంచిరి. కానడా కాలనీవారు, రాజవిశ్వాసము ప్రకాశించునట్లుగా బ్రిటిషువారికొక లక్ష పిండిమూటలను సమర్పించుకొనిరి. ఆస్ట్రేలియా కాలనీవారు, తమ మాతృసామ్రాజ్యమగు గ్రేటుబ్రిటనుకు సహాయము చేయు తరుణము ఎప్పుడు వచ్చునా యని యెదురుచూచుచున్నారు.

జెర్మనీవారు, బెల్జియముపై దండయాత్ర వెడలుటయందుఁ జూపిన ప్రబల ప్రయత్నములవలన లీజ్ పట్టణము వారికి లోఁబడెను. అయినను, ఈ దినము దనుక, అందలి కోటలు జర్మనీవారికిఁ జిక్కినవి కావు. బెల్జియమువారు దానిని మిగుల పూనికతోఁ రక్షించుచుండిరి. వారు, యుద్ధభీరువులయి జర్మనీవాండ్ర శరణు చొచ్చుటకంటె ధైర్యస్థైర్యములతోఁ గోటను రక్షించుచు శత్రువుల నుఱుమాడుచుఁ బ్రాణములఁ బరిత్యజించుట లోకమున్నంతకాలము కీర్తిని స్థిరపఱుచుట యగునని దలఁచి సుస్థిరులయి నిలిచి పోరాడిరి.

జర్మనీవారు ఫ్రాన్సు మీఁదుగా దండెత్తవలయునని మొట్టమొదట నాలోచించి యున్న తీర్మానమును ఆపియుంచి, యిప్పుడు లెగ్జెంబర్గు దక్షిణ దిశగా సైన్యము నడుపవలసినట్లాలోచించి తీర్మానించుకొనిరి. బెల్జియమువారట్లు సుస్థిరులయి యుగ్రముగాఁ దమ విరోధులను మార్కొని చేసిన ఘోరాహవము జర్మనుల యాలోచనము నంతటిని మార్చివేసెను. ఇంతేగాక ఫ్రెంచివారు బెల్జియమువారికిఁ దోడుపడి జర్మను సైన్యముల నెదిర్చుటకును నవకాశము గలిగెను.

రుష్యా సైన్యములు జెర్మనీ దేశపుఁ బొలిమేర దాపునకు వచ్చుచుండినవి. ఆస్ట్రియనులు, మార్కటెన్బ్రోలోని రేవుస్థలమయిన 'ఆంటివారిని' నాశనము చేసిరి. ఆస్ట్రియాకును ఫ్రాన్సునకును గలిగియున్న స్నేహము బొత్తిగా నశించిపోయెను. ఇండియా దాపున, తిరుగుచుండు వర్తకనావలను, అక్కడివారి నక్కడనే నిలిపి వేయుచున్నట్లు మన దొరతనము వారివలన నుత్తరు వొసఁగఁబడెను. ఆ యుత్తరుప్రకారము పెక్కునావలు పట్టుకొనఁబడినవి.

ఆగస్టునెల 12 వ తేదిని మహా ఘనతను బొందిన జార్జి సార్వభౌములును, వారి రాణిగారును నేడినము 'ఆల్టర్ షాట్' అను ప్రదేశమునకుఁ బోయిరి. అచ్చట నున్న సైన్యములవారందఱును మిగులఁ గుతూహలముతో రాజ దంపతులకు స్వాగతము పలికిరి. లార్డు కిచనర్ దొరవారు సిద్ధపఱుచుచున్న దండునందు ధనాఢ్యులు 3,000 గురు యుద్ధమాడుట కిచ్చ గలవారయి వచ్చియున్నారు. బ్రిటిషు నావయొకటి జెర్మనీవారి యుద్ధనావ నొకదానిని ముంచి వైచెను. జెర్మనువారు లీజ్ కోటను బట్టునిమిత్త మెంతయో ప్రయాస పడుచుండిరి. వారికి సాధ్యపడకుండెను. ఏలనఁగా, ప్రాణములను సైతము తృణీకరించి యాకోటల నభిరక్షించుటయే తమ కర్తవ్య భారమని ఘోరముగాఁ బోరాడఁ దొడఁగిరి. ఇరువైపుల దళముల యందును సైన్యనష్టము మిక్కుటముగాఁ గలుగుచుండెను. యుద్ధమున బెల్జియము భటులతో ఫ్రెంచివారి వీరభటులును గలిసి మిక్కిలి శౌర్య పరాక్రమములను గనుపఱుపఁ దొడఁగిరి. జెర్మనుల తలంపు లన్నియు వెల్లిగలిపిన చింతపండువలె వ్యర్థములు గాఁదొడఁగెను. తుట్టతుదకు జెర్మనులు 'చెరాంగ్' అనుకోటను ముమ్మరముగా నెదిర్చిరి. అయినను బెల్జియనులు ఘోరముగాఁ బోరి వారిని

తరుమఁగొట్టిరి. ఈ యుద్ధమునందుఁ జెఱఁ బట్టఁబడినవారుమాత్రము 8,000 జెర్మనుభటులు పిదప బ్రసెల్సునుండి, వచ్చిన తంత్రీ వర్తమానమూలమున 'తత్కాల మేమియుఁ గలఁత లేదఁట. ఫ్రెంచి వారి సైన్యము గొంచెము కొంచెముగా ముందుకొత్తి వచ్చుచున్నదఁట. లీజ్ కోటకుఁ గావలసియున్నంత వస్తు సామగ్రియును గుండు మందును పంపఁబడినవి. ఉలన్సు లనెడి జెర్మనీవారు 'డాబ్రజన్' అనెడు చోటునందున్న బొక్కసమును దొరకఁదగినంత యాహార పదార్థములను అపహరించుకొని పోయిరి. (డాబ్రజన్ అనునది లీజ్ పట్టణమున కుత్తరమున 12 మైళ్లదూరమున మ్యూస్ నదికి ఎడమునైపు నందలి గట్టున నున్నది) జెర్మనీవారియొక్కయు ఆస్ట్రియనులయొక్కయు దళము లొకటిచేరి, సమ్మిళితమైన బెల్జియనుల యొక్కయు ఫ్రెంచివారియొక్కయు దళములతో నెదిరి, మహోగ్ర సంగ్రామము చేయుటకు సిద్ధముగా నుండినవి. ఆ యుద్ధము మహోగ్రముగాను మహా భీకరముగాను నుండునని భావింపవలసియుండెను. ఈ తరుణమునందు ఉత్తర సముద్రమునం దెట్టి యుద్ధము జరుగుచుండెనో తెలియరాకుండెను. గ్రేటుబ్రిటనువారి యుద్ధనావల నెదిర్చుటకు ఉత్తర సముద్రమున దాఁగియున్న యుద్ధనావలు వెలికిఁ దలచూపినవి గావు. అట్లుండియు, బ్రిటిషువారు, జెర్మని వర్తకనావలు పరదేశములకు పోవుటలను వచ్చుటలను ఆటంకపఱచుచుండిరి. ఇంగ్లాండు యువరాజుగారు (Prince of Walse) మొదటి గ్రాండియరు గార్డ్సు (First Grandier Guards) అనునట్టి దండునఁ జేరి యుద్ధ పరిశ్రమను జేయుచున్నారు. ఈ తరుణమున ఇండియా దేశ మంతయును తన చక్రవర్తిగారికిఁ జేయఁ దగియున్న తోడ్పాటునకైన ప్రయత్నములన్నియుఁ జేయుచుండినవి. ఇందులకయి ప్రజలు మూకలు మూక

లుగా సభలు గూడి పైకము వసూలుచేసి యుద్ధము నిమిత్తము సమర్పింపఁ దొడఁగిరి. స్వదేశపు రాజులందఱును సమయము తటస్థించినప్పుడు తాము ముందుకువచ్చి యుద్ధము చేయుటకు సిద్ధపడిరి. ఇవ్విధముగానే ఆస్ట్రేలియాలోని ప్రజలందఱు నెక్కువ రాజభక్తి గలిగి వెలయుచున్నారు. టాస్‌మేనియా యనెడి పెద్దదీవినుండి దొరతనము వారికి యుద్ధమున సాయముచేయుటకు వీరభటులు వచ్చునట్లుగా దినదినము అర్జీలు పోవుచున్నవి. ఇండియాలోని ప్రభు విశ్వాసపరులయిన ప్రజలవలెనే వారును గుంపులుగూడి పైకము వసూలుచేసి బ్రిటిషు దొరతనమువారికి సమర్పించుకొన మొదలుపెట్టిరి. మఱియు, మెల్‌బోర్నునందలి ముఖ్యవర్తకులందఱును, యుద్ధమునకై పోవునట్టి ఆస్ట్రేలియా సైన్యమువారికి ౧౪ నెల సంబళము ఒసఁగునట్లు వాగ్దత్త మొసఁగిరి. మన మహా ఘనతను జెందిన జార్జి సార్వభౌముల పరిపాలనమునకు లోఁబడిన రాజ్యములయందంతటను ప్రజలు దమ మితిమీఱిన రాజభక్తిని మిక్కుటముగా వెల్లడిపఱుచుచున్నారు

---

## మూఁడవ ప్రకరణము.

ఆగస్టునెల 13 వ తేది బెలిజియ మంతయును ఈ దినము కలహము లేక నెమ్మదిని జెందియుండెను. గోబఁ, బ్రెస్లా అను జెర్మను యుద్ధనావలు డార్డనల్సు అనుచోట దాఁగియుండెను.

మధ్యధరా సముద్రమునందు వర్తకనావల రాకపోకల కయిన సౌకర్యముల నన్నిఁటిని బ్రిటిషు దొరతనమువారు మిగుల నిపుణతతోఁ జేసియున్నారు. బెలిజియమునందలి లీజు పట్టణములో నున్న కోట కెదుట ౧ంకను బోరు సలుపు నిమిత్తము జెర్మనీ సైన్యములు 3 ఎదిరి నిలుచుండినవి లీజ్‌నుండి కొన్ని జ్మెరను సైన్యములు బెలిజి

యము మధ్యభాగమును జేరుట కేఁగుచుండినవి. బెలిజియనులకు తోడుపడు నిమిత్తము ఫ్రాన్సునుండి గుఱ్ఱపు దండొకటి బయలు వెడలి వచ్చుచుండెను దానివలన బెలిజియమున నింకను గొప్ప యుద్ధము తటస్థింపఁగలదని నిరీక్షింపఁ దగియుండెను. ఆస్ట్రియనులకు సెర్వియనులవలన గొప్పనష్టము దటస్థించిపోయెను. ఆస్ట్రియనులు భీతిలి సెర్వియా భటులను మార్కొనుటకు వెనుదీసిరి. ఆస్ట్రియా సైన్యములు సేన్, డాన్యూబ్ అను నదుల పల్లపు ప్రదేశముల యందు రుష్యావారిచేతఁ దరుమఁ గొట్టఁ బడినవి.


ఆగస్టునెల 14 వ తేది గ్రేటుబ్రిటను, ఆస్ట్రియాతో యుద్ధమాడఁ దీర్మానించియుండునట్లు ఆస్ట్రియాకు దెలియఁబఱచెను. బెలిజియమునందుఁ గలుగనున్నదని యిదివఱకే నిరీక్షించుచుండిన గొప్ప యుద్ధము ప్రారంభించియాయెను. యుద్ధవీరులు పెక్కండ్రు ఉభయ పక్షములయందును వీరావేశములతో ప్రతిఘటించి నిలిచి ఘోరముగాఁ బోరసాగిరి.

విరోధులకు వెనుఁ జూపక మిక్కిలి పరాక్రమవంతులయి బెలిజియమువారు యుద్ధమాడుచుండిరి. భయంకరములయిన ఫిరంగుల ధ్వని యెడవిడువక మ్రోఁగుచునే యుండెను.


జెర్మనీవారు చేయునట్టి నాశమునకు లోఁబడనట్లుగా బెలిజియమువారు లీజ్ నందున్న కోటలను గాఁపాడుచువచ్చిరి. జెర్మనీ వారు సైతమా చోటు వదలి యించుక కదలిరి. ఫ్రాన్సుదేశమునందలి 'ఆలెన్సు' అను మాగాణములనందుత్తర ప్రాంతములపై జెర్మనులు దాడి వెట్టిరి. అచ్చట ఫ్రెంచివారి యుద్ధభటులు మిగుల ఘోరముగాఁ బోరి దరుగుఁ దొడఁగిరి.

అట్లాంటిక్ సముద్రమున దాఁగియుండిన 5 జర్మనుల యుద్ధ నావలను ఫ్రెంచివారియొక్కయు బ్రిటిషువారియొక్కయు యుద్ధ నావలు వెదకఁ గొడఁగినవి. యుద్ధముల గాయములు తగిలిన వారికిఁ జికిత్సఁ జేయుటకునై ఇంగ్లాండునందు రెండువందల యేఁబది భవనములు వైద్యశాలలుగా నుపయోగించుకొనుటకై యొసఁగఁ బడినవి. వానిలో మన సార్వభౌములకు సంబంధించిన 'బాల్మొరాల్' అనునట్టి హర్మ్య మొకటి యగును. ఇండియాలో నున్న సింధియాం మహారాజుగారు ఈ యుద్ధ వ్యయములకయి యేర్పడియున్న ప్రిన్సాఫ్ వేల్సు నిధికి 10,000 పౌనులను సమర్పించుకొనిరి.

ఆగస్టునెల 15 వ తేదిని జెర్మనీవారు లీజ్ నగరమున కుత్తర పూర్వముగాఁ దరుమఁ గొట్టఁ బడిరి. లీజ్ కోటలు బెలిజియము వారి వశమునందే యిప్పటివర కుండినవి. నిన్నటిదినము ప్రారంభించిన గొప్పయుద్ధమునందు బెలిజియమువారే జయశీలులయిరి. జెర్మనీ వీరభటులు దమ ప్రాణములపై నాసయుంపక ఘోరముగాఁ బోరిరి గాని జయము లభింపలేదు. ఏలనఁగా, బెలిజియమువారు గుఱిసేర్పు గలిగి చక్కఁగా ప్రయోగించునట్టి శతఘ్నులు, జెర్మనీవారి దళములను చిందరవందర పెట్టి చెదరఁ గొట్టినవి. యుద్ధరంగమునం దెచ్చటఁ జూచినను జెర్మనీవారి భటుల ప్రేతములు లెక్కకు మిక్కుటములయి కుప్పలు గూలి యుండినవి. అట్టి భీభత్స స్థితి ననుభవించియును జెర్మనీవారు వెనుదీయరైరి. ఎట్లయినను బెలిజియమును జయించియే తీరవలయునని చాలా ప్రయాసపడిరి. ఈ దినపు యుద్ధమున మాత్రము ఇచ్చోట 2000 జెర్మనులు రణమునఁ గూలిరి. బెలిజియను వీరభటులలోని రణనిహతుల సంఖ్య మిగుల స్వల్పము. బెలిజియముననుండలి నామూరు నగరమునకు దాపున 'ఎలన్' అను స్థలము



‘బ్లుచ్చరు’ అను యుద్ధనావ. ఇది జర్మనీవారిది. మొదటి రకమునఁ జేరినది.



‘డ్రెడ్‌నాటు’ అనెడు మహా యుద్ధనావయొక్క ముందుభాగము.

నందలి జెర్మనులకును ఫ్రెంచివారికిని దటస్థమయిన కలహామునందు జెర్మనువారు ఫ్రెంసువారి ధాటికోర్వక వెన్నుఁ జూపి పాఱఁ దొడఁగిరి.

ఇది యిట్లుండఁగా రుష్యావారు ఆస్ట్రియా సైన్యములతో యుద్ధమాడి జయ మొందుచు వచ్చుచున్నారు. జెర్మనీవారు బెలిజియము ప్రజలను మిగుల హింసించుచున్నారని వాడుకొనఁబడుచున్నది.

బెలిజియమువారు ధైర్యస్థైర్యములు గలిగి జెర్మనీవారితోఁ బోరు సలిపినందులకై యాంగ్లేయ దొరతనమువారు మిగుల నానందించి పొగడి తమ సంతోషముతోడి యుపచార వార్తలను బంపిరి. రుష్యా రేవు పట్టణములలో జెర్మనులకును ఆస్ట్రియనులకును స్వంతములయి యున్న పెక్కునావలు పట్టుకొనఁబడెను. ఆస్ట్రేలియాఖండమునందలి ప్రజలు, తమ మాతృ సామ్రాజ్యమగు నింగ్లాండునకు యుద్ధవీరుల ఆహార నిమిత్తము 10 లక్షుల పొటేళ్లను బంపునట్లాలోచించి యున్నారు. ఇండియాలోని బంబయి నగరమునందు టౌనుహాలులో, కొందఱు ప్రముఖులు సభగూడి తమ ప్రభువుల కెట్లు యుద్ధము నిమిత్తము తోడు పడవలయునో యాలోచించిరి. బొంబాయి పెరీపగు 'ఫసూల్ ఫాయిచినాయ్' అనువారు, తమ రాజవిశ్వాసమును దొరతనమువారికిఁ జూపుటకు, ఇదియే యుక్తసమయమని నుడివి, బ్రిటిషు రాజాంగమువారివలన మనము పొందియున్న మేళ్లనుగూర్చి మాటలాడిరి. 'సర్ ఫెరోజ్‌షా' అనువారును, బ్రిటిషు దొరతనమువారు, పెక్కు గొప్పకారణముల నుద్దేశించి యీకలహామునఁ జేరి యున్నారను విషయమును జక్కఁగా బోధించి ప్రసంగించిరి. ఆగస్టునెల 16 వ తేది బెలిజియమునందున్న జెర్మనీసేనలును, రుష్యాలోను సెర్వియాలోను వ్యాపించియున్న ఆస్ట్రియావారి దండును బొత్తిగా నప

జయ మొందినవి. జెర్మనులు పట్టనున్న బెలిజియమునందలి లీజ్‌లోని కోట లిదివఱకును బెలిజియమువారి వశమునందే యుండినవి. బెలి జియనులకుఁ దోడ్పడు నిమిత్తము మిగుల వేగముగా ఫ్రెంచి సైన్య ములు వచ్చుచుండినవి, రుష్యావారికిని జెర్మనీవారికిని మహోగ్ర కలహము ప్రారంభమగుటకు సూచనలు గానవచ్చెను. ఇంతదనుకను సముద్రయుద్ధము ప్రారంభముకాలేదు. ఇందాఁక బ్రిటిషువారి వ్యాపారమున కేభంగము గలుగలేదు.

జెర్మనీవారికిని ఆంగ్లో ఫ్రెంచి సైన్యములకును యుద్ధ ముగ్ర ముగా ప్రారంభించి యాయెను. ఈ యుద్ధము యొక్క ముగింపును గూర్చి యెవ్వరు నేమిచెప్పుటకుఁ గాకుండెను. లక్షలకొలఁది యుద్ధ వీరులు మాఱ్ఱొకని ప్రాణములపై నాస వదలి యుద్ధ మాడఁ దొడఁగిరి. వారు నిలుచునట్టి స్థానముయొక్క నిడివి 250 మైళ్లుగ నుండెను. ఆస్ట్రియాలోని 'ల్లాయిడ్ కంపెనీ' వారు తమ నావ లలో రెంటిని బోఁగొట్టుకొనిరి. ఒకటి ఏడ్రియాటిక్ సముద్రమున మునిఁగిపోయెను. మఱియొండు ఆగస్టునెల మొదటి తారీఖున బొం బాయి వదలి బయలువెడలి వచ్చుచున్న యదనున 'అలెగ్జాండ్రియా' అనునావకు లోఁబడి పోయినది.

ఆగస్టునెల 17 వ తేదియును 18 వ తేదియును, రుష్యావారి సైన్యము, ఆసియా దేశమునకుఁ దూర్పుదెసను బ్రవేశించి యాయెను. తూర్పు ప్రష్యాయందును రెండు ప్రదేశములయందు దండును సాగిం చిరి. జెర్మనీవారును ప్రష్యాను రక్షించుటకయి మిక్కిలి త్వరిత గతితో సైన్యములను పంపిరి. పడమట జరుగుచుండిన యుద్ధమునందు ఫ్రెంచివారు జెర్మనీ దళములను దఱుమకొట్టుచునే యుండిరి. దాని వలన జెర్మనీవారికి లెక్కపెట్టుటకు గాని నష్టము తటస్థించెను.

ఇంతకుఁ గొన్ని సంవత్సరములకు మున్నే బ్రిటిషుదొరతనము వారితోఁ జేసికొని యున్న యొడంబడిక ప్రకారము జపాను దొరతనమువారు మన దొరతనమువారికి తోడుపడుచున్నారు.

జపాను, చైనా దేశముల దాపున నున్న సముద్ర ప్రాంతముల యందు నిలిచియుండిన జెర్మనీవారి యుద్ధ నావలను అచటినుండి తరుమఁగొట్టుటయే కాక, వారికి స్వంతమయిన 'కియచ్చౌ' అను రేవు పట్టణమును సైతము ముట్టడించి యుండిరి.

సెర్వియాకును ఆస్ట్రియాకును సంబంధించిన సముద్ర యుద్ధమునందు, సెర్వియా యుద్ధనావలు, ఆస్ట్రియనుల యుద్ధ నావలను రెంటిని ముంచివైచెను. మఱియొక యుద్ధనావను గాల్చివైచెను. మఱియును శత్రువుల దాడి కోర్వలేక యాస్ట్రియనుల యుద్ధనావ తల చూపలేక పాఱిపోయెను. జెర్మనీ రాజుగారు, బెర్లిన్ నగరమును వదలి 'మెయిన్సు' అను నగరమునకు వచ్చి యుద్ధమునకుఁ జేయ వలసియున్న ప్రయత్నముల నన్నిఁటిని ఆయత్తపఱుపఁ దొడఁగిరి. (మెయిన్సు అను పట్టణము జెర్మనీలోఁ బ్రవహించువట్టి రైన్‌నదికి ఎడమవైపుగా నున్నది; ఇది బలముగాఁ గట్టఁబడి యుండు ప్రపంచములోని పట్టణములలో నొకటి.)

ఆగస్టునెల 19 వ తేదిని ఫ్రాన్సులో జరిగిన యుద్ధమునందు జెర్మనీ రాజుగారయిన కెయిసర్ గారి కుమారుఁడును జెర్మనీ సామ్రాజ్యమునకు యువరాజుగారును నైనవారికి యుద్ధమున గాయము తగిలెను. ఈ యువరాజుగారికి ముప్పదిసంవత్సరముల వయస్సు. వీరే కెయిసర్ గారికి జ్యేష్ఠ పుత్రులు. 1911 వ సంవత్సరమున మహాఘనతనుజెందిన మన చక్రవర్తిగారగు జార్జి సార్వభౌములకు నింగ్లాండు

దేశమున జరిగిన పట్టాభిషేక కాలమునందు విజయము చేసియుండిన మహారాజులలో వీరొకరు. లండను మహా నగరమునుండి పంపఁబడిన బ్రిటిషు సైన్యములు సుఖముగా ఫ్రాన్సు దేశమును జేరునవియాయెను. ఆ సైన్యముల కధికారిగా పోయియుండిన సర్ జాన్ ఫ్రెంచ్ దొరగారిని, అందలి ప్రజలును ప్రభువులును మిగుల గుతూహలాయత్త చిత్తులయి పొగడి స్వాగతములు పలికిరి. పిదప, సర్ జాన్ ఫ్రెంచ్ దొరగారు ఫ్రాన్సు సామ్రాజ్యమునకు ముఖ్యాధికారియగు పాయిన్ కేరు ప్రభువుగారిని దర్శింప నేగిరి. ఫ్రాన్సునందు జరుగుచుండిన యుద్ధమున జెర్మను లింకను వెనుదీయునట్టి స్థితియందే యుండిరి. ఆల్సెస్ లొరైన్ అను మాగాణము నందలి మార్గముగుండా, ఫ్రెంచివారు ముందుకుఁ బోవుచుండిరి. ఆఫ్రికాయందలి తూర్పు దెస నున్నట్టి బ్రిటిషు దొరతనమువారికి స్వాంతమయిన టావెట అను పట్టణమును జెర్మనివారు పట్టుకొనిరి. టావెట అంత గొప్ప పట్టణమును గాదు; ముఖ్యమయినదియు గాను. ఏలనఁగా నా పట్టణ మంతయు దట్టములయిన యడవులతో నిండి యుండునది.

ఇటలీ దేశమువారు, గ్రేట్ బ్రిటను రాజాంగమువారికి విరోధముగాఁ దామిా యుద్ధమునందుఁ జేరుటలేదని ఖండితముగాఁ జెప్పియాయెను. జపాను దొరతనమువారు వ్రాసిన శ్రీముఖమునకు జెర్మనీవారు సమ్మతింపలేదు. దానివలన నీ యుభయులును యుద్ధమునకు మొదలుపెట్టవలసి వచ్చెను జపానువారు చైనావారి స్వాధిపత్య స్వేచ్ఛలను పాటించునట్లు నుడివిరి. రుష్యా సార్వభౌములగు 'జారు' గారును, తమ సైన్యము లున్న చోటికి వచ్చి చేరిపోయిరి. ఈదినము బెలిజియమునందు యుద్ధము జరుగలేదు.

ఆగస్టునెల 20 వ తేదిని, బెల్జియమునందొక గొప్పయుద్ధము జరుగు ననుట నిరీక్షింపఁబడి యుండెను. లీజునందలి కోటలు ఇంకను బెల్జియనుల వశమునందే యుండినవి, బెల్జియము దొరతనము వారు, తమకు రాజధానిగా నుండిన బ్రెస్సల్సును యుద్ధసౌకర్యముల కయి వదలిపెట్టి ఆంట్వెర్పు పట్టణమునకుఁ దమ రాజధానిని మార్చు కొనిరి. ఇట్టి తరుణమున ఉత్తర సముద్ర ప్రాంతములయందు జెర్మనులకును గ్రేటుబ్రిటను వాండ్రకును యుద్ధము జరుగుచుండెను. ఉభయ పక్షముల వారిలో నష్ట మేర్పడదయ్యెను. ఫ్రెంచి దళములు ఆల్సెస్ మార్గముగా వచ్చుచుండినవి. జెర్మనీవారు దమ దళములను ఇంకను వెనుదివియచేయుచునే యుండిరి. ఆఫ్రికాలో నుండునట్టి బ్రిటిషు సైన్యములు జెర్మనీవారిని ఈదినము జయించి వారిలోని హతశేషుల నందఱను జెఱఁ బట్టిరి. లండను మహా నగరము నుండి పంపఁబడిన సైన్యములకు మన దయామయులగు జార్జి సార్వభౌములు "కర్తవ్యమనునదే మీకు రక్షకము. మీకర్తవ్యభారమును మీరలు చక్కఁగా నిర్వహింపఁ గలరను పూర్ణవిశ్వాసము మాకుఁగలదు. ఈ యుద్ధమునందు మీరలు జయశీలురై మరలుదురు గాక! మీకే యాపదయును గలుగనట్లు రక్షించుటకు, మీ రీశ్వరానుగ్రహము వహింతురుగాక! మీయొక్కయున్నతికై నేను సర్వేశ్వరుని బ్రార్థించుచున్నాఁడను" అని వ్రాసి యొక శ్రీముఖమును బంపిరి. అట్లే లార్డు కిచనర్ ప్రభువుగారును, 'మీరలు, ఇప్పుడు మన మిత్రుల యాపదలను దొలఁగించు నిమిత్తము రణవీరులుగా పంపఁబడెదరు కాఁబట్టి, మీరలు మీ మనోబలమును, విడువని పూనికని, శాంత స్వాంతమును, మీ యలవాటు చొప్పున నమరికతో గాన్పించుటయే మీకర్తవ్యాంశము. మీయందలి యొకరొకరియొక్క చేతలనే మన

రాజ్య గౌరవ మంతయు నిలుచున్నదనుటను జ్ఞప్తి యుంచుకొనుఁడు. బెల్జియమునకును ఫ్రాన్సునకును బ్రిటిషు యుద్ధవీరుల శౌర్యపటిమ యిట్టిదని బాగుగాఁ జర్మనీ తెలియఁబఱచుటయే ప్రకృతము మీరలు బ్రిటిషు దొరతనమువారికిఁ జేయవలసిన మహోపకారము. ఇట్టి మహోపకారముకంటె మీరు చేయవలసిన కర్తవ్య మెద్దియు లేదు. మీ హృదయములు మద్య పానమునకును స్త్రీల చూపులకును జిక్కరాదు. దేవునకు భయపడి మీ సార్వభౌములకు గౌరవమును నున్నతియును గలుగునట్లు మీ కర్తవ్యమును ధైర్య స్థైర్యములతోఁ జేసి నిర్వహింపుఁడు." అని హితము బోధించిరి.

రుష్యావారు జెర్మనీవారి రాజ్యమునందు ఐదు ప్రదేశములను బట్టుకొనిరి. ఈదినపర్యంతము జరిగిన యుద్ధమునందు ఆస్ట్రియావారికిని జెర్మనులకును స్వంతములయిన 110 యోడలు పట్టుకొనఁబడినవి. టర్కీదేశము దొరతనమువారు దామీ యుద్ధమునందు యెవరితోడను జేరక ప్రత్యేకముగా నుండునట్లు బ్రిటిషు దొరతనయవారికిఁ జెప్పిపంపిరి.

ఆగస్టునెల 21 వ తేదిని ఫ్రెంచివారును బెల్జియమువారును జేరి జెర్మనీవారి నెదిరింప ముందుకువచ్చి గొప్ప యుద్ధమొనర్పనాయత్తపడిరి. జెర్మనీవారు మున్ను తాము పట్టుకొనియున్న స్థలములను వదలి వెనుదీయుచున్నారు. లీజునకును నామూరునకును మధ్య నున్న మ్యూస్ నదీమార్గమున గొప్ప సైన్యముతో నెదిరింప వచ్చిరి. రాఁగానే డైయస్టు, అను స్థలమున విరోధులను మిగుల స్థైర్యముతో నెదిరించిరి. పిదప "డ్రిల్మాంటు" అనుచోటును వినాశపఱచివైచిరి. ఇంకను లీజునందలి కోటలు బెల్జియమువారి వశము


నసే యుండినవి. ఫ్రాన్సు పొలిమేర ప్రదేశములయందు జరుగుచుండిన యుద్ధములయందు ఫ్రెంచివారే విజయమొందుచు వచ్చెదరు. బెర్లినునం దుండిన జపాను రాయబారి దమ దేశమునకై బయలు వెడలువారైరి.

ఆగస్టు నెల 22 వ తేదిని నడచిన యుద్ధమునందు బెల్జియము యుద్ధవీరులును ఫ్రెంచి యుద్ధవీరులును వీరావేశముతో ఘోరముగాఁ బోరియును దుదకు జెర్మనులే జయశీలురైరి. ఏలనఁగా, జెర్మనీ దేశము యుద్ధవీరులసంఖ్య బెల్జియను ఫ్రెంచివాండ్రు భటుల సంఖ్యకంటెఁ బెక్కుమడంగు లెక్కువగా నుండుటవలననే వారికి జయము గలుగ నవకాశ మేర్పడెను. అయినను బెల్జియమువారు, తామున్న చోటనే సుస్థిరులయి నిలిచి ఘోరముగాఁ బోరుటచేత, జెర్మనీవారు దాము దలఁచినట్లు ముందుకుఁ జొఱఁ బాఱుటకు వీలు గాకుండెను. అయినను జెర్మనీవారు, బ్రెసల్సును గొంతకాలము వఱకే తమ స్వాధీనమునం దుంచుకొని యుండవచ్చును. ఏలనఁగా, బెల్జియనులు, అప్పటికి వెనుదీసి, మఱియొకతేప ముట్టడించుటకు వచ్చుచో జెర్మనుల సంఖ్య తగ్గియుండుననియును, అట్టి యదనున శీఘ్రముగాఁ బట్టుకొనవచ్చుననియును వారు దెలిసికొనిరి. ఆల్సెస్సునందలి ఫ్రెంచివారు పెక్కు యుద్ధములయందు జయమొందుచు వచ్చిరి. మరల "ముల్‌హౌసన్" అనెడు పట్టణములోపల వచ్చి చేరిరి. (ముల్‌హౌసన్ అనునది ఆల్సెసు నందలి ఫ్రెంచివారి ముఖ్య పట్టణము. ఈయది నీల్ నదీతీరమునందు కుడిప్రక్కగా నున్నది. ఇచ్చట ప్రత్తి వర్తకము విశేషముగా జరుగుచున్నది.) ఇక్కడ జరిగిన యుద్ధమునందు ఫ్రెంచివారు జెర్మనీవారియొక్క 24 తుపాకీలను స్వవశమునకుఁ దెచ్చుకొనిరి. జెర్మనీవారు రైన్ నదీ మార్గమున

వెనుకటికిఁ బోవుచునే యుండిరి. రుష్యావారు ప్రష్యాయొక్క తూర్పు దెసగా 20 మైళ్లవఱకు పొలిమేరకులోపలఁ బ్రవేశించిపోయిరి. మిక్కిలి ముమ్మరముగా జగడము జరుగుచునేయుండెను.

ఆగస్టునెల 23 వ తేది జర్మనీవారు యుద్ధమాడకయే బ్రస్సల్సును స్వవశమునకుఁ దెచ్చుకొనిరి. అందున్నవారిలో పెక్కుఱు ఆర్ట్వెర్పుకు సాగిపోయిరి. ఏయాటంకమును లేక బ్రెస్సెల్సులో 50,000 జెర్మనీవారు, వచ్చియున్నారు. ఆస్ట్రియావారికిని సెర్వియా వారికిని జరిగిన యుద్ధమునందు సెర్వియా భటులు జయశీలురగుటయే కాక, పెక్కువేల యాస్ట్రియనులను జెఱపట్టియు, 40 ఫిరంగులను బట్టుకొనియును జయశీలురయిరి. ఆస్ట్రియనువారికి సైన్యబలము తగ్గిపోవుటచేత, తుపాకి కాల్చుటకుఁ దెలిసినవారి నందఱను యుద్ధము చేయుటకు రమ్మని పిలువఁదొడఁగిరి. ఆస్ట్రియా దేశపు పెద్ద యుద్ధ నావలలో నొకటి ముంపఁబడెను. ఉత్తర సముద్రమునందు నావలను భేదించివైచునట్టి "మైనుల" ను జెర్మనీవారు వెదచల్లి యున్నారు. అయినను, గ్రేట్ బ్రిటనువారు తమ యోడలు పోవుటకుఁ దగిన మార్గములను మాత్రము సరిపరచుకొని యున్నారు.

ఆగస్టు నెల 24, 25 తేదులయందు బెలిజియమునందు నడుమనున్న గొప్ప యుద్ధము ప్రారంభమయినది. బెలిజియమువారును ఫ్రెంచివారును గలిసి వీరావేశముతో మహోగ్రముగాఁ బోరు సలిపిరి. రుష్యావారు ప్రష్యాదేశమునం దిదివఱకే జయించియున్న మైదు ప్రదేశములు గాక యింకను ఐదు ప్రదేశములను జయించిరి. రుష్యావారు, ఇన్‌స్టర్‌బర్గు అనెడి చోటునుండి తార్న్ వఱకును జయమొందియున్నారు. జెర్మనువారు, ఈ యుద్ధమునందు వెనుదీయుచు వచ్చిరి. సెర్వియావారు, ఆస్ట్రియాలోనున్న సేవ్ అను నదిని



మేఘములమాటున సంచరించు యుద్ధనావ.
ఇందు సెర్చిలైటు సైతము జంటింపఁబడి యున్నది.



ఎండన్ అనెడి జర్మనీ యుద్ధనావ. పుట. 103.

దాటి, హంగెరి మీదుగా దండు విడియుట కెత్తివచ్చిరి. జపాను వారు జెర్మనీదేశమునకు స్వంతమయిన చైనాయొద్దనున్న 'కియూచౌ' నగరమును ముట్టడించియాయెను. జపాను సముద్రమునం దుండిన యాస్ట్రియా యుద్ధనావలోని యుద్ధసాధనముల నన్నిటిని దీసివైచి, 'డీస్టుసర్' అను చోటికిఁ బోవునట్లు దాని కాజ్ఞ యొసఁగిరి. బెలిజియము సైన్యమంతయును ఆన్ట్వెర్పును జేరియుండెను. జెర్మనీవారిది వఱకుఁ జెప్పినట్లుగా ఆన్ట్వెర్పునం దున్నారు.

ఫ్రెంచివారి సంఖ్య ఆల్సెసులో వృద్ధినొందుచుండెను. జెప్లిన్ అనెడి జెర్మనీవారి యాకాశరథ మొకటి ఫ్రాన్సువారి పొలిమేరలోఁ బ్రవేశించి యెగురుచుండఁగా, ఫ్రెంచివారు దానిని గాల్చి నేలఁ గూల్చిరి. ప్రష్యాలో రుష్యా భటులు లింకను బెర్కు జయములను బొందిరి.

ఆగస్టునెల 26 వ తేది మాన్సిలునుండి లగ్జెంబర్గువఱకును గల యెల్లల యొద్దగా బ్రిటిషు వారియొక్కయు ఫ్రెంచివారియొక్కయు సైన్యములు జర్మనుల నెదిరించినవి. బెలిజియమునందలి ముఖ్య పట్టణములలో నొకటియైన నామూరు అనుదానిని జర్మనీవారు పట్టుకొనిరి. ఈ యుద్ధమునందు బ్రిటిషువారియొక్కయు ఫ్రెంచివారియొక్కయు సైన్యములు గొంత వెనుదీసినవి ఫ్రాన్సునుండి 20,000 జెర్మనీభటులు 'చెరల్‌రాయ్' అనెడు చోటికి వచ్చి దానిని స్వాధీనపఱచికొనిరి. మరల దానిని బెలిజియమువారు పట్టుకొనిరి గ్రేటు బ్రిటను సైన్యములు మాన్సు అనెడు స్థలమును మిగుల జాగ్రత్తతో కాపాడుచున్నవి. 'రాయల్‌స్కాట్ గార్డ్సు' అనెడు బ్రిటిషు సైన్యమునందు లెఫ్టినెంటుగా నుండిన 'యరల్ ఆఫ్ లేవన్' అను వారికిఁ జక్కఁగా గాయము దగిలిపోయెను ఈ యుద్ధమునందు బెలిజియము

వారికి మొత్తమున దండులోఁ గలిగిన నష్టము 10,000. రుష్యా వారు మిక్కిలి ధైర్యసాహసములతో ప్రష్యా దేశమున ముందుకుఁ దూఱుచు నేయుండిరి. ఇంతదనుక ప్రష్యాలో రుష్యనులు 40 మైళ్ళ వఱకును జొచ్చియున్నాయెను. ఇంకను 300 మైళ్ళకు ముందేగి బెర్లిను రాజధానిని బట్టుకొనవలయుననుట వీరి యభిప్రాయము. అచ్చట కియాంచౌనగరము జపానీయుల ముట్టడికి లోఁబడియేయున్నది. అనావశ్యకముగా ప్రాణచ్ఛేదము గలిగించుట వారి యభిమతము గాదు.

ఆగస్టునెల 27 వ తేదిని, మ్యూస్ నదికి పడమట బ్రిటిషు ఫ్రెంచిసు సైన్యమును జర్మనులు తాఁకి పోరిరి. విరోధులకు చోటీయక మిగులఁ దీక్షముగా బ్రిటిషువారి సేనలును ఫ్రెంచివారి సేనలును బోరినవి. అయినను భయంకరముగా శత్రువులు శతఘ్నులు ప్రేల్చుటవలన ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు ముందుకుఁ బోవుటకుఁ గాకుండెను నామురారులో నున్న యైదు కోటలను జెర్మనీవారు స్వాధీనమునకుఁ దెచ్చుకొనిరి. బెలిజియమునం దింకను నాలుగు కోటలు బెలిజయనుల యధీనమునందే యుండినవి.

నేఁడు జరిగిన యుద్ధము 36 గంటల వఱకును గొనసాగినది. ఈ యుద్ధమునందు బ్రిటిషు సైన్యములోని భటులు 2,0 0 వఱకును రణ నిహతులయి వీరశయన మలంకరించిరి. ఏలనఁగా గ్రేటుబ్రిటను సైన్యములను విరోధులయొక్క రెండు శాల్బలములదండులును రెండు ఆశ్వీక భటుల సైన్యములును తాఁకి పోరినవి. పిమ్మట, జెర్మనీవారు, బెలిజియమునందు మతవిషయములను ముఖ్యపట్టణముగా వెలయుచుండిన మాలీన్సు అనెడి స్థలమును నాశముచేయుటకుఁ బ్రయత్నించి యచటనున్న 'కతీడ్రిల్' అను గొప్ప క్రైస్తవాలయమును 200 ఇండ్లను నాశపఱచిరి. ఇంతలో బెలిజియమువారు వారి నెదిర్చి

తరుమఁ గొట్టిరి. జెర్మనీవారు ఆకాశరథము నెక్కి ఆగ్నేయబాణముల వర్షించిరి. దానివలన నేమాత్రము గొప్ప ఛేదము గలుగలేదు. ఆ యాకాశరథమును గాల్చి నేలఁ గూల్చిరి. జెర్మనీవారికి 'లొవెయిన్' అనుచోట జరిగిన యుద్ధమునం దెక్కువ నష్టము గలిగెను. జపానువారు 'కియాచా' ముట్టడిని విడువని పూన్కిని వహించి కొనసాగించుచుండిరి. జెర్మనీ చక్రవర్తిగారు, ఆ పట్టణము శత్రువుల పాలు సేయక కాపాడునట్లుత్తరు వంపిరి.

ఆగస్టునెల 28 వ తేదిని ఆంగ్లో ఫ్రెంచి దళములు, ఇంకను కొంత వెనుదీయవలసినవారైరి. అయినను, బెలిజియమునందు డ్రక్సుకును వాస్టసుకును మధ్యను ఫ్రెంచివారు జయమొందుచు వచ్చుచున్నారు. మాన్సులో జరిగిన యుద్ధమునందు ప్రష్యావారు చాల వఱకు మ్రగ్గిరి. అప్పుడు బ్రిటిషు సైన్యములలో నూటికి మూఁడు చొప్పుననే నష్టము గలిగెను.

ఆఫ్రికాలోని టోకోలాండునందు జెర్మనీ భటులు బ్రిటిషు వారికి శరణాగతులయిరి. రుష్యావారు ప్రష్యాలోఁ జాలదవ్వు ప్రవేశించి యింతకు రెండు పట్టణములను సైతము పట్టుకొనిరి.

ఆగస్టునెల 29 వ తేది జెర్మనీవారి వర్తకపునావ నొకదానిని బ్రిటిషువారి యుద్ధనావ యొకటి ముంచివైచెను. మఱియొక జర్మనుల యుద్ధనావసైతము ముంచఁబడెను. ఈ దినము జరిగిన యుద్ధమునందు బ్రిటిషువారినే జయము వరించెను. బెలిజియమునందు జరిగిన యుద్ధమున ప్రష్యావారు పోవుటకు మార్గములేక బ్రిటిషువారు, వారిని బరివేష్టించుకొని చుట్టిచుట్టి కొట్టిరి. మిక్కిలి సమర్థమయిన జర్మనీ సైన్య మొకదానినికూడ జయించిరి. దానివలన జర్మనీవారికి

మిక్కుటముగా నష్టము గలిగెను. నార్ సీకిని వాస్‌జసునకును నడుమ నడుచునట్టి యుద్ధమందు, ఫ్రెంచివారు జయమొందుచునే వచ్చిరి. దీనివలన సైతము జర్మనీవారి కెక్కువ నష్టము గలిగిపోయెను. ఫ్రెంచివారీ యుద్ధమునందు పొందియున్న జయమువలన నేయభ్యంతరముగాని లేక ముందుకే వచ్చుచుండిరి. రుష్యాదేశపు వీరభటుల వాహినులు జలప్రవాహమువలె ప్రష్యా దేశముపై వ్యాపించుచునే యుండినవి. కాస్సక్కులను రుష్యాదేశపు వీరభటుల మిగుల ధైర్యముతో ప్రష్యాలో గలహించుచున్నారు. ఆస్ట్రియనులు మిగుల ఘోరముగాఁ దరుముఁబడుచుండిరి.

ఆగస్టునెల 30 వ తేది ఉత్తరసముద్రమునందలి హెలిగోలాండు అనెడి స్థలమునకుఁ దాపున మూడు జర్మనీ యుద్ధనావలను బ్రిటిషు నావలు సముద్రమునఁ గలిపియాయెను. ఈ యుద్ధము 8 గంటల దనుక జరిగెను. ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు గూడలో యను స్థలమును నాశముచేసిరి. ఇట్టి తరుణమున ఇండియానుండి గుఱ్ఱపు దళములు రెండు పంపఁబడినవి. బ్రిటిషువారియొక్కయు ఫ్రెంచివారియొక్కయు సైన్యములకును జెర్మనీవారి సేనలకును నేఁడు జరిగిన యుద్ధమునందు జర్మనీవారే వెనుదీయువారైరి. బ్రిటిషు సైన్యములు ఫ్రాన్సు దేశమునకు కానడానుండియు గ్రేటుబ్రిటనునుండియు వచ్చుచుండినవి. జర్మనీవారిచే, చరిత్రా ప్రసిద్ధమయిన 'లూవేయిన్' నగరము, గాల్చి నేలమట్టము చేయఁబడెను. రుష్యా సైన్యమువారు ప్రష్యా దేశమున చాలదూరము లోపలికిఁ జొచ్చియాయెనని దెలియ వచ్చినది. వారిదివఱకును ఎచ్చటను జయశీలులుగానే కన్పట్టుచున్నారు.

ఆగస్టునెల 31, సెప్టంబరునెల 1 వ తేది యగు నీ దివసముల యందు లూవేయిన్ పట్టణము దగ్ధమగుచుండెను. దీనివలన నెక్కువ ఛేదము గలిగెనని చెప్పవలసిన యవసరము లేదు. ఇది బెలిజియములోని ముఖ్యనగరములలో నొకటి. దీనియందు 45,000 జనులు వసించుచుండిరి ఈనగరమున రమణీయములగు కట్టడములు గలవు. అందు సుప్రసిద్ధము లయినవి—క్రైస్తవాలయము, యూని వర్సిటీ భవనము, మ్యూజియము, సంగీతశాల, టౌనుహాలు లోనగు నవియు నందనవనములు పెక్కులును గలవు. ఇవియన్నియు నక్కటా జర్మనీవారి యగ్నిహోత్రమున కాహుతియయ్యెను. ఇందలి జనుల ముఖ్యమయిన హస్తశిల్పము కంబళములు నేయుట, ఈ లువైన్ నగ రము బ్రెసల్సు పట్టణమునకుఁ దూర్పున 15 మైళ్ల దూరమునం దున్నది. ఈదినము సముద్రయుద్ధము 'హెలిగోలాండు' అనుచోట జరిగెను. (హెలిగోలాండు అనునది జర్మనీకి నుత్తరమున నుత్తర సముద్రమునం దుండు నొక దీవి.) ఈ యుద్ధమునందు బ్రిటిషువారి మొదటి గుండునకే జర్మనీవారి యుద్ధనావ ఛేదమొంది నీట మునిఁ గెను. ఈ జలయుద్ధము మిగుల ఘోరముగా 8 గంటల పర్యంతము జరిగెను. ఈ యుద్ధమునకుఁ బాపఁబడిన గ్రేటుబ్రిటనువారి యుద్ధనావ లన్నియు మిక్కిలి దృఢములయినవి. వానిలోన 'ఆర్థూసర్' అనెడి నావ మిగుల నిపుణత గలిగి జగడము చేసెను. జర్మను భటులలో 1,200 వఱకును జెఱపట్టఁబడిరి. బ్రిటిషువారికి ఈ యుద్ధమునఁ గలి గిన నష్టము చాల తక్కువయైనది. బెలిజియమునందున్న మాన్సు, కెంబ్రైయను ప్రదేశములయందు జరిగిన యుద్ధములలో బెలిజియము వారు కొంత వెనుకకుఁ దరుమఁబడిరి. ఫ్రాన్సు దళముల కేర్పడిన నష్టముకంటె నెన్నియో మడంగులు ఎక్కువగా విరోధులకుఁ గష్ట

నష్టములు సంభవించెను. ఈ యుద్ధము, ఇదివఱ కితర ప్రదేశముల యందు జరిగినవానికంటె మిగుల ఘోరమయినది. అయినను దుది వఱకును గ్రేటుబ్రిటను దళములు విరోధుల నెదిర్చి మిగుల ధైర్య స్థైర్యములతోఁ బోరాడినవి. ఆకారణమునుబట్టి యిట్టియదనున బెల్జి యమువారి బలము కొంత యధికమగుచు వచ్చెను. రుష్యావారు, ఇంకను విరోధుల దేశములో పెక్కు దళములతో ముందుకు చొచ్చు చునే యుండిరి. రుష్యా సైన్యములు గలీషియాలో ఆస్ట్రియనుల యొక్క బలాఢ్యమయిన దళములచే మార్కొనఁబడి కొంత వెను దీసినవి. అట్టి స్థితియందుండియు వారు ధైర్యము చేవదలక యుద్ధ మాడిరి. ఈ కారణమునుబట్టి ఆస్ట్రియనులకు సంభవించిన నష్టము చెప్పితీరదు.

సెప్టంబరునెల 2 వ తేదిని బ్రెస్సెల్సులో జెర్మనీవారు వచ్చి చేరియుండుటచే నందుండిన జనములకుఁ జాలినంత యాహారము లభిం చుట దుష్కరమాయెను. అచ్చట కాటకమే తలచూపునట్లుండెను. ఫ్రాన్సు దేశమున జరుగునట్టి యుద్ధములయందు ఫ్రెంచివారే యీ యదనున జయమొందుచు వచ్చెదరు. జెర్మనీవారు వెనుదివియుచునే యుండిరి. నేఁడు కైస్ అనుచోట నడిచిన జగడమునందు ఫ్రెంచి వారు జయమొందుటయును, జెర్మనీవారు చాలదూరమునకు వెను దీయుటయును దటస్థములయినవి. అయినను, ఈ ప్రదేశమునందు మహోగ్రముగా నొక ఘోర యుద్ధము జరుగఁగలదని యెదురు చూడఁబడుచున్నది. ఏలనఁగా, జెర్మనీవారి సైన్యములు రానురాను అధిక మగుచున్నది బెల్జియమునందలి దినాంట్, సారిరాయ్, మాన్సు అనెడి ప్రదేశములయందు జరిగిన యుద్ధములయందు బెల్జి యమువారి సైన్యములును ఫ్రెంచివారి సైన్యములును, గ్రేటుబ్రిటను

వారి దళములును గొంత వెనుదీయుచుండినప్పటికిని దమ విరోధులు ముందునకు రాకుండునట్లు మిగుల సామర్థ్యముగలిగి శౌర్యసాహసము లతో నెదిర్చి యుద్ధ మాడుచుండినవి. ఇవ్విధముగా నీయుభయ పక్షముల వా రతిభీకరముగాఁ బోరుచుండినప్పటికిని, గాయము తగిలిన బ్రిటిషు యుద్ధభటుని జెర్మనీ చికిత్సకులును, గాయపడిన జెర్మను యుద్ధవీరుని బ్రిటిషు చికిత్సకులును జికిత్సచేసి యుపకరించుచు వచ్చెదరు. ఇంగ్లాండు దేశమునందలి క్రిక్కెట్టియరులు యుద్ధ శాస్త్రాభ్యాసమును చేయుచు వచ్చెదరు. తరుణము తటస్థించినప్పుడు పోలికలనిలో వీరవిక్రమము సలుపవలయు ననుటయే వీండ్ర యుద్దేశమును నుద్యమము నగును.

---


## నాలుగవ ప్రకరణము.

సెప్టంబరు నెల 3 వ తేదిని ఆంగ్లో ఫ్రెంచి సైన్యములకును జెర్మనీ దళములకును దొలిదినమువలె నీయుద్ధము జరిగెను జెర్మనీ వారి యాకాశరథ మొకటి ఫ్రాన్సు దేశపు ముఖ్య పట్టణమయిన పారీసు నగరపై నెగురుచు నాగ్నేయ బాణజాలముల వైచిరి. అట్టి ఘోరకృత్యమువలన నెట్టియాపదయును దటస్థింపలేదు. బెలిజియము నందు జరిగిన భయంకర యుద్ధమునందు, జెర్మనీవారికి గ్రేటుబ్రిటను సైన్యములయొక్క శౌర్య సాహసములు చక్కగాఁ దెలియవచ్చెను. ఏలనఁగా, వారు ప్రాణములను సైతము లక్ష్యపెట్టక యెట్లయినను బ్రిటిషు సైన్యములను జయింపవలయునని యొక్కమనస్సుతోఁ బడుచుండిన పాటులన్నియును గొనసాగవయ్యెను రుష్యా సైన్యమువారు ప్రష్యాలోఁ జాలదూరము ప్రవేశించి ఘోరముగాఁ బోరు సలుపుచునే యుండిరి. ఈ కారణమునుబట్టియే ఫ్రాన్సునకుఁ బంపియుండిన సైన్య


ములలోఁ గొన్నిఁటిని మరలివచ్చి ప్రష్యాలోఁ బ్రవేశించియున్న రుష్యావారి నెదిర్చునట్లుగా జర్మనుల దళముల కుత్తర వ్రాసఁగిరి, ఈ సంగతి స్పష్టముగాఁ దెలియవచ్చియును రుష్యా సైన్యమువారు కొంచె మయినను వెనుదీయక ధైర్యముతో నిలిచి పోరఁ దొడఁగిరి. రుష్యా సామ్రాజ్యమునకు రాజధానియైన సెంటు పీటర్సుబర్గు పేరు పీట్రో గ్రేట్ అని మార్చఁబడెను. రుష్యా సామ్రాజ్యములో జెర్మనులు ప్రవేశించి 'వార్సా' అను పట్టణమునొద్ద చేసిన యుద్ధమునందు రుష్యా వారికే యీ తరుణమునం దనుకూలము లేర్పడుచుండెను. వీం(డు గలీషియా అను చోటునందు ఒక గొప్ప జయమును బొందిరి. ఇప్పుడు ఆస్ట్రియాలో నలువది మైళ్లి దూరమునకు లోఁ జొచ్చి యున్నారు.

సెప్టెంబరునెల 4 వ తేది: ఫ్రాన్సుకు తలనగరమయిన పారిసున కుత్తరమున 50 మైళ్ల దూరమున 'కాంపొయేన్' అనుస్థలము నందు, ఆంగ్లో ఫ్రెంచివారి సైన్యములకును జెర్మనీవారి సైన్యముల కును ఘోరముగా పోరు జరిగెను. ఈ కలహమునందు బ్రిటిషువారి గుఱ్ఱపుదళములు మిగుల శౌర్య సాహసములతో ఎదిరించి యుద్ధమాడఁ దొడఁగెను. దానివలన విరోధులను వెనుకటికిఁ బోవునట్లు గొట్టి వారి తుపాకులను పదింటిని పట్టుకొనెను.

జెర్మనీ యువరాజుగారి సైన్యములును అపజయ మొందినవి. అయినను, ఈ యుద్ధమునందు మన వైసరాయ్ గారయిన లార్డు హార్డింజ్ దొరగారి పుత్రులయిన లెఫ్టినెంటు ఆనరబిల్ ఇ.సి. హార్డింజ్ దొరగారు గాయమొందిరి. సైన్య కార్యముల కనుకూలముగా ఫ్రాన్సు దొరతనమువారు తమకు ముఖ్య నగరముగా నుడిన పారిస్ నగరమును వదలి ఫ్రాన్సు దేశమున పశ్చిమపు టొడ్డుననున్న బోర్డో



బ్రిటిషువారి ‘పెట్టా’ అనెడి పెద్ద ఆకాశ నావ.



ఫ్రాన్సువా రుపయోగించునట్టి ‘స్పెయిను’ అనెడు క్రొత్త యుద్ధనావ.

నగరమును రాజధానిగాఁ జేసికొనిరి. రాజధానిని బోర్డో నగరము నకుఁ మార్చుటకుఁ గారణము పారిస్ నగరము శత్రువుల పాలగు ననెడి భీతికాదు. దేనికిని జాగ్రత్త యావశ్యకముగనుక నట్లు మార్పఁ బడెను. రుష్యావారు, లెంబర్గు అనుచోటికి దాపున, మఱియొక గొప్పజయమును బొందిరి. ఇంతటితో మఱియు నాచోట దృఢ ములుగాఁ గట్టఁబడియున్న పట్టణమును 180 తుపాకులను స్వవశము నకుఁ దెచ్చుకొనిరి. జపానీవారు చీనాదేశమునందు జెర్మనీదేశము నకు స్వంతములుగానుండిన ద్వీపములను తమ స్వాధీనమునకుఁ దెచ్చు కొని, ఆ సముద్ర ప్రాంతములయందు జెర్మనీవారు వెదచల్లియుండిన మైను లనునట్టి నావికా విచ్ఛేద ఘోర సాధనములను వేయివఱకును ఎత్తిపాఱవైచిరి.

సెప్టెంబరునెల 5 వ తేదిని జెర్మనీవారు పారిసుకుదాపున వచ్చి వేయుదురేమో యని నిమిష నిమిషమునకు నిరీక్షింపఁబడుచుండెను. అయినను పారిసుకోటలలో నున్న రక్షకసైన్యమువారు, విరోధులను 16 మైళ్ల దూరమునకు లోపల రానట్లు ఎదిర్చి కొట్టుచున్నారు. పారిసులోని జనులు భయపడి పట్టణమునుండి బయలువెడలి యితర ప్రదేశములకు వలస పోయెదరు. అట్లు వారు స్వగృహము లను వదలి దవ్వులకు పోవుటకుఁ దగిన కారణములుగాని సూచ నలుగాని యేవియు లేవు. ఏలనఁగా ఫ్రెంచి సైన్యము వారును బ్రిటిషు సైన్యమువారును మొత్తములు మొత్తములుగా నగరము చుట్టునిలిచి విరోధుల నెదిరించుచుండిరి. ఈదినపు యుద్ధమునందును రుష్యనులకు ఆస్ట్రియనుల మీఁది జయము గలిగెను. ఇంతదనుక రుష్యావారికి చెఱకు దొరకియున్న ఆస్ట్రియనులసంఖ్య 40,000 లకు దగ్గఱ యుండవచ్చును. జెర్మనీవారు వెదచల్లియుండిన మైనులవలనఁ

గొట్టఁబడి స్వీడ్ అనెడి టార్పిడో నావ యొకటియు వర్తకపు టోడ యొకటియు మునిఁగిపోయినవి.

సెప్టెంబరు నెల 6 వ తేది ఫ్రాన్సునందు జెర్మనీవారికిని ఆంగ్లో ఫ్రెంచి సైన్యముల వారికిని ఇంకను కలహములు జరుగుచుండినవి. జెర్మనీ సైన్యములు పారిస్ నగరమునఁ బ్రవేశించుటకు పెక్కు మార్గములఁ బ్రయత్నించిరి. వారు పోవునట్టి మార్గములందంతటను ఆంగ్లో ఫ్రెంచి సైన్యములవా రెదిరించి నిలిచి విరోధులను దరుమఁ గొట్టుచువచ్చిరి. రుష్యనులు లెంబర్గును ముట్టడించి మిక్కిలి చాతుర్యము గనఁబఱచి పట్టుకొనిరి. ఆస్ట్రియనులకుఁ గొప్పయపజయము గలిగెను. రుష్యావారు లెంబర్గును స్వాధీనపఱచుకొనుటవలన వారింకను ఆస్ట్రియా రాజ్యము లోపలఁ జొఱఁబడుటకు మార్గ మేర్పడినది. ప్రష్యాకు తూర్పు దెసయందును వీరింక ధారాళముగా సంచరింపవచ్చును. జెర్మనీవారికి ఛేద మొందిపోయిన యేఁడు యుద్ధనావలు కీల్ కాలువకు దాపున మూచఁబడి యుండవలయునని యుద్దేశింపఁ బడుచున్నది. అట్లుగానిచో నీనావల కెట్టియాపద ఘటిల్లెనో చెప్ప వీలుపడదు.

ఇంగ్లాండు దేశపు మంత్రిస్థైన ఆస్క్విత్ దొరగారు, లండను నందలి గిల్డుహాలులో, ఇంగ్లాండులోని తాత్కాలికస్థితిని, ఏకారణమునుబట్టి యింగ్లాండుదేశ మీ యుద్ధమునఁ బ్రవేశించునో దాని కారణమునుగూర్చి మిగుల దయార్ద్రహృదయులయి పలికిరి. ఉత్తరయిండియాలోని బిక్కనీరు మహారాజుగారును, కిస్సన్‌ఘర్ మహారాజుగారును జోధపుర మహారాజుగారును, రుత్లాము రాజుగారును సచ్చిన్ నవాబుగారును నేపాలము మహారాణిగారి రెండవ కుమారులును బ్రిటిషు దొరతనమువారియెడలఁగల రాజభక్తి పెంపున ఇప్పుడు

నడుచుచున్న యుద్ధమునం దాము సైతము చేరి విరోధులను మారొ్కని యుద్ధమాడునట్లు వాగ్దత్త మొసంగిరి.

సెప్టెంబరు నెల 7 వ 8 వ తేదులయందు ఫ్రాన్సులో జరిగిన యుద్ధమున బ్రిటిషు సేనలు, ఆగస్టు నెల 2 వ తేది మొదలు సెప్టెంబరు నెల 2 వ తేదివఱకును, విరామము లేక యుద్ధమాడినవి. పిమ్మట, కొన్ని రోజులు యుద్ధము మాని యుభయ సైన్యములవారును, కొంత విశ్రాంతి కలిగియుండిరి. ఇదివఱకును, బ్రిటిషు సైన్యమువారిలో నేర్పడిన జననష్టము 15,000. ఇంకను పెక్కురు కానంబడక పోయిరి. కాంబట్టి వారు, మరలవచ్చి చేరంగలరని నమ్మవలసియుండెను గ్రేటు బ్రిటను సైన్యములు, మిగుల చాతుర్యము కలిగియు, శౌర్యసాహసములను వహించియు యుద్ధమాడినవనియును, అట్లున్నప్పటికిని, మన కింకను పెక్కువేల యుద్ధవీరులు కావలసి యున్నారనియును, సర్ జాన్ ఫ్రెంచి దొరగారు, వ్రాసియున్నారు. ఫ్రెంచి సైన్యములును, బ్రిటిషు సైన్యములును, సెంటు క్వెంటిన్ అనెడిచోట యుద్ధమాడి జయించిరి. లిల్లి, వెలెన్షియా అనెడి ప్రదేశములయందు ఫ్రెంచి సేనాధిపతియగు జాఫ్ రే దొరగారు, జెర్మనీ సైన్యములను, జక్కంగాం గొట్టి పాఱం దరిమిరి. వారు ఇప్పుడు మరన్ అనెడు నదీతీరమునకు వచ్చుచున్నారు. ఆంగ్లో ఫ్రెంచి సైన్యములును విరోధుల నెదిర్చుటకు ముందుకు వచ్చుచున్నవి. (మార్ న్ నది పారిసు నగరమునకు దాపున ప్రవహించుచున్న సేనునదితోం గలియునట్టి యొక ఉపనది.) గలీషియాలోని ఆస్ట్రియావారు, రుష్యా సైన్యములతోం బోరాడి అపజయమునే పొందుచున్నారు.

సెప్టంబరు నెల 9 వ తేదిని, మార్ న్ నదీ తీరమునకు వచ్చుచున్న జెర్మనీవారి దళములు, ఆంగ్లో ఫ్రెంచి సైన్యముల మా

ర్కాని యుద్ధమాడి ప్రతిశూరుల ధాకకు తాళలేక, వెనుదీయునవి యయ్యెను. జెర్మనీవారు, బెలిజియము సైన్యములతో గొప్పయుద్ధ మొకటి చేసినపిదప, గెంటు నగరముగుండా పోవుచుండిరి. బెలిజియనులు, ఆనకట్టలు వెర్పులో నున్న, ఆనకట్టులను, తెరచి నీరు వదలి పెట్టిరి. దానివలన జర్మనీవారు పోవు మార్గములెల్లను, ఱొమ్ము బంటి నీటితో నిండిపోయెను. అట్టి జలముననే యుభయ సైన్యముల వారును నిలిచి రోషావేశముతో యుద్ధమాడిరి జెర్మనీ సైన్యము వారికి లెక్కలేని తుపాకులు నష్టమయ్యెను. నీరభటులలో మూడు వేలకు యుద్ధమునఁ గూలిరి. పిమ్మట గెంటు డినాండు అనుపట్టణమును కాల్చి వేసిరి. రుష్యావారు పైపైని ఆస్ట్రియావారిని జయించుచునే వాండ్రయొక్క కోటలను యుద్ధ సాధనములను బట్టుకొనుచుండిరి. ఇంకను ఆస్ట్రియాదేశపు వస్తువులు తక్కినవియు, రుష్యావారికి లభింపసాగెను.

సెప్టంబరు నెల 10 వ తేదిని, ఫ్రాన్సుకును జెర్మనీకిని మధ్యనున్న సరిహద్దుభూములయందు జెర్మనీసైన్యములకును ఆంగ్లో ఫ్రెంచి సైన్యములకును యుద్ధము జరుగఁ దొడఁగెను ఈయుద్ధములయందు నుభయ సైనికులును మిగుల వీరావేశముతోఁ బోరఁదొడఁగిరి. జెర్మనీవారు పోవునట్టి మార్గములయందంతయు నపజయము నొందుచునే వచ్చిరి. కావున జెర్మనీవారికి నష్ట మెక్కువ కలిగెను. వార్సా లో నున్న రక్షకసైన్యము జెర్మనీ సైన్యములోని పెక్కుఅను పట్టుగొనెను. ఫ్రాన్సువారు, వాండ్రయొద్ద నున్న యుద్ధసాధనము లనేకములను దీసికొనిరి. ఆస్ట్రియావారికిని, రుష్యావారికిని, మిగుల ఘోరముగా యుద్ధ మీదినము జరిగెను రుష్యావారే యుద్ధమున జయించిరనుటకు సందేహము గలదా?

సెప్టెంబరు నెల 11 వ తేదిని ఫ్రాన్సు దేశమునందలి, ఆంగ్లో ఫ్రెంచి సైన్యములకు నెట్టి అపాయముగాని తటస్థించలేదు. జెర్మనీ వారే వెనుదీయుచుండిరి. వాల్జస్, ఆల్సెను అను ప్రదేశముల యందును, ఉభయ సైన్యములవారియొక్క స్థితి గతులు కొంటివలెనే బ్రిటిషు సైన్యము వారి ధాక కోర్వక జెర్మనీసేనలు ఇరువదిఅయిదు మైళ్లవఱకును, వెనుకకు మరలి పాఱిపోయెను. గాయపడిన బ్రిటిషు యుద్ధవీరులు కాంపేయర్ ప్రదేశమున జరిగిన యుద్ధమునుగూర్చి మిక్కిలి స్తుత్యముగాఁ బలుకుచున్నారు. ఆ కలహమునందు ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు, తమ విరోధి సైన్యములకంటె, ఎన్ని యోధుడంగులు తక్కువగా నుండినప్పటికిని, అధైర్యపడక మిక్కిలి శౌర్య స్థైర్యములతోఁ బోరాడిన అంశము, మిక్కిలి ఆశ్చర్య పడతగినదిగానే యున్నది ఇప్పుడు జెర్మనీవారి దళములు గొన్ని, ఆస్ట్రియాదేశమునకు, తోడుపడవలయునను తలంపుతో గలీషియానుగూర్చి పోవుచున్నవి. అట్లు వచ్చునట్టి జెర్మనులతో నిలిచి పోరాడుటకు రుష్యా దేశపు సైన్యములు సిద్ధముగానే యున్నవి. ఆస్ట్రియావారు, ఏడ్రియాటిక్ సముద్రమున మితిలేని మైనులను వెదచల్లి యున్నారు. అంతేకాక మాంటినీగ్రో గట్టులను నాశముచేయఁ బ్రయత్నించిరి. ఈ మైనులతో మోఁదికొని 'ఓషియానిక్' అనెడు గ్రేటుబ్రిటను వారి నావయొకటి మునిఁగిపోయెను. ఆ నావనున్న జనులందఱును దప్పి బ్రతికిరి. మన వయిసరాయివారు, ఇండియా దేశమునందలి ప్రజలయొక్క, రాజభక్తినిగూర్చి మిగుల విపులముగాను విశదముగాను లేఖయొకటి వ్రాసిరి. వారు దానిని చదివి మిక్కిలి యానందపరవశులైరి.

సెప్టెంబరు నెల 12 వ తేదిని చక్కగా యుద్ధము జరుగ లేదు. అయినను, ఇంతకు పూర్వము జరిగిన యుద్ధ విశేషములనుగూర్చి సర్ జాన్ ఫ్రెంచ్ దొరగారు పొగడియున్నారు. ఈ యుద్ధముల యందు బ్రిటిషు సైన్యమువారికి కూడ అధికనష్టము కలిగియుండినప్పటికిని, అది తొలగింప శక్యముగానిది. అయినను, వారు బ్రిటిషు సేనలయొక్క శౌర్య స్థైర్యములను, వారియొక్క మనోదృఢమును, వారి నాయకులయొక్క సామర్థ్యమును, తొల్లి వారు మాన్సు యుద్ధమున మెలంగిన మెలఁకువను మిక్కిలి శ్లాఘ్యపఱచి సంతోష పూర్వకముగా పలికియున్నారు.

సెప్టెంబరు నెల 13 వ తేదిని ఆంగ్లో ఫ్రెంచి సైన్యములకు పై పైని గలుగుచున్న జయములచేత జెర్మనీవారు వెనుకకు మరలిపోవల సినదేకాక మరేమియుచేయుటకును లేదు. ఇంతేకాక వాండ్రు పెక్కు యుద్ధ సాధనములను పెక్కుఱు యుద్ధవీరులను బోఁగొట్టుకొనిరి. కుడిప్రక్కఁగా నిలిచి యుద్ధమాడిన ఫ్రెంచిసేనలు 10, 11 వ తేదుల యందు శత్రుసేనలలో 6,000 వీరభటులను, 12 వ తేదిని 160 తుపాకీలను, తమ స్వాధీనమునకు తెచ్చుకొనిరి మ్యూసునదికి పడమట జెర్మనీవారు, పూర్తిగా వెనుకకు మరలవలసినవారైరి. బ్రిటిషు సైన్యమువారును, వాండ్రను దరుముచు వెంబడినే పోవుచుండిరి. బెలిజియమునందు ఆన్టువెర్పునకు దక్షిణమునందు మరల నొక గొప్పయుద్ధము సంభవింపఁగలదని నిరీక్షింపఁబడుచుండెను. ఈ దినమున జరిగిన యుద్ధమునందుమాత్రము 1,800 జెర్మనీభటులు బ్రిటిషు వారి చెఱకు లోఁబడిరి. వాండ్ర యుద్ధ సాధనములు 11 బ్రిటిషు వారికిఁ జిక్కెను. రుష్యావారు గలీషియాలోని గ్రొడక్ అనెడి ప్రదేశమునను జరిగిన యుద్ధమున హంగెరీ సైన్యములను ధ్వంసపఱ

చిరి. రుష్యావారు ఆస్ట్రో జెర్మనీ సైన్యముల చక్కఁగా జయించి, వాంఁడ్రలో 30,000 యుద్ధవీరుల వఱకును చెఱఁబట్టిరి. ప్రష్యాకు తూర్పుదిక్కున నున్న ప్రజలంద ఱొకటిగూడి రుష్యావారి నెదిరింపఁగా, రుష్యనులు కొంత వెనుకకు మరలవలసివచ్చెను. అట్లుండియు విరోధులను ముందుమీఱి వచ్చుటకు వీలు కలిగింపలేదు. సెర్వియనులు సైతము మిగుల శౌర్య స్థైర్యములతోనే పోరుసలిపిరి.


వీరు సెప్టంబరు నెల 14, 15 వ తేదులయందు, ఫ్రాన్సు దేశమునందలి, ఎయిృనదిని దాటి యావలి దరినున్న శత్రుసైన్యములను దాఁకి ఘోరముగా పోరి చలింపఁజేసెను. జెర్మనీవారు, వెనుదీసిన విషయమును వారి దేశములోని ప్రజలు విని మిగుల భయకంపితులైరి. ఇక్కడ నడచిన యుద్ధమునందు ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు యుద్ధమున జయించినదియే సరియైన జయమని ఫ్రెంచివారి సేనాధిపతి యగు జనరల్ జాఫ్రే దొరగారు ఈక్రింద సూచించినట్లు నుడివిరి.

“మేము నేఁటిదినము విరోధుల నెదిర్చి ఘోరముగా పోరి, పొందినదానినే జయమనవలయును. ఎక్కడ చూచినను విరోధులు, తమ సైన్యమునందలి భటులను యుద్ధ సాధనములను వదలి వెను చూపి పరుగిడెదరు. వారు, పాఱిపోవుటను జూచిన మన సైన్యము వారు మిక్కిలి ఆనందపరవశులై, ఇంకను వాంఁడ్రను వెన్నంటి తఱుముచు పోయిరి. మన సేనయొక్క మనో ధైర్యమును, శరీరపాటవమును మిగుల శ్లాఘింపఁదగినది. కాఁబట్టి, మన దొరతనమువారు మన సైన్యములయొక్క జయమునుగూర్చి గొప్పతనము వహింపవచ్చును.”

ఈ జాబుచేతనే జెర్మనీవారికి గొప్ప యపజయము తటస్థించెనని తెలియవచ్చుచున్నది. ఈవిధముగా ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు

విరోధులను పారిస్ నగరమునకు ఈశాన్యముగా 63 మైళ్ల దూర మువరకును, తరుముచునే పోయినవి లెక్కయిడుటకుకాని జెర్మనీ వారి యుద్ధభటులు, చెఱకుఁ జిక్కిరి. దీనివలన జెర్మనివారు, పారిస్ నగరమును స్వాధీన పఱచుకొనవలయు ననెడి దురాశను బొత్తిగా వదలిపెట్టిరి. పారిస్ నగరము నందలి వైద్యులు, చెఱకుఁ జిక్కియున్న జెర్మనీ వీరభటులు దినదినము లెక్కకు మిక్కుటముగ చని పోవుచుండుటకు కారణమును తెలియఁగోరి, యొక జెర్మనీ ప్రేతమును ఛేదించిచూచిరి. అప్పుడు వాని కడుపున బీటుదుంప మన్నుతో కలిసి యుండునట్లును, దానివలన నొకవిధమైన వ్యాధికలిగి, చని పోయినట్లును తెలిసికొనిరి. నిజముగానే, వాండ్రకు తినుట కాహా రము లేక యిట్టి గడ్డ కసరులను దిని యాఁకలి చిచ్చును పోకార్చు కొనదరేమో.

ఆస్ట్రియాయందు రుష్యా దేశపు వీరభటులు, వీరావేశముతో మిగుల సామర్థ్యవంతులై పోరుసలిపి జయమొందుచున్నారు. జెర్మనీ వారు, ఆస్ట్రియావారికి తోడుపడవలసియు, తమ దేశమైన ప్రష్యాను రక్షింపవలసియు నుండుటచే నీరెండు ప్రదేశములకును, తమసైన్యము లను విభజింపవలసియున్నది. ఈ కారణముచేతనే ఫ్రాన్సు దేశ మున, వీరి కపజయము తటస్థించెనని చెప్పకొనెదరు. ఆస్ట్రియా వారు రుష్యాసైన్యములతో పోరునప్పుడు తమ మొదటి సేనయందలి మున్నూరుగురు ఉద్యోగస్థులను, 28,000 యుద్ధభటులను పోఁగొట్టు కొనిరి. అట్లే రెండవ సేనయందును 500 ఉద్యోగస్థులను 70,000 యుద్ధ వీరులును, 400 యుద్ధ సాధనములను, పోఁగొట్టుకొనవలసి వచ్చెను. ఇంతేకాక, రుష్యావారు ఒకలక్ష ఆస్ట్రియను భటులకు ఎక్కువగానే చెఱఁ బట్టుకొనిరి. రుష్యావారు, ఇప్పుడు ఆస్ట్రియా



ఆకాశమునందు వేగవంతముగ సంచారము చేయునట్టి వివిధములయిన యాకాశ రథములు.

యొక్క రాజధానియైన వియన్నా నగరమును ముట్టడింపఁ దలఁచి పోవుచున్నారు. ఆఫ్రికాఖండమునందలి తూర్పు దెసయందు ఇంకను జగడము జరుగుచున్నది. ఈ యూరోపును సంబంధించిన యుద్ధమునందు బ్రిటిషువారి పరిపాలనకు లోఁబడియున్న దేశము లన్నియు మిగుల రాజభక్తి గలిగి వెలయుచున్నవి. అట్లే మన ఇండియా దేశము సైతము మిక్కిలి రాజభక్తిని కలిగి తనరారుచున్నది. ఎట్లనఁగా. హిమవద్గిరియొక్క చరియలయందున్న బూటాన్ దేశపు రాజుగారు, తమ బొక్కసము నంతటిని, దేశమునంతటిని యుద్ధమున కావసరము కలిగినప్పుడు గ్రేట్ బ్రిటను వారు అంగీకరింపవలయునని మనవి చేసికొనిరి. బంగాళా దేశమునందలి ఆగా ఖానుగారును, తమ దేహము, ధనము, ప్రాణము అను నీ మూటిని మన చక్రవర్తిగారికి సమర్పించి, తమకు తుపాకి కాల్చుటకుకూడ తెలియకపోవుటచే సామాన్యమైన సిపాయివలె రణరంగమున నిలిచి యుద్ధము చేయుటకు సిద్ధముగ నున్నట్లు మనవిచేసికొనెను. మన గవర్నరుగారైన లార్డు పెంటు లండుగారును ఈయుద్ధపు ఖర్చులకై ప్రత్యేకముగ నొక నిధిని సేకరించుట మనకందఱకును దెలిసినయంశము. గ్రేట్ బ్రిటను యువరాజుగారి నిధియును, వయిసరాయ్‌గారి నిధియునువలె నిదియును నొక నిధి యగును. ఈ యుద్ధమునందు మనచే సాధ్యమగునంత గుడ్డలను సేకరించి పంపుటకును, గాయపడిన వీరభటులకు చికిత్స చేయుటకును, మద్రాసు అనెడు పేరునువహించిన ఆసుపత్రి యోడ యొకటి పంపఁబడుటకును ఈ నిధి సేకరింపఁబడుచున్నది. దీనికై బ్రిటిషు ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీవారు, ఈ యోడ నొసఁగిరి. ఈ యోడ మిగుల వెడల్పును, నిడివియును కలిగి, సుదృఢముగా కట్టఁబడినదగుటచే ఆసుపత్రియోడక్రిందికి మార్చుకొనుటకు ననుకూలించి

నది, ఈ యోడకు సూపరింటెండెంటుగా సర్జన్ జెనరల్ G. C. గిల్బర్టు దొరగారు నిర్ణీతులైరి.

సెప్టంబరునెల 15 వ తేదిని, రెండువారములకు మున్ను మార్నులో జరిగిన యుద్ధమునకుఁ పిమ్మట జెర్మనీవారు వెన్నుఁజూపి పలాయనమగుటకు నిదియే ప్రథమతరుణమగును. వారింద్రు పారిసు నగరమునకు మిగుల సమీపముగా నున్న సందర్భమునందు, ఆ యుద్ధభటులు వెనుదీయున ట్లుత్తరు వొసఁగఁబడెను. వారు సంపూర్ణముగా నాయదనున మనోవైకల్యమును జెందువారైరి. రణనిహతులయి పడియున్న జెర్మనీ భటులయొక్క చొక్కాయ జేబులలో నున్న కాగితముల నెత్తి చదువఁగా, అందు వారు త్వరలోనే పారిసునగరమునఁ ప్రవేశించునట్లు ఉవ్విళ్లూరుచుండినట్లు తెలియవచ్చుచున్నది. కొట్టి చెల్లాచెదరుగాఁ జెదర్పఁబడిన జెర్మనీ వీరభటులు తత్ప్రాంతముల యందున్న యడవులలోఁ ద్రిమ్మరుచుండిరి. వారందఱును, రెండు మూఁడు దివసములుగా నన్నపానాదులకు దొరకక మిగుల శ్రమ ననుభవించిరి. ఇట్లు గ్రుమ్మరుచున్న జెర్మనీ వీరభటులు మన రాణువము వారి శరణాగతిని బొందుటకు సిద్ధపడియుండువారు. ఈ తరుణమునందు నాంగ్లో ఫ్రెంచి సైన్యములయొక్క స్థితిగతులు మిగుల ననుకూలించియే యున్నవి. ఇంతకుమున్ను జెర్మనీవారు ఫ్రాన్సుదేశమున గ్రామముల నన్నిఁటిని గాల్చివేసి యందలి కాఁపుల నందఱను మిక్కిలి శ్రమపెట్టిరఁట. ఈ కాపుల సొత్తులన్నియు వలవంతగా హతము చేయఁబడినవి. ఇండ్లన్నియు త్రవ్వి నేలమట్టము చేయఁబడినవి. నార్న్, వాల్జన్ అను చోటులందు జెర్మనీవారు వెనుకకుఁ దరుమఁ గొట్టఁబడిరి. ఫ్రెంచి సైన్యములు సంపూర్ణ విజయమును బొందెను.

నాన్సీలో 20,000 జనులను, లూన్విల్లిలో 11,000 జనులను బోఁ గొట్టుకొనిరి.

రుష్యా ఉద్యోగస్థులు, గలీషియాలోఁ దమకుఁ గావలసి యున్నంత సైన్యములు లేకపోవుటచేత వెనుకకు మరలవలసివచ్చెను. తూర్పు ప్రష్యాలో నింకను లోనికిఁ జొరవలసియుండిన, సైన్య సహాయ మింకను నెక్కువగాఁ గావలసియున్నదని నుడివెదరు.

సెప్టంబరునెల 27 వ తేదిని జెర్మనీ దళములవారు వీరావేశము పైకొని బ్రిటిషు సైన్యములవారిని మీఁదికి మీఁటిరానట్టుగా నొక్కు పట్టుతో నాటంకపెట్టుచుండిరి.

ఎయినున కుత్తరమున జెర్మనీవారు సుదృఢులై నిలుచున్నారు. జెర్మనీ యువరాజుగారి సైన్యము లింకను వెనుకకుఁ దరుమఁబడుచునే యుండినవి. వెర్డనుకును లీజుకును నడుమ నున్న డ్రాయిన్ అను కోటను పట్టుటకు జెర్మనీ యువరాజుగారు ప్రయత్నపడుచుండిన దంతయు వ్యర్థమాయెను. వారి సైన్యము మ్యూస్నదిని దాటి యావలి కేగుటకు శక్తి లేకపోవుటచేత, వారున్న ప్రకృతపు స్థితి మిగుల నపాయకరమగునది. వెర్డనునుండి టూల్ వఱకును ఫ్రెంచి వారి కెట్టి యపాయమును లేదు. సర్ జాన్ ఫ్రెంచి దొరగారు, ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు చాలదూరము శత్రువులను దరుముచు పోవుచుండినట్లు దెలుపుచున్నారు. సెప్టంబరు నాలుగవ తేదినుండి పదియవ తేది వఱకును ఫ్రెంచి సైన్యములు చాలదూరమునకు శత్రువులను తోలియున్నారు. జెర్మనీవారు మార్న్ నదీతీరము నందుఁ గల డార్మనునందు ఘోరముగాఁ బోరుసలిపి గ్రేటుబ్రిటను సైన్యమువారిచే వెనుకకుఁ దరుమఁబడిరి. 15,000 జెర్మనీవారును

నాలుగు గన్నులును, 50 సామానుబండ్లను ఫ్రెంచి సైన్యములకు లోఁబడెను. ఇచ్చట జెర్మనుసైన్యముల యుద్రేక మణఁగిపోయెను. (డార్మన్ పట్టణము మార్న్ నదీతీరమునం దున్నది.) పారిస్సు నగరిలి చరిత్రాప్రసిద్ధమయిన సెన్లిస్ పట్టణమునందు జెర్మనీవారు 10 రోజులవఱకును నిలిచి పిదప దానిని నాశనపఱచివైచిరి. సెన్లిస్ అనునది పారిసునగరమునకు 34 మైళ్లదూరమున ప్రాగుత్తర దిశయందున్నది. ఆపట్టణమున కధికారియు నీకను వారితోఁ జేరిన యిరువురు ఉద్యోగస్థులును ఒక సత్రమున కెదుట నిలువపెట్టఁబడి కాల్పఁబడిరి. అట్లు వారు కాల్పఁబడినప్పుడు కన్నీరు కాల్వలై పాఱుచుండఁగాఁ బ్రక్కననే నిలుచుండిన వారి భార్యాపుత్రులతో నొక్క మాటనైనను బలుకనిచ్చినవారుగారు. ఈ పట్టణమునందుఁ గల వీధులయందంతటను కొల్లగొట్టఁబడిన బ్రాందిసీసాలు అన్నియు వీధులయందంతటను బగులఁగొట్టి వేయఁబడి యుండెను. రుష్యా సైన్యములవారింకను ఆస్ట్రియనులను జయించుచునే వచ్చునట్లు తెలియవచ్చుచున్నది.

రుష్యా దళములవారు సాన్ నదిని దాఁటిపోయి ఆస్ట్రియనుల నెదిర్చి వాండ్రఁ గన్నులను 30 ని. వాండ్రఁ సేనలలోని 8,000 వీరభటులను బట్టుకొనిరి. సర్వియా సైన్యములు 90,000 వీరభటులను గలిగిన యొక గొప్పదండును, ట్రీనా, సేవ్ అను ప్రదేశములయందు తాఁకి సంపూర్ణ జయమును పొందెను. 'హీలా' యను యుద్ధనావ యొకటి విరోధుల యుద్ధనావకుఁ జిక్కి ముంచివేయఁబడెను. ఈ యోడ 328 అడుగుల నిడివియును 36 అడుగుల వెడల్పును 14 అడుగుల మొత్తును గలది. ఇది, కడచిన యాదివార ముదయమున ఆఱున్నర గంటలకు 'హార్విచ్' అను రేవునొద్ద నుండెను. ఆ చోటనే

బ్రిటిషు సబ్ మెరీన్ ఒకటి యుండెను. అది యింతదనుక నీటిలోనే దాఁగియుండి మెల్లగా నీటిపుట్టమునకు మీఁద మరల మునిఁగినట్లే పోయి, దాపున నిలుచున్న యుద్ధనావను రెండుపోట్లు పొడిచెను. అంత 'హిలా' యను యుద్ధనావకు బలమయిన బొందలేర్పడి, మఱి యొక తడవకు బ్రిటిషు సబ్ మెరీను వెలికి వచ్చి చూచునప్పటికి మునుఁగఁ దొడఁగెను. హారిచ్ అనునది యింగ్లాండు దేశమునకుఁ దూర్పుదెస నున్న రేవుస్థలము.

జపానువారు, యుద్ధమునకు కావలసియున్న ప్రయత్నముల నన్నిఁటిని జేయుచుండిరి. ఆఫ్రికా ఖండమునకుఁ దూర్పుభాగమున జరుగునట్టి యుద్ధమునందు గ్రేట్ బ్రిటన్ సైన్యములు మిగుల శౌర్య సాహసములతోఁ బోరాడి జెర్మనీ దళములను వెనుకకే పాఱఁ దరి మెను. ఇండియాలోనుండి పోయియున్న యుద్ధవీరులకు ఏదయినను ఆపద గలుగు పక్షమునందు వారి కుటుంబములకు తోడుపడుటకై మన వైసరాయ్ దొరవారు ఒక నిధిని ఏర్పఱచియున్నారు. ఈ నిధి నిదివఱకు 16 లక్షల రూపాయలు సేకరింపఁబడియున్నవి. ఇందు లకయి యింకను విస్తారముగాఁ జైకము వసూలు చేయఁబడుచున్నది. ఇండియాకుఁ దూర్పు దిక్కునను న్న బంగాళాసముద్రమునందు వర్తక నావలను 5 టిని ఒక జెర్మను యుద్ధనావ ముంచివేసెను. వీనిలో రెండు మన దొరతనమువారికి స్వంతములయినవి. తక్కిన మూఁడు నావలును ఇంగ్లాండులో నున్న కొందఱు వర్తకులకు సంబంధించినవి. ఈ యోడలయందు నేలబొగ్గును తేయాకును విస్తారముగా నెక్కింపఁ బడియుండినవి. జెర్మనీ యోడ యీ సరకులను దానుసైత మెత్తు కొనక వానితోనే యాయోడలను ముంచివైచెను.

ఈ యోడలయందుండిన జనుల కెంతమాత్రము శ్రమ గలుగ లేదు. వారు, మఱియొక యోడపై నెక్కింపఁబడి, కలకత్తాకుఁ బంపఁబడిరి. ఈ క్రూయిసరు అనెడు యుద్ధనావపేరు "ఎండర్" ఇది యింతకుమున్ను ఇవ్విధముగానే యొక రుష్యా యుద్ధనావను ద్రోవ యడ్డగించి కొట్టి దానియందున్న బొగ్గు నంతటి నపహరించినది.

సెప్టంబరునెల 18 వ తేది ఆఫ్రికాఖండమునందు జరుగుచుండు యుద్ధమునకు గ్రేట్ బ్రిటను సైన్యములకు జెనరలుగా పోవుటకు సిద్ధపడియున్న జెనరల్ డిలారీ యనునతఁ డున్నట్లుండి కాల్పఁబడి కాలగతిని జెందెను. ఇతఁ డింతకుమున్ను జరిగియుండిన బోయరు యుద్ధమునందు మిక్కిలి ప్రఖ్యాతి వహించియుండెను ఎయనులో జరుగునట్టి యుద్ధమునందు ఇరువాగుల వీరభటులును వీరావేశములతోఁ బోరు సలుపుచు వచ్చెదరు. జెర్మనిభటులు ముందునకు వచ్చుటకై యెంత ప్రయాస పడినప్పటికిని గ్రేట్ బ్రిటను సైన్యము లెంతయుఁ జోటొసఁగలేదు. జెర్మనీ భటులు సైతము వెన్నుఁజూపి పాఱిపోవక యున్నచోటునందే సుస్థిరులై నిలిచి యుద్ధమాడెదరు. ఇప్పుడు ముమ్మరముగా యుద్ధము జరిగెను. రెండుపక్షములయందు ఘోరముగా వీరభటులు దెగుచుండిరి. పర్యవసాన మీ యుద్ధమున కిట్టిది యని యిప్పు డూహించి పలుకుటకు వీలు లేకున్నది. ఇందుల కింకను గొన్ని దివసములు పోవలయును అని సైన్యాధికారు లభిప్రాయపడెదరు.

తుట్టతుదకు సందర్భమునుబట్టి ఆంగ్లో ఫ్రెంచి సైన్యములే యించుక వెనుదీసినట్లు తెలియవచ్చెడిని. దానివలన జెర్మనుల కెక్కువనష్టము కలిగినట్లును, 200 భటులవఱకును శత్రువులకుఁ జిక్కి

పోయినట్లును దెలియవచ్చెడిని. జెర్మనీవారు, బెల్జియమునందు జరిగిన యుద్ధమునఁ దాము నష్టపడుటకై యందలి ప్రజలను 290లక్షుల పౌనులు దండుగ నచ్చుకొనునట్లు నిర్బంధపఱచిరి. అంతేగాక, బెల్జియమునందలి ప్రజలను మిక్కుటముగా బాధించునట్లును దెలియవచ్చెడిని.

ఎండన్ అనెడి జెర్మనీ క్రూయిసరుచే బంగాళాఖాతమున ముంపఁబడిన 5 నావలయందున్న యుద్యోగస్థు లేమిచెప్పిరనిన—


10 వ తేది యుదయమున 9 గంటలకు 'ఎండన్' అనెడి బ్రిటిషు యుద్ధనావను ఎండన్ చూచెను. వెంటనే యీ యోడ ముందుకు జరుగక నిలుచున ట్లాజ్ఞాపించి యిందలి జనులనందఱను దనయందు (ఎండనున కు) చేరున ట్లుత్తరు వొసఁగెను. పిమ్మట నప రాహ్నము రెండుగంటలకు కా యోడపైఁ బదిగుండ్లు ప్రయోగించి దానిని ముంచివైచెను. మఱుచటిదినము (11 వ తేది)సాయాహ్నము 3 గంటలకు 'లోవట్' అను మఱియొకనావను ఎండన్ సంధించెను. ఆయోడనుసైతము నిలిపి యందలిజనులను దనతోడనున్న 'మార్కోమోనియా' యను నావయం దెక్కించుకొనెను. పిమ్మట, లోవట్ నావను గుండ్లు ప్రయోగించి ముంచెను. పిదప 12 వ తేది రేయి 11 గంటలకు బంగాళాఖాతమున వచ్చుచుండిన 'కపీంగా' అను నావ ఫిరంగులు ప్రేలు సవ్వడిని వినెను. వెంటనే యాయోడమీఁది దీపముల వెల్తురు వ్యాపించెను. తదనంతరము, నిలుపుఁడు, నిలుపుఁడు, అని గట్టిగా కూయునట్టి కూయి వినవచ్చెను.

కపీంగాయొక్క యధికారి, యీనావసైతము బ్రిటిషువారిదే యగునని యూహించి తనయోడను ముందుకు సాగింపక నిలిపెను. నిలిపిన కొంతసేపునకే యొక జెర్మను లెఫ్టెనెంటును అతనితోడ 30


నావికులును వచ్చుటను గాంచెను. పిదప, జెర్మను లెప్టినెంటు ఆ నావనెక్కి దాని యధికారి యుండిన చోటికిఁబోయి, ఈనావ మాది; మేము పట్టుకొంటిమి. కాఁబట్టి యిందున్న మీరెల్లరును మాచేతికు లోఁబడినవాండ్రే, అనెను. అంత, నా జెర్మను అధికారి తత్క్షణమే యా యోడలోనఁ దంతిలేక వర్తమాన మంపునట్టి గదిలోనికిఁ బ్రవేశించి యచ్చటనున్న యుద్యోగస్థుల నందఱను వెలుపలికి పోవునట్లు చేసెను. అటుపిమ్మట నాగదిలో నెవరిని ప్రవేశపెట్టక, తనతోడ వచ్చియున్న జెర్మనీ భటు నొకని నచట కావలియుంచి తన యుత్తరువులేక యెవరయినను గదిలోఁ బ్రవేశించిరేని కాల్చివేయునట్లుత్తరు వొసఁగెను. పిదపఁ దానా యోడనుఁ జుట్టిచూచి తనయున్న నావ యొద్ద కాయోడను నడుపునట్లు చేసెను.

కపీంగా, పట్టువడినప్పుడు, మార్క్ మోనియా యను బొగ్గుల యోడ యొకటియును, పెన్టుపోరస్ అను గ్రీకునావ యొకటియును ఎండనునొద్ద నుండినవి. ఆ పెన్టుపోరస్ నిండుగా బొగ్గులుండెను. పిమ్మట, ఎండనుచే నాశనముచేయఁబడిన యోడలలోని యుద్యోగస్థులందఱును కపీంగాలో నెక్కింపఁబడిరి. పిదప దానిని గాల్పఁగానే యదియు నొకగంటలోనే నీట మునిఁగెను. మరల డిప్లొమార్టు అను మఱియొక నావయు ఎండనుయొక్క బారికిఁ జిక్కెను. అందున్న జనులందఱును కపీంగాకు మార్పఁబడిరి. పిదప ఫ్లోరిడానా యను మఱియొక ఇటాలీదేశపు ఓడయు ఎండనుకుఁ జిక్కెను. అయినను, ఎండను దాని నెంతమాత్రము బాధింపక వదలిపెట్టెను పిదప డిప్లోమార్ట్ అనునోడయు నీవిధముగా ముంపఁబడెను.

ఇవి యన్నియును జరిగిన యొకగంటకు వెనుక ట్రాల్ బర్గ అనెడి మఱియొక నావయును పట్టువడెను. ఆయోడయందలి జనులు



'డ్రెడ్ నాటు' అను గొప్ప యుద్ధనావ.



ఆకాశ రథములను బగుఁలగొట్టునట్టి ఊర్ధ్వముఖముగా కాల్చుటకైన ఫిరంగులు.

కపీంగాలో నెక్కింపఁబడిరి. ఆయోడపై తము కాల్పఁబడి ముంపఁబడెను. ఇవ్విధముగా ముంచివేయఁబడిన యేూమైదు నావలలో నున్న జనులును కపీంగాలో నెక్కింపఁబడిరి. పిదప ఎండను పోవు చుండిన దోటులయం దంతటను కపీంగా నావయు నేగుచుండెను. ముంపఁబడిన యోడలలోని జనులందఱకును గొంత యాహారపదార్థము లొసంగఁబడెను. వారు అట్లు నావలలోని జనులను నావికాధికారులను మిక్కిలి గౌరవపూర్వకముగా నుపచరించిపంపినట్లు తెలియవచ్చెడిని.

కపీంగా యోడను మాత్రము కాల్చివేయక వదలుటకుఁ గారణము గలదు. ఆ యోడకుఁ బైభాగమున నా యోడ యధికారి యొక్క భార్యయు బిడ్డయు ఎండను నావికాధికారికి కానవచ్చిరఁట. వారిని జూచి యతఁడు, "నేనీ యోడను ఛేదింపక వదలి పెట్టెదను. ఏలనఁగా నీ యోడపై నొకయింతి బిడ్డతోఁ గానఁబడుచున్నది" అని నుడివెనఁట. అతఁడు, తనతోడనే కపీంగానావను రెండుదినముల పర్యంతము పెట్టుకొని యుండునప్పు డందలి జనులందఱు తమ కెట్టి యాపద తటస్థించునోయని మిగుల భీతిలుచుండిరి. అట్లేమియుఁ దటస్థింపలేదు. పిదప మూడవదిన మాయోడ కలకత్తా నగరమునకుఁ బోవునట్లు పంపివేయఁబడెను.

ఎండను పెంటపోరస్, మార్కొమోనియా యను రెండుబొగ్గు యోడలతో దక్షిణపు దెసగాఁ సాగిపోయెను. కపీంగా యోడయు నేయాటంకముగాని లేక సుఖముగా కలకత్తాకు వచ్చిచేరెను. ఎండను అను క్రూయిసరు 1909 వ సంవత్సరము కట్టఁబడినది. ఇందలి 361 రున్నారు. ఇందు 4 ఇంచుల ఫిరంగులు నాలుగును 2ఇంచుల ఫిరంగులు నాల్గును సబ్ మెరీను టార్పిడోలు రెండును గలవు. ఈయోడ

యొక్క నిడివి 364 అంగుళులు. వెడలుపు 44న్నర అడుగులు. ఈ యోడను పట్టుటకు 'చికుమా' యనెడు జపాను యుద్ధనావయును బ్రిటనువారి రెండు యుద్ధనావలును బంగాళాఖాతమున వెదకుచుండి నట్లు మన వైసరాయ్ దొరవారు మద్రాసు గవర్నరువారికిఁ దెలిపి యున్నారు.

సెప్టంబరునెల 19 వ తేది ఫ్రాన్సు దేశమున ఎయిను నదికి నుత్తరమున యుద్ధము మహోగ్రముగా జరుగుచుండెను కొన్ని చోట్ల జెర్మనీవారు కంపితులయి వెనుదీసియున్నారు. ఇట్లుండియును సుస్థిరులయి మిగుల పూనికతోనే యుద్ధమాడిరి. ఇప్పుడు వారున్న స్థలము శత్రువులను జక్కఁగా మార్కొని యుద్ధమాడుట కనుకూలించియున్నది. కుడిప్రక్క నున్న జెర్మనీ సైన్యములు జెర్మనీ యువరాజుగారి దళముల కిపాయము గలుగనట్లు తోడుపడి పోరుచున్నవి. సాయ్సన్సు అను ప్రదేశమునకు దాపున నాలుగు దివసములనుండి మహోగ్ర సంగ్రామము జరుగుచున్నది. ఈ యుద్ధము రేయింబగళ్లు విరామములేక జరిగెను. ఈయుద్ధమున జెర్మనుభటులు పెట్టినకాలు కదల్పక సుస్థిరులయి పోరెదరు. అట్లుండియును వారి సైన్యమునకు గొప్పనష్టము గలుగకపోవలేదు.

సెప్టంబరు నెల 20 వ తేదిని, ఈ మహా ప్రపంచమునం దిదివఱకు జరిగిన యుద్ధములో నీ యెయిన్ ప్రాంతమున జరుగుచున్న ఘోరయుద్ధమును బోలిన దేదియు లేదని పారిస్నగరపు వార్తాపత్రికలుద్ఘోషించుచున్నవి. ఊస్, మ్యూస్ నదుల కంతరమున జరుగుచున్న యుద్ధ మింకను బలమగుచుండినది. మన దొరతనమువారు విరోధుల నెదిరింపవచ్చు తరుణములయందు, శత్రువులు తమ్మెదిరించు దళములను దాఁకుటకు వీలుగలుగుటకై యచటనున్న కొన్ని స్థలము

లను బట్టుకొని తమకై వసముగం దుంచుకొనియున్నారు. మహోగ్రముగా సంగ్రామము జరుగుచు వేలకొలది వీరభటులు రణశయనమలంకరించెదరనుటకంటె నిట్టియెడఁ జెప్పవలసిన విశేషాంశ మొకటి లేదు. ఉభయపక్షముల సైన్యములును, ఇప్పుడున్న స్థలమునుండి కొంత జరిగియున్నారు. ఇందాఁక జరుగుచుండిన యుద్ధములయందు ఆంగ్లో ఫ్రెంచి సైన్యములకే యించుక యనుకూలము గలిగియున్నదని చెప్పవచ్చును; కొన్ని సందర్భములయందు జెర్మనీవారిని వీరు చక్కఁగాఁ గొట్టి వెనుకకు మరలించియు నున్నారు. అయినను జెర్మనులు మరలివచ్చి మన సైన్యములతో ఘోరముగాఁ బోరినందున వీరు ముందుకు జరుగుటకు వీలుపడదయ్యెను.

బెర్మాన్డి యనెడి పట్టణము జెర్మనీవారివలన నిర్నిమిత్తముగా నాశము చేయఁబడెననియును, రైమ్సునందలి క్రైస్తవ దేవాలయము (కతేడ్రిల్) నాశము చేయఁబడెననియును దెలియవచ్చెడిని. సెర్వియావారు, ఆస్ట్రియాదేశమునఁ జేరిన సెరజీవ్రో నగరముపైకి దండు వెడలిరి. ఆస్ట్రియా యుద్ధనావలయందు రెండు ముంపఁబడినవి. నేఁడు జరిగిన యుద్ధమునందు కానఁబడకపోయిన గ్రేటుబ్రిటను సైన్యాధికారులలో బొంబాయి గవర్నరువారి జ్యేష్ఠపుత్రుఁడగు లెఫ్టినెంటు ఆనరబిల్ కెరాల్డ్ ఫ్రీమెర్ థామస్ అనువారొకరు.

సెప్టంబరు నెల 21 - 22 వ తేదులయందు ఎయిర్ననందు జరుగునట్టి జగడము కొంచెమయినను దగ్గినది కాదు. ఇంకను అధికమగుచునే వచ్చుచున్నది ఉభయపక్షములవారి స్థితిగతులును కొంత మార్పును జెందియున్నవి. ఊయిస్ నదియొక్క కుడిగట్టు వైపుగా ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు ముందుకొడ్డికొని వచ్చుచున్నవి. రీమ్సు

పట్టణమున కుత్తరమున జెర్మనీవారు పెక్కుచోట్లయందు మరల్పం బడిరి. జెర్మనీవారు ఎయ్‌నుకు ఉత్తరమునందును సాయ్‌సన్సునకుం దూర్పుదెసగాను గొన్ని ప్రదేశములను ఆక్రమించుకొనిరి. అయినను, ఆచోటులన్నియును ఆంగ్లో ఫ్రెంచి సైన్యములవారివలన మరల్చుకొనఁబడినవి. ఆర్గాన్ అను చోటునందు జెర్మనీవారు వెనుకకుం ద్రిప్పఁబడిరి. ఆవిధముగానే లొశే ను చోటునుండియు జెర్మనీ భటులను ఆంగ్లో ఫ్రెంచి సైన్యములు ఫ్రాన్సు ఎల్లకు వెలుపలఁగా దరుము కొట్టినవి. పెరోనుకు దక్షిణమున నొక గొప్ప సంగ్రామము జరుగు నట్లు సూచనలు గానవచ్చినవి. పెరోనను నది ఫ్రాన్సు నగరము నందలి బలాఢ్యములయిన నగరములలో నొకటి. ఇది సోమ్ నదీ తీరమున సెంట్ క్విన్ టిన్ అను పట్టణమునకు 17 మైళ్ళ దూరమునందున్నది. ఈ యుద్ధమునందు జెర్మనీవారిని తరుమఁగొట్టుటకు మన దొరతనమువారి సైన్యములకు మిగుల ననుకూలించి యున్నట్లు దెలియవచ్చెడిని ఇప్పుడచట దట్టముగా వానలు కురియుట చేత సైన్యము నందలి వీరభటులకుం గలుగు కష్టము చెప్ప శక్యము గాదు. ఇట్టి తరుణమున జెర్మనీవారి యుద్ధనావ యొకటి ముంపఁబడినది. ' ఫ్రొవర్ప్ప అను నొక బ్రిటిషు నావను ముంచివేయుటకు జెర్మనీ నావలు పెక్కులు వెన్నంటి వచ్చినవి. అట్లుండియు బ్రిటిషు నావ యొకటి యీ నావలలో నొకదానిని బట్టుకొనుటయేగాక, మఱియొక దానిని ఛేదించివైచెను. పెగానస్ అను మఱియొక యుద్ధనావ జెర్మనీ నావలవలన ఛేదమొంది వచ్చిచేరెను. ఆయోడలలో నున్న నావికులలో 25 గురు యుద్ధమునఁ జచ్చిరి. 80 గురకు గాయములు దగిలెను. ఈ నావను జాంజిబార్ అనెడు స్థలమునందు రిపేరు చేసికొనుచుండఁగా, కానిస్‌బర్గ్ అను మఱియొక యుద్ధనావ దానిని

ముంచివైచెను. ఆసియాలో జపానువారు జెర్మనులకుఁ జోటొసంగక తరుముచున్నారు.

ఇండియాకు తూర్పున బంగాళాఖాతమునందు ఎండను అను జెర్మను క్రూయిజరు క్లాన్ మెథీసన్ అనెడి మఱియొక వర్తకనావ నొక దానిని ముంచివైచెను. క్లాన్ మెథీసన్ అనెడి యోడయు డోవర్ అనెడి యోడయును ఇంగ్లాండునందలి లివర్పూల్ అనెడు స్థలమునుండి బయలువెడలి కలకత్తాకు వచ్చుచుండినవి. ఈ రెండునావలు చెన్నపురికిని కొళంబునకును సామానుల నెక్కించుకొని వచ్చుచుండెను. అట్లు దెచ్చిన సరకులను, కొళంబునందును చెన్నపురమునందును దించివేసినపిదప కలకత్తాకుఁ బోవుచుండెను. కలకత్తా నగరమునకు మిగుల దాపుగా నీ యోడలు పోవుచున్నప్పుడే వీనిలోని నావికులు ఎండనును జూచిరి. అప్పుడు దానితోడ నున్న మార్కొమోనియా, పెంటపోరస్ అను బొగ్గుల నావలను సైతము గాంచిరి. అంతట ఎండనునుండి క్లాన్ మెథీసన్ అను నావమీఁదికి రెండు గుండ్లు పాఱెను గాని యవి దానికిఁ దగులక కొంత దొలఁగియే పడిపోయెను. వెంటనే క్లాన్ మెథీసన్ అనునావ ముందుకుఁ గొంతయైనను జరుపక నిలిపి వేయఁబడెను. అంత, ఎండనుతో జేరిన యొక పడవపై, నందలి యుద్యోగస్థుఁ డొకఁడును కొంద ఱందలి నావికులును నెక్కి వచ్చి క్లాన్ మెథీసన్ అను నావయొద్దకు వచ్చిచేరిరి. పిమ్మట వారా క్లాన్ మెథీసన్ నావనెక్కి యందలి జనులను, వారికి ముఖ్యముగా కావలసి యున్న బట్టలనుమాత్ర మెత్తుకొనున ట్లుత్తరువుచేసి, అందఱను, ఆ నావనుండి దింపి, ఎండనుతోడ నున్న మార్కొమోనియా యను బొగ్గులనావపై నెక్కించిరి. అందలి జనులంద ఱీయోడకు మార్పఁబడఁగానే ఎండను అధికారి, క్లాన్ మెథీసన్ నావను కొన్ని గుండ్లను

ప్రయోగించి నీట ముంచెను. ఈయోడనుండి మార్కమోనియాకు మార్పంబడినవాండ్రలో 13 గురు ఐరోపీయ ఉద్యోగస్థులును 61 రు లస్కరులును ఉండిరి. పిదప, ఎండను అధికారి యా లస్కరులను జూచి పెట్టపోంస్ నావలో నున్న బొగ్గునంతటిని ఎత్తి ఎండనులో వేయునట్లు ఉత్తరువొసంగెను. వారట్లుచేయంగానే వాండ్రకందఱకా యధికారి కూలియొసంగెను. పిమ్మట, ఎండను ఈజనులతో బయలు వెడలి సంచారము పోవుచుండెను. ఆదినము సాయంసమయముననే యీయెండను 4 గంటలకు 'డోవర్' అను మఱియొక యోడను సంధించినది. వెంటనే యెండను ఆ నావపైత మాటొంకపఱచి నిలిపి వేసెను. ఇంతకుమున్ను జరిగినట్లే యొక యధికారితోడం గొంద ఱొక పడవనెక్కి యానావ యొద్దకేగి దానియధికారితోం గొంత వఱకు మాటలాడుచుండిరి. పిదప మార్కమోనియా నావపై నెక్కించియుండిన జనులను డోవరు నావపై కెక్కించిరి. అంత ఎండను నావికాధికారి, ఆ డోవరను నావ రంగూనుకు పోయి యచ్చట నాజనుల నందఱను దింపివేయునట్లు కట్టుదిట్టములుచేసి, యానావవారికిం జేరవలసియుండిన పైకమంతటి నొసంగెను. అనంత రమా డోవరునావయు రంగూనునకు క్షేమముగాం బోయి చేరెను. డోవరునావ స్ట్రైయిట్సు సెటిల్మెంట్సునుండి బయలువెడలి సింగ పూరునకు వచ్చి అచ్చట కొంత దిగుమతి సరకులను దింపి, పినాంగు నకు వచ్చి యచ్చటకూడ కొంతసరకులను దింపి, రంగూనున కభి ముఖముగానే వచ్చుచుండినది ఇది రంగూనునకు 25 మైళ్లి దూర మున ఎండనునావను జూచెను. ఇంతలోం గొందఱు జెర్మనీ యుద్యో గస్థులును నావికులును ఒక పడవపై నెక్కివచ్చుటను డోవరు నావి కాధికారి చూచి తన యోడను నిలిపెను. అట్లు వచ్చిన జెర్మనీ

జనులును డ్రోవరు నావనెక్కి ఆ యధికారిని జూచి "క్లార్ మెథీసర్ జనులను మీ యోడపై నెక్కించుకొనిపోయి రంగూనులోఁగాని లేక మీ యోడ యెచటికిఁ బోవుచున్నదో యచ్చటఁగాని దింపుటకు వీలు పడునా?" యని యడిగిరి. డ్రోవరు అధికారియు నందులకు సమ్మతించెను. పిదప ఎండనున కధికారియగునతఁడు అందులకుఁ దగిన పైక మొసఁగి, డ్రోవరు నావయం దందఱును జిఱుతిండ్ల విందారగించిరి. రెండుగంటలవఱకును డ్రోవరు నావయందే యందఱు ఉల్లాసముగా నుండిరి. మార్కొమోనియా యోడయం దుండిన క్లార్ మెథీసర్ నావవారు డ్రోవరునావపై నెక్కునట్లు చేసిరి. డ్రోవరు నావయు రంగూనునుగూర్చి బయలువెడలినది. ఎండను నావయు దక్షిణాభిముఖముగా పోయి మఱుఁగైనది.

సెప్టెంబరునెల 23 వ తేదిని ఎండను చెన్నపురికి వచ్చి ఆర్బరునకు 1 న్నర మైలు దూరమునందు నిలిచి పట్టణముపై గొన్ని యాగ్నేయ బాణములఁ బ్రయోగించెను. దానివలన ముప్వురకు దెబ్బతగిలి కాలగతి నొందిరి. సముద్రపు దరిని గట్టఁబడియున్న రెండు కిరోసను చమురు పెద్దతొట్లకు నిప్పుదగిలి ప్రచండముగా మండఁదొడఁగెను. నాఁటిరేయి రమారమి 9 న్నర గంటలకు ఎండను సెర్చిలైటు అను, పరిశోధక దీపముయొక్క కాంతిని పట్టణముపై ప్రసరింపఁజేసి గుఱియిడి కాల్ప నారంభించెను.

చెన్నపురమునందలి రాయపురము కాశీమిట్టయుద్ద నున్న మన దొరతనమువారి వీరభటులు ఆయెండను క్రూయిసరున్న దెసనుగూర్చి కాల్చిరి. వెంటనే యెండను తన దీపమును చల్లార్చుకొని పాఱిపోయెను. ఇన్ని కార్యములును 20 నిమిషముల యవకాశములో జరిగెను. ఎండను ప్రయోగించిన గుండ్లలో నొకటి నేషనల్ బాంకు

క్రొత్తకట్టడముపైనఁ బడినది. మఱియు, మదరాసు మెయిల్ ఆఫీసు మీఁదను, మఱికొన్ని చోట్లయందును కొన్నిగుండ్లు ప్రేలి పడినట్లు తెలియవచ్చుచున్నది. ఇట్లే సముద్రపు దరిని కట్టియున్న పోర్టుట్రస్టు బంగాళాల మీఁదను గొన్నిగుండ్లు పడినవి, హైకోర్టుకు దాపున పెట్టిన గుండ్లలో నొకటి హైకోర్టు కట్టడముల యినుపగ్రాదులకుఁ దవిలి కొంతవిరిగెను. పేట్లక పడియుండిన యొకగుండు వేపేరీ మాడాక్సు వీధిలో పడియుండఁగా పోలీసువాండ్రకుఁ జిక్కెను. ఇట్లే యాక్రూాయిసరు ప్రయోగించినగుండ్లలోఁ గొన్ని పేట్లి వానిపెంకులు వేపేరీ, శూళ, ఎఖుంబూరు మున్నగుచోట్ల నచ్చటచ్చట రాలి పడి యుండినవి. ఆర్బరులో నిలిచియున్న 'సూప్రా' అను నావపై కొన్ని పెంకులు రాలినవి.

కిరోసైన్ చమురు గుంటలకు దాపున నుండిన పెట్రోల్ చము రున్న చోటిని మిగుల జాగ్రత్తతో నిప్పు దగులనట్లు కాపాడిరి. ఆ రేయి యంతయును జలయంత్రములు, పెట్రోలు చమురు గుంటలకు సెగలు సోకనట్లు నీరు చల్లుచునేయుండినవి, జేనరల్ ఆసుపత్రి మీఁదుగా రెండుగుండ్లు పాఱినవి. ఈగుండ్లు ప్రేలు ధ్వనిని విని యా యాసుపత్రియొక్క పైదళమున కందలి వారేగి చూడఁగా, వాండ్రు తలపైఁగా 'స్' నను సవ్వడితో పోవుట గానవచ్చెను. వెంటనే యందుండి యొక నర్సు దిగివచ్చి చుట్టుప్రక్కల కేగిచూచియు, లోపలనున్న రోగులను చూచియు నెవరికిఁగాని యాపద గలుగలేదని యును ఎట్టి ఛేదముగాని తటస్థింపలేదనియుఁ దెలిసికొని చెప్పెను. మఱుచటిదిన ముదయమున నాసుపత్రిని జుట్టిచూచునప్పుడు ఒక భాగ మునం దించుక తగిలి పగిలినట్లు దెలియవచ్చెను.

బర్మా చమురుకంపెనీ మానేజరయిన మిస్టరు ఇ. ఎచ్. ఎల్లిసు శయన గృహానమునం దుండఁగా, ఒక గుండు, అతఁ డున్న గదికిఁ



రుషియావారి సైన్యము గుఱ్ఱములమీఁద నుండునట్లే యొక నదిని దాఁటుట.

జూటీగా వచ్చెను. వెంటనే యాతండు, మిద్దెను వదలి క్రిందికి వచ్చి చేరెను. అట్లు వచ్చుచో నాతండు పరిశీలనా దీపముయొక్క కాంతిని గాంచెను. ఇంతలో, రెండవ గుండుయొక్క శబ్దము మాకునికి విన వచ్చెను. అది నూనెగుంటకుం దాంకి దానిని మాడంజేసెను. ఇంతలో మఱియొకగుండు కాల్పంబడి యదియు మఱియొక నూనెగుంటకుం దగిలి దానినిసైతము రవులుగొల్పెను.

చెన్నపురి నున్న ప్రజలు, ఎండన్ కృత్యమునకు భీతిల్లి దాని వలన మఱియు నెట్టి కష్టములు దటస్థించునోయని చింతిల్లుచుండంగా, బ్రిటిషు పరిపాలనాధికారులును, పోలీ సుద్యోగస్థులును ఎల శ్రద్ధ నెత్తికొని ప్రజల భయమును బోకార్చు యత్నముల నన్నిటిసి కొనసాగించిరి. మఱియును, వైసరాయ్‌వారును చెన్నపురి గవర్నరువారును పత్రికల మూలమున నెండన్ నావను శిక్షించుట కయిన ప్రయత్నముల నన్నింటిని జేసియుండునట్లు దెలిపియు ప్రజల భీతిని దొలంగించిరి.

సెప్టంబరునెల 23 వ తేదిని ఆస్ట్రో జెర్మనీ దళములు గలిసి యను జుట్టుకొనియుండినవి. క్రేకా అను పట్టణమునందుం గల లంబము నున్న తావును వదలి పాఱిరి. కాంబట్టి త్వరలోనే నము రుష్యావారు స్వాధీనపఱచుకొనం గలరని యుండెను. (క్రేకా నగరము ఆస్ట్రియాలో యొక్క కుడివైపున నున్న పట్టణము.) ఇ హాము మిగుల ముమ్మరముగానే జ లలో నెవ్వరును వెనుదీయరై రైన్ నదికి ఉత్తరమునంద దళములకు కుడివైపు

తుద కీ దినము జెర్మనీవారు వెనుకకుఁ దరుమఁబడిరని దెలియ వచ్చెను.

జెర్మనీవారు, తమ జీవములను సైతము చీరికిఁగొనక వీరావేశ ము తో యుద్ధభూమిని రణరంగముఁ బ్రాణము లర్పించెదరు. ఆంగ్లో ఫ్రెంచి దళములు ఫ్రాన్సుకు తూర్పుదిక్కునందు విజయమొందుచు వచ్చుచున్నవి. లోరేయినునందుఁ గొన్నిచోట్ల జెర్మనీ భటులు చెఱకుఁ జిక్కిరి. ఆస్ట్రియాలోని సారజీవ్రోయందు మాంటినీగ్రోవారు ప్రవేశించి యారొను

జెర్మనీవారు, రీమ్సులో నున్న క్రైస్తవ దేవాలయమును బడఁద్రోయుటను గూర్చి లోకమంతయు మిగుల వ్యాకులతను జెందు నది యయ్యెను.

తొలిదినము చెన్నపట్టణము రేవునందగపడిన యెండన్ క్రూ యిసరు నేఁటిదినము పుదుచ్చేరి రేవునఁ దోఁచెను. దానితోడ గూర్క మోసియా' యను బొగ్గుల యోడయు నుండెను. పుదు
రంతమున ... కితకుమున్నే చెన్నపురి దొరతనమువారు
గలోసిగూర్చి దెలిపియున్నందున, వారచట నున్న దీప
House) నందలి దీపము మున్నుగువాని నన్నిఁటిని
'ర్పాకులయి యుండిరి. ఆచోటికి ఎండన్ వేగిన
గంటలు. అది, యచ్చోటసైతము దన
ht. పట్టణముపై ప్రసరింపఁజేసెను.
తలి యుద్యోగస్థులు దెలుపఁగా
కఁ గలుగు ముఖ్యులగు
నము దరికిఁ బోయిరి.

ఇంతలో నీసంగతి పట్టణ మంతటను వ్యాపించెను. వెంటనే యందలి జనులందఱును చెన్నపట్టణమునందలి జనులవలెనే వేడ్క చూచుటకుమిత్తము సముద్రపు గట్టునకు వచ్చి చేరిపోయిరి. పిదప, తెల్లవారి యాఱుగంట లగునంతవఱకును ఎండెన్ క్రూయిసరును దానితో డనే పోవుచుండిన బొగ్గుల యోడయును అందఱివారికిఁ జక్కఁగాఁ గానవచ్చుచుండెను. అవి నిలిచియున్న చోటు సముద్రపు గట్టునకు రెండు మైళ్లు దూరమునం దుండవచ్చును. పిమ్మట, ఎండెన్ అచ్చట నెంతమాత్రము దన దౌష్ట్య మగుపఱుపక దక్షిణాభిముఖముగాఁ బోఁదొడఁగెను.

తదనంతరము, ఎండెన్ కూడలూరి దాపునఁ గానవచ్చినట్లును అందుండి ప్రాగ్దక్షిణముగా పయనమయి పోవుచుండినట్లును కూడలూరి కలెక్టరువారియొద్దనుండి పుదుచ్చేరి గవర్నమెంటువారికిఁ దంత్రీ వర్తమాన మంపఁబడెను.

ఇది యిట్లుండఁగా చెన్నపురి వాలంటీయరు గార్డులలో
కఁడు జార్జిటవునను 'ఈ రేయిని ఎండెన్ క్రూయిసర్
కాఁబట్టి యందఱును చెన్నపట్టణము పదలిపోవుట
అని చెప్పుచునే పోయెను. ఇట్లు వ్యర్థమ
వెంచినవానిని పోలీసు యధికారులు
వాని మాటలకుఁ బెల్లుగ భయప
గింపఁ దలఁచి, డెప్యూటీ కమి
వారు పట్టణములోని వా
పలికి వారి ప్రవాస
ప్రయాణపడిరి.

సెప్టెంబరు నెల 24 వ తేదిని, బ్రిటిషు ఈ జాంగమువారి ప్రశస్త మయిన క్రెస్సి, ఆబ్కీర్, హోగ్ అనెడు యుద్ధనావలు మూఁడు జెర్మనీవారిచే ముంచఁబడెను. ఈనావలు మూఁడును ఒకటినిజూచిన మఱియొకటిని జూడవలసిన పనిలేనట్లు అన్నియు నొక విధముగానే యుండును. ఐనను, వీనిలో నొకటికంటెను మఱియొకటి వేగవంత మయి యుండుటయే వీనియందలి తారతమ్యము. ఈ యోడల నిర్మాణమునకుఁ బట్టిన పైకము 2,241,341 పౌనులు. ప్రతినావయందును 755 జనులుండిరి. ప్రతినావయందును దాదాపుగా 750,000 పౌనుల విలువగల యుద్ధసాధనము లుండినవి. వీని నిడివి 440 అడుగులు ; వెడలుపు 69 న్నర అడుగులు. ఈ యోడలు మూఁడును 1902 వ సంవత్సరమునకుఁ బూర్వము చేయఁబడినవి. ఇటీవల చేయఁబడిన నావలకంటె నివి పెద్దవికావు. వీనివెనుక చేయఁబడిన యుద్ధనావ లన్నియు మిగులఁ బెద్దవి. ఇవి మునుఁగుచో వీనియందుండిన జను

ులలోఁ గొందఱు ప్రాణాపాయమునుండి రక్షింపఁబడిరి బెర్విక్ అను

షువారి యుద్ధనావ యొకటి, జెర్మనువారి యుద్ధనావ నొక

రెండు బొగ్గునావలను బట్టుకొనెను. ఇదివఱకును గ్రేటు

ుకొనియుండునట్టి జెర్మనివారి నావల మొత్తము

జిక్కిన గ్రేటుబ్రిటనువారి యోడల సంఖ్య

రి యెయిర్ ప్రదేశమున జరుగు

ు ఏర్పడలేదు. యుద్ధము

ములు తీన్నఁగా జెర్మనీ

పుచున్నవి. వానిని

ముమను ప్రయోజన

వంతముగాక పోవుచున్నది. ఇంకను కొన్ని బ్రిటిషు సైన్యములు సెంటు క్వింటనునకుఁ బడమటివైపుగా జెర్మనీవారి నెదిరించుచున్నవి. రుష్యావారు ఆస్ట్రియనులకు స్వంతమైయున్న జెరంగ్లో అను పట్టణమును బట్టుకొనిరి. (జెరంగ్లో నగరము ఆస్ట్రియాలోని బ్రిజిమిసిల్ అనుపట్టణమునకు తూర్పుగా 15 మైళ్ల దూరమునందున్నది.)

సెప్టెంబరు నెల 25 వ తేదిని, తొలిదినము భగ్నములయిన
నావలు మూటినుండి తప్పి బ్రదికిన హతశేషులు 80 గురు నఱకును
హారిచ్ రేవునకు . అక్కటా! ఈ మూఁడు నావలు
విరోధినౌ చేతుల కసివోన యుద్ధమాడి భగ్నము
లయినవిగా ్రయముగా జెర్మనీవారు సముద్రమున వెదచల్లి
యుండి మినులక నగిలికదా భగ్నములయినవి! మఱియుఁ గొన్ని
పడవల మూ ) సంబంధించినవాండ్రలో 700 జన
కాఁపాడఁ జేరిన 30 గురు ఉద్యోగస్థులు
యుండే ఉరిగాన కంబాలసు
గట్టు చేరిరి. పైనిజెప్పిన
ధించిన యతఁ డొకఁడు తన
చెప్పెను —

"మేము మా నావలో
శబ్దము వినవచ్చెను. వెంట
అప్పుడు, అబూకిర్ నావ మును
దానియందలి జనుల రక్షణమునక
వలను దించితిమి. ఇంతలో వ
దాఁకి ప్రేలుటను వింటిమి.
చుండఁగా, వెనుకకు పోందు అని

మాయోడయయిన క్రెస్సి యనునది ఘుంచుక వెనుదీసెను. ఇంతలో మాయోడకు నడుము నొక గుండు తగిలెను. దానివలన మాయోడ కెక్కువ ఛేదము గలుగలేదు. మా యోడయు రెండు జెర్మనీ సబ్ మెరీనులను ముంచివైచెను. ఇంకను నచ్చట జెర్మనీ సబ్ మెరీనులు పెక్కు లచట నున్నందున వానిలోని మఱియొక సబ్ మెరీను మాయోడను మోదెను. పిదప మా నావయు మునుఁగునది యాయెను.

బ్రిటిషువారి యాకాశ రథము బెలిజియమునకు దాపున నున్న 'కొలోన్' అను స్థలవ కాశరథము నుంచియుండు చోటిపై 1800 అడుగులనుండి ర్షించెను. అంత నా స్థలమునం దగ్గ దరికొని ప్రజ్వరిల్ల- ను. కొలోన్ న్నది ఆఱ స్వోర్ఫునకు 200 మైళ్ల మున్న యొక ను.)

బ్

గుర్కాసు దేశమునందలి యుద్ధము వారి ల కించుకంతయు మాఱుదల రముగానే జరుగుచున్నది.

ను రుష్యా దళములు కోనిగ్సు వి. అయినను వారు, ఈకోట ం వచ్చిచేరుటకునై నిరీక్షించు దక్షిణ పశ్చిమముగా ఆఫ్రికా బ్రిటిషు సైన్యముల కధికారిగా

క్రూయిసరు ఇచ్చోట నుండెనని ం గనిపెట్టి ముంచివేయుటకునై

రెండు బ్రిటిషు యుద్ధనావలును జపాను యుద్ధనావ యొకటియును వెదకుచుండినవి.

సెప్టంబరు నెల 26 వ తేదిని ఎయినున జరుగునట్టి ఘోర సంగ్రామమునకుఁ బరిణామమిట్టిదని యూహించుటకును గాకుండెను. ఇంకను గొన్ని దివసముల వఱకా యుద్ధము గొనసాగుచునే యుండుననిభావింపవలసి యుండెను. ఉభయ సైన్యముల యందలి వీరభటులు మిక్కిలి వీరావేశముతో నొం [illegible] పై నాగ్నేయబాణముల వర్షించుచు వెనుదివియక [illegible] సల్పుచునే యుండిరి. ఇట్టి చైదముచే నుభయ [illegible] ందును లెక్కకు మిక్కుటంబగు నష్టము గలుగుచు [illegible] అట్లుండియు ఆంగ్లో ఫ్రెంచి సైన్యములవారు కొం [illegible] ంచె. ముందుకు వచ్చుచునేయుండిరి. జెర్మనీ దళములయొక్క కుడిప్రక్కగా వచ్చి తాంకనలయునను నేర్పాటుతో నాంగ్లో ఫ్రెంచి సైనికులు వచ్చి ప్రోన్ నగరమును స్వాధీనపఱచుకొనిరి. ఈ ప్రోనునగరము ఆమీాన్సునకును క్వేంటనునకును నడుమనున్నది. విరోధుల యాకాశరథములు రెండు మనసైన్యమువారిచేఁ బట్టుకొనఁబడెను. గ్రేటుబ్రిటను సైనికుల యాకాశరథము లెగిరిపోయి విరోధి దళము లున్నచోట నాగ్నేయ బాణములను (Bombs) వర్షించినవి ఉత్తరసముద్రమున మునిఁగిన ఆబుకీరు, హాగ్ అను బ్రిటిషు నావల యధికారు లభిరక్షింపఁబడిరి. క్రెస్సియను యుద్ధనావ మాత్రము శత్రువుల యోడలను గాల్చుచునే మునిఁగిపోవునదియయ్యెను. తమ క్రెస్సి నావతోడనే కేప్టన్ జాన్సన్ అను నధికారియును మునిఁగిపోయిరి. వీరు మునుఁగునప్పుడా నావయందలి యితర నావికభటు లీతనిని బెక్కువిధముల నభినందించిరి. మిస్టరు, చర్చిహిల్ దొరగారు, యుద్ధమునకు వలయు ప్రయత్నము లన్నియుఁ

దృష్టికరముగానే కొనసాగింపఁబడుచున్నవి యనియు, జెర్మనీవారి వ్యాపార మితర దేశములతోఁ జెల్లకయుండఁబట్టి యాంగ్లేయ వర్తకము, తొంటికంటె నెక్కువగా జరుగుచున్నదనియును జెప్పిరి.

ఈతరుణమునందు, హైదరాబాదు నైజాముగారు, తమ ప్రఖ్యాతమయిన గుఱ్ఱపుదండును, 20 వ దక్కాను గుఱ్ఱపుదండును వీని వెచ్చములకై 60 లక్షల రూపాయలను మన చక్రవర్తిగారికి సమర్పించుకొని యీ గొప్పయుద్ధము [illegible]ంచుక తోడుపడునట్లుగా వైస్రాయిగారికిఁ దెలిపికొనిరి [illegible] వైస్రాయి [illegible] వారును సంతోషపూర్వకముగా నైజామువారి తోడ్పాటును [illegible] దెలిపిరి. జోధపురము రాజుగారు మిగుల బాల్యదశయం[illegible] గారికి బదులుగా రాజ్యపాలనము సేయుచున్న మేజర్ [illegible]రల్ [illegible] సింగుగారును జోధపురము రాజుగారును, ఈ యైరోపా యుద్ధమున స్వయముగా వీరకేళి నలుపఁ దలఁచి, యూరోపునకుఁ బోవు యత్నముతో బొంబాయిని జేరియుండిరి. వారట్లు బయలువెడలునప్పుడు వారి యుద్యోగస్థులును బ్రజలును వారిని సంతోషపూర్వకముగాఁ సాగనంపుటకు రైలుస్టేషనుదనుక వచ్చియుండిరి.

సెప్టెంబరునెల 27 వ తేదిని ఫ్రాన్సు దేశములోని యెయిస్ నదీ పరిసరమున జరుగునట్టి కలహమునం దింకను మాఱుదల యేమియుఁ గలుగలేదు. ఉభయ సైన్యములవారును గలహించుచునే యున్నారు. అయినను గుడివైపుగా జెర్మనీవారు మ్యూస్ నదిని దాఁటి వచ్చివేసిరి. అయినను, ఆంగ్లో ఫ్రెంచి సైన్యమువారు జెర్మనీ సైన్యములను మైకి నెక్కింపక వెనుకకుఁ దరుముచుండిరి.

ఆస్ట్రియాలోని గలీషియాలో బలముగాఁ గట్టఁబడి యున్న పెక్కు స్థలములయందు రుష్యా సైనికులకు విజయము సంప్రాప్త



బ్రిటిషు సైన్యములు తమ ఫిరంగులు పగవారికి చిక్కకుండునట్లు, వారు కాల్చునట్టి
ఫిరంగులను సైతము లక్ష్యపెట్టక యెదిరించి జయించుట. పుట. 148.

మగుచుండెను; పెక్కు కోటలను సైతము పట్టుకొనిరి, ప్రష్యాకుఁ దూర్పుదెసగా నున్న క్రేకా అనుచోట నున్న జనములు ఆస్ట్రియాకు ముఖ్యనగరముగా నున్న వియన్నా రాజధానికిఁ బ్రవాసమేగుచున్నారు. ఫ్రెంచివారి యుద్ధనావ యొకటి ఏడ్రియాటిక్ సముద్రమునందు ఆస్ట్రియనులకు స్వంతమైయున్న రెండు ద్వీపములను హతము సేయుటకుఁ బంపఁబడినది. ఫ్రెంచివారి స్వాధీనమున కీ రెండు ద్వీపములును లోఁబడెను. ఈ ద్వీపములకు దాపున నున్న తక్కిన ద్వీపములలోని జనులు భయపడి పాఱిపోవుచున్నారు. ఆస్ట్రియనుల యొక్క టార్పిడోలు రెండును ఒక పెద్ద యుద్ధనావయును మైనులకుఁ దగిలి ముంపఁబడినవి.

సెప్టెంబరునెల 28 - 29 వ తేదులను, ఫ్రాన్సు దేశములోని ఐసెను నదీ తీరమునందు జరుగునట్టి ఘోర సంగ్రామమునందు జెర్మనీ సైన్యమువారు, ఆంగ్లో ఫ్రెంచి దళములను భేదించి లోపలఁ బ్రవేశించుటకు నెంతో ప్రయత్నించిరి. వారి ప్రయత్నములు కొనసాగి వచ్చినవి కావు. తానొకటి దలఁచిన దైవ మొకటి దలఁచె నన్నట్లు, ఆంగ్లో ఫ్రెంచి సైన్యములవారీ యదనునఁ గొందఱు జెర్మను వీరభటులను యుద్ధ పరికరములతోడ చెఱపట్టిరి. ఇంతేగాక యాంగ్లో ఫ్రెంచి సైన్యములవారు విరోధులను దరుముచు ముందు కెక్కుచున్నారు. జెర్మనీవారు స్వాధీనతకుఁ దెచ్చుకొనిన అలాస్టు అను గ్రామమును బెల్జియమువారు మరలఁ బట్టుకొనిరి. దానివలన జెర్మనులకు కోపము పెల్లురేగి మాలీన్సు అను పట్టణమును హతపఱచిరి. ఆన్ట్వెర్పు అను రేవు పట్టణమును బట్టుకొనవలయునను తలంపుతో జెర్మనులు చేయుచుండిన ప్రయత్నములు చెప్పి తీఱవు. రుష్యావారు ప్రిస్మిజిల్ అనెడి రేవు పట్టణమును బట్టుకొను

టకునై యసాధ్యమగు ప్రయత్నములు జేయుచువచ్చెదరు. దీనికిఁ బోవు మార్గమునందలి గొ॥ పట్టణము లనేకములను రుష్యావారు స్వాధీనమునకుఁ దెచ్చుకొనుచుండిరి. ఈ ప్రిసిమిజిల్ అనునది గలీషియాలో నున్న ముఖ్యమయిన పట్టణములలో నొకటి. ఇది లెంబర్గు అనుదానికిఁ బటమట 56 మైళ్ల దూరమునం దున్నది. పోలాండు మీఁదుగా దండయాత్ర వెడలిన జెర్మనీవారు వెనుదివియుచునే యుండిరి.

సెప్టంబరు నెల 30 వ తేదని ఎయినునందు జరుగునట్టి యుద్ధమున ఆంగ్లో ఫ్రెంచి దళములును ముందునకే జరుగుచుండుటవలన జెర్మనీవారు, అట్లు వారిని ముందుకు మీఱనిచ్చుట తమకే యపాయముగాఁ బరిణమింపఁగలదని దలఁచి మిగుల శౌర్యసాహసములతో నడ్డగింపఁదొడఁగిరి. అట్లుండియు, నాంగ్లో ఫ్రెంచి దళములు మిగుల నిపుణతతో విరోధ సైన్యముల మార్కొని వాని ప్రయత్నములకు భంగము గలిగించినవి. దీనివలనఁ బెక్కుఱు జెర్మనులు భీతిలి పాఱి పోవుట కెన్నో యనుకూలము లుండియును వారట్లు చేయనొల్లక యాంగ్లో ఫ్రెంచిసైనికుల శరణుఁ జొచ్చిరి.

ప్రష్యా దేశమునకుఁ దూర్పుదిక్కున రుష్యావారు ప్రవేశించుట నాటంకపఱచుటకునై జెర్మనీ సైన్యములు పంపఁబడుచున్నవి. ఆ సైన్యములను రుష్యా పొలిమేరలకు 18 మైళ్లు కావలివఱకును ప్రవేశింపనట్లుగా రుష్యనులు తరుముచుండిరి. దానివలన నీమను అనునట్టి నదికి సమీపమున జెర్మనీవారియొక్కయు రుష్యావారియొక్కయు సేనలు మిగుల ఘోరముగాఁ బోరాడుచుండినవి. ఊస్ వెట్సు అను పట్టణమును హతము చేయవలయునని గొప్ప ఫిరంగులతోడ వచ్చుచున్న జెర్మనులయొక్క కోలాహలస్థితిని రుష్యా సైని

కులు మాన్పుచువచ్చిరి. ఈ ఊస్ వెట్సునగరము ప్రష్యాకు తూర్పు దెస పొలిమేరకు 40 మైళ్ల దూరమున నున్నది. గలీషియా యను ప్రదేశమున వీరికిఁ దోడుగాఁ గొంతసైన్యము వచ్చిచేరుటచే నచట రుష్యనుల కింమకి నష్టము తటస్థించెను.

ప్రిస్‌మిజల్ అను పట్టణమును వీరు పూర్ణముగా తమ స్వాధీనమునకుఁ దెచ్చుకొనిరి. ఆఫ్రికాఖండమునందు పడమటిదెసను జెర్మనీ వారికి సొంతమయిన ఊలయను నూరియందు జెర్మను సైన్యములు ఆంగ్లేయుల సముద్రసైన్యములకు లోఁబడి శరణుఁజొచ్చెను.

'కియాంచౌ' అను చోటునందు జెర్మనీవారికిని జెపానువారికిని గలిగిన పోరాటమునందు జెపాను వీరభటులలో ముగ్గురు వీరశయన మలంకరించిరి. పన్నిద్దఱకు గాయము దగిలెను. ఇదివఱకును గ్రేట్‌బ్రిటనువారికి వశపడినట్టి జెర్మనీవారి యోడల మొత్తము 387. ఇప్పుడు జెర్మనీవారి వశమునం దున్నట్టి యాంగ్లేయుల యోడలసంఖ్య 86 మాత్రమే.

# బెలిజియము వీరభటుఁడును జెర్మనీ జెనరలును.

జెర్మనీ సైన్యములకు నధికారియగు జెనరల్ వాన్‌బ్యులోస్ అనునతఁడు, బెలిజియము రణరంగమున నొకపటమును జూచుచుండెను. 1. సంవత్సరముల ప్రాయముగల యొక బెలిజియము బాలుఁడు 900 గజముల దూరమునందుండి చూచి, తిన్నఁగా తనతోడ నుండి వీర మరణ మొంది కూలియున్న వీరభటుల ప్రేతములను దాఁటి, ఆ జెన రలున్న చోటికి 400 గజముల దూరమునకు వచ్చిచేరెను. పిదప

వాఁడు తిన్నఁగా గుఱిచూచి ఆజెనరలును గాల్చి చంపెను. తద నంతరమా చిన్నవీరుఁడా జెనరలున్న గుడారమును జేరి, వాఁడు చచ్చి కూలియుండుటను జూచి మిగుల సంతసించి యీ వర్తమానము తన తోడి సైనికులకుఁ దెలిపెను. ఈ సంగతి తెలియరాఁగానే బెల్జి యము రాజు అగు ఆల్బర్టుగారా బాలునకు 'నైట్' అను బిరుద మొసఁగి పెల్లుగ గౌరవించిరి. పిదపఁ జనిపోయిన జెనరలుయొక్క-గుఱ్ఱమునుకూడ వానికే బహుమతి యొసఁగిరి. ఆ జెర్మనీ జెనరలు గారి లోపలి చొక్కాయ జేబులో 5,400 పౌనులకు సమానమయిన జెర్మను నోటు లుండినవి. ఈ మొత్తమును ఆల్బర్టు రాజుగారు యుద్ధమున గాయములు తగిలినవారికిఁ జికిత్స చేయునట్టి రెడ్ క్రాస్ సంఘమువారికి ఇచ్చివేసిరి. ఇంకను, ఆ జెనరల్ చొక్కాయ జేబు లను బరిశోధించినప్పుడు, ఆ యుద్ధవిషయముగా వ్రాయఁబడియుండిన లేఖలు కొన్ని చిక్కినవి. దీనివలన బెల్జియనుల కెంతో యను కూలములు గలిగినవి.

# రెండవ భాగము.

అక్టోబరు నెల 30 వ తేదిని వెస్టుమినిస్టరునుండి యొక ఘనుఁ డిట్లు వ్రాయుచున్నాఁడు—

ఈ యుదయమున మాకు వినవచ్చిన మిక్కిలి వ్యసనకరమగు వర్తమానము, టర్కీదేశము, సాహాయ్యక సైన్యముపై ఖడ్గ మెత్తునట్లు దీర్మానించుకొనిన సంగతియగును. దాని యుద్ధనావలు రెంటియందొకటియగు, జెర్మనీవారి సంబంధమును వహించిన "బ్రెస్లా యోడ" నల్లసముద్రపు (Black Sea) కోస్తాలయందున్న రుష్యావారి పట్టణములను హతముచేసెను. టర్కీదేశము తాను పగవారితోఁ జేరి యుద్ధమునకు వెడలునట్లు వర్తమాన మేమియు పంపలేదుగాని, దాని కనుకూలకాలము గలుగునప్పుడు, తన గాఢస్థ్యమున కారంభింపఁ గలదను సందేహ మిచ్చటి వారికందఱ కుండెను.

కన్స్టాంటినోపిల్ (టర్కీరాజధాని) సాహాయ్యక సైన్యముల వారికంటెను ఆస్ట్రియా జెర్మనీ సైన్యములు బలిష్ఠములయినవి యను దృఢనిశ్చయమును వహించినదేమో? ఆటోమాన్ దొరతనమువారు (తురుష్కులు) తమపడిన యభిప్రాయము మిక్కిలి పొరపాటయినదని త్వరలోనే తెలిసికొనఁగలరు. తమ వినాశమునకే ఆస్ట్రో జెర్మనులు కారణభూతులుగా నేర్పడిరని తెలిసికొనఁగలరు. యుద్ధావసానకాలమున నైరోపా ఖండమునందలి తురుష్కభూమి చేరదైనను లేక

పోవును ఏష్యాఖండమునందును వారి కిట్టి దురవస్థయే సంప్రాప్తము కాగలదు.

ప్రారంభమునందు తురుష్కులపని యించుక ప్రబలముగానే కాన్పించును. ఏలనఁగా నల్లసముద్రమునందు రుష్యావారి యుద్ధ నావలు లేవు. కాఁబట్టి, ఆ సముద్రప్రాంత నగరములను వారేమి చేసినను నిప్పటి కష్టములేకున్నను వెనుకటికి ముప్పునకే కారణ మగును. వీండ్రకు సరిహద్దున నున్న గ్రీకులు వీరిని బోలినవారు గారు. తురుష్కులకును గ్రీకులకును గిట్టవు. గ్రీకులు యుక్తా యుక్త వివేకము గలవారు. మఱియును రుష్యా సామ్రాజ్యము వారికిని గ్రీకులకును నవిచ్ఛేద్యమగు స్నేహసంబాధము గలదు.

సాహాయ్యక సైన్యములవారిపై ఖడ్గ మెత్తవలయు నను తలంపు తురుష్కులకు సుదృఢముగానే యేర్పడియున్నదనుకొందము. అది తన సైన్యముల క్షేత్రములయందు యుద్ధరంగముల నిర్ణయింపఁ గలదనఁగా—యూరోపు పొలిమేరలకు వెలుపల నీకేనసు దాపున యుద్ధరంగము నిర్మించి యచ్చట రుష్యనులతోఁ బోరుసలుప తన సైన్యములను విడియించును. మఱియును, ఈజిప్టును జేరి గ్రేట్ బ్రిటను సైన్యములతో మార్కొనఁ దలఁచును. ఇట్లు మహోగ్రు లగు సార్వభౌములతోడి యుద్ధమున కది తెగించుటకు హేతువు, పైని జెప్పిన రుష్యా గ్రేట్ బ్రిటను సార్వభౌముల సైన్యముల కితర ప్రదేశ ములయందు యుద్ధములు ప్రబలముగా జరుపవలసియుండుటచే తమ్ముం తగా నెదురింప రావనుటయును దమ తలంపులు సుకరముగాఁ గొన సాగఁగలవనుటయునే. అందను రుష్యావారు, తమ వంతునకు వచ్చిన ఆర్మీని సైన్యములను గొప్పదళములతో నెదుర్కొనక

మానరు. అట్టి యదనున రుష్యావారి విజయమును మనము దప్పక వినఁగలము.

ఇంక, ఈజిప్టునుగూర్చి విచారింపవలసియున్నది. అది యంత గొప్పసంగతి గాకపోయినను, ఇట్టి తరుణమునఁ గొంత భావింపవలసియే యున్నది. ఇప్పుడు, ఈజిప్టు టర్కీవారి యధీనమునకు వచ్చిన నందలి జనుల వ్యథ చెప్పితీఱదు. అందలి ప్రజలందఱును టర్కీకి విరుద్ధులుగాను మన చక్రవర్తిగారియెడల భక్తివిశ్వాసములు గలిగిన వారుగాను నున్నారు. ఇట్టి స్థితియందు టర్కీ యున్నట్టులుండి తన కాళ్లకుఁ దానే బంధములు దెచ్చుకొని తుద కవస్థల పాలగుచున్నదే యని పరితపించునట్టి శ్రేయోఽభిలాషులనుగూర్చి మన మాశ్చర్యపడవలసిన యావశ్యకము లేదు.

ఇది యిట్లుండఁగా, శౌర్యమున నెంతో ప్రఖ్యాతివహించిన యాంగ్లేయ చక్రవర్తిగారు ఈజిప్టును శత్రువులపాలు గానట్లుగా నిట్టి సైన్యములువచ్చి మార్కొనినను నెదిరించుటకుఁ దగిన దళములను సిద్ధముగా నుంచియున్నారు. టర్కీ రాజునకు ఈజిప్టును సాధించుట యను దురాశ సుసాధ్యమయినది గాదు. మఱియును నాటకొమార్క దళములు సూయజ్ కాలువను దగ్గఱించునప్పుడే పైకిఁ బోవుటకుఁ గాక మార్కొనుటకు సైన్యములు సిద్ధముగా నున్నవి.

టర్కీదేశము, తన మిత్రులయొక్క హితోక్తులను సైతము వినక యీ యుద్ధమునఁ బ్రవేశించెను. ఆంగ్లేయులతోఁ బోరాడ సాహసించుటకు దానికిఁ దగిన కారణము లేవియు లేవు. యథార్థముగా టర్కీదేశమునకు నాంగ్లేయ రాజ్యాంగులతోడి నెయ్యము మాత్రము, అలవడక యుండినచో నది యింతకు పెక్కు సంవత్సరము

లకు మున్నే తన దేశమును యూరోపు ఖండమునందలి పోఁగొట్టుకొని యుండును. ఒకవేళఁ దనయందలి యభిమానవిశేషముచే ఇండియాలోని మహమ్మదీయులతో సంతశ్ఛిద్రము లేర్పడనోపునని టర్కీదేశము దలఁచియుండునేమో? టర్కీదేశము రుష్యాతో యుద్ధ మారంభించుట మతవైషయికమైనదని (Holy War) ఆదేశములోని మసీదులయం దన్నిటను చాటింపఁబడి, ముసల్మాను ప్రజల నందఱ నీయుద్ధమునకుఁ బ్రేరేపఁబడెనుగాని, అట్లు చేయుటచే నితర దేశములయందు, అనఁగా, ఆఫ్ఘనిస్థానము, పెర్షియా మున్నగు దేశములయందు వసించు మహమ్మదీయుల కిట్టి చాటింపులతోడి యావశ్యక మేమున్నది?

ఇండియాను సంబంధించినంతవఱకును జూడఁగా, నీ దేశమున వసించునట్టి మహమ్మదీయ మతమువారికి బ్రిటిషు పరిపాలకుల ననుసరించిన రాజభక్తి యించుకంతయుఁ జలించినదిగాదు. ఇందులకు మాఱుగాఁ దొంటికంటె నెన్నో మడంగు లెక్కువ ప్రేమానుబంధము దృఢపడియున్నది. ఈ యంశము, ఆగాఖాను మొదలగు మహమ్మదీయ ఘను లొసఁగిన యుపన్యాసములవలన వ్యక్తమగును. మఱియును గ్రేటుబ్రిటను పరిపాలకుల సామ్రాజ్యములోని ముసల్మానులందఱును మిగుల రాజభక్తి గలవారను నంశము టర్కీ సుల్తానుగారికిని, జర్మను కెయిసరుగారికిని సువ్యక్తమగు నంశమే. నాగరకాభివృద్ధిని వహించిన ముసల్మానులు సుల్తాను నెడల వెలయుచుండునట్టి మతవైషయిక కాలీఫుత్వమునకును ప్రభువైషయిక సార్వభౌమత్వమునకును గల తారతమ్య మెఱుఁగఁ గలరు.

అది యెట్లున్న నుండనిండు; టర్కీదేశమునకును గ్రేటుబ్రిటనుకును గలిగిన యుద్ధవిషయమునుగూర్చి ఇండియా పరిశీలింపవలసిన

ముఖ్యాంశ మొకటి గలదు. ఇట్టి యుద్ధమువలన నిస్లాము మతమునకు సత్యంత ముఖ్యములగు టర్కీతో సంబంధించియుండునట్టి పుణ్యక్షేత్రములకు హాని గలుగునేమోయని యిండియాలోని మహమ్మదీయ ప్రజలకు సంతాపము గలుగవచ్చును. ఈ యంశమునం గరుణానిధులగు మన జార్జి చక్రవర్తిగారు, తాము తమతోం జేరియున్న సాహాయ్యక సార్వభౌములును అట్టి ప్రదేశముల జోలికిం బోవకయు వాని యభిరక్షణమున శ్రద్ధవహించియు పరిరక్షించునట్లు వాగ్దానము చేసియున్నారు. ఆహా! ప్రజలయొక్క స్వమత స్వసౌఖ్యానుభవముల విషయమయి మన చక్రవర్తిగారు వహించియున్న యసమాన శ్రద్ధావిశేషమును వేనోళ్ళం గీర్తించినను తనివి తీఱునా?

అక్టోబరునెల 30 వ తేది టర్కీదేశపు టార్పిడోబోటులు ఒడెస్సాపైం బడెను. అవి యొకరుష్యావారి గన్ను స్టీమరును హతపఱచెను. మఱియును రెండు రుష్యావారి స్టీమర్లను ఛేదించి వారి స్టీమరు నొకదానిని శిథిలపఱచెను. టర్కీదేశము యుద్ధమారంభించినట్లు చాటించినదిగాదు. టర్కీవారి దుష్కార్యములను దుష్ప్రారంభములను గూర్చిన స్టేటుమెంటును వైసరాయిగారెల్ల చోటులకును బంపిరి. బ్రిటిషువారి హాస్పిటలునావయగు 'రోహిల్లా' గట్టునొడ్డి గాయము దగిలినవారికిం జికిత్స చేయునిమిత్తము బెల్జియమునకుం బోవుచుండెను. అంగోలాలో జెర్మనులప్రవేశము బలహీనతను జెందియుండెను. అయినను పోర్చుగీజువారు, వారి బలము లింకను వృద్ధియగునని దలంచిరి. ఐసరు తూములు తెరచివేయుటచే లెక్కకు మిక్కుటంబుగ జెర్మనులు మునింగి చచ్చిరి. జెర్మను సైన్యముల మధ్యభాగము వీరావేశము గలిగి పోరుచుండెను. 1,200

గ్రీకులు వెలోనాల్ దిగిరి. రుష్యా తన రాయబారిని కన్స్టాంటి నోపిలునుండి రావించుకొనెను.

అక్టోబరు నెల 31 వ తేదిని జెర్మను సైన్యముల మధ్యభాగము వెనుదీయుటకు సిద్ధపడి యుండెను. రుష్యావారు క్రిమియా దేశము తూర్పుదిశయందుం జొరంబడసాగిరి. థియడోస్యాను ఒక టర్కీ క్రూయిసరు హతము (Bombard) చేయునది యయ్యెను. గోబను నావచే వేయంబడిన మైనులకుం దగిలి రెండునావలు హతము లయినవి. ఆత్రైసుమొక్క (బ్రిటిషు, ఫ్రెంచి రుష్యా) రాయబారులు, రాదారిచీట్లను (Pass ports) టర్కీవారివద్దనుండి పొందియుండెను. ఇండియనులు 'ట్సింగుటా' అను ప్రదేశమును జేరి కలహమునకుం ప్రారంభించిరి. ఈ 'ట్సింగుటా' చైనాతోం జేరిన చిన్న రేవు పట్టణము. ఇది ప్రకృతము జెర్మనీవారికి లోంబడియున్నది.

నవంబరు నెల 1 వ తేదిని—జెర్మనులు 'లిస్సు' వద్ద నుండునట్టి హాల్లిబీక్, మెస్సీన్సు అను ప్రదేశములను పట్టుకొనిరి. అయినను, ఆదినము సాయంకాలమే ఘోరముగాం బోరి యాప్రదేశములు మరల్చుకొనంబడెను. పెట్రోగ్రాడునందుండిన టర్కీ రాయబారి రాదారిచీటినిబొంది స్వదేశమునకుం బయనమగుటకు బయలుదేరెను. డిక్సుమూడునందు జెర్మనుపిరులు వెనుదీసిరి. కొందఱు ఇండియనులు ట్రెయినుమీందుగా నచ్చట పోవుచుండంగా నొక యాకాశ రథముపై విరోధు లెక్కివచ్చి మింటినుండి బాంబులను వర్షించిరి. ఆ తరుణమున నిండియనులు ధైర్యసమగ్రులయి, ట్రెయినునుండి నేలకు దిగి మింటివంకకుం దమ తుపాకులను గాల్చి యా యాకాశరథమును నేలకుం గెడపిరి. బ్రిటిషువారి చిన్న క్రూయిసరొకటి డోవరు జలసంధియందు ముంపంబడెను.

# ఎయినీ యుద్ధము.

యుద్ధ రంగాధిపతియగు సర్ జాన్ ఫ్రెంచిదొరవారు పంపిన యుద్ధమును సంబంధించిన సూచనలు—

1914 వ సంవత్సరము, అక్టోబరు నెల 8 వ తేదీ, యుద్ధ రంగాధిపతియగు సర్ జాన్ ఫ్రెంచిదొరవారీ క్రిందివిధముగఁ దెలిపిన యంశములను దెలిపియున్నారు—

"సెప్టంబరు నెల 10 వ తేదీ సాయంకాలము మొదలు, బ్రిటిషు వారి సైన్యములు, ఫ్రాన్సు దేశమునందు ఎయిసి యుద్ధరంగమునఁ గాన్పించిన యనుపమాన శౌర్యధర్మమును గూర్చి వినయముతోఁ దమకుఁ దెలియఁ జేయునంత గౌరవమును దలఁచి మిగుల సంతసిల్లుచున్నాను.

1. సెప్టెంబరు నెల 11 వ తేదిని మన శత్రువులయిన జెర్మనులు, మన సైన్యములను దాఁకి పోరుటకు సాహసించిరి. మూఁడు సైన్యములను శ్రమ మంతయు లేక యూర్గ్గ నదిని దాఁటినవి. గుఱ్ఱపు దళములు ఎయిసి నదీ సమీపమునకు వచ్చి చేరఁగలిగినవి. వారి యొక్క మూఁడవ మొదవ దళములును, సాయిసన్సునకు దక్షిణమున నుండిన ఒకటవ రెండవ నాల్గవ దళములును, సెర్సియాల్ లోనగు మిత్త్ర దేశములు నాక్రమించఁగలిగినవి.

12 వ తేదీ సాయంకాలము ఫ్రెంచువారి యాఱవసైన్యము 'సాయిసన్సు' పశ్చిమదిశను గూర్చి విరోధుల నెదిరింప నేఁగెను. మూఁడవదళము ఆచోటికే ప్రాగ్దక్షిణముఖముగా నేఁగఁదొడఁగెను. రెండవదళము మిస్సి, వెయిలీభాగమును గూర్చి నడచెను. ఈ తరుణ

ములయం దంతయును విరోధులు తాము వెనుదీయుచుండుటను మాని, ఎయిని నదిని మేము దాటకుండుటకుఁ దగిన ప్రయత్నములను జేయుచుండిరని దలఁచెదను.

జెర్మనులు, ఫ్రాన్సువారి యాఱవసైన్యమును నెదుర్కొని (Mont de Paris) మాంట్ డి పారిస్ వశపఱచుకొని కాచియుండిరి. ఆసందర్భమునందు మూఁడవసైన్యము, ఆచోటికిఁ బ్రాగ్దక్షిణముగా నున్న చోటికి వచ్చివేసిరి. ఈసైన్యముయొక్క తోడ్పాటున ఫ్రెంచివారు జెర్మనులను సాయిసన్సుకు దాపున, నది కడ్డముగా వెన్నుఁ జూపి పరుగిడునట్లు చేసిరి. వారు వెనుదీయఁగానే యా నదికి వైచియుండిన వంతెనను బగులఁగొట్టివైచిరి. ఎయినకి వెలుపల పశ్చిమంబుగాఁ బెక్కుమైళ్ల విస్తీర్ణమువఱకుఁ గానవచ్చిన నిప్పుచేతను, బాగచేతను, ఆఱవ ఫ్రెంచి సైన్యమువారికిని జెర్మనీవారికిని యుద్ధము బలముగా జరుగఁగలదని దోఁచెను.

ఈ దినము జెనరల్ అల్లెంబె తనయొద్ద నున్న గుఱ్ఱపుదళములతోడ్పాటునఁ బ్రెయినుకు దాఁపుగా వెళ్లి యానగరమును దమ స్వాధీనమునకుఁ దెచ్చుకొని క్వీనుసుబేయును కూడా వశపఱచుకొనిరి. ఈ మహాధైర్యసాహసములకు మూఁడవ దళ మెంతో సహాయకారిగా నుండెను

5 వ దినము మిస్సునుగూర్చి పోయెను. అయినను దానిలోఁ దూఱి వెళ్లుటకు దానికి శక్తి చాలకపోయెను.

మొదటి సైన్యమునందలి దళములో, వాక్షీరుకు దగ్గరగా, వీక్కలి సులభముగాఁ బోయి చేరునది యయ్యెను. ఇవ్విధముగానే యెయిని యుద్ధము ప్రారంభింపఁబడెను

## దేశస్థితి.

ఎయిని ప్రదేశము, తూర్పు పడమరగా సర్ధమైలు మొదలు రెండుమైళ్ల వఱకును సమను సమతలమయి దక్షిణమునందు నుత్తరమునందును గొన్నికొన్ని చోట్లయందు నదిచే వ్యాపింపఁబడియున్నది. నది కుత్తరభాగమును దక్షిణభాగమును నేలమట్టమునకు నాలుగు వందల యడుగుల యెత్తుగల కనములతోఁ గూడియున్నది దాని రెండు దరులయందును, అక్కడక్కడ బయళ్లును మిట్టలును గలవు. ఈదిబ్బలు ముండ్లచెట్లును పొదలను గలిగియున్నవి. దక్షిణపుగట్టున మఱియొక చిన్నకనము కలదు. దీనికి దక్షిణముగానే పీసల్‌నది పాఱుచు సర్వాయిసుకు దాపున నొక పెద్దనదితోఁ సంగమించెడిని. పీఠభూమిగా నెప్పుచున్న యీగట్టు, ఎయినికి నూటిగా విస్తీర్ణము నందును నెత్తునందును చాలినంతవఱకు భేదపడుచున్నది. వానిలో 'సాయ్‌సన్ను' అనునది యొకటి.

ఎయినీ నది 170 అడుగుల వెడల్పును సమము 15 అడుగుల లోతును గలిగియున్నది. అయినను వేగవంతమయిన ప్రవాహమును గలదిగాదు. ఈ నదికిఁ బడమరగా నున్న సాయ్‌సన్ను పట్టణమునకుఁ దూర్పున నున్న విల్లేసుకును (ఇది బ్రిటిషు సైన్యమువారిచేఁ గైవసమునకుఁ దెచ్చుకొనఁబడినది) నడుమఁ బదునొకండు వంతెనలుమాత్రమే యున్నవి. దక్షిణపుగట్టున కొండన సాంయ్‌సన్నునకును సర్వాయిసునకును జంటవరుసలుగా ట్రెయినులు పరుగెత్తుట కనుకూలముగా అయోమార్గములు వేయఁబడియున్నవి.

విరోధులకుఁ బ్రకృతము చిక్కియున్న చోటు మిగుల నుత్తమమయినది. అది వారిపనులకుఁ జాల యనుకూలించుచున్నది. తమ్ము రక్షించుకొనుటకును, పగవారి నెదిర్చి నిలుచుటకును మిగుల నను

కూలించుచున్నది సైన్యములకు ముఖ్యముగా ననుకూలించునదే మనఁగా — రెండు గట్లయందును గల పీఠభూములపై నిలిచి స్వల్ప దూరమునందున్న చుట్టుప్రక్కల నుండు బయళ్లను జూడనగును. ఏలనఁగా - గట్టునకు దాపున నున్న ప్రదేశములు చిట్టడవులతో నిండి యున్నవి మఱియొక విశేషగుణ మేమనఁగా నా స్థలములయందు నిలుచున్నట్లే వంతెనలనుగూర్చి చూటిగానైనను పార్శ్వములనైనను గుఱి పెట్టవచ్చును

పైని విశదపఱచినరీతిని అమరియున్న భాగము, ఎయిసి నది యొక్క యుత్తరపు గట్టున నున్నది. విరోధులు దాఁగియుండినట్లే మన సైన్యములను దాఁకుటకు వీలుగలుగుచున్నది. దాఁగిన చోట్లు స్పష్టముగా గుఱుతెఱుఁగుటకు సాధ్యపడకయున్నది. కాఁబట్టి నది కేవంకగా మన సైన్యములను నడిపించి దాఁటవచ్చునను సంశయముఁ దోఁచక చాల కష్టము గలుగుచున్నది. ఎట్లున్నప్పటికిని లక్ష్యపెట్టక సుదృఢమయిన వెనుకటి బలములతో 13 వ తేది యుదయమున నదిని దాఁటుటకుఁ బ్రయత్నించితిమి.

3. ఆ దిన ముదయమున నేనా నదిని దాఁటుటకు మన బ్రిటిషు సైన్యములవారి కనుమతి యొసఁగితిని. మొదట కాల్బలములును, గుఱ్ఱపు దళములును నదిని దాఁటుటకు బయలువెడలినవి కాల్బలమునందలి మొదటిభాగము, ఫ్రూగ్గు అను చోటనున్న వంతెన మీఁదుగా చానూలుకు పోయెను. రెండవభాగము ఫ్రూట్ ఆర్‌సీ మార్గముగా నేగెను. ఇట్లేగి నదిని దాఁటి ప్రెస్‌లెస్‌నకు పోయి పిదప చవాగ్ని మార్గముగా బ్రేయిరుకు తీరముగా నడచెను. గుఱ్ఱపు సైన్యములను కుడిప్రక్కగా శత్రువులు దాఁకిరి. తుదకు విరోధుల

నీ గుఱ్ఱపుదళము సహాయముచే బలముగా దాఁకి యోధించి కాలువను దాఁటియాయెను.

పగిలిన వంతెనమీఁదుగా దళములు సాగుట.

రెండవ భాగపు సైన్యము 9 గంటలకు నదియొద్దకు వచ్చి చేరెను. ఈ సైన్యమునందు ఐదవదండు మాత్రమా విరిగిన వంతెనపై నొంటివరుసగా పోవగలిగెను. ఈ దండు తప్ప తక్కిన సైన్యమంతయును విరోధుల గుండ్లకుఁ జిక్కి కూలెను. వెంటనే పాంటూన్ వంతెన చేయుట కారంభించి ద్యైను గంటల కంతయు కట్టి ముగింపునకుఁ దేఁబడెను.

ఎడమవైపుగా కడపట నున్న 4 వ దళములు చవాగ్నిలో నున్న విరోధుల సైన్యముచే బలముగాఁ దాఁకబడెను. అంత వారి పడవలలోఁ గొంతసైన్యముల నిలిపి విరోధులతో యుద్ధమాడఁ జేసి నదియొక్క యుత్తరభాగమును జేగుటకు సాయంకాలము పట్టెను.

చీఁకటులు గ్రమ్మునప్పటికి సైన్యపుమొదటిభాగము మార్ల్విను, జెని మొదలగు ప్రదేశములను బట్టుకొని వెజెసీ గ్రామము నందలి తమ ధ్వజమును నాటఁగలిగినది.

రెండవభాగము తమయొక్క మొదవదళమును మాత్రము నదియొక్క యుత్తరపు దెసను వదలియుంచి, ఆనదికి వంతెన వేయుట కేర్పాటుచేసి, తక్కిన సైన్యభాగమును దక్షిణపు గట్టుననే నిలుపు నదియాయెను. రెండవసైన్యము నదియొద్దకుఁ బోవునప్పుడు విరోధులకుఁ జిక్కియుండిన యొకవంతెన తప్ప నన్నివంతెనలును బగిలి పాడయి పోవుటను దెలిసి, తొట్రుపడి యుద్ధము ముగియునంతవఱ కచ్చటనే యుండవలసివచ్చెను.

5 వ డివిజను మిస్సికి దాఁపున వచ్చునప్పుడు బాటయంతయు నగ్నిమయముగా నుండెను. 13 వ దళము నదిని దాటుట కశక్యమయ్యెను. 14 వ 15 వ దళములు రెండును మిగుల శ్రమతో సెంటుమార్కు రైట్ అను చోటికేఁగి నాల్గవడివిజనుకుఁ దోడుపడెను.

13 వ తేది యుదయమున మూఁడవ సైన్యము, విరోధులు శ్రెక్నె పీఠభూమిపై నిలిచియుండుటను గాంచెను. వెంటనే వెనిసల్ అనుచోట నున్న వంతెనను సరిపఱచుకొని సాయిసన్సుకు పాణ్టూన్ వంతెనను గట్టుటకుఁ బ్రారంభించిరి.

మధ్యాహ్న మొకగంటవేళకు 12 వ దళములోని వీరులు వెనిసల్కు దాపున నున్న నదిని దాఁటి ఫుసి - లి - లాంగ్ అను చోటికి వచ్చి చేరిపోయిరి. అయినను భారము దాళలేక వంతెన శిథిలమగుటచేత వారు యుద్ధపరికరములను దెచ్చుకొనుటకు సాధ్యపడదయ్యెను. తుదకు మిక్కిలి శ్రమపడి దానిని దెచ్చుకోవలసివచ్చెను. ఈ తరుణమునందే వెనిసల్ వారానదిని ననుసరించి మఱియొక వంతెనయుఁ గట్టఁబడెను.

అపరాహ్నము రెండుగంటలకు 12 వ కాల్బల సైన్యము చివ్రెసుకు దిగువ నున్న మిట్టప్రదేశమును గైవసము చేసికొనిన విరోధులను వెనుకకుఁ దరుముటకు సాధ్యమగునని యూహించి, చ్రెవెస్, వెగ్నె దిశలనుగూర్చి యెదిర్చువారైరి. మొదట, వీరికి ననుకూలసూచనలు పెక్కులు గానవచ్చెను. అయినను సాయంకాలము 5½ గంటలవేళకు విరోధులయొక్క గుండ్లు అపరిమితముగా కాల్పఁబడి, అగ్నివర్షము వర్షింపఁబడెను. చీకటిపడునంతకు మన సైన్యములు ముందుకుఁ బోవుటకు వీలుగలుగలేదుగాని పట్టుకొన్న స్థలమును వదలిపెట్టక, కాలుకదల్పక నిలిచి పోరిరి.

సాయంకాలము 5½ గంటలవేళకే వెనిసెల్‌లోఁ గట్టుటకుఁ బ్రారంభించిన పాంటూను వంతెన ముగిసినది. 10 వ భాగపు కాల్బలముసైన్యముసైతము పుసిలిలాంగ్‌కు వచ్చిచేరెను.

రాయల్ ఇంజినీయరులకు వందనములు.

19 వ కాల్బలమంతయును చీఁకటి పడుటకు మున్నే భారములయిన తమ యుద్ధసాధనములు దప్పఁ దక్కినవాని నన్నిఁటిని నెత్తుకొని నదిని దాటి పిల్లిసర్ ఐనీ అనుచోటును జేరినదియాయెను.

12 వ కాల్బలము శ్రివెస్సురుదాపున నదిని దాఁటఁగానే 5 వ సైన్యముతోడ జేరికొన్నదియాయెను. 3 వ సైన్యమునకుఁ దోడుగాఁ బంపఁబడిన వంతెన కయిన సామానులు సాయంకాలము చాలాసేపునకు వచ్చి సాయిసన్నును జేరునవియాయెను. ఆతరుణమున విరోధులు మిక్కుటముగా నగ్నివర్షము వర్షించుటచేత వంతెన కట్టునట్టి యుద్దేశమును బొత్తిగా వదలవలసివచ్చెను. సాయంకాలవేళకు విరోధులు తమ చేట్లలను వదలి నదికి రెండుమైళ్ల కావలనుండిన మిట్ట ప్రదేశమునకుఁ బోయిచేరిరి. వారివద్ద మిక్కిలి సామర్థ్యవంతమయిన గుఱ్ఱపుదండు ఉండునట్లును దెలియవచ్చెను.

13 వ తేదియును 14 వ తేదియును బూర్తిగాపనిచేసి యొక కట్టడపు వంతెనయును 8 ప్రమానువంతెనలును వేసిముగిసెను. శిథిలములయిన వంతెనలుసైతము సరిదిద్దఁబడి యుపయోగమున కనుకూలించిన రీతికిఁ దెచ్చుకొనఁబడెను. విరోధులు వర్షించునట్టి గుండ్లవర్షమునుసైతము లక్ష్యముచేయక మంచుకును చలికిని జలింపకయును రాయల్ ఇంజనీయరులు తమ యెడవిడువని ప్రయత్నములచేత వంతెనలను జేసిముగించుట యెంతయు మెచ్చఁదగినది. విరోధు

లేకారణము నుద్దేశించి 14 తేదివఱకును మమ్మెదిరింపక దాగియుండినను గుట్టు మాకుఁ దెలియవచ్చినదిగాదు. వెంటనే వారితలంపును గనుఁగొనునిమిత్తము, నేను విరోధులను దాఁకి పోరుసలుపుటకు నాసైన్యముల కుత్తరవొసఁగితిని. సర్ డాగ్లస్ హేయిగ్‌గారు, ఈ తరుణమున మిగుల వీరావేశముతో విరోధుల నెదుర్కొని పోరి, వారి స్వాధీనమునందున్న కొంతభూమిని దన యధీనమునకుఁ దెచ్చుకొన్న సంగతి నాకెంతో సంతోషమును గలిగించుచున్నది.

## విరోధుల మూర్ఖపు టెదిరింపు.

ట్రయాన్, వెండ్రెస్, ఈరెంటికినిగూర్చి బలమైన సైన్యములు పంపఁబడినవి. ట్రాయాన్ దిక్కునుగూర్చి పోయిన సైన్యములు తమ కెదురుగా విరోధుల బలమైన ఫిరంగులతోను, మెషీన్ గన్నులతోను, స్వతస్సిద్ధముగా తమ్మెదిరింపఁగా, ప్రతిఘటించియుండుటను మన సైన్యమువారు కనుఁగొనిరి. వెండ్రెస్ అనుచోటునందును, విరోధులు ఈరీతిగానే యుండిరని తెలియవచ్చెను. మనసైన్యములు గొంచెమైనను వెనుదీయక విరోధులను మార్కొనుచునేయుండెను. మొట్టమొదట పగవారు మిగుల ఘోరముగానే పోరాడిరి. అయినను తుట్టతుదకు తమ యుద్ధసాధనములను అన్నిటిని పాఱవైచి మన సైన్యముల ధాకకోర్వలేక పారిపోవ వలసినవారైరి, వీండ్రకు సహాయముగా వెనుకటిబలమునుకూడ పంపఁబడెను.

## గార్డులయొక్క కష్టమైనపని.

నాల్గవ గార్డుల సైన్యము మధ్యాహ్నము పదిఘంటలకు నదిని దాఁటగానే విరోధులు బలముగా మార్కొనిరి. ఇంతేకాక ఈసైన్యము చెట్లునిండిన అడవులలోనుండి పోవలసివచ్చెను. కాఁబట్టి

యే వీం|డనుభవించిన కష్టములను చెప్పశక్యముకాదు. మధ్యాహ్న మొక్క గంటవేళకు ఆస్టల్ మార్గముగా సహాయమునకు పంపబడిన |బిగేడియర్ జెనరల్‌గారిచేత వీం|డకు సహాయము చేయఁబడెను. ఇంతలో విరోధులు ఈ సైన్యము తోడుపడకుండులాగున త్రోవ కడ్డముగా అడ్డగించి బలమైన ఛేదమును కలిగించిరి. ఈసమయమున హేయిగ్ మొదలగువారు తోడుపడుటకు సైన్యములుచాలక పరితపించిరి. నాకిది తెలియరాఁగానే గుఱ్ఱపుదళములను వాం|డకు సహాయముగా పంపితిని. నేను పంపిన గుఱ్ఱపుదళములకును, పగవారికిని యుద్ధము ఘోరముగాజరిగి సుమారు సాయంకాలము నాలుగుగంటల వేళకు విరోధులయొక్క దళము క్షీణింపసాగెను. ఈ సమయము తెలిసి హేయిగ్‌గారు విరోధులను వెన్నంటి తఱుముచునేపోయిరి. |ప్రాన్సు, మొరాకోదళములు ఈవేళ కనుకూలముగా సహాయమునకు వచ్చి చేరెను. ఈ దళములన్నియు నాటిదినము తాము పొందిన స్థలములతో తృప్తిపొంది మఱుచటిదినము విరోధుల నెదిర్చుటకు తగిన వసతులను కలిగించుకొన్నవి.

## సర్ డోగ్లస్ హేయిగ్‌గారి శౌర్యము.

ఎయిని యుద్ధరంగమంతయు సర్ డోగ్లస్ హేయిగ్‌గారు తమ సైన్యముతోడఁ గూడి చేసిన యుద్ధక్రమమును సాధారణమని చెప్పుట తగినదికాదు. ఒక్కొక్కదినమును రేయింపగళ్లు విరోధులు కుమ్మరించు అగ్నివర్షమును సడ్డచేయకయును తాము ముందుపెట్టిన కాలిని కదల్పకయును, శత్రువులను వెనుకకుఁ దఱుమఁగొట్టుట మిగుల పొగడఁదగిన పరాక్రమమేయగును. మొదటి సైన్యము విరోధులలో నూఱులకొలది వీరభటులను వాం|డ మెషీన్‌గన్నులను, ఫిరంగులను పట్టుకొనఁగలిగెను, అయినను వీనియొక్క ఛేదమో మిక్కిలి

యధికము. నలువురు దళముల యధిపతులలో మువ్వురు ప్రాణములను వదలినట్లు తెలియవచ్చుచున్నది. మూడవదళము విరోధులను ఎదిరించి ముందుపోవుటకు కాక వెనుకపడెను. మూడవ నాల్గవ సైన్యములు తాము ఉండుచోటిని కాపాడుకొనుటయే కష్టమాయెను.

పదునైదవ తేది విరోధులు తమయొక్క పూర్తి బలముతోను, మన సైన్యముల నెదురింపవలసివచ్చునట్లు తెలియవచ్చెను. తూర్పునందును, తూర్పుదక్షిణమునందును, కాంపీగ్ని నుండి ఎయిని పల్లపు ప్రదేశములంతయు, రీమ్సు కావల కొంతదూరమువఱకును, సైన్యములను క్రమపఱచి నిలిపి యుద్ధమాడుట ఆవశ్యకమని తలఁచి నేను వెంటనే దానికి కావలసిన యేర్పాటులను చేసితిని. దీనికి కొన్నాళ్లు ముందుగా మాబ్యూస్ కోట విరోధులు జయించి తమ స్వాధీనమునం దుంచుకొన్న సంగతి తెలియవచ్చెను. అందుండి పెద్ద సీజ్ గన్నులను తీసికొనివచ్చి మన సైన్యములమీద ప్రయోగించునట్లును తెలియవచ్చెను.

పదునైదవ తేది శత్రువులచేత ప్రయోగింపబడి మామీఁద వచ్చి పడినగుండును పరిశోధించిచూచునప్పుడు, ఇదివఱకు నేను చెప్పినట్లు వినిన సమాచారమంతయు యదార్థమేయని తెలియవచ్చెను. వెంటనే నేను నాసైన్యములను ఉత్సాహపఱచి శత్రువులను తాకునట్లు ఉత్తరువును ఒసఁగితిని.

## అయిదవ డివిజన్ సైన్యములు వెనుదీయుట.

పల్లపు ప్రదేశమునందుండిన, సైన్యములను, మిట్టపైనుండిన దృఢమైన శత్రుసైన్యములు తాకి పోరాడెను. మన సైన్యమువారు

చాలవఱకు కాలుకదల్పక యుద్ధముచేసినప్పటికిని తుట్టతుదకు బలములలో నెక్కువభాగము నష్టమగుటచేత వెనుదీయవలసివచ్చెను.

జనరల్ హామిల్టన్‌గారు తమ మూడవ డివిజన్ సైన్యములను తీసికొని ఉత్తరదిక్కుగా నుండిన విరోధి సైన్యములను మార్కొని వీరావేశముతో యుద్ధమాడి ఇంతకుమున్ను తాము పోఁగొట్టుకొని యుండిన స్థానముల నన్నిఁటిని సంపాదించుకొనుటయేగాక నదికి బలమైనవంతెన నొకదానినికూడ కట్టుకొనఁగలిగిరి.

పదునాఱవ తేది ఆఱవడివిజన్ సైన్యము రణరంగమున ముందునకువచ్చి నిలిచి యుద్ధమాడఁదొడఁగినది. వీరిని శత్రువులు ఎదిర్చి యుద్ధమాడిరి. మనసైన్యము జయమొందవలయునని తలఁచి సహాయ సైన్యమును పంపవలయునని యుంటిని. ఇంతలో ఫ్రెన్సుదేశపు సేనాధిపతి నాకు కొన్ని సలహాలనుచెప్పి, సైన్యసహాయమును చేయుటకు సైతముసిద్ధపడియుండిరి. కాఁబట్టియే నేను ఆఱవడివిజన్ సైన్యములను, మూడవడివిజన్ సైన్యములకు తోడుపడుటకై నదికి దక్షిణ దెసగా పోవలయునని ఆనతిచ్చితిని.

## జయశీలమైన బల్లెముల యుద్ధము.

17, 18, 19, ఈ మూఁడు తేదులయందును మనసైన్యముల నన్నిఁటిని విరోధు లెదుర్కొని, ఫిరంగులను గాల్చుచు ఘోరముగా నెదుర్కొనిరి. మనసైన్యములు కొంచెమైనను భయపడక నార్థాంప్టన్‌షయిర్, రెజిమెంటు, క్వీన్సు రాయల్ రయిఫిల్సు, కింగ్సు రాయల్ రయిపిల్సు, మొదలయిన సైన్యములను సహాయార్థము పంపుచుంటిని. ఇట్లు బలపఱచుచుండినప్పటికిని, అడుగడుగునకు నే నశ్చైర్య పడఁదగిన సంగతియే అందుచుండెను. 18 వ తేది గ్లొసస్టరు షయర్

రెజిమెంటయినది మహాపరాక్రమముతో చేసిన యుద్ధమువలన, విరోధులుండిన స్థలములనన్నిటిని పట్టుకొనుటయేకాక, వారియొద్దనుండిన రెండు పెద్దఫిరంగులను పట్టుకొనునట్లాయెను. పిదప రెండవ సైన్యాధిపతితో కలిసి మాటలాడి నదియొక్క వంతెనల నన్నిటిని మన వశమున నుంచుకొనుటకు తగిన తృప్తికరమైన ఏర్పాటులను చేసితిని.

జెనరల్ జాఫ్రి దొరగారి క్రొత్త ఏర్పాటు.

ఈ దినము జెనరల్ జాఫ్రి దొరగారు క్రొత్తయుక్తిని పన్ని విరోధులయొక్క కుడిప్రక్క దళములను మార్గాంతరవలయునని ప్రేరేపించిరి.

12 వ తేది మేము చేయుచువచ్చిన యుద్ధమును ఈయుక్తిచేత మార్పకయుంటిమేని ఇంకను దీర్ఘముగా యుద్ధమాడవలసివచ్చునని తోఁచుచున్నది. వెంటనే అలసటఁ దీర్చుకొనవలసియుండిన సైన్యములను రావించి విరోధుల కుడిప్రక్కను తాఁకునట్లు ఉత్తరువొసఁగితిని. ఈ ఏర్పాటునకు గుఱ్ఱపుదళములు మిక్కిలి సహాయకారిగా నుండినవి.

19 వ తేదిమొదలు, 20 వ తేదియంతయును విరోధులనెదిర్చి బలమైన ఛేదమును గలిగించిరి. మనకుఁ గలిగిన నష్టముకంటెను శత్రువులకుఁ గలిగినది మిక్కిలి యధికము. మొదటిదళపు సైన్యము పెక్కురోజులుగా యుద్ధముచేసి అలసిపోయియుండుటచేత, నేను మఱియొక సైన్యమును, గుఱ్ఱపుదళమును, వారికి బదులుగా పంపి, వారు శ్రమతీర్చుకొనుట కుత్తరువు చేసితిని.

21 వ తేది రాత్రియు మూడవడివిజను సైన్యములను విరోధు లెదిర్చిరి. దీనివలన విరోధులకు గలిగిన నష్టము చెప్ప శక్యముకాదు.

## పెద్ద ఫిరంగులు సహాయమునకు వచ్చుట.

13 వ తేది నేను పంపునట్లుకోరిన 6 అంగులముల హావిట్సర్ ఫిరంగులు నాలుగు ఇంగ్లాండునుండి మాకు సహాయపడుటకు వచ్చినవి. ఈనాలుగు ఫిరంగులలో రెంటిని మొదటిదళమునకును, తక్కిన రెంటిని రెండవ దళములకును ఒసఁగితిని.

24 వ తేది ఈఫిరంగులు రణరంగమునకు పోవఁబడి, ప్రయోగింపఁబడినవి. ఈ ఫిరంగులవలన మొట్టమొదట యెక్కువ ప్రయోజనము కలిగినవి. పిదప శత్రువుల వీరావేశ మధికమై మిక్కిలి ఘోరముగా పోరఁదొడఁగినవి.

27, 28 వ తేదులలో విరోధుల మొదటిదళమును, రెండవ దళమును, నిలిచి యుద్ధమాడుచుండిన, పల్లములను పట్టుకొనవలయునని చాల ప్రయత్నించిరి. వారియత్నములు యెంతమాత్రము కొనసాగినవి కావు. ఇట్లు వారు ప్రయత్నించుట లెక్కడను కొనసాగి వచ్చినవికావు; కాని ఈప్రయత్నమువలన వాండ్రకు సంభవించిన ఛేదము తెలియవచ్చినదని ఇటీవల తెలియవచ్చెను.

## సేనలలోని విశేషోత్సాహము

రాయల్ ఆర్టిలరి సేనయొక్క యెక్కువ సామర్థ్యమునుగూర్చి ఇంతకు మునుపే నేను సూచించియున్నానుగదా! అట్లుండియును, ఎయిని యుద్ధకాలమంతయు వారు ఎడవిడువక విశేషసామర్థ్యముతో యుద్ధమాడుచువచ్చిరి అని నేను పొగడి మెచ్చుకొనెదను.

రాయల్ ఫ్లయింగ్ కోర్ సైన్యాధిపతిగారైన సర్ డేవిడ్ హెన్డర్సన్ గారు మిగుల తృప్తికరముగా తమకు శక్యమగునంతవఱకు

యుద్ధమాడిరి. రాత్రిం బవళ్లుగా ఒక్కొక్క సైన్యాధిపతియు, ఒక్కొక్క వీరభటుఁడును, ఎవ్విధముగా నడుచుకొనుచు వచ్చిరని, ఒకమాఱైనను వదలక వ్రాయుట ఎవ్వరికిని శక్యముకాదు. సైన్యము లన్నియు మిక్కిలి అల్పకాలమే విశ్రమించుచు, రణమొనరించుచుండినవి.

సెప్టంబరునెల 12 వ తేది మొదలు నేనీ పత్రిక వ్రాయునంత వఱకు రణరంగమునందు ప్రాణములు వదలినవారును, గాయము తగిలినవారును, కానఁబడక పోయినవారును అయిన జనులయొక్క సంఖ్య—561 ఆఫీసరులును, 12,980 వీరభటులును అగుదురు. వానచేతను, చలిచేతను, రానురాను వీరభటులకు బలము తగ్గుచు వచ్చుచున్నదని చెప్పవలసియున్నది.

సదరు యుద్ధమునందు నాకు మిక్కిలి తోడుపడిన ఆఫీసరులెవరనిన:—

జెనరల్ సర్ హొరేస్ స్మిత్ డొరీన్.
లెఫ్టెనెన్టు జెనరల్ సర్ డొగ్లాస్ హెయిగ్.
లెఫ్టెనెంటు జెనరల్ W. P. పల్టినె.
మేజర్ జెనరల్ H. H. అలెన్బి.
మేజర్ జెనరల్ H. D. లాబిగా.
బ్రిగేడియర్ జెనరల్ సర్ డేవిడ్ హెన్డర్సన్.
లెఫ్టునెంటు జెనరల్ ఆర్చిబాల్డు ముఱ్ఱే.
సబ్ చీఫ్ మేజర్ జెనరల్ హెన్రివిల్సన్.
లెఫ్టెనెంటు జెనరల్ సర్ విల్లియం రాబర్టుసన్.
లెఫ్టినెంటు కర్నల్ J. S. పవులర్.

నాయొక్క మిలిటెరి సెక్రిటెరి జెనరల్ ఆనరబిల్ W. లాంప్టన్ ఎయిడికాన్ గులు:—

లెఫ్టెనెంటు కర్నల్ స్టానలె పారి.

లెఫ్టెనెంటు కర్నల్ గార్డు బ్రూక్.

మేజర్ సిట్సు జరార్డువాట్.

కాప్టన్ ఆనరబిల్ F. E. కెప్టు.

ప్రైవేటు సెక్రిటరి:—

లెఫ్టెనెంటు కర్నల్ బ్రిన్డు స్లేవిట్సు గరార్డు.

నవంబరు నెల 6 వ తేది :—కాన్ స్టాన్టినోపిల్ నుండి తగిన ప్రజలవలన, వినవచ్చిన సంగతి ఏమనఁగా, ఆనగరమునందలి ప్రజలలో విశేషజనులు జెర్మనీతో చేరి తమ రాజు ఆంగ్లేయులకు విరోధముగా ఖడ్గ మెత్తకూడదనుటయే. అయినను తుర్కీదేశమునందలి యవ్వన వంతులయిన తురకలును, ఎన్వరుపాచ్ఛాయును జెర్మనులతో చేరి యుద్ధమునకు బ్రయత్నించుచుండిరి. వారు అలెపోలోను, దామ స్కసులోను ఒకలక్ష యుద్ధభటులున్నారనియు, వారిని ఈజిప్టుమీఁదు గా దండయాత్ర పంపవలెననియు నుద్దేశించిరి. ఆ సైన్యములు 106 మైళ్ల యెడారినిదాఁటి ఈజిప్టు పొలిమేరలను చేరవలయునని నిర్ణయించు కొనిరి. ఈయెడారిలో, ఱాలును, ఇసుకయును దప్ప నీరు ఎంతమా త్రమును దొరకదు.

టర్కీమైనది యిప్పుడు వింతస్థితియం దున్నది. సుల్తాను వారైన ఇమామ్సాదిక్ఉల్ఇస్లాముగారు వాంఛతో చేరిన విశ్వాసా ర్హులగు తురుష్కులును మౌనము వహింపవలయుననియే దలంచి యుండిరి. కానిచో మన యాంగ్లేయులయెడ పరితాపమైనను వహింప

దలచిరి గాని, వాండ్రశక్తికి మించిపోయెను ఏలనఁగా, ఆ రాజ్యపు క్రియాశక్తి సలోనికసభవారియందును జెర్మనుయుద్యోగస్థులయందును చిక్కియుండెను. అట్లుండినప్పటికిని యిట్టి కలతకు కారణభూతులైన ఎన్వరుపాషాను తఱుముగొట్టివేయవలయునని గాని తలఁచియుండిరిగాని సాధ్యపడినదిగాదు. పైతేదియందే టర్కీ ఆంగ్లేయులమీఁది దండయాత్రను చాటింపవలెనని మన వైసరాయిగారు ప్రకటించిరి. అది దెలిసిన మనచక్రవర్తిగారి పరిపాలనకు లోఁబడియుండిన మహమ్మదీయులందఱును సంస్థానాధిపతులు మొదలుకొని బీదలవఱకును గల ప్రజలు తమ రాజభక్తిని వెల్లడిచేయు తంత్రీవర్తమానములు పంపఁదొడఁగిరి.

చాల తూర్పుభాగమున నున్న జెర్మనులదైన త్సింగుటౌ నగరమును, ముట్టడించిన జపానువారి సైన్యములును, మన చక్రవర్తిగారి సైన్యములును, రానురాను లోపలికి నెగ్గుచుపోయి వీధులవెంబడి షెల్లులను వర్షింపఁదొడఁగిరి. చెన్నపట్టణమును భయపెట్టిన ఎండన్ నావికాధికారులకు జెర్మన్ చక్రవర్తి ఐరన్ క్రాసునిచ్చి గౌరవించినారఁట.

సైప్రెసు బ్రిటీషువారి పరగణాలతో చేర్చుకొనఁబడెను. ఈ తేదిని బ్రిటిషువారి రాయబారి కాన్‌స్టాంటినోపిల్ నుండి బయలుదేరుటకు రాదారిచీటిని పొందెను.

ఈజిప్టులోని ప్రధానమంత్రి తానును, అందలి ప్రజలును, ఆంగ్లేయులయెడల రాజభక్తిగలిగియుండునట్లు దెలిపిరి.

ఫ్లాండర్సులో బ్రిటిషువారికిని, జెర్మనులకును కలిగిన యుద్ధమునందు విరోధుల కెక్కువ నష్టము కలిగెను. ఇందలి ఆంగ్లేయుల విజయము మెచ్చుకొనఁదగినదియు శాశ్వతమైనదియుగా నున్నది.

ఏప్రెసు, దాపున శత్రువులు ఘోరముగా పోరాడఁదొడఁగిరి. దాని చుట్టుప్రక్కల నున్న గ్రామములయందంతటను పోరు ఘోరముగా జరిగెను. ఇచ్చట విరోధులకు కలిగిన నష్టము, చెప్ప శక్యము కాదు.

గలీషియాలో యుద్ధమాడుచుండిన ఆస్ట్రియావారు గొప్ప అపజయమును పొందిరి. రుష్యా వీరభటులు, జరోస్లావును మరల పట్టుకొనుటయే కాక 5,000 ఆస్ట్రియను వీరభటులను చెఱపట్టిరి.

నవంబరు నెల 7 వ తేది యుద్ధవిషయములనుగూర్చి మన వైసరాయి వారికి ఇట్లు వర్తమానమంపిరి:—ఫ్రాన్సునందును, బెల్జియమునందును మన సైన్యముల స్థితిగతులు అనుకూలముగానే యున్నవి. మన దళములు పోరాడుటకు పోయిన చోటులయందంతటను వెనుదీయుటలేదు. న్యూపోర్టుకు చుట్టుప్రక్కల నున్న పెక్కు ప్రదేశములయందు మనకు విజయములే కలుగుచున్నవి. ఐసరునదికి ఎడమ గట్టునందు జరిగిన యుద్ధము కొంచెము లాభకరముగానే యున్నది. రుష్యావారు ప్రష్యా దేశముయొక్క తూర్పు పొలిమేరను ఆవరించుకొనుచునేయున్నారు. రుష్యావారి ధాటికు తాళలేక జర్మను సైన్యములును, ఆస్ట్రియా సైన్యములును వెనుకకు పాఱిపోవుచున్నవి. బెయిజత్ అనెడు అర్మీనియనుల ప్రాచీనపుకోటను రుష్యావారు పట్టుకొనిరి. మఱియు ఖుర్దిష్ సైన్యములను పాఱద్రోలి దయెకీను ఆవరించుకొనిరి.

ఆఱసుకును, ఊయిసుకును నడుమ ఎవ్రన్‌నోలెటుకు దక్షిణమునందుండు వెర్మిలిస్ ప్రాంతములయందంతటను మన సైన్యములకు జయమే కలుగుచున్నది. బెల్జియనులు, న్యూపోర్టువద్ద జర్మనులను ఘోరముగా నెదిర్చిరి. డిక్సుమూడువద్ద జర్మనులు ఫ్రెంచివారిచే దట్టముగా తాఁకఁబడిరి. ఏప్రెసుకు తూర్పున విశేషసంగతులు

ఏమియు జరుగలేదు. ఐప్రెసుకు తూర్పు దక్షిణమున ఫ్రెంచిదళములును, ఆంగ్లేయదళములును చేరి జెర్మను సైన్యములను చావమోదినవి. ఆర్గానువద్ద మన సైన్యముల తాకిడు నిలువఁజాలక విరోధుల బలములు వెనుచూపి పాఱఁదొడఁగెను. విరోధిబలములు వెర్డనుకు తూర్పు దక్షిణముగా నున్న మ్యూసువద్ద బలముగా పోరినప్పటికిని అపజయమునే పొందుచున్నవి.

త్సింగుటౌనగరము పట్టుకొనఁబడెను. 23,000 జెర్మనులు చెఱ పట్టఁబడిరి.

నవంబరునెల 8 వ తేది:—ఆస్ట్రో జెర్మనుల వ్యూహము పగిలి పోయినట్లు సందేహింపవలసియున్నది. ఆసైన్యములోచేరిన ఒకసేన, క్రేకానుగూర్చి పాఱిపోవుచున్నట్లు తెలియవచ్చుచున్నది. పోలండునందు జెర్మను వీరభటులు రష్యా భటులతో పోరలేక పాఱిపోవుచున్నారు. వారిగుఱ్ఱములలో పెక్కులు చంపివేయఁబడెను. టర్కీతోడి యుద్ధమునుగూర్చిన మన రాజశాసనములును, ప్రకటనలును, ప్రచురింపఁబడినవి. బసోరా యందుండిన బ్రిటిషు రాయబారి తమ దేశమునకు మరలవలసినవారైరి

నవంబరునెల 9 వ తేది:—ఫ్లాండర్సులో బ్రిటిష్ సైన్యములు, జయించుచునేయున్నవి. ఈ యుద్ధము జెర్మనులకు మిక్కిలి ప్రళయమును గలిగించెను. బ్రిటిషువారి బాటరీలవలన నాలుగువేల జెర్మనులు సురగి నేలఁ గూలిరి. మెస్సినెస్సు నగరమును మరల పట్టుకొనుటకై బల్లెపుభటులను ప్రవేశపఁగా వారుప్రు ఘోరముగా జెర్మనులను దాకి సంహరించియు పారఁదఱిమియు నగరమును బట్టుకొనిరి. ఈ ప్రఖ్యాతియందు విశేషభాగము ఇండియాసైన్యమువారు పొందవలసియున్నది.

ఎయిని నదీ ప్రాంతముల రణరంగములంతయు ఆంగ్లో ఫ్రెంచి దళములకు లోఁబడియున్నవి. సాయినన్నుకు ఈశాన్యముగా నున్న వ్రెగ్ని పీఠభూమిని మన సైన్యము చా రావరించుకొని యున్నారు. ఈవేళకు శత్రువులు ఆయిప్రసు ప్రాంత భూములయందు బలమైన ప్రయత్నములు చేయుచున్నట్లు తెలియవచ్చుచున్నవి

ఇంగ్లండునుండి వచ్చిన నావికా సైన్యములును, షాటెల్ అరాబ్ ముఖద్వారమునందు ఫావును పట్టుకొనఁగలిగెను.

నవంబరు నెల 10 వ తేదిని, మద్రాసును దాని కోస్తా పొంతగున నున్న సముద్రతీర ప్రాంతములను, దొంగతనముగ దాఁగియుండి అప్పుడప్పుడు వెలికివచ్చి భయకంపితముగాఁ జేయుచు, నిరపరాధులగు వర్తకులయొక్క నావలను ముంచుచు నుండిన "ఎండను" క్రూయిజరు అను జెర్మనుల నావ పట్టువడెను. ఇట్లీనావ పట్టువడుట వర్తకుల హృదయమున కెంతో నెమ్మదిని గలిగించునదియాయెను. దాని అధిపతియగు వాన్ ముల్లరుకు గాయము తగులలేదు. అతని ధైర్యమునకును గారుణ్యమునకును మెచ్చి యతనిని జెఱపట్టిరే కాని యాంగ్లేయాధికారు లతని నగౌరవించినవారుగారు.

యూరోపు ఖండమునందు, మా॥ శ్రీచక్రవర్తిగారి హిందూదేశపు సైన్యములలోని హిందువులు, తామున్న స్థానములనుండి కాలు కదల్పక ధైర్య సాహసములు గలిగి పోరఁ దొడఁగిరి. వీరి సాహస స్థైర్యములు హిందువుల రాజభక్తికిని శౌర్యమునకును నిదర్శనములయి శ్రీ చక్రవర్తిగారి ఘనమగు తృప్తిని సంపాదించినవి.

నవంబరు నెల 11 వ తేదిని హైదరాబాదు నైజాముగారు మన వైసరాయిగారికి తమ రాజభక్తిని వెల్లడిపఱచు తంత్రీవర్తమానమును బంపిరి. అందు, టర్కీ చక్రవర్తిగారు దూరదృష్టియును న్యాయమైక

నిరతియు లేక జెర్మనులతోఁ జేరి మన చక్రవర్తి వారికిని వారి సహాయ సార్వభౌములకును విరుద్ధముగాఁ గత్తికట్టినందులకయి దమ యను తాపమును దెలిపిరి.

ఈ దినము (బుధవారము 11 వ తేది నవంబరు నెల) మద్రాసు రేవున నున్న ఆసుపత్రి యోడను (మదరాసు అని దీనికి పేరు) చూచుటకు ఘను లేగియుండిరి. వారి క్రిందలి 'కర్నల్ గిఫ్ఫర్డు' అను దొర వారు, మదరాసునావ ఇండియా సైన్యములవారి గాయములకును రోగములకును జికిత్స చేయునిమిత్త మేర్పడినట్లును దానిని మదరాసు గవర్నరువారు చాల ప్రయాసపడి యొనగూర్చినట్లును జెప్పి యందలి ప్రతియంగనమును గాన్పించిరి.

ఈ యోడ చైనా ప్రవాసకులను (ఎమిగ్రెంటులను) టోకియో, సింగపూరు మొదలగు ప్రదేశములకుఁ దీసికొనిపోవునిమిత్తము కట్టఁబడినది. అది ఒకప్పుడు జపానునకుఁ బోయియుండెను. అది యిక్కాలపు నావలకు ఆవశ్యకములగు సమస్తములయిన పరికరములను గలిగి వెలయుచున్నది. అందు, ఆఱునెలలకుఁ గావలసియున్న ఆహారపదార్థములను, మందులు మొదలుగాగల వస్తువులును సమృద్ధముగాఁ గలవు. అది యింకొక వారములోనే తన కార్యమును గొనసాగించుకొనుటకుఁ బయనమగును.

నవంబరు నెల 12వ తేదిని యుద్ధరంగమునుగూర్చి ఫ్రెంచి దొరగారు రొసఁగిన తంత్రీ వర్తమానమువలన నిట్లు యుద్ధపు సంగతులు గ్రహింపవలసియున్నది.

బ్రిటిషు సైన్యములవా రుండునట్టి స్థానములయం దేమాత్రము భేదము గలుగలేదు. లాబాసీ మొదలు ఆయిస్ వఱకును గల ప్రాంతములందు అచ్చటచ్చట పగవారితో నెదిరింపులు గలుగుచున్నవి.

మన ఫిరంగులు శత్రువులను మదమార్చుచున్నవి. వారి ఫిరంగుల యుద్ధతి మన ఫిరంగులయెదుట తలయెత్తక నశించుచున్నవి కొన్ని పగవారి ఫిరంగులుసైతము పగిలి పాడయినవి. బెత్రి - జో - బాకు నొద్ద మనసైన్యములకు జయము గలుగుచున్నది. తక్కినదళములయం భేదము గన్పట్టలేదు.

ఫ్లాండర్సులో జరిగిన యుద్ధము కొనియాడఁదగినది. బ్రిటిషు సైన్యమువారు వీరావేశముతోఁ బోరు సలిపిరి. ఈ యుద్ధమునందు బ్రిటిషు సైన్యములకుఁ గొంత నష్టమే గలిగినప్పటికిని పగవారి దళములకుఁ గలిగిన నష్టము చెప్ప శక్యముగాదు.

పగవారు వర్షముగా షెల్లులను గుండ్లను గుమ్మరించినప్పటికిని ఐప్రెసు నందలి వీరభటులు భయపడక పోరఁదొడఁగిరి. లిప్సుకు ఉత్తరమున భారమయిన యుద్ధము జరుగుచున్నది.

నవంబరునెల 13 వ తేదిని, యర్లు రాబర్ట్సు దొరవారు మరణించిరి. వీరు ఇంగ్లాండునుండి ఫ్రాన్సుకుఁ బయనమయి పోయి, మహాబ్రిటనువారి సైన్యములను జూచిరి. తొలిదినము, అనఁగా 12 వ తేది గురువారము రణరంగమునం దంతటను విహరించిరి. అప్పుడు గాలి మిక్కిలి చల్లగా వీచుచున్నందునను ఎక్కువసంచారము చేసినందునను. వారికిఁ జలిజ్వరము దగిలెను. వారు సైన్యములను బ్రవేశించి పోయిన చోటులయందంతటను వీరభటులు మిక్కిలి యుత్సాహాభరితులయి కొనియాడిరి. వారు చాలాకాలము హిందూదేశమున సేనాధిపతి యుద్యోగమునం దుండినవారు. వారికి హిందూదేశపు వీరభటులన్న ప్రీతియెక్కువ. హిందూదేశపు వీరభటులు, రణరంగమునందు, చలికి తగిన చొక్కాయలులేక చాల కష్టపడెదరని విని,

వయస్సుచెల్లిన యా వృద్ధశౌర్యనిధి, తాను ధరించియున్న కంబళి చొక్కాయను దీసి పాఱవైచెను. కాఁబట్టియే యాతనికా ప్రదేశమునందు సులభముగా జాడ్యము తగులుటకు వీలు గలిగెను, ఆహా! ఆ ప్రభువు కారుణ్యమును ఏమని పొగడుట! తనకుఁ బ్రాణాభ్యధికులు హిందూదేశపు వీరభటులు అనుటను ఆచంద్రార్కము దెలుపఁగోరి, చలికి తనుభటులు పరితపించుచుండఁగా తామెట్లు వెచ్చనియుడుపులను ధరింపఁదగునని, తమయుడుపులను దొలఁగించి, తుదకు వారితోఁ బాటు సాధారణమగు బట్టలు దొడిగికొని మిక్కుటమగు చలిబాధకు తమ ప్రాణము లర్పించిరి.

వారి మరణమునకు గ్రేట్ బ్రిటను పరిపాలనమునకు లోఁబడిన ప్రపంచమునందలి ప్రతిప్రాణియును దుఃఖించెను. రణరంగమునందు, తమ సైన్యములవారు శత్రువులను మార్కొని భీకరముగా ఫిరంగులను గాల్చుచు నగ్నివర్షములవర్షించుచు నుండునప్పుడు, తొల్లి మహాభారత వీరుఁడగు భీష్మాచార్యుఁడు రణరంగమున వీరశయన మలంకరించిన విధమున శ్రీ యర్లు రాబర్ట్సు దొరగారు ఘోరమయిన రణరంగమునందుఁ దమ శరీరమును బ్రాల్చిరి. వారి పవిత్రమయిన జీవములకు నీశ్వరుఁ డున్నతిని గలిగింపక మానునా?

వారి శరీరము ఫ్రాన్సునుండి లండను మహానగరమునకుఁ దీసికొని రాఁబడెను. ఇంతకుమున్నే యుద్ధమున కేఁగియున్న వేల్సు యువరాజుగారు, వారిశరీరమును గారవించుపొంటె బౌలోగ్నినుండి యింగ్లాండునకుగూడ విచ్చేసిరి. యర్లు రాబర్ట్సువారి శరీర మట్లు దేఁబడి యింగ్లాండులోని పవిత్రమయిన సెంటుపాలు కెతెడ్రేలులో నిక్షేపింపఁబడెను. వారి ప్రేతోత్సవము మిగుల శ్లాఘాపాత్రముగను గౌరవముగను జరుపఁబడెననుట యతిశయోక్తి గాఁజాలదు.

ఒక వారముగాఁ దొల్లిఁటివలెనే యుద్ధములు జరుగుచుండెను. నవంబరునెల 21 న తేదిని పడమటి యుద్ధరంగమునందు ఫ్రాంకో జెర్మను పొలిమేరలయొద్ద నున్న దళములను బలముగా జెర్మనులు తాఁకిరిగాని ప్రయోజనము కానఁబడదయ్యెను. తూర్పు యుద్ధరంగ ముఖమున విస్టులా వార్టానదులకు నడుమనున్న రుషియావారి దళములను జయించినట్లు జెర్మనులు చెప్పికొనెదరు. రుషియావారును, లిసీజియా, ఓర్లాఫ్ ప్రాంతములయందు జెర్మనులు రాఁబోనీనట్లు చెప్పెదరు. రుషియనులు క్రాకో లోనగు ప్రదేశములయందును జయమొందుచునే వచ్చెదరు. గలీషియాలోను కార్పాథియను ప్యాసను దమ యధీనమునకుఁ దెచ్చుకొనిరి.

నల్లసముద్రము కోస్తాయందు, బాకూ ప్రాంతములలో భీకరముగా ఫిరంగులు కాల్పఁబడెను. తురుష్కులసేన ఎల్జీరమునుగూర్చి పోవుట జయశీలము గాకపోయెను. రుషియనుల నల్లసముద్రపు సైన్యములు ట్రెబిజాండును హతపఱచినవి

తూర్పు ఆఫ్రికాయందు జరుగు యుద్ధమునుగూర్చి లార్డు క్ర్యూ దొరవారు, ఇచ్చినట్టి యభిప్రాయ మేమనఁగా—జెర్మనుల తూర్పు ఆఫ్రికా మిక్కిలి పెద్దది. ఇందు 5,000 మొదలు 6,000 వఱకును జెర్మనులు గలరు. లోకమునఁ గల యితర జెర్మనుల స్థలములనుండి సైన్యముల రావించి జెర్మనులచ్చోట బలపఱచి యున్నారు. నావికా సైన్యమునుగూడ సేకరించి యుంచియున్నారు. వారియొద్ద సాధారణమయిన మంచిఫిరంగులును మెషీనుగన్నులును గలవు. గ్రేట్ బ్రిటనువారి తూర్పుఆఫ్రికా అంత పెద్దదియును గాదు. అందఱు యుద్ధభటులును అన్ని యుద్ధసాధనములును లేవు.

పోలీసుభటులసంఖ్య 2,000 కు మాత్రము గలదు. బాగుగ చేయి తీరిన స్వదేశ సైన్యము లున్నవి. యుద్ధ ప్రారంభమునందు కొంత సందేహముగానుండెనుగాని ఇండియానుండి సైన్యబలములు జతపడు పంగానే యట్టి సందియమునకుఁ జోటులేకపోయినది. ఈ రెండు నెలలకాలములో 7 తూరులు శత్రువులను మార్కొనపలసివచ్చెను. ఈ యుద్ధములచేత గొప్ప ప్రయోజనమేదియు గలుగలేదు. 900 వీర భటులు మాత్రమే యుద్ధమునఁ బడిరి.

ప్రాన్సులో కలహించుచున్న జెర్మనుసిపాయీలు చలిబాధకుఁ తాళలేకయును, సరియైన యుడుపులును ఆహారమును లేకయు దిన మొకటికి ముప్పదిమొదలు నలువదివఱకును గ్రేట్‌బ్రిటనువారి చేతికిఁ జిక్కుచున్నారు.

లార్డు కిచ్చెనరుగారు, రుషియాసైన్యములు జెర్మనుల కెక్కువ నష్టమును గలిగించుచు, వాని ప్రయత్నములను భంగపఱచుచున్నట్లు చెప్పెదరు. ఇంకను సైన్యములు చేర్చుట కవకాశము గలుగు నని యును, ఇప్పుడు వారమునకు 30,000 వీరభటులచొప్పున దళములకు ప్రజలు వచ్చి చేరుచున్నారనియును, మునుముందు వీరియుపయోగము చాల యనుకూలింపఁగలదనియును నుడివిరి.

ఈవారము పొడుగునను, తూర్పుయుద్ధరంగమునందు, విస్టులా వార్టాల ముఖభాగమునందు ఘనయుద్ధము జరిగెను. రుషియావారు క్రేకాలో పోరి యుద్ధమునం దాఱువేల విరోధులను జెఱపట్టిరి. వా రందఱును జెర్మనులు. రుషియావా రెక్కువసైన్యములను దీసికొని వచ్చుటచేత మేము దీర్ఘాలోచించుకొనినట్లు విజయము చేకూడి రాక పోయెనని జెర్మనులు స్పష్టముగాఁ జెప్పిరి.

లాడ్జువద్ద నింకను యుద్ధము జరుగుచుండునట్లు రుషియావారు చెప్పెదరు. మఱియును తమ గుఱ్ఱపుదళములు జెర్మను కాల్బలము లను జెదరఁగొట్టి విజయ మొందినవి.

మోజోలాం బొరేజ్ వద్ద, రుషియాదళములు ఆస్ట్రియనులతోఁ బోరాడి ఒక సేనాధిపతిని నలువదిగురు ఉద్యోగస్థులను మూఁడువేల యైదువందల భటులను బట్టుకొనెను. కోమన్నా అనెడు నగరమును సైతము స్వాధీనమునకుఁ దెచ్చుకొనెను. ఈ కోమన్నా నగరము హంగెరీకి కొంపోను మార్గమునొద్ద నున్నది.

కడచిన వారమంతయును బశ్చిమపు యుద్ధరంగమునందు సాహా య్యక సైన్యములను భేదించుటకు జెర్మనులకు శక్తిచాలకపోయెను. జెర్మనులు, ఇప్పుడు ఐప్రెసునొద్ద నున్న రమణీయములగు కట్టడము లకును, కెతేడ్రల్ బెల్‌ఫ్రీకిని అగ్ని దరికొల్పిరి. మఱియు సాయిసన్సు యొక్కయు రైన్సుయొక్కయు ప్రాంత నగరములను గరుణమాలి దహింపుచున్నారు. మంచుచేతను చలిగాలిచేతను కాల మును కూలించియుండనప్పటికిని సైన్యముల దేహస్థితి బాగుగానేయున్నది.

ఆకాశరథములపై నెక్కి యుద్ధమాడునట్టి ఆంగ్లేయభటుల యొక్క శౌర్యధర్మము వర్ణింపఁదగినది. వీరిలో సేనాధిపతులగు బ్రిగ్సుదొరవారును, బేబిజ్ టర్ దొరవారును, లెప్టినెంటు సిప్పీ దొర వారునుగా ముగ్గురును ఆకాశరథము లెక్కి ఫ్రాన్సునుండి ఫ్రీడిషా ఫెన్ దనుక పోయిరి. అచ్చట జెర్మనులు కాల్చునట్టి ఘోరము లయిన ఫిరంగుల నిప్పును సైతము లెక్కగొనక దిగిరి. పిదప, ఈ యసహాయశూరులు బాంబులను పగవారి జెప్పిలీనుఫ్యాక్టొరిపై ప్రయో గించిరి. సేనాధిపతి బ్రిగ్సు దొరవారికి గుండుదెబ్బ తగిలి గాయపడి

సందున నాతఁడు శత్రువుల చేతికిఁ జిక్కెను. వా రాతనిని ఆసుపత్రికిఁ గొంపోయిరి. అంత శేషించిన యిరువురు ఆంగ్లేయవీరులును దమ రథముల నెక్కి ఫ్రాన్సుకు వచ్చి చేరిపోయిరి. వారియంత్రములకు పగవారి గుండ్లవలనఁ గొంత సెబ్బర గలిగెను. అయినను, వారు, జెర్మనుల జెప్పలీను ఫాక్టొరీలపై వైచిన బాంబులలో నొకటియైనను వ్యర్థముకాలేదు. వీరి యసహాయ శౌర్యమునకు రాజాంగపు బిరుదములు గలుగుట యొక వింతగాదుగదా!

తురుష్క యుద్ధము.—క్రింది మెసొపొటామియాలోని యుద్ధమున మన ప్రభువు సైన్యములకు విజయము గలిగెను. అందలి తురకభటులు మన సైన్యమువారి తాకకు కోర్వలేక వెనుకకుఁ దిరిగి పాఱఁ దొడఁగిరి. యుద్ధమునఁ గాయపడిన తురుష్కభటులు పెక్కండ్రును వారి ఫిరంగీ లనేకములును మన యాంగ్లేయభటులకు లోఁబడవలసివచ్చెను. అందలి బ్రిటిషువారిప్రజలు సౌఖ్యముగా నున్నారు. పట్టణము నెమ్మదిగానే యున్నది. ఎర్జిరం ప్రాంతములయందు రుషియా సైన్యములకుఁ జిన్నజయములు లభించుచునే యున్నవి.

సెప్టెంబరు నెల మొదటివారమునందు తొల్లిటివలెనే రణరంగములయందంతటను మహోగ్రముగా యుద్ధములు జరుగుచుండినవి. అయినను, ఆవారమునందు ముఖ్యముగా గమనింపవలసిన యంశములు రెండు గలవు. అవి యెవ్వియనఁగా: మన సార్వభౌములగు శ్రీ జార్జి చక్రవర్తిగారు దమ సైన్యములను గనుఁగొను నిమిత్తము ఫ్రాన్సుకుఁ బోవుట. ఇట్టి మహాసంభవము, అనఁగా, ఇంగ్లాండు ప్రభువులు ఐరోపాఖండమును ద్రొక్కుట 170 సంవత్సరములకుఁ బూర్వ మొకసారి జరిగియుండెను. మఱియొక సంభవమయినది, సర్

జాన్ ఫ్రెంచిదొరగారు పడమటి యుద్ధరంగములయం దంతటను దమ సైన్యములను ముఖ్యముగా నడిపించుట యనునవి.

ఫ్లాండర్సు యుద్ధమునందలి మహా నష్టము.—ప్రపంచమునం దిదివఱకు జరుగని మహోగ్రసంగ్రామము ఈప్రదేశమునందు జరిగె నన్నది యతిశయోక్తి గాదు. ఈ మహాయుద్ధమునందు 3 లక్షల వీరభటులు యుద్ధమునం బడిరి. వారిలో 2 లక్షల భటులు జెర్మనీ వారు. బ్రిటిషు భటులు 50 వేలు. అందు 5,000 వీరభటుల ఇండియనులు.

ఆలైసును (సహాయసైన్యమును) చేరిన వీరభటుం డొకఁడు, ఒక్క ఆకాశరథము నెక్కి జెర్మనీలో ప్రవేశించి యెస్సెన్ అను స్థలమునందుండు క్రూపు ఫ్యాక్టొరీపై బాంబులను వైచెను. దానివలన, కెయిసరుయొక్క ఆయుధ నిర్మాణశాలయయిన ఆ గొప్ప ఫ్యాక్టొరిలో చాలవఱకు హతమాయెను. అందలి నష్టము స్పష్టము గా లేదుగాని జెర్మనునందలి ఘనులనందఱను గొప్పకలవరమునందు ముంచివైచెను. అట్టి యసాధారణ సాహసమున కొడిగట్టిన వీరుఁడు తన పోయినపనిని జక్కఁగా నిర్వహించుకొని యొంతమాత్రము గాయము దగులక తన బిడారమునకు వచ్చి చేరిపోయెను.

డిసెంబరు నెల రెండవవారమునందలి జరిగిన మహాయుద్ధములోఁ దూర్పు రణరంగమునందు జరిగినయుద్ధము మిక్కిలి గమనింపఁదగినది. ఒక పెద్ద జెర్మనులదండును రుష్యా సైన్యములు గూఢముగా పరివేష్టించుకొని పోరాడఁ దొడఁగెను. జెర్మను సేనాధిపతి రుష్యనుల దాడిని దొలఁగించు నిమిత్తము లాడ్జునొద్ద జరిగిన రణరంగము

నందు లక్ష జెర్మను వీరభటులను రణరంగమునకు సమర్పింపవలసి వచ్చెను.

ఈ వారమున జరిగిన యుద్ధమునందు ముఖ్యములయిన యంశములు మూఁడు—ఏవియనఁగా - మన చక్రవర్తిగారు ఫ్రాన్సు దేశమును జేరి దమ దళములున్న చోట్లంతయు వారముదనుక దిరిగి వారికి శౌర్యరసము పూరించుట; రెండవది, యర్లు - అన్నెస్లీదొరవారు శత్రువుల దళములున్న చోటికి నాకాశరథ మెక్కి-పోయి పగవారి గుండు తగులగా వీరశయన మలంకరించుట. మూడవది - జెర్మనీ చక్రవర్తిగారికి జబ్బు తగులుట.

డిసంబరు నెల మూడవ వారమునందు ఉత్తర సముద్రమున జెర్మనుల యుద్ధనావలు కొంత పనిచేయుచున్నవి. కొన్ని దినములూరకున్న పిదప ఫ్లాండర్సులో మరల యుద్ధము ప్రారంభింపఁబడినది. ఈతడవకు జయము ఆల్లైసు సైన్యములవారికే. బ్రిటిషు భటులు జెర్మనులు వసతిచేసికొనియున్న యొక చిట్టడవిని పట్టుకొనిరి. ఐప్రెసునొద్ద నున్న చాలా ప్రదేశమును ఫ్రెంచివారును, జెర్మనులను బాటుఁదరిమి పట్టుకొనఁగలిగిరి. ఈవారము పొడుగునను పగవారికిని వారితో సంబంధించినవారికిని అపజయములే పట్టించోట్ల గలుగుచుండెను.

డిసంబరు నెల నాల్గవవారము పొడుగునను పడమటి యుద్ధరంగమునందు, ఆంగ్లో ఫ్రెంచి దళములును వారిస్థానములును బలపడుచు వచ్చుచున్నవి. జెర్మనులవలనఁ గలుగనున్న శ్రమల నన్నిఁటిని అడ్డ పెట్టుటకైన ప్రయత్నములు చేయఁబడుటయేకాక, కొన్ని ముఖ్య

స్థలములనుండి వారిని దరుమకొట్టియు నాయెను. ఈవారము పోడుగునను యుద్ధముఖముల మనసార్వభౌముల కే విజయము సమకూరుచు వచ్చెను. ఈజిప్టునందు ఖార్టూములో క్రొత్తసుల్తానును నియమించిరి. తుదకు సంపూర్ణ విజయము మన చక్రవర్తిగారి కీశ్వరుఁ డనుగ్రహించునుగాక !

జనవరినెల మొదలుకొని జరిగిన యుద్ధములను, అందు వారువా రుపయోగించు యుద్ధసాధనములు లోఁగువాఁని గూర్చి అతివిపులముగాను పటములతోను మఱియొక ప్రకరణమునందు వ్రాయఁబడును.

"యతో ధర్మ స్తతో జయః"

శ్రీ వేంకటేశార్పణమస్తు.

---

రెండవభాగము ముగిసెను.

## ముద్దకూటి మొద్దురాముడను

### తిండిపోతయ్య కథ.

ఈకథాక్రమంబు జదువువారలకును, వినువారలకును అప్పటప్పటికి అలవిలేని నవ్వులు పుట్టించును ఇట్లుండునాయని అశ్చర్యమును గలిగించును, దీని అంతేముని గమనింపు మొలిపించును, పైపై ఆహ్లాదము వెల్లువలై బారుచుండును, స్త్రీలకును పురుషులకును మంచి బుద్ధియు విశ్వాసమును మర్యాదయును తరేతరములను భేదాభేదంబులను విమర్శించునట్టిది. దీనివెల అణాలు 0 4 0

సి ఎ గణేశర్ బుక్‌డిపో,

మింటుపోస్టు, మదరాసు.

# శకుంతల - ఇది వెంట్రుకలు పెరుగు తైలము.

1 రూపాయి తయిలము తీయువారికి 9 విధములైన ఇనాము సామానులు ఇవ్వబడును.

ఈ తైలమును కొంచెము త్తి చేతిలో విడుచుకొని రుద్ది తల వెంట్రుకల ఉత్పత్తి స్థానములలో తడిపి దువ్వుతూరాగా మినమినపు గాను అందముగాను, నల్లపట్టుకు సమముగా నలుపుచేసి మల్లెయూడల వలె పెరిగి యెఱ్ఱనిరంగు మార్చి నేరేడుపండురంగుకు సమమయిన నల్లరంగును కలుగజేయును. ఇదియునుగాక కపాలమునందలి ఉష్ణమును అణచి నేత్రములయందు నీరుకారుట, కండ్లుమంటుట, చుండు, వెంట్రుకలు పగులుట, మయికము, తలచుట్టుట, దేహమునందుండు పొడ తీట చముటకంపు కలబాదకంపు మనస్సుచంచలము జ్ఞాపకమరుపు మొదలయిన వ్యాధులను ఖండించి నేత్రములకు అధికబలవ యిచ్చునదిగాక మంచి ప్రకాశమున్ను పరిమళవాసనయున్ను దేహమునకు సౌందర్యమును ఇచ్చి ముఖమునకు కాంతియున్ను యిచ్చును. ఇదిగాక ఈతయిలమును పరీక్షించవలెనని కోరికయుండినయెడల ఈతయిలమును చమరకమునుపు ఉండిన వెంట్రుకలను కొలతయెత్తుకొని ఈ తయిలమును చరిమినతర్వాత పెరిగియుండిన వెంట్రుకలను కొలత యెత్తిన మీ మనస్సునకు ఈ తయిలము మంచిదనియు సబ్బరదనియు తెలియవచ్చును. కుటుంబములో నుండువారందరికిన్ని కావలసిన తయిలము ఈతయిలమే వేరుతయిలముకాదు అందరున్ను తీసుకొనుడీ.

డబ్బి 1 కి క్రయం రూ. 1 0 0. వి. పి. చార్జి 0 5 0

కె. ఎ. సామి అండు కంపెని,
మింటుపోస్టు, మదరాసు

Sreenikathanum Press, Madras.